

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, KHAMMAM, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-1-2019 ఆదివారం సంపుటి : 24 సంచిక : 338 పేజీలు :16 వెల : 8.00



ప్రశంసలు ఫుల్
పైసలు నిల్



శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కెటిఆర్

రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ
కేంద్రం నుంచి రావాల్సిన బకాయిల్లో అంతులేని జాప్యం
బిజెపి రాష్ట్రాలకు సాయం.. తెలంగాణ పట్ల నిర్లక్ష్యం!
ఇలా కొనసాగితే పార్లమెంటు ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు!
టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష.. సవితి తల్లి ప్రేమ చూపుతోందని టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ..మిషన్ కాకతీయకు అన్నీ వైపులా ప్రశంసలు వచ్చాయి తప్ప..కేంద్రం పైసలు విదిల్చే పరిస్థితిలో లేదని ఆయన దుయ్యబట్టారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకు రూ.24 వేల కోట్లు ఇవ్వాలని నీతి అయోగ్ సిఫార్సు చేసినా కేంద్రం పట్టించుకోవడం లేదని కేటిఆర్ మండిపడ్డారు. తెలంగాణభవన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ..మిషన్ కాకతీయను అందరూ ప్రశంసించారనీ..మిషన్ భగీరథకు హడ్కో రెండుసార్లు, స్కోచ్ కూడా అవార్డు ఇచ్చిందని పేర్కొన్నారు. బెంగాల్, బీహార్, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాల అధికారులు మిషన్ భగీరథను అధ్యయనం చేస్తున్నారన్నారు. గజ్వేల్‌లో మిషన్ భగీరథ మొదటి దశ ప్రారంభోత్సవానికి స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ వచ్చారని..ఈ పథకం ఆచరణాత్మకంగా ఉందని మన ≫2



విజయ్‌మాల్యా
పరారీ నేరస్తుడే
ముంబయి ప్రత్యేక కోర్టు ప్రకటన

ముంబయి, జనవరి 5: పారిశ్రామిక వేత్త, కింగ్‌ఫిషర్స్ మాజీ ఛైర్మన్ విజయ్‌మాల్యాను పరారీలో ఉన్న ఆర్థికనేరస్తునిగా ముంబయి కోర్టు ప్రకటించింది. ఆర్డినెన్స్ అమలులోనికి వచ్చినతర్వాతమొట్టమొదటి వ్యక్తిగా మాల్యా ఈ చట్టంపరిధిలో పరారీ ఆర్థికనేరస్తునిగా నమోదయ్యారు. ఉంబయిలోని ప్రత్యేకకోర్టు శనివారం ప్రస్తుతం పరారీలో ఉన్న మద్యం తయారీ దిగ్గజ పారిశ్రామికవేత్త ఉద్దేశ్య పూర్వక రుణాల ఎగవేత దారుని గానే కాకుండా పరారీలో ఉన్న ≫2

17 నుంచి అసెంబ్లీ



16న ప్రోటెం స్పీకర్‌గా ముంతాజ్ అమ్మద్‌ఖాన్ ప్రమాణ స్వీకారం
18న స్పీకర్ ఎన్నిక.. 19న గవర్నర్ ధన్యవాద ప్రసంగం.. 20న ఆమోదం
కెసిఆర్‌కు థాంక్స్ చెప్పిన అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ సమావేశాలు ఈనెల17వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి అధికారులతో శనివారం ప్రగతిభవన్‌లో సమావేశమైన ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చించారు. ఈనెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. జనవరి 16న సాయంత్రం 5గంటలకు ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎంకు చెందిన చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్‌ఖాన్ ప్రమాణ స్వీకారం చేస్తారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్ ముంతాజ్ అహ్మద్‌ఖాన్‌తో ప్రమాణం చేయిస్తారు. 17న ఉదయం 11-30 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభం అవుతాయి. ప్రొటెం స్పీకర్ అధ్యక్షతన ప్రారంభమవుతాయి. నూతనంగా ఎన్నికైన 119 మంది శాసనసభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈకార్యక్రమం సుమారు



ముంతాజ్ అహ్మద్‌ఖాన్

రెండు గంటలు కొనసాగుతుంది. ఆ తర్వాత జూబ్లీహిల్స్ ప్రాంగణంలోనే కౌన్సిల్‌లాన్స్‌లో శాసనసభ సభ్యులకు లంచ్ ఉంటుంది. కాగా అదేరోజు స్పీకర్ ఎన్నిక షెడ్యూల్ ప్రకటన, నోటిఫికేషన్ జారీ చేస్తారు. తర్వాత నామినేషన్ కార్యక్రమాలు ఉంటాయి. 18న శాసనసభ స్పీకర్ ఎన్నిక ఉంటుంది. తర్వాత నూతనంగా ఎన్నికైన స్పీకర్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ప్రతిపక్ష నాయకులు, ఇతర రాజకీయ శాసనసభా పక్షనాయకులు స్పీకర్ స్థానానికి తోడ్కొని పోతారు. అనంతరం నూతనంగా ఎన్నికైన స్పీకర్ అధ్యక్షతన సభా కార్యక్రమాలు సాగుతాయి. ఆ తర్వాత స్పీకర్ బిఏసి సమావేశాన్ని నిర్వహిస్తారు. 19వ తేదీన శాసనసభ, శాసనమండలి సభ్యులను ఉద్దేశించి గవర్నర్ నరసింహన్ ప్రసంగిస్తారు. 20న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. చివరంగా ఈ తీర్మానికి సభ ఆమోదం తెలపడం ≫2

దొంగలెప్పుడూ అంతే!

చౌకీదారునే తొలగించాలని చూస్తారు!
యుపిఎ హయాంలో దళారులదే రాజ్యం
కాంగ్రెస్ పార్టీపై మరోసారి మోడీ విమర్శల దాడి



ఒడిశాలో శనివారం జరిగిన సభలో ప్రసంగిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

బారిపద (ఒడిశా),జనవరి 5: సమాజంలో దొంగలు ఎప్పుడూ కాపలాదారును తొలగించుకోవాలనే చూస్తారని ప్రధాన మంత్రి నరేంద్రమోడీప్రతిపక్షాలపై మరోసారి ధ్వజమెత్తారు. ఒడిశాలోని బారిపద ప్రనాంతంలోజరిగిన పర్యటనలో మోడీ మాట్లాడుతూ మైకేల్‌నామా తరహాలో కాంగ్రెస్ పార్టీ సొంతప్రభుత్వం ఏమైనా కొనసాగిస్తోందా అన్నదే తనకు అర్థం కావడంలేదని అన్నారు. మధ్యదళారుల కనుసన్నల్లో కాంగ్రెస్ పార్టీ నడిచిందని, రక్షణరంగంలో మధ్యవర్తులనుప్రోత్సహించిందని ఆరోపించారు. ప్రజలకోసం ప్రభుత్వాలను నడపడం మానేసిన యుపిఎ కేవలం మధ్యవర్తులసాయంతో ఒప్పందాలుచేసిందని ఆరోపించారు. ఒడిశాలోని బారిపదలో జరిగిన బిజె పనిర్యాలీలో ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ శక్తులను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలుపన్నిందని అన్నారు. 2004-2014 మధ్యకాలంలో ఇందుకు సంబంధించి చోటుచేసుకున్న సంఘటనలే వాస్తవాలను అద్దంపడుతున్నాయని, ఇపుడు ఆశక్తులన్ని జైలుకు వెళ్లాల్సి వచ్చిందేనని, మధ్యవర్తులు చిక్కుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి బాధగా ఉందని ఆరోపించారు. అందువల్లనే చౌకీదారును తొలగించాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారరని,ఎట్టి పరిస్థితుల్లోను అధికారంలోని ≫2

18న మినీ కేబినెట్?

నలుగురు లేదా ఐదుగురు సీనియర్లకు అవకాశం?

కావటి వెంకట్ యాదవ్ /హైదరాబాద్


అటు టిఆర్‌ఎస్‌లోని సీనియర్లు.. ఆశావాహులు..ఇటు రాజకీయ వర్గాలు ఎదురుచూస్తున్న తెలంగాణ క్యాబినెట్ ఏర్పాటుకు ఎట్టకేలకు ముహుర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ఈనెల 18వ తేదీన నలుగురు లేదా..ఐదుగురికి ఈ మినీ క్యాబినెట్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్ ఆవకాశం కల్పించనున్నారని సమాచారం. ఎమ్మెల్యేలుగా ఎన్నికై నెల కావాస్తున్న ఇంతవరకు వారి ప్రమాణ స్వీకారంతోపాటు.. మంత్రివర్గం ఏర్పాటు కాకపోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తికర చర్చ సాగుతోంది. గత నెల 11వ తేదీన అసెంబ్లీ ఫలితాలను ప్రకటించిన తర్వాత 13న ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు మైనారిటీ కోటాలో ఎమ్మెల్సీ మహమూద్ అలీ హోం మంత్రిగా ప్రమాణం చేశారు. ఎమ్మెల్సీ కావడంతో అసెంబ్లీలో ప్రమాణం చేయకుండానే ఆయనకు మంత్రి పదవి దక్కింది. ఎమ్మెల్యేలు ఇంకా అసెంబ్లీలో ప్రమాణం చేయకపోవడంతో..మంత్రివర్గం ఏర్పాటుకు వీలుకాలేదు. మంచి ముహుర్తాలు లేకపోవవడంతో మంత్రివర్గ ఏర్పాటును చేయలేదని చెబుతున్నారు. సంక్రాంతి తర్వాత మంచి ముహుర్తాలు ఉండటంతో ఈనెల 17 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం.. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ప్రక్రియ పూర్తి కానుండటంతో.. ఈ చిక్కుముడి వీడిపోయింది. 18న కొత్త స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. అదేరోజు నలుగురు లేదా ఐదుగురి సీనియర్లతో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి కేసిఆర్ సూచనప్రాయంగా నిర్ణయించినట్లు పార్టీవర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇందులో పార్టీలోని సీనియర్లు.. ప్రధాన ≫2

నగర శివార్లలో కోల్డ్ స్టోరేజి గ్యాస్ లీక్

ఫంక్షన్ హాల్‌లోకి వ్యాపించిన విష వాయువులు.. పలువురికి తీవ్ర అస్వస్థత 14లో

పంచాయతి ఎన్నికలకు కలెక్టర్లు సిద్ధం కావాలి

జిల్లా ఉన్నతాధికారుల విడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి 14లో



హిమాచల్ ప్రదేశ్‌లో శనివారం లోయలో పడి ముక్కలైన బస్సు

లోయలోపడిన బడి బస్సు
ఏడుగురి మృతి..
12 మందికి గాయాలు

సిర్మౌర్, (హిమాచల్), జనవరి 5: హిమాచల్ ప్రదేశ్‌లోని సిర్మౌర్ జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పాఠశాల బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతిచెందారు. మృతుల్లో ఆరుగురు విద్యార్థులు ఉన్నారని జిల్లా అధికారులు వెల్లడించారు. డిఎవి పబ్లిక్‌స్కూలుకు చెందిన బస్సు విద్యార్థులను తీసుకెళుతుండగా రేణుకజి ప్రాంతంలో అదుపుతప్పి లోయలో ≫2

సమీక్షలతోనే కాలక్షేపం



పంచాయతి ఎన్నికలపై కాంగ్రెస్ కసరత్తు ఏది?
టిఆర్‌ఎస్ సవాల్ చేస్తుంటే సమీక్షలతో బిజీ
తేరుకోని నేతలు ఓటమిపై తలోమాట

కోనేటి రంగయ్య /హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ముందస్తు ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టిఆర్‌ఎస్ పార్టీ తిరిగి గ్రామ పంచాయతీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం అవుతుండగా, ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ ఇంకా ఆ ఓటమి సమీక్షలతోనే తీరికలేకుండా ఉంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి సమీక్షలు జరుగుతున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయంపైనే ఈ సమావేశాలు పరిమితమవుతున్నాయి. క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే ఈ పంచాయతి ఎన్నికల విషయంలో కాంగ్రెస్ నేతలు కనీస చొరవ తీసుకోవడం లేదని పార్టీ క్యాడర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నాడు మరో అయిదు పార్లమెంట్ నియోజక వర్గాలకు సంబంధించిన చర్చ జరగనుంది. హైదరాబాద్, సికింద్రబాద్, చేవెళ్ల, మెదక్, మల్కాజిగిరి లోక్‌సభ నియోజక వర్గాలకు సంబంధించి ముందస్తుగా పార్టీని బలోపేదం చేసేందుకు కార్యకర్తలను సమీకరించుకునే దిశలో ఈ మీటింగ్‌లు జరగాలి. అయితే శనివారం జరిగిన లోక్‌సభ ఎన్నికల ప్రిపరేటరి మీటింగ్‌లో కూడా భవిష్యత్తులో పార్టీని పటిష్ఠం చేసే నిర్మాణాత్మక చర్యలేవీ చర్చల్లో చోటు చేసుకోలేదని కొందరు నేతలు చెబుతున్నారు. కాగా కాంగ్రెస్ రాష్ట్రంలో ఇక కోలుకోని దెబ్బ కొట్టామని, దీంతో ఆ పార్టీ పంచాయతీ ఎన్నికల్లో కనీసం పోటీ చేసే దమ్ములేదనే విధంగా టిఆర్‌ఎస్ నేతలు సవాల్ చేస్తుండగా గాంధీభవన్‌లో కూర్చొని పాత సమస్యలను ≫2



కేరళ అల్లర్లలో 1700 మంది అరెస్టు 12లో

నాటు బాంబులు విసిరిన నిరసనకారులు



ప్రశంసలు ఫుల్, పైసలు నిల్

≫ కీ బాత్‌లో ఆయన ప్రసంశలు కురిపించారని ఆయన గుర్తు చేశారు. అవార్డులు, రివార్డులు వస్తున్నా..కేంద్రం నుంచి మిషన్ భగీరథకు డబ్బులు రావడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. నీతి అయోగ్ రూ.24 వేల కోట్లు సిఫార్సు చేసినా దాన్ని తిరస్కరించినట్లు కేంద్ర జలవనరుల శాఖమంత్రి అర్జున మేఘవాల్ పార్లమెంటులో కుండబద్దలు కొట్టినట్లు చెప్పారని ఆయన వెల్లడించారు.

తెలంగాణ పట్ల కేంద్రం అనుసరిస్తున్న విధానాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఇవి బిజెపి నీచ రాజకీయానికి పరాకాష్ట అని కేటీఆర్ పేర్కొన్నారు. తాము బలంగా లేని తెలంగాణకు ఎందుకు సాయం చేయాలన్నట్లుగా బిజెపి వైఖరి ఉందని ఆయన నిప్పులు చెరిగారు. తెలంగాణ పట్ల బిజెపిది సవతి తల్లి ప్రేమ అని కోపోద్రిక్తులయ్యారు. తమ ఉనికి లేదని తెలంగాణ పట్ల కేంద్రం చిన్నచూపు చూసో_ందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 103 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయిందన్నారు. ఇదే తీరుగా పక్షపాత వైఖరి కొనసాగిస్తే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి 17 ఎంపీ సీట్లలో డిపాజిట్లు గల్లంతవుతాయని హెచ్చరించారు. 2014 ఒక ఎంపీ సీటు వచ్చిందని ఈసార ఆ ఒక్కటి కూడా రాదన్నారు. నోటితో పొగిడి నోసటితో వెక్కిరించినట్టు బిజెపి వైఖరి ఉందని కేటిర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఐఐటిఆర్, బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన వర్సిటీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్ర నుంచి స్పందన కరువైందన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇవ్వమని కేంద్రం ప్రకటిస్తే రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం..బిజెపి అధికారంలవో ఉన్న రాష్ట్రాల్లో ఒకలా లేనిచోట మరోలా వ్యవహరిస్తుందన్నారు. కేంద్రం నుంచి రావాల్సి న బకాయిల్లో అంతులేని జాప్యం జరుగుతోందన్నారు. రాజకీయ దురుద్దేశంతో కేంద్రం తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమ చూపుతుందోన్నారు. ఇప్పటికైనా మార్పు రాకపోవతే బిజెపి నేతలు మరింత ఘోర పరాభావం ఎదర్కొవాల్సి ఉంటుందన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ రావడంలో ఎంపి బూర నర్స య్యగౌడ్ కృషి ఉందని కేటిఆర్ వెల్లడించారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు కేంద్రం సాయం చేస్తూ తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. మహారాష్ట్ర సాగునీటి పథకాలకు కేంద్రం ఇటీవలే రూ.3883 కోట్లు సాయం చేసిందని కేటిఆర్ గుర్తు చేశారు. నరేంద్రమోడీ బిజెపి పాలిత రాష్ట్రాలకే ప్రధాని అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఏపిలో పోలవరానికి 95% నిధులిస్తున్న కేంద్రం కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ఎంపీలు కేంద్రం వైఖరిని పార్లమెంట్‌లో ఎండగడుతూ నిలదీస్తారని కేటిఆర్ స్పష్టం చేశారు.

విజయ్‌మాల్యా పరారీ నేరస్తుడే

≫ ఆర్థిక నేరస్తునిగా ప్రనకటించింది. ఈచట్టంపరిధిలో మాల్యాకు ఉన్న ఆస్తులన్నింటినీ స్వాధీనంచేసుకోవచ్చు. జప్తుచేసే అధికారాలుసైతం ఉంటాయి. 2018 జూన్ 22వ తేదీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మనీలాండరింగ్ నిరోధక చట్టం కేసుల విచారణకోర్టుకు మాల్యాను పరారీ ఆర్థికవేత్తగా నిర్ధారించాలని పిటిషన్ దాఖలుచేసింది. ఆయనకు ఉన్న రూ.12,500 కోట్ల విలువైన ఆస్తులను జప్తుచేసే అధికారాలు కల్పించాలని కోర్టుకు నివేదించింది. కోర్టు ఇడి అధికారుల దరఖాస్తును అనుమతించింది. అంతేకాకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రెండుప్రత్యేక ఫిర్యాదులను దాఖలుచేసారు. మనీలాండరింగ్ అభియోగాలను విచారించాలని, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ లిమిటెండ్,యునైటెడ్ బ్రూవరీస్ హోల్డింగ్స్‌కు సంబంధించి రెండుకేసులు విచారించాలని దాఖలుచేసాయి. 2016 నవంబరు 19వ తేదీ,2017 జులై ఐదవ తేదీ మాల్యాకు వ్యతిరేకంగా నాన్‌బెయిలబుల్ వారంట్లు జారీ అయ్యాయి. యుకె మెట్రోపాలిటన్ పోలీస్ నేరస్తుల అప్పగింత విభాగం మాల్యాను అరెస్టుచేసింది. తదనంతరం ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. అలాగే 2018 డిసెంబరు 10వ తేదీన బ్రిటన్‌కోర్టు మాల్యాను భారత్‌కు అప్పగించాలని ఉత్తర్వులు జారీచేసింది.

దొంగలెప్పుడూ అంతే!

≫ రాకుండా చూడాలన్నదే వారి అభిమతమని అన్నారు. అది సమాజం అయినా ఫ్యాక్టరీలు అయినాసరే దొంగలు ఎప్పుడూ చౌకీదారును తొలగించేందుకే కుట్రలుచేస్తారని, అప్పుడే వారి పని సులువవుతుందని అన్నారు. చౌకీదారు ఉన్నంతకాలం వారి కార్యకలాపాలుకొనసాగనీయరని ఆయన స్పష్టంచేసారు. వారి రహస్యాలన్నీ ఇపుడుబట్టబయలవుతున్నాయన్నదే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు బాధగా ఉందని, అగస్టావెస్ట్‌ల్యాండ్ వివిఐపి హెలికాప్టర్ కుంభకోణంలో ఒకమధ్యవర్తి లేఖలు ఈవాస్తవాలను చెపుతున్నాయని, క్రిస్టియన్‌మైఖేల్‌అనేదళారిని ఇటీవలే దుబాయినుంచిభారత్‌కు రప్పించామని, ఆతడేస్వయంగా అన్ని వాస్తవాలను వెల్లడించాడని, కాంగ్రెస్ నాయకులు,మంత్రులతో ఉన్న సంబంధాలను వెల్లడించినట్లు మోడీ పేర్కొన్నారు.



శనివారం జార్ఖండ్‌లోని పలాములో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులతో ప్రధాని మోడీ

లోయలో పడిన బడి బస్సు

≫ పడిపోయింది. ప్రమాదంలో బస్సు డ్రైవరు ఆరుగురు విద్యార్థులుమరణించారు. 12 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికితరలించి చికిత్స అందిస్తున్నట్లు డిప్యూటికమిషనర్ లలిత్‌జైన్ తెలిపారు. సమీర్(5),ఆదర్స్,(7), కార్తీక్(14), డ్రైవర్‌రామ్‌స్వరూప్(40)ఘటనా స్థలంలోనే చనిపోయారని చెప్పారు. అభిషేక్ ఆతడి సోదరి సంజన నైతిక్‌చౌహాన్ అనే మరోముగ్గురు విద్యార్థులు నహాన్ వైద్యకళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. బస్సుల్లో ఇరుక్కునిపోయిన క్షతగాత్రులను బయటికి తీసుకురావడంకూడా కష్టమే అయింది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. గాయపడినవారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

వారం - వర్జ్యం

6-1-2019 ఆదివారం

శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం, మార్గశిరమాసం, మూల కార్తి, కృష్ణపక్షం
అమావాస్య ఉ. 6.58
పూర్వాషాఢ సా. 05.44
వ. రా. 2.41-4.29వ
రా. సా. 4.30-6.00
యమ మ. 12.00-1.30

వార్తాఫలం

మేషం: కుటుంబసభ్యుల అభిమానాన్ని పొందుతారు. విలాసములుగా సంచారం. స్వయం ప్రతిభ.

వృషభం: ఊహించని ఖర్చులు చేస్తారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం అనుభవిస్తారు.

మిథునం: భూ సంబంధ వ్యవహారాలందు నష్టంలు. మనశ్శాంతిని ఆశిస్తారు.

కర్కాటకం: కుటుంబసభ్యుల అభిమానాన్ని పొందుతారు. విలాసములుగా సంచారం. స్వయం ప్రతిభ.

సింహం: ప్రతి విషయంలో ఆటంకాలు వస్తాయి. మనశ్శాంతి తగ్గును. ధనవ్యయం చేస్తారు.

కన్య: కుటుంబసభ్యుల అభిమానాన్ని పొందుతారు. విలాసములుగా సంచారం. స్వయం ప్రతిభ.

తుల: రోజంతా అధిక శాతం సుఖ సంతోషాలతో గడుపుచూ లాభాలు పొందుతారు.

వృశ్చిక: కుటుంబసభ్యుల అభిమానాన్ని పొందుతారు. విలాసములుగా సంచారం. స్వయం ప్రతిభ.

ధనస్సు: ఈ రోజంతా అధిక శాతం సుఖ సంతోషాలతో గడుపుచూ లాభాలు పొందుతారు.

మకరం: కుటుంబసభ్యుల అభిమానాన్ని పొందుతారు. విలాసములుగా సంచారం. స్వయం ప్రతిభ.

కుంభం: రోజంతా అధిక శాతం సుఖసంతోషాలతో గడుపుచూ లాభాలు పొందుతారు.

మీనం: దైవబలం తోడుగా ఉంటుంది. స్థానచలనాలు. వృత్తిపనులవారులకు జాగ్రత్తలు అవసరం

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఏపిలో రాజకీయాలు చేయాలంటే

అక్కడికెళ్లాల్సిన అవసరం లేదు?



శనివారం తెలంగాణభవన్‌లో బిఎల్ఆర్ ఫౌండేషన్ కార్యక్రమంలో ఓ బాలుడితో ముచ్చటిస్తున్న కెటిఆర్

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: ఏపి రాజకీయాలపై కేటిఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపిలోరాజకీయాలు చేయాలంటే..అక్కడికే వెళ్లాల్సి న అవసరం లేదన్నారు. ఆరాష్ట్ర సిఎం చంద్రబాబు రాకతోనే టిఆర్ఎస్ గెలిచిందనడాన్ని అపోహాగా ఆయన కొట్టిపారేశారు. బాబు రాకముందే ప్రజలు తమకు ఓటేయాలని డిసైడ్ అయ్యారని కేటిఆర్ తెలిపారు. ఈవిఎం ట్యాంపరింగ్ కంప్యూటర్లను కనిపెట్టిన చంద్రబాబుకే తెలియాలంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మీడియాతో ఛిట్‌ఛాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లోనూ తమ ఓట్లు శాతం మరింత పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. 16 పార్లమెంటు స్థానాలు గెలుస్తామని తెలిపారు. మహబూబాబాద్, ఖమ్మం పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల శాతం తగ్గినా..ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో

బిఎల్ఆర్ ఫౌండేషన్ ద్వారా 60 వేల మందికి సాయం!: కెటిఆర్

గెలుపు తమదేనన్నారు. కాంగ్రెస్ ఓటమి నంఉచి తేరుకోలేదని..వారికి అభ్యర్థులే దొరకని పరిస్థితి నెలకొందన్నారు. మహాకూటమి ఇంకా ఉంటుందా? టిడిపి పార్లమెంటులో పోటీ చేస్తుందా? అంటూ ప్రశ్నించారు. కోదండరామ్‌ను ప్రజలు తిరస్కరించారని..రాజకీయాల్లో కొనసాగడంపై ఆయనే నిర్ణయం తీసుకోవాలని కేటిఆర్ వ్యాఖ్యానించారు.

కాగా బీఎల్ఆర్ ఫౌండేషన్ ద్వారా 60 వేల మందికి నేరుగా సహాయం అందుతందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం తెలంగాణభవన్‌లో జరిగి కార్యక్రమంలో బూర లక్ష్మయ్య. రాజమ్మ (బీఎల్ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంపీ బూర నర్స య్యగౌడ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈసందర్భంగా బీఎల్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ఎంపీ నర్స య్యగౌడ్ స్ఫూర్తితో నాయకులు ఇలాంటి కార్యక్రమాలు చేసుందుకు ముందుకు రావాలని సూచించారు. కుల వృత్తులకు చేయూతనిచ్చే విధంగా నాయకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆనాడు తాను పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నీరా డ్రింక్‌ను ప్రోత్స హించాలని నర్స య్యగౌడ్ కోరారని కేటిఆర్ గుర్తు చేశారు.

18న మినీ కేబినెట్?

≫ సామాజికవర్గాల నేతలకు అవకాశం కల్పిస్తారని అంచనా వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన నలుగురు మంత్రులకు ఈసారి కేబినెట్‌లో అవకాశం లేదని చెబుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవులు కూడా ఉండవని అంటున్నారు. ఈ దశలో ఎస్సీ,ఎస్టీ, బిసి, ఓసి వర్గాల వర్గాల నుంచి ఒక్కొక్కరికి ఈ క్యాబినెట్‌లో స్థానం కల్పిస్తారంటున్నారు. ఎస్సీ సామాజికవర్గం నుంచి ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ లేదా చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు అవకాశం ఉండవచ్చునంటున్నారు. వీరితోపాటుగా మాజీ డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి (ఎమ్మెల్సీ), స్టేషన్ ఘన్‌పూర్ డాక్టర్ టి. రాజయ్య, రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి రమేష్ (వర్ధన్నపేట) పేర్లను కూడా పరిశీలించవచ్చుననే ప్రచారం పార్టీ నాయకుల్లో జరుగుతోంది. ఇక ఎస్టీల నుంచి సీనియర్ ఎమ్మెల్యే డిఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) లేదా రేఖానాయక్ (ఖానాపూర్)లకు అవకాశం ఉండవచ్చునంటున్నారు. అయితే రెడ్యానాయక్‌కు స్పీకర్ ఇవ్వాలనే ప్రతిపాదన కూడా ఉందని అంటున్నారు. బిసి సామాజికవర్గం నుంచి సీనియర్ నేత ఈటల రాజేందర్‌కు అవకాశం ఉండవచ్చునని చెబుతున్నారు. ఈయనకు కూడా స్పీకర్ ఇస్తారని ప్రచారం జరిగినా అందుకు ఆయన సుముఖంగా లేరని చెబుతున్నారు. లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన మాజీమంత్రి హరీష్‌రావుకు క్యాబినెట్‌లో బెర్త్ లభిస్తుందా? లేదా అనే ఉత్కంఠత కొనసాగుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటిఆర్‌ను ప్రభుత్వంలోకి తీసుకుంటారా? లేదా అనేది తేలాల్సి ఉంది.

ఈ నేపథ్యంలో రెండోసారి రాష్ట్రంలో 88 మంది ఎమ్మెల్యేలను గెలిచిన..అధికారం చేపట్టిన టిఆర్ఎస్ మంత్రివర్గంలో అవకాశం కోసం పార్టీలోని అనేక మంది సీనియర్లతోపాటు..ఒకట్రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు కూడా ఆశపడుతూ ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ మేరకు అటు సిఎం కేసిఆర్‌ను..ఇటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ను కలిసి తమకు ఈసారి మ ంత్రివర్గలో అవకాశం కల్పించాల్సిందిగా కోరుతున్నారు. అయితే సీనియారిటీ, సిన్సియారిటీ,సామాజికవర్గం తదితర అంశాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఈసారి మంత్రివర్గంలో అవకాశం కల్పించేందుకు పార్టీ అధినేత, సిఎం కేసిఆర్ సుదీర్ఘ వడపోత..కసరత్తును గత కొన్నిరోజులుగా చేస్తోన్నారు.

కాగా రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి. మంత్రివర్గంలో సిఎంతో కలుపుకొని 18 మంత్రులకే నిబంధనల మేరకు అవకాశం ఉంది. ఇప్పటికే సిఎం సహా, హోంమంత్రిగా మహమూద్ అలీ ప్రమాణం చేశారు. ఇక మిగిలిన 16 మంత్రుల్లో అన్ని జిల్లాలకు..సామాజికవర్గాలకు సమతుల్యం ఉండేలా నియమించాలని కేసిఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇవిపోనూ క్యాబినెట్ ర్యాంకులు ఉండే స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్, విపిలకు కూడా సీనియర్ల పేర్లను పరిశీలిస్తున్నారు. ఇవికాకుండా క్యాబినెట్ ర్యాంకు ఉన్న గతంలో ప్రవేశపెట్టిన పార్లమెంటరీ సెక్రెటరీ పోస్టులకు కూడా ఈసారి ఇవ్వాలని కేసిఆర్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఈవిధంగా ప్రతి జిల్లాకు కనీసం ఒక్క క్యాబినెట్ ర్యాంకు ఉండే పదవి అయినా దక్కేలా సిఎం కేసిఆర్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

17నుంచి అసెంబ్లీ

≫ జరుగుతుంది. కాగా ఛార్మినార్ నియోజకవర్గం నుంచి వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సీనియర్ ఎంఐఎం ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్‌ఖాన్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. తెలంగాణ అసెంబ్లీలో ఆయన ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. ఆయనను అసెంబ్లీ ప్రోటెం స్పీకర్‌గా నియమిస్తూ తాజా ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అంతే కాకుండా కొత్తస్పీకర్ ఎన్నికయ్యేవరకు ప్రొటెం స్పీకర్ సభను నిర్వహిస్తారు. కాగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలవటం..వివాదరహితుడిగా ఉండటంతో ముంతాజ్ అహ్మద్‌ఖాన్‌కు ఈ గౌరవం దక్కినట్లు భావిస్తున్నారు.

సాధారణంగా సీనియర్ ఎమ్మెల్యేను ప్రొటెం స్పీకర్‌గా నియమించడం ఆనవాయితీ. ఆ సంప్రదాయాన్ని పాటిస్తూ..ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ముంతాజ్ అహ్మద్‌ఖాన్‌ను సిఎం కేసిఆర్ ప్రొటెం స్పీకర్‌గా ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈవిషయాన్ని అసద్దుదీ ్దన ఓవైసీ ట్విటర్‌లో ధ్రువీకరించారు.

ఎంఐఎం సీనియర్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్‌ఖాన్ తెలంగాణ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించనున్నారని, ఇందుకుగాను ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతజ్ఞుడినై ఉంటానని ఆయన ట్విట్ చేశారు.

తమ పార్టీకి ఈ అవకాశం ఇవ్వడంపై అసదుద్దీన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

సమీక్షలతోనే కాలక్షేపం

≫ నెమరువేసుకుంటూ పార్టీ నేతలు కాలం గడుపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. పైగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో మొత్తం యంత్రాంగాన్ని నడిపిన వారే కూర్చొని చేస్తున్న సమీక్ష వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని, లోటుపాట్లను తిరిగి వారికే చెప్పడానికి సమీక్ష సమావేశంలో పాలుపంచుకున్న నేతలు కూడా సాహసించరనే ఆరోపణలు వస్తున్నాయి. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ కుంతియా, పిసిసి అధ్యక్షుడు ఉత్తం కుమార్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ నేతల సమక్షంలో పార్టీ ఓటమికి కారణాలు, కారకులు ఎవరు, ఎలా అనేది ఏ ఇతర నేత కూడా తెలుపే అవకాశాలు లేవు. పైగా కూటమి ఏర్పాటు వల్లనే అనర్థం జరిగిందని కొందరు, కాదు ప్రయోజనం అధికమని మరికొందరు చేస్తున్న పోస్టు మార్టం వల్ల ఎంతవరకు లాభమనే చర్చ జరుగుతున్నది. గాంధీ భవన్‌లో జరిగే ఈ సమావేశాల్లో ఓటమి విశ్లేషణలకే ప్రాధాన్యత ఇవ్వడం కంటే భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెంచాలనే సలహాలు ముఖ్యమనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

దూకుడులో టిఆర్ఎస్-క్రియాశూన్యతలో కాంగ్రెస్

పంచాయతి ఎన్నికల షెడ్యూల్ వెలువడి, మరో కొద్దిరోజుల్లోనే (ఏడో తేదీన) నోటిఫికేషన్ విడుదలవుతుండగా కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల విషయంలో టిఆర్ఎస్‌కు పోటీ ఇచ్చేందుకు అవసరమైన కార్యక్రమం ఏదీ చర్చించడం లేదని అంటున్నారు. ఇప్పటికే అధికార టిఆర్ఎస్ పార్టీ తన శాసనసభ్యులకు ఆదేశాలిచ్చి సర్పంచ్‌ల పదవులన్నీ తమ పార్టీకే రావాలనే విధంగా ముమ్మర కార్యక్రమం చేపట్టింది.పైగా ఏకగ్రీవంగా టిఆర్ఎస్ మాత్రమే గెలుచుకునేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏడోతేదీ నుంచి మొదటి దఫా ఎన్నికలు జరిగే గ్రామాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతున్నది. ఈ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ పరంగా అధికారులు కూడా అధిక శ్రద్ధ తీసుకుంటూ ఆయా కార్యక్రమాలు ప్రకటిస్తున్నా, కా ంగ్రెస్‌లో మాత్రం కనీస చొరవ కనిపించడం లేదు. ముందస్తు ఎన్నికల్లో అపజయానికి కారకులైన నేతలే ప్రస్తుతం సమీక్షలు నిర్వహిస్తూ రాబోయే గ్రామపంచాయితీ ఎన్నికలను విస్మరిస్తున్నారని, లోక్‌సభ ఎన్నికలతోపాటు గ్రామ,గ్రామాన పార్టీ కార్యకర్తలకు పదవుల లభించే ఈ ఎన్నికలపై కూడా నాయకత్వం తగిన చర్యలు తీసుకోనట్లయితే పరిస్థితిమరింత అధ్వాన్నంగా తయారవుతుందనే విమర్శలు వస్తున్నాయి. జరిగే మీటింగ్‌లు వచ్చే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ ని సమాయత్తం చేయడం కాగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి విషయాలే అధికంగా ప్రస్తావనకు వస్తున్నాయి. అయితే అంగబలం, అర్థబలం దండిగా ఉన్న టిఆర్ఎస్ అత్యధిక గ్రామ పంచాయితీలను కైవసం చేసుకొని విపక్షాలని ్నంటిని చావుదెబ్బతీయాలనే వ్యూహంతో ముందుకు వెళ్తుండగా కాంగ్రెస్ ఈ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. పోలింగ్ బూతు స్థాయిలో పార్టీ క్యాడర్ ఉంటేనే ఏ ఎన్నికలో అయినా రాజకీయ పార్టీలు అధిక ఓట్లు తెచ్చుకునేందుకు అవకాశాలుంటాయి. పంచాయతీ ఎన్నికలంటేనే కింది స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునేందుకు వీలున్నప్పటికీ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ఈ విషయంలో వెనుకబడిపోయిందనే విమర్శలున్నాయి. పార్టీలో పేరుకు పెద్ద నేతలు, ముఖ్యమంత్రి అభ్యర్థులుగా ప్రచారంలో ఉన ్న దజన్ మందివరకున్నా, పార్టీకి వారి వల్ల ప్రయోజనం ఒనగూరడం లేదనే అభిప్రాయం పెరుగుతున్నది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ముందు దాదాపు దశాబ్దకాలం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగింది. అంతకు ముంద టిడిపి ప్ర ఆనాడు కీలక పదవుల్లో ఉన్న దజన్ మందికి పైగా నేతలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందుకు ఏదో విధంగా అధికంగానే సంపాదించుకున్నారనే విమర్శలున్నాయి. పార్టీ పదవులతో వెనుకేసుకున ్న నిధులను తర్వాత పార్టీ ఇబ్బందుల్లో ఉంటే పైసా ఖర్చు చేసేందుకు ముందుకు రాని వారు తిరిగి పదవుల కోసం ఆరాటమే తప్ప పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు అన్ని విధాలుగా సహకరించాలనే తలంపు వారిలో కనిపించలేదు. అయితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన మొదటి ఎన్నికల్లో ఎక్కువ మంది ముఖ్యమంత్రి అభ్యర్థులుగా కలలు గంటూ వ్యక్తిగతంగా విజయం కోసం ప్రయత్నించారే తప్ప పార్టీని మొత్తంగా గెలిపించేందుకు ఏ ఒక్కరు నడుంబిగించలేదనే విమర్శలు రెడో దఫా 2018లో జరిగిన అసెంబ్లీ ముందస్తు ఎన్నికల్లోనూ కొనసాగాయి.

పార్టీతో ప్రయోజనం పొందిన వారే కానీ...

సమైఖ్య రాష్ట్రంలో చివరి పది సంవత్సరాలు- రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ విజయదుందుభి మోగించింది. ఆనాడు తెలంగాణ నుంచి కూడా పలువురు కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. కంట్రాక్టులు, ఇతరత్రా పైరవీలతో పెద్దమొత్తంలో సంపాదించుకున్న వారు కూడా ఇటీవలి కాలంలో పార్టీకి అండగా ఉండటానికి మద్దతు ఇవ్వడంలో కలసి రాలేదనే విమర్శలున్నాయి. అయితే మరోసారి పార్టీ ఓటమి పాలు కావడానికి మహా కూటమిలో భాగస్వామ్యం కావడం కారణమని కొందరు బహిరంగంగా విమర్శలు చేస్తుండగా, కాదు కూటమిగా ఉండటం వల్లనే కొంతైన పోటీ ఇవ్వగలిగామని వాదించే వారున్నారు. ఈ రెండు వాదనలు కూడా గాంధీభవన్‌లో జరిగిన సమీక్షల్లో వినిపించాయి. కాంగ్రెస్ ఒంటరిగా బరిలో దిగి ఉంటే మరిన్ని సీట్లు వచ్చేవని చెబుతున్నారే కానీ, అధికారంలోకి వచ్చేదని ధీమాగా చెప్పలేకపోతున్నారు. అయితే ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు పూర్తి విశ్వాసంతో ముందుగా అసెంబ్లీ రద్దుచేసి, అభ్యర్థులను కూడా ప్రకటించి సవాల్ విసిరితే కాంగ్రెస్ మీనమేషాలు లెక్కపెడుతూ మిత్రప క్షాలతో చర్చల పేరిట అన్నీ జాప్యం చేసింది.పైగా కెసిఆర్ తన అభ్యర్థులను ప్రకటించిన సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో వార్ ఒన్‌సైడు అనే స్థాయిలో ప్రచారం జరిగింది. దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనే వ్యూహంకానీ, కార్యాచరణ ప్రణాళిక కానీ స్థానిక నాయకత్వం ప్రతిపాదించలేకపోయింది. కూటమి కోసం ముందుగా కాంగ్రెస్ ప్రయత్నాలు కూడా ప్రారంభించలేదు. సిపిఐ, టిడిపిలు కోదండరాం పార్టీతో చర ్చించి కాంగ్రెస్ నేతృత్వంలో టిఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు ముందుకు వచ్చాయి. పెద్దన్న పాత్రలో కాంగ్రెస్‌ను ముందుపెట్టాయి. ఇంత చేస్తే కాంగ్రెస్ చేసింది ఏమిటంటే సర్దుబాటు చర్యల పేరిట సీట్ల పంపకంలో తీవ్ర జాప్యం చేసి, అభ్యర్థుల ఎంపిక చాలా ఆలస్యంగా చేయడంతో కూడా ఎన్నికల్లో కాంగ్రెస్‌తోపాటు ఇతర పక్షాలు నష్ట పోయాయి. అయితే ఇతర పక్షాలు కూడా కలిసి రావడంతో కాంగ్రెస్‌కు అన్ని ఆర్థికంగా, ఇతరత్రా సహకారం కూడా లభించిందనే వార్తలు వచ్చాయి.పైగా టిఆర్ఎస్‌కు పోటీయే లేదు, ఏ పార్టీ కూడా తమను ఎదుర్కొన లేదనే ధీమాను కూటమి ఏర్పాటు వల్ల కొంత తగ్గించగలిగారు. ఈ మేరకు కాంగ్రెస్‌కు జరిగిన ప్రయోజనాన్ని పెద్దన్న పాత్రలో సద్వినియోగం చేసుకోలేకపోయిన కాంగ్రెస్ వాస్తవాలను పరిశీలించుకోలేకపోతున్నది. చంద్రబాబు పర్యటన వల్ల నష్టం జరిగిందని చెబుతున్న కాంగ్రెస్ నేతలు ముందుగానే ఈ సెంటిమెంట్ ప్రమాదాని పసిగట్టి, టిడిపి అధినేతకు వివరించి ఉండాల్సింది కానీ చేతులు కాలాక తప్పంతా పరిస్థితులపై నెట్టివేయడం పార్టీ రాష్ట్ర నాయకత్వ దివాలాకోరు విధానాన్ని నిరూపిస్తున్నది. మొత్తం భారాన్ని కాంగ్రెస్‌పైనే ఇతర పక్షాలు మోపినందున గెలుపుఓటములకు ఆ పార్టీదే ప్రధాన బాధ్యతగా చెబుతున్నారు. కాగా పార్టీ రాష్ట్ర నేతలు కనీసం పార్టీ పదవుల పంపకం విషయంలోనూ ఎక్కువ మందికి అవకాశాలివ్వడం లేదనే విమర్శలున్నాయి. నగరంలో కార్పొరేటర్‌గా పోటీ చేసిన ఒక పార్టీ కార్యకర్త తనకు పార్టీ పదవి ఉంటే వచ్చే ఎన్నికలకు మరింతగా కార్యకర్తలతో మమేకం కావడానికి అవకాశం ఉంటుందని పిసిసి నేతలను కోరితే కింది స్థాయి వారు ఇతరత్రా ప్రయోజనాలను డిమాండ్ చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరాజయ పరంపరతో వెనుకబడిపోతున్నప్పటికీ రాష్ట్రంలో పార్టీని ముందుకు నడిపే సామర్థ్యం తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో కనిపించకపోవడంతోపాటు వారిలో క్రియాశీలత పెరగడం లేదనే అభిప్రాయం పెరుగుతున్నది.

SINGAM KUIL WHITE SATURDAY : Draw No:186 DrawDate on:05/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 516267
2nd Prize Rs.7,000/- 94125
3rd Prize Rs.3,500/-
38954 40225 40480 51798 53022
56257 66789 81493 85092 89156
4th Prize Rs.200/-
0076 0813 1247 4947 6378 6967 6974
7242 7900 9258
5th Prize Rs.100/-
1164 1681 2661 2763 3192 4495 5349
5856 7272 8203
6th Prize Rs.50/-
0030 1556 3592 4773 6630 8367 9163
0152 1568 3639 5075 6684 8376 9238
0314 1667 3860 5489 6910 8383 9403
0337 1702 3905 5513 6956 8422 9429
0373 1728 3997 5575 7024 8495 9631
0384 2173 4144 5730 7089 8631 9656
0410 2566 4159 5764 7096 8744 9811
0564 2744 4169 5803 7116 8810 9909
0666 2790 4324 5932 7564 8869 9983
0864 2812 4354 6065 7625 8887 9999
0910 2819 4389 6069 7642 8905
1088 3048 4421 6248 7702 8983
1165 3246 4510 6268 7819 9044
1178 3432 4583 6391 8031 9073
1331 3554 4650 6573 8205 9118

KUIL SERIES
1st Prize Rs.50,000/- 872273
2nd Prize Rs.7,000/- 72000
3rd Prize Rs.3,500/-
03148 08678 15518 37083 39508
47686 52095 58593 77296 80694
4th Prize Rs.200/-
0057 1152 1541 3355 4610 8358 8870
8981 9299 9878
5th Prize Rs.100/-
0467 1130 2786 4866 4876 7716 8036
8694 9347 9368
6th Prize Rs.50/-
0066 1153 3233 4788 6405 7432 8606
0135 1187 3266 4916 6483 7509 8767
0252 1422 3340 5057 6485 7749 8792
0331 1429 3486 5127 6757 7758 8800
0352 1915 3756 5169 6773 7810 8865
0371 1962 3766 5183 6881 7918 9178
0475 2200 3768 5317 6915 7981 9248
0624 2262 3851 5440 6916 8012 9537
0641 2329 3912 5465 6989 8139 9829
0795 2532 4180 5562 7009 8227 9956
0929 2618 4199 5617 7091 8241
0995 2782 4301 5809 7173 8272
1038 2898 4399 5928 7255 8300
1108 2967 4409 5935 7397 8529
1144 3227 4619 6005 7417 8580

ROSA DEER DIAMOND SATURDAY : Draw No:186 DrawDate on:05/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 264113
2nd Prize Rs.7,000/- 89951
3rd Prize Rs.3,500/-
02309 02968 09283 28119 39232
41119 47080 77325 87978 99805
4th Prize Rs.200/-
0141 0614 2435 4265 4615 4697 5219
6175 7333 8588
5th Prize Rs.100/-
1449 2318 2893 3011 3727 3869 4298
4499 6144 7265
6th Prize Rs.50/-
0094 2054 3180 4877 6639 8232 9402
0529 2187 3202 4905 6682 8323 9430
0651 2195 3268 4955 6941 8335 9464
0944 2277 3300 4987 6946 8525 9574
1056 2311 3524 5198 7082 8699 9659
1176 2421 3636 5226 7134 8912 9729
1189 2426 3875 5321 7286 8935 9819
1272 2704 4255 5632 7315 8974 9823
1430 2717 4280 5659 7486 9023 9888
1498 2745 4347 5824 7621 9029 9980
1562 2788 4505 6115 7736 9092
1716 2906 4588 6342 7815 9111
1795 3078 4607 6355 7906 9154
1847 3084 4745 6463 7930 9162
2007 3149 4836 6562 8148 9245

DEER SERIES
1st Prize Rs.50,000/- 673256
2nd Prize Rs.7,000/- 43626
3rd Prize Rs.3,500/-
04297 05350 10698 20878 25711
25958 36345 69233 85422 87076
4th Prize Rs.200/-
0041 2210 2908 4492 5415 5837 7170
8883 9167 9536
5th Prize Rs.100/-
0413 0877 2405 2813 4793 5182 6751
8474 8750 9049
6th Prize Rs.50/-
0084 1634 3222 4375 5704 7542 9243
0090 1666 3274 4582 5777 7571 9280
0103 1845 3308 4625 5811 7583 9376
0175 1850 3470 4663 5815 7780 9605
0486 1981 3495 4800 5883 7847 9650
0533 2033 3531 4864 5953 8005 9756
0628 2047 3586 5062 6050 8022 9766
0724 2114 3637 5087 6090 8062 9825
0920 2344 3709 5088 6386 8314 9870
0926 2533 3884 5184 6671 8483 9873
0957 2542 3916 5323 6761 8492
1121 2583 3927 5325 6768 8732
1214 2607 3959 5420 6898 8860
1512 2656 4043 5442 7044 9181
1537 3220 4094 5482 7213 9241

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:186 DrawDate on:05/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 869287
2nd Prize Rs.7,000/- 23456
3rd Prize Rs.3,500/-
07476 09057 29270 39826 44809
46564 48222 56140 82018 93243
4th Prize Rs.200/-
1398 2246 3236 4291 4307 5687 7317
7925 9263 9978
5th Prize Rs.100/-
1248 2373 3135 4789 5907 6961 8684
8764 9236 9310
6th Prize Rs.50/-
0017 2175 3856 5126 6489 7529 9014
0128 2180 3965 5236 6827 7575 9199
0328 2557 4047 5241 6844 7874 9278
0335 2757 4080 5271 6903 7965 9360
0612 2759 4148 5314 6953 8057 9465
0632 2894 4178 5461 7094 8085 9474
1008 2924 4201 5528 7107 8128 9654
1046 2950 4335 5597 7109 8479 9694
1205 3106 4435 5739 7178 8567 9949
1382 3177 4530 5854 7190 8620 9981
1436 3392 4655 5884 7211 8648
1469 3552 4810 5987 7277 8687
1509 3622 4927 6167 7288 8828
1654 3695 4953 6188 7349 8849
1916 3705 5123 6396 7485 8906

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 626137
2nd Prize Rs.7,000/- 57065
3rd Prize Rs.3,500/-
01025 03501 29467 41827 44893
50452 53228 71774 91702 97859
4th Prize Rs.200/-
0201 1740 1921 4644 5300 6211 6650
7339 8322 9627
5th Prize Rs.100/-
0501 1027 5264 5452 5497 5927 6469
6984 7494 9750
6th Prize Rs.50/-
0011 1404 2927 4548 5955 7774 9210
0045 1612 2978 4651 5957 7872 9333
0080 1616 3062 4824 6104 7887 9392
0312 1683 3271 4974 6231 8089 9404
0359 1826 3277 5113 6319 8229 9601
0465 1927 3381 5119 6468 8288 9651
0531 1949 3602 5164 6805 8363 9672
0635 1975 3606 5202 6838 8462 9863
0870 1997 3652 5275 6977 8521 9952
0991 2126 3660 5359 7002 8569 9963
1116 2188 3668 5368 7079 8585
1206 2322 3721 5447 7215 8668
1232 2371 3760 5569 7328 8804
1253 2511 3793 5827 7605 8830
1294 2670 3871 5933 7753 9046

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:186 DrawDate on:05/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 784606
2nd Prize Rs.7,000/- 79642
3rd Prize Rs.3,500/-
03421 21375 23800 58884 64143
70158 79182 85496 89041 93616
4th Prize Rs.200/-
0099 1369 3012 3122 3711 4914 5549
5967 6154 7628
5th Prize Rs.100/-
0551 1181 1635 2100 3176 4729 4850
5175 6086 9028
6th Prize Rs.50/-
0020 1804 3313 4489 6148 7206 9005
0109 1821 3394 4638 6168 7310 9027
0145 2351 3454 4753 6227 7423 9149
0274 2352 3487 4920 6254 7503 9171
0881 2450 3811 5053 6312 7584 9362
0895 2546 3881 5082 6336 7598 9411
0952 2571 4010 5453 6411 7600 9462
1076 2621 4060 5498 6482 7617 9587
1101 2657 4085 5623 6627 7711 9903
1184 2903 4190 5708 6733 7739 9941
1316 2980 4237 5738 6771 7987
1353 3017 4271 5793 6825 8328
1376 3098 4305 5797 7050 8399
1414 3184 4337 6015 7122 8442
1607 3273 4360 6075 7202 8880


VISHNU SERIES
1st Prize Rs.50,000/- 315257
2nd Prize Rs.7,000/- 38743
3rd Prize Rs.3,500/-
10545 15824 21155 28847 33312
43480 43795 51480 64322 64880
4th Prize Rs.200/-
1213 2321 3598 4182 5479 7331 7445
8032 8753 9818
5th Prize Rs.100/-
0424 0979 2006 3263 4292 4977 5396
5896 7030 7905
6th Prize Rs.50/-
0215 1645 3096 4642 6362 7748 9013
0579 1764 3114 4842 6388 7861 9016
0670 2109 3206 4851 6432 7895 9063
0683 2124 3257 4944 6497 7954 9088
0757 2192 3732 4969 6523 8004 9141
0816 2362 3923 5225 6814 8040 9166
0823 2447 3940 5324 6904 8251 9470
0879 2486 4013 5340 6906 8389 9472
0963 2515 4212 5621 7000 8433 9785
1051 2600 4217 5790 7031 8532 9803
1147 2732 4228 5992 7051 8759
1334 2760 4338 6044 7212 8783
1426 2925 4369 6085 7280 8940
1491 2933 4508 6280 7464 8978
1534 2976 4609 6311 7487 9010

SWARNALAXMI GOLD SATURDAY
Draw No:186 DrawDate on:05/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 241595
2nd Prize Rs.7,000/- 35554
3rd Prize Rs.3,500/-
20044 21057 31957 44375 58053
71116 71832 86497 90919 96389
4th Prize Rs.200/-
0207 2216 2805 3863 4065
6277 6982 8594 8774 9767
5th Prize Rs.100/-
1346 1435 1456 2564 3961
4091 5633 6765 8917 9667
6th Prize Rs.50/-
0106 0845 1352 1912 2613 3134 3729 4580 5132 5913 6554 7385 8459 8946 9685
0350 0918 1444 2016 2823 3146 3910 4647 5163 6014 6567 7415 8539 9038 9922
0609 0976 1452 2045 2912 3183 3932 4819 5191 6026 6593 7528 8658 9039
0643 1029 1535 2097 2931 3187 4116 4979 5205 6138 6675 7684 8749 9068
0681 1242 1538 2128 3037 3331 4412 4990 5446 6243 6716 7692 8778 9267
0791 1275 1848 2208 3101 3414 4513 4991 5450 6346 6968 7947 8786 9426
0832 1302 1880 2479 3130 3656 4558 5111 5705 6435 7014 8071 8942 9493

లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎకు 300 సీట్లు ఖాయం

అగర్తలాలో బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా



అగర్తల, జనవరి 5: పశ్చిమ బెంగాల్, ఈశాన్య ప్రాంతం నుంచి దాదాపు 50 సీట్లతోసహా లోక్ సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ 300 స్థానాలను కైవశం చేసుకుంటుందని బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా శనివారం అన్నారు. అన్ని రాష్ట్రాల శాఖల నుంచి వచ్చిన వచ్చిన సమాచారం ఆధారంగా విస్తృతస్థాయిలో ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించే పనిలో పార్టీ యంత్రాంగం నిమగ్నమై ఉందని ఆయన అన్నారు. 'ప్రధానమంత్రి నరేంద్రమోడీకిగానీ, ఎన్‌డిఎకుగానీ ఎదురులేదు. లోక్‌సభ ఎన్నికల్లో మనం 300 సీట్లను గెలువబోతున్నాం' అని అమిత్‌షా అగర్తలతో అన్నారు. పార్టీ సంస్థాగత అంశాలను పరిశీలించడానికి సీనియర్ ఆఫీస్ బేరర్ల బృందంతోపాటు అమిత్ షా అగర్తలకు వచ్చారు. వివేకానంద స్టేడియంలో భారీగా హాజరైన పార్టీ ప్రిస్తా ప్రముఖ్స్ సమావేశంలో ఆయన పార్టీ సంస్థాగత అంశాలతోపాటు రాజకీయ స్థితిగతులపై ప్రసంగించారు. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో విశేషమైన విజయం వెనుక పార్టీ కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. ముఖ్యమంత్రి విప్లవ్‌కుమార్‌దేవ్ నేతృత్వంలో త్రిపురలో అన్నివిధాలా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయనను మీడియా సమావేశంలో అమిత్‌షా ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 129 పథకాల ద్వారా రాష్ట్రం ఎంతగానో లబ్ధిపొందిదని, అలాగే కేంద్రం సహకారంతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల జీవనస్థితిగతులు మారుతాయన్నారు. త్రిపురలో తాము ఇచ్చిన ఎన్నికల హామీల్లో చాలావరకు ఇప్పటికే నెరవేర్చామని ఆయన అన్నారు. బిజెపిని 'మహాగట్‌బంధన్'లోకి నెట్టాలని కాంగ్రెస్ యత్నాలను అమిత్‌షా తిప్పికొట్టారు. వారి యత్నాలేవీ విజయవంతం కావని అన్నారు. మీడియా ప్రశ్నలకు ఆయన బదులిస్తూ ఈశాన్యంలో 21 గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే పశ్చిమబెంగాల్‌లో కనీసం 23 సీట్లు కైవశం చేసుకుంటామన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడి హోదాలో లోక్‌సభ ఎన్నికల కంటే ముందే ఈశాన్యంతోపాటు అన్ని రాష్ట్రాలను సందర్శించాల్సిన అవసరం ఉందన్నారు. 'బిజెపి అంటేనే అభివృద్ధి అని అర్థమని, వివిధ సంక్షేమ పథకాల కింద 22 కోట్ల కుటుంబాలు తమ సుపరిపాలనలో లబ్ధి పొందాయ'ని ఆయన అన్నారు. అలాగే రామమందిర్ అంశంపై మాట్లాడుతూ ఈ అంశం సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. అయోధ్యలో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించడంలో సహాయకారిగా ఉండాలని బిజెపి కృతనిశ్చయంతో ఉందన్నారు.

అవసరమైతే.. యుద్ధానికి సన్నద్ధంకండి

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సైనికదళాలకు ఆదేశం



షాంఘై, (చైనా) జనవరి 5: దక్షిణచైనా సముద్ర జలాల్లోప్రాదేశిక వివాదాలకు సంబంధించి పెరుగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా అవసరమైతే యుద్ధానికి సన్నద్ధం కావాలని చైనా అధ్యక్షుడు గ్జిజిన్ పింగ్ తమ దేశ సైనికదళాలను అప్రమత్తంచేస్తూ సంకేతాలిచ్చారు. ప్రాదేశిక జలవివాదాల్లో చైనా తన పట్టును మరింత పెంచుకుంటున్నది. ఇప్పటికే దక్షిణచైనా సముద్ర జలాలప్రాంతం తమదేనని చెపుతూ వస్తున్న చైనా ఈ ప్రాంతంలో తరచూ ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నదని పొరుగు దేశాల అధినేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. వాణిజ్యం నుంచి తైవాన్‌కు ఉన్న హోదా వరకూ వివాదాలు చెలరేగుతున్నాయి. చైనా సాయుధ దళాలు అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని, అవసరమైతే యుద్ధానికిసైతం సిద్ధం కావాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ మిలిటరీ అధిపతుల సమావేశంలో పేర్కొన్నారు. అమెరికాతో ఉన్న వాణిజ్యవివాదాలకుతో దక్షిణచైనా ప్రాదేశిక జలాలపై తరచూ రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలు చెలరేగుతున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా వాణిజ్యంనుంచి తైవాన్‌ప్రత్యేక హోదా వరకూ అన్ని అంశాలపైనా చైనా తమదే అధికారం పట్టు అని ప్రకటిస్తూవస్తున్న సంగతి తెలిసిందే. జిన్‌పింగ్ టాప్ మిలిటరీ అధికారుల సమావేశంలో మాట్లాడుతూ సాయుధశక్తులు మన దేశ ప్రాదేశిక ప్రాంతాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని, పెరుగుతున్న అన్ని సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. అధికారిక వార్తా సంస్థ గ్జిన్‌హువా ఒక కథనాన్ని ప్రచురించింది. కేంద్ర మిలిటరీ కమిషన్ ఛైర్మన్‌కూడా అయిన జిన్‌పింగ్ సాయుధ దళాలు ముందుగానే వ్యూహాలను రూపొందించుకుని కొత్త శకానికి సిద్ధం కావాలని, తప్పనిపరిస్థితులు వస్తే యుద్ధానికిసైతం సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ శతాబ్దంలో ఎన్నడూ చూడని పెద్ద మార్పులను ప్రపంచం ఎదుర్కొంటున్నదని, చైనా ఇప్పటికీ ఒక కీలకమైన వ్యూహాత్మక అభివృద్ధి అవకాశం కలిగి ఉందని దక్షిణచైనా సముద్ర జలాలనే ఉటంకిస్తూ జిన్‌పింగ్ పేర్కొన్నారు. సాయుధశక్తులు తక్షణమే అత్యవసర పరిస్థితుల్లో సైతం సన్నద్ధం కావాల్సి ఉంటుందని, వారి వారి సంయుక్త కార్యకలాపాల సామర్థ్యం, నైపుణ్యం కొత్త మార్గాల్లో తుదముట్టించే విధానాలు మరింత నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. తైవాన్‌తో తిరిగి పునరేకీకరణ హక్కులు చైనాకు కలిగి ఉన్నాయన్న జిన్‌పింగ్ వ్యాఖ్యలు ఈప్రాంతంలో మరింత ఉద్రిక్తతలను పెంచాయి. తైవాన్ స్వాతంత్ర్యాన్ని కట్టడిచేసే హక్కులుసైతం కలిగి ఉన్నట్లు జిన్‌పింగ్ ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసియా రీ-అస్యూరెన్స్ ఇనిషియేటివ్ చట్టంపై సంతకం చేసిన కొన్ని రోజులకే జిన్‌పింగ్ ఈప్రకటన చేయడంతో ఈప్రాంతంలో ఉద్రిక్తతలు నెలకొనేందుకు అవకాశం కలిగింది. అమెరికా ఈ తైవాన ద్వీపరక్షణకు కట్టుబడి ఉంటుందని అమెరికా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

బెంగళూరు సెంట్రల్ నుంచి స్వతంత్రుడిగా పోటీ

సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి దిగుతున్న ప్రకాష్‌రాజ్



హైదరాబాద్, జనవరి 6: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బెంగళూరు సెంట్రల్‌లోక్‌సభా నియోజకవర్గంనుంచి తాను స్వతంత్ర అభ్యర్థిగాపోటీచేస్తున్నట్లుప్రకాష్‌రాజ్ స్పష్టంచేసారు. మరికొద్దిరోజుల్లోనే మీడియాతో పూర్తి వివరాలు చెపుతానని ఆయన పేర్కొన్నారు. శనివారం ట్విట్టర్‌లో తనరాజకీయ అరంగేట్రంపై ఆయన సంక్షిప్త సమాచారం విడుదలచేసారు. త్వరలోనే తన ఎన్నికల ప్రణాలికలను సైతం వివరిస్తానన్నారు. దక్షిణాది చలనచిత్రరంగంలో విలక్షణ నటునిగా ఉన్న ప్రకాష్‌రాజ్ ప్రధాని నరేంద్రమోడీని, భారతీయ జనతాపార్టీపైనా తరచూ విమర్శలు చేస్తూ వార్తల్లోనిలిచారు. ఈ ఏడాది ఒకటవ తేదీనే తన రాజకీయ ప్రవేశంపై ప్రకటన చేసారు. 53 ఏళ్ల ప్రకాష్‌రాజ్ మాట్లాడుతూ అబ్‌కీబార్ జనతాకీ సర్కార్ అంటూ ఆయన మేనెలలోనే ఎన్నికలకోసం తాను కార్యాలయం ప్రారంభిస్తానని అన్నారు. జాతీయ అవార్డు విజేత అయిన ప్రకాష్‌రాజ్ ట్విట్టర్ వేదికగా ఈ ప్రకటనచేసారు. కొత్త ప్రారంభం, మరింత బాధ్యత, మీ మద్దతుతో రానున్న పార్లమెంటు ఎన్నికల్లోనే స్వతంత్ర అభ్యర్థిగాపోటీచేస్తున్నానని వెల్లడించారు. జర్నలిస్టు స్నేహితురాలు గౌరి లంకేష్ హత్యపై ఆయన తరచూప్రభుత్వ తీరునుసైతం దనుమాడారు. 2017 సెప్టెంబరులోనే తన నివాసం వద్ద గౌరీ లంకేష్ హత్యకు గురయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్రమోడీని విమర్శిస్తుండటం వల్లనే తనకు బాలివుడ్ నిర్మాతలు అవకాశాలు ఇవ్వడం మానేసారని ఆయన అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ శుక్రవారం ప్రకాష్‌రాజ్‌కు తన మద్దతును ప్రకటించింది. ప్రకాష్‌రాజ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆప్ నేత మనీష్ సిసోడియా వెల్లడించారు. దక్షిణాదిలో రజనీకాంత్, కమల్‌హాసన్‌ల తర్వాత రాజకీయాల్లోనికి అరంగేట్రంచేస్తున్న మూడో నటుడుగా ప్రకాష్ రాజ్ నిలిచారు.

సార్వత్రిక ఎన్నికలకు ఎస్‌పి, బిఎస్‌పి టైఅప్

రెండు పార్టీల అధినేతలు సూత్రప్రాయ అంగీకారం



లక్నో, జనవరి 5: సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకు ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ, బహుజన్ సమాజ్ పార్టీలు సూత్రప్రాయంగా అంగీకరించాయి. అఖిలేష్ యాదవ్, మాయావతిలు రాన్ను ఎన్నికల్లో కూటమి పరిధిలోనికివచ్చేందుకు కాంగ్రెస్ పార్టీని కలుపుకోవాలా వద్దా అన్న అంశంపై తర్వాత నిర్ణయిస్తారు. అంతేకాకుండా చిన్నపార్టీలైన ఐఎన్‌ఎల్‌డి వంటి వాటినిసైతం చేర్చుకోవాలని నిర్ణయించారు. ఈనెలలోనే ఈ రెండుపార్టీలమధ్య జరిగే ఒప్పందంపై ప్రకటన వెలువడుతుందని ఎ స్‌పి జాతీయ ప్రతినిధి రాజేంద్ర చౌదరి వెల్లడించారు. ఎస్‌పి అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, బిఎస్‌పి చీఫ్‌మాయావతిలు సూత్రప్రాయంగా ఆమోదించారని, కొన్ని దఫాలుగా జరిగిన సమావేశాల అనంతరం అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 4న కూడా వారు ఢిల్లీలో సమావేశమయ్యారని అన్నారు. చిన్నపార్టీలనుసైతం కూటమిలోనికి ఆహ్వానించాలనిచూస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రీయ లోక్‌దళ్‌నుసైతం ఆహ్వానిస్తామని పశ్చిమ యుపి ప్రాంతంలో ఈపార్టీకి పట్టున్నదని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీని ఈ కూటమిలోనికి ఆహ్వానించడంపై తర్వాత చర్చిస్తామని వెల్లడించారు. అయితే అమేథి, రాయ్‌బరేఇల్లో అభ్యర్థులను మాత్రం పోటీకి దించదని, ఈ రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, యుపిఎ ఛీఫ్‌సోనియా గాంధీలు పోటీచేస్తున్న సంగతి తెలిసిందేనని ఆయన అన్నారు. బిజెపి ఈ రెండుపార్టీల ఒప్పందాన్ని అవకాశవాద రాజకీయంగా పేర్కొన్నది. ప్రజావ్యతిరేకమైన కూటమి అని బిజెపి ఉత్తరప్రదేశ్‌లో రానున్న లోక్‌సభ ఎన్నికల్లోనే భారీ విజయం సాధించడంఖాయమని పార్టీ ప్రతినిధి హీరోబాజ్ పాయ్ విలేకరులకు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌నుంచి లోక్‌సభకు 80 మంది ఎంపిలు ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతిపక్ష పార్టీలు అన్నికలిసి బిజెపిని మూడు లోక్‌సభ ఉప ఎన్నికల్లోను ఓడించింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 71 స్థానాలు గెలుపొంది 42.63శాతం ఓట్లను సాధించింది. బిజెపి మిత్ర పక్షం అప్నాదళ్ రెండు సీట్లుసాధించింది. ఎస్‌పి ఐదు స్థానాలు 22.35శాతం ఓట్లతో సాధించింది. బిఎస్‌పి ఒక్క స్థానాన్ని గెలవకపోయినా 19.77 శాతం ఓట్లను సాధించింది కాంగ్రెస్ పార్టీ రెండు సీట్లను సాధించి 7.53 శాతం ఓట్లను రాబట్టింది.

నయీం కేసులో జాప్యానికి కారకులెవరు?

ఆస్తుల జప్తునకు ఐటిశాఖ కసరత్తులు

పోలీసుల విచారణ ముగియకుండా సాధ్యం కాదంటున్న నిపుణులు

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దంన్నర కాలం పాటు తిరుగులేని నేర సామ్రాజ్యం నిర్వహించి రెండున్నరేళ్ల క్రితం పోలీసు ఎన్ కౌంటర్‌లో హతమైన గ్యాంగ్‌స్టర్ నయీం కేసు విచారణ ఎప్పటికప్పుడు జాప్యం కావడానికి కారకులెవరనేది తెలియడం లేదు. నయీం కేసును ఓవైపు రాష్ట్ర పో లీసు శాఖ మరోవైపు ఆదాయపు పన్ను శాఖ ఇంకోవైపు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ శాఖ వేరు వేరుగా విచారిస్తున్నా ఇవన్నీ ఏ స్థాయిలో వుందన్న విషయం అం తు చిక్కడం లేదు. నయీం కేసును విచారిస్తున్న పోలీసు శాఖ తమ దర్యాప్తును దాదాపు ముగించినా తుది దశలో ఊగిసలాడుతోందనే విమర్శలు వున్నాయి. ఇక ఐటి, ఈడి విచారణలు సైతం ఇలాగే వుందనే వాదనలు వున్నాయి. ఇక తాజాగా నయీం కేసులో రంగంలో దిగిన ఆదాయపు పన్ను శాఖ అతను ఆక్రమించిన భూములు, ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. అయితే నయీం కేసు విచారణ ముగియక ముందు అతని చెరలో వున్న ఆస్తులను ఐటి శాఖ జప్తు చేయడం అంత సులువు కాదని న్యాయ నిపుణులు అంటున్నారు. ఇదే సమయంలో నయీం బాధితులు వేల సంఖ్యలో వుండడం, వీరంతా ఈ ఆస్తులు తమవేనని వాదిస్తుండడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధితులకు అండగా వుండడంతో ఆస్తుల జప్తు వ్యవహారం ఐటి శాఖకు తలనొప్పులు తెచ్చి పెట్టేదిగా వుందని వాదనలు వినిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మాఫియా కార్యకలాపాలు నిర్వహించి వ్యాపార వర్గాలతో పాటు రాజకీయ వర్గాలను హడలెత్తించి వందల కోట్ల రూపాయలను సంపా దించి, సొంతంగా ప్రైవేటు సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసుకుని పలుచోట్ల చాలా కాలంపాటు సమాంతర ప్రభుత్వాన్ని కూడా నడిపిన గ్యాంగ్‌స్టర్ నయీం వ్యవ హారం మరోసారి తెరపైకి వచ్చింది. 2016 ఆగస్టు నెలలో పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ ప్రాంతంలో పోలీసు కాల్పుల్లో నయీం హతమవడం తెలిసిందే. మొదట నక్సలైట్‌గా జీవితం ప్రారంభించి ఆ తరువాత పోలీసు ఇన్‌ఫార్మర్‌గా మారి పోలీసులతో చేతులు కలిపిన నయీం అనంతర కాలంలో మాఫియా డాన్‌గా ఎదగడం సినిమా కథకు ఏ మాత్రం తీసిపోదని చెప్పాలి. ఈ క్రమంలోనే ఉమ్మడి ఎపి హయాంలో దశాబ్దంన్నర కాలం పాటు అనేక వర్గాలను న యీం తన గ్యాంగ్‌తో హడలెత్తించి తెలంగాణలోని అనేక జిల్లాలలో సరికొత్త సా మ్రాజ్యాన్ని నెలకొల్పి హంతక ముఠాలను ఏర్పాటు చేసుకుని అనేక హత్యలు చేయడంతో పాటు అంతకు మించిన అరాచకాలకు పాల్పడిన వైనం సంచలనం రేపాయి. ఈ క్రమంలో అతను వేలాది ఎకరాల భూములను ఆక్రమించి వందల కోట్ల రూపాయలను సంపాదించడంతో పాటు అడ్డువచ్చిన వారి అతి కిరాతకంగా హత్యచేయడం వరకు ఎదిగాడు. తన సెటిల్మెంట్ల కోసం రంగారెడ్డి, నల్లగొండ పరిధుల్లో ఓఆర్ఆర్‌కు సమీపంలో గల ఓ గ్రామంలో రహస్య స్థావరం ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు సాగించే వాడని అతని అరాచకాలపై విచారించిన సి ట్ తేల్చింది. తన వద్దకు సెటిలె ్మంట్లకు వచ్చే వారిని ఎదురుగా ఎకె 47 మొదలుకొని పదుల సంఖ్యలో తుపాకులు, గొడ్డళ్లు, వేట కొడవళ్లు, బాంబులు, ఆరడుగులకు పైబడి మంచి శరీర సౌష్టవంతో వున్న పహిల్వాన్లను వుంచే వాడు. దీంతో సెటిల్మెంట్ల కోసం వచ్చే వారు ఈ దృశ్యాలను చూడగానే బెదిరిపోయి నయీం చెప్పినట్లు మసులుకుని అతడు ఎంత చెబితే అంత అన్నట్లు అంగీకరించే వారు. చాలా సందర్భాలలో సెటిల్మెంట్లకు రానివారిని అనుచరుల చేత బలవంతంగా తీసుకువచ్చి ఇదే దృశ్యాలతో హడలెత్తించి వారిని ఒప్పించేవాడని తేలింది. కొన్నిసార్లు సెటిల్మెంట్లకు వచ్చే వారిని భయపెట్టేందుకు నయీం గాలిలో తుపాకులను కాల్చేవాడు. నయీం ఎన్‌కౌంటర్ తరువాత అతని అరాచకాలు అనేకం వెలుగు చూశాయి. ఇందులో పసి బాలలపై అతని వికృత లైంగిక చర్యలు, వారి కిరాతక హత్యలు మరింత సంచలనం రేపాయి. నయీం ఎన్‌కౌంటర్ తరువాత చోటుచేసుకున్న అనేక పరిణామాలు అనేక మలుపులు తిరగడంతో పాటు రాజకీయ, పోలీసు వర్గాలకు ఇందులో ప్రమేయం వున్నట్లు వార్తలు రావడం తీవ్ర ప్రకంపనలు రేపాయి. నయీంతో అంటకాగినట్లు సీనియర్ ఐపిఎస్ అధికారులు, ఐఎఎస్ అధికారులతో పాటు రాజకీయ నేతలపై ఆరోపణలు రాగా ఇందులో కేవలం శాసనమండలి ఛైర్మన్ నేతి విద్యాసాగర్‌పైన మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదైనా తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విద్యాసాగర్‌ను సిట్ అధికారులు విచారించారని వార్తలు వచ్చినా ఇదంతా అబద్ధమని ఆయన ఖండించారు. ఇదే సమయంలో నయీంకు సహకరించినట్లు ఆధారాలతో రుజువు కాబడిన ఐదుగురు పోలీసులపై సర్కారు కొన్ని నెలల పాటు ఉద్యోగాలకు దూరంగా వుంచి తిరిగి విధుల్లో చే ర్చుకుంది. మొత్తం మీద నయీం కేసును విచారించిన సిట్ అధికారులు 227 కేసులు నమోదు చేయగా ఇదే సమయంలో 128 మందిని అరెస్టు చేయడంతో పాటు 109 మందిని కస్టడీలోకి తీసుకుని విచారించారు. దీంతో 895 మంది సాక్షులను విచారించారు. దీంతో పాటు తొమ్మిది కేసుల్లో ఛార్జిషీటు దాఖలు చేయగా 22 కేసుల్లో విచారణ పూర్తి అయ్యింది. మిగతా కేసులకు సంబంధించిన ఛార్జిషీటులను దాఖలు చేసేందుకు సిట్ అధికారులు రెడీ అవుతున్నారు. నయీం వ్యవ హారంలో అతనికి సహకరించిన 14 మంది కరుడుగట్టిన నేరగాళ్లపై పిడి అమలు చేసి జైలుకు పంపారు. మొత్తం మీద నయీం కేసులో సిట్ సాధించిన పురోగతి ఇది. ఈ కేసు విచారణ మూడు నెలల వ్యవధిలో ముగిస్తామని గత ఏడాది క్రితం పోలీసు ఉన్నతాధికారులు ప్రకటించినా ఇంత వరకు ముగించలేదు.

నయీం ఆస్తుల స్వాధీనానికి ఐటి శాఖ ప్రయత్నాలు ఫలించేనా?


కాగా నయీం కేసులో ఐటి, ఈడి విభాగాలు సొంతంగా విచారణ చేబట్టినా ఇది ఏ స్థాయిలో వుందనేది తెలియరావడం లేదు. నయీం అక్రమ ఆస్తులపై వివ రాలు ఇవ్వాలని అతని సతీమణి సహా బంధువులకు, అనుచరులకు ఐటి శాఖ తాఖీదులు జారీ చేసినా ఇందులో ఐదారుగురు మాత్రమే ఐటి అధికారులకు వివ రాలు అందించారు. నయీం కేసులో ఏడాదిన్నరగా ఐటి శాఖ విచారణ సాగినా ఇది ఎంత వరకు వచ్చిందనేది పోలీసు శాఖకు కనీస సమాచారం లేక పోవడం గమనార్హం. నయీం అక్రమాస్తుల విలువ 1200 కోట్ల రూపాయల వరకు వుంటుందని అంచనా వేసిన ఐటి శాఖ వీటిని స్వాధీనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేయసాగింది. ఈ విషయమై కోర్టు అనుమతి కోసం ఐటి శాఖ ఎదురు చూడసాగింది. అయితే నయీం అక్రమాస్తుల స్వాధీనం ఐటి శాఖ అనుకున్నంత సులభం కాదని న్యాయ నిపుణులు అంటున్నారు. నయీం అ క్రమాస్తులన్నీ బినామీ వ్యక్తుల పేరిట వుండడం, ఆ ఆస్తులు తమవేని వందలాది మంది నయీం బాధితులు పోలీసులను ఆశ్రయించడం, ఈ విషయంలో రాష్ట్ర సర్కారు బాధితులకు అండగా వుంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం ఐటి శాఖకు కొత్త చిక్కులు తెచ్చి పెడతాయని నిపుణులు అంటున్నారు. నయీం కేసులో అతని చెరలో వున్న ఆస్తులు వాస్తవానికి ఎ వరిదనే దానిపై ఈ కేసును విచారిస్తున్న సిట్ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆస్తులపై ఎలాంటి లావాదేవీలు జరపరాదని రిజి స్ట్రేషన్ శాఖకు సిట్ చేసిన వినత్కిఇ చుక్కెదురయ్యింది. న్యా యస్థానం నుంచి ఆదేశాలు లేనిదే తాము ఏమీ చేయలేమని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఈ ఆస్తులను ఐటి శాఖ ఎలా స్వాధీనం చేసుకుంటుందని న్యాయ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ ఐటి శాఖ నయీం ఆస్తులను జప్తు చేస్తే దీని పై న్యాయపరమైన చిక్కులను ఎదుర్కోవాల్సి వుంటుందని వారంటున్నారు. మొత్తం మీద నయీం వ్యవహారంలో ఆరు నెలల తరువాత కదలిక వచ్చింది. ఈసారి ఐటి శాఖ నుంచి కదలిక రాగా దీని ముగింపు ఎలా వుంటుందో చూడాలి.

ఇసుక అక్రమ తవ్వకాల కేసులో సిబిఐ సోదాలు

ఏకకాలంలో 12 చోట్ల తనిఖీలు



లక్నో, జనవరి 5: అక్రమ ఇసుకతవ్వకాలపై అందిన ఫిర్యాదులతో కేంద్రదర్యాప్తుసంస్థ సిబిఐ ఉత్తరప్రదేశ్, ఢిల్లీల్లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. రెండురాష్ట్రాల్లోను అనేక కేంద్రాల్లోను, జిల్లా కేంద్రాల్లోను ఈ దాడులు నిర్వహించింది. వాటిలో జలౌన్, హారిర్‌పూర్, లక్నో వంటి ప్రనాంతాలతోపాటు దేశరాజధాని ఢిల్లీకూడా ఉంది. శరనివారం మొత్తం 12 ప్రాంతాల్లో సిబిఐ దర్యాప్తుచేసిందని సమాచారం. సీనియర్ అధికారులు,ఐఎఎస్ అధికారి బి.చంద్రకళ వంటి వారి ఇళ్లల్లో కూడా తనిఖీలుచేసారు. ఇటీవలికాలంలోసోషల్‌మీడియాలో చంద్రకళ అవినీతిపై పెద్ద ఎత్తున వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ తనిఖీలు బహుళజిల్లాల్లో జరిగాయి. సిబిఐ ఈ కేసును అలహాబాద్ హైకోర్టు ఆదేశాలమేరకు టేకప్‌చేసింది. రికార్డులు తీసుకున్న వెంటనే పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా ఆకస్మిక సోదాలు ఏకకాలంలో నిర్వహించింది. అలాగే ఈ అక్రమమైనింగ్‌కు సంబంధించి ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్‌ను సైతం ప్రశ్నించనున్నట్లు తేలింది. యాదవ్ అప్పట్లో గనులశాఖను 2012 నుంచి 2013వరకూ అదనపు బాద్యతలు నిర్వహించారు. మరో మంత్రి గాయత్రిప్రసాద్‌ప్రజాపతిని సైతం సిబిఐ సమన్లు జారీచేసి విచారణకు రమ్మని సూచించింది.



క్రిస్టియన్ మైఖేల్‌కు జ్యుడీషియల్ కస్టడీ

న్యూఢిల్లీ, జనవరి 5: వివిఐపి అగస్టా వెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ కొనుగోళ్ల కుంభకోణాలకు సంబంధించి సిబిఐ,ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అదుపులో ఉన్న మధ్యవర్తి క్రిస్టియన్ మైఖేల్‌ను ఢిల్లీకోర్టు జుడిషియల్ కస్టడీకి పంపించింది. మనీలాండరింగ్‌కేసుకు సంబంధించి ఇడి మైఖేల్‌ను తమ కస్టడీకి అప్పగించాలని కోరింది. శనివారం ఈ పిటిషన్లు విచారించిన ఢిల్లీకోర్టు మధ్యదళారి క్రిస్టియన్ మైఖేల్‌కు జ్యుడిషియల్ కస్టడీని పొడిగించింది. మైఖేల్‌ను స్పెషల్‌జడ్జి అరవింద్‌కుమార్ వద్ద హాజరుపరిచారు. మనీలాండరింగ్ ఆరోపణలపై మైఖేల్‌ను కోర్టుకు తెచ్చారు. దుబాయినుంచి ఇటీవలే మైఖేల్‌ను భారత్‌కకు రప్పించారు. గత ఏడాది డిసెంబరు 22వ తేదీన ఇడి, సిబిఐ అధికారులు అరెస్టుచేసారు. అంతేకాకుండా ఏడురోజులపాటు ఇడి కస్టడీకి పంపించారు. అంతకుముందు మైఖేల్‌ను సిబిఐకేసులో అరెస్టుచేసి తీహార్‌జైలులో ఉంచారు.

మహిళా స్వయం సహాయక బృందాలకు రూ. 3 లక్షల వరకు

వడ్డీ లేని రుణాలు: నవీన్ పట్నాయిక్



పూరి, జనవరి 5: ఒడిశాలోని మహిళా స్వయం సహాయక బృందాలకు (డబ్ల్యుఎస్‌హెచ్‌జి) రూ. 3 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయిక్ శనివారం ప్రకటించారు. రాష్ట్రంలో దాదాపు ఆరు లక్షల మహిళా స్వయం సహాయక బృందాలు ఉన్నాయి. 'మిషన్ శక్తి' సమావేశంలో ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయిక్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక బృందాలు వడ్డీలేని రుణాలు పొందుతారని తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను' అని అన్నారు. ఈ సభకు దాదాపు 50వేల మంది మహిళలు హాజరయ్యారు. ఈ పథకం ద్వారా దాదాపు 70 లక్షల మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. రూ. 4,500 కోట్లకుపైగా వ్యయమయ్యే కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను ప్రారంభించడానికి మయూర్‌భంజ్ జిల్లాలోని బారిపాదకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేరుకోవడానికి కొద్దిగంటల ముందే మహిళలకు వడ్డీలేని రుణాల ప్రకటన వెలువడింది. కాగా, ప్రధాని కార్యక్రమానికి హాజరుకాకూడదని పట్నాయిక్ నిర్ణయించుకున్నారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను డిజిటల్ సాధికారతవైపు మళ్లించడంలో భాగంగా ఆరు లక్షల మహిళా స్వయం సహాయక బృందాల్లో ఒక్కో బృందానికి మూడు వేల రూపాయల వంతున ఆర్థిక సాయాన్ని కూడా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయిక్ అందజేశారు. ఈ సభలోనే ముఖ్యమంత్రి పథకాన్ని ప్రారంభించడమే కాకుండా కొత్తగా మూడు లక్షల స్వయం సహాయక బృందాలకు ఒక్కో బృందానికి రూ. 15వేల వంతున మూల ధనాన్ని కూడా పంపిణీ చేశారు. అలాగే 338 బ్లాక్ ఫెడరేషన్‌లకు రివాల్వింగ్ ఫండ్‌గా రూ. 25 లక్షలను కూడా అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ. 500, సహాయకులకు రూ. 200 వంతున ప్రోత్సాహకాలను ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయిక్ సభలో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంది. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు దూకుడుగా ఉన్నాయి. ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయా, తాడో పేడో తేల్చుకుందాని చూస్తున్నాయి. ఎన్నికలకు కాస్త సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుండే పొత్తులు, అభ్యర్థుల జఎంపిక, జాబితాల విడుదల వంటి కార్యక్రమాల్లో తలమునకలై ఉన్నాయి. సరికొత్త తరహాలో ప్రజల వద్దకు చేర దిశగా ఎత్తులు వేస్తున్నాయి. ఇప్పటికే వివిధ పేర్లతో వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్, బిజెపిలు జనం వద్దకు పార్టీలన్నీ కదులుతున్నాయి. జనంలో మమేకం కావడానికి ఏదో ఒక కార్యక్రమంతో ముందుకు



వెళుతున్నాయి. అదే సందర్భంలో తమతో కలిసి వచ్చే పార్టీలతో పొత్తుల విషయమై కసరత్తు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జతకట్టిన తెలుగుదేశం (టిడిపి) మరికొన్ని పార్టీలతో కలిపి మహాకూటమిగా ఎన్నికల బరిలోకి దిగాయి. అదే పంధాను ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేయాలని తెలుగుదేశం భావిస్తోంది. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునే విషయమై వాటి మధ్య అంతర్గతంగా చర్చలు జరుగుతున్నాయి. అదే సమయంలో జనసేనతో కూడా తెలుగుదేశం ఒక అవగాహనకు రావాలని భావిస్తోంది.

ఎపిలో ఎన్నికల హడావుడి

సి.హెచ్.వి.వి. రఘుబాబు

రాష్ట్రంలో ప్రధానంగా తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్, జనసేన పార్టీలు ఓటర్లను ప్రభావితం చేస్తాయనేది రాజకీయ వర్గాల విశ్లేషణ. కాంగ్రెస్ పార్టీ ఉన్నా రాష్ట్ర విభజనకు కారణమైందనే భావన ప్రజల్లో ఇంకా చెరిగిపోలేదు. అలాగే బిజెపికి కూడా రాష్ట్రంలో చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు లేదు. ఇక టిడిపికి తమ ఓట్ల బ్యాంకుకు ఎటువంటి ఢోకా లేదని భావిస్తోంది. అయితే పార్టీలోని అసంతృప్తి వాదులు వైఎస్సార్ కాంగ్రెస్ వైపు దృష్టి సారించారు. దీనికి తగినట్లుగా సుదీర్ఘ కాలంగా పాదయాత్ర చేస్తున్న జగన్ ఎన్ని అవరోధాలు, అడ్డంకులు వచ్చినా దాన్ని కొనసాగిస్తూ ప్రజల్లో మమేకం అవుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్‌ను ఎదుర్కొనేందుకు జనసేన, కాంగ్రెస్ పార్టీలతో ఒక అవగాహనకు రావాలన్నది తెలుగుదేశం లక్ష్యంగా కన్పిస్తోంది. జనసేన పార్టీతో వైఎస్సార్ పార్టీ ఓట్లకు చెక్ పెట్టవచ్చనే దిశగా తెలుగుదేశం పావులు కదుపుతోంది. ఇందుకు జనసేనతో టిడిపి ఒక అవగాహకు వస్తే మంచిదనే దిశగా చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నారు. మరోపక్క జనసేన వామపక్షాలతో కలిసి 175 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇటీవల ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటించారు. అయితే సీఎం చంద్రబాబు ఇటీవల జనసేనతో పొత్తు విషయమై మాట్లాడినా వాటికి పవన్‌కల్యాణ్ పాయింట్ టు పాయింట్ సమాధానం చెప్పలేదు. ఇక పవన్ కల్యాణ్ పర్యటనల్లో కూడా జనం నుండి మంచి స్పందన వస్తోంది. కాగా ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఈసారి వివిధ కార్యక్రమాలతో పార్టీలన్నీ ముందస్తు ప్రచారానికి దిగాయి. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే విషయమై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నిటికంటే ముందుంది. జగన్మోహన్‌రెడ్డి సుదీర్ఘకాలం ప్రజాసంకల్ప యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలుసుకున్నారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. కడప జిల్లా ఇడుపుల పాయలో 2017 నవంబర్ 6వ తేదీన ప్రారంభమైన ఈ పాదయాత్ర ఈనెల 9వ తేదీన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వద్ద ముగియనుంది. మొత్తంగా 3,500 కిలోమీటర్ల మేర జరిగిన ఈ పాదయాత్ర 134 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2000 గ్రామాల మీదుగా సాగింది. ఈ పాదయాత్రలో 120 పబ్లిక్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ పాదయాత్రే వచ్చే ఎన్నికల్లో విజయానికి కలసి వస్తుందని పార్టీవర్గాలు గట్టి నమ్మకంతో ఉన్నాయి. అంతేకాకుండా పల్లె ప్రజల్లో పార్టీకి మరింత పునాది చేకూరేలా వైఎస్సార్‌సిపి గడపగడపకు పేరిట కార్యక్రమాన్ని చేపట్టింది. ఈమధ్యనే ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ దీన్ని మార్చి జగన్..రావాలి జగన్..పేరిట నియోజకవర్గాల్లో కలియతిరుగుతున్నారు. నేరుగా సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాలను వివరిస్తున్నారు. అధికార టిడిపి వైఖరిని





విమర్శిస్తూ కొన్ని చోట్ల ఆరోపణలు గుప్పిస్తూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే వైసిపి ఆశావహులు ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, కొన్ని నియోజకవర్గాల్లో వెనుకబడింది. పార్టీ పిలుపు మేరకు స్పందించాల్సిందేనని, నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోం అంటూ సీనియర్ నేతలు నేరుగా నియోజకవర్గ బాధ్యులను హెచ్చరిస్తున్నారు. కాగా తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండే తగిన కసరత్తును ఆరంభించింది. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల అమలు పేరిట నేరుగా గ్రామదర్శిని కార్యక్రమాన్ని నెలన్నర క్రితమే ఆరంభించారు. ఎమ్మెల్యేలతోపాటు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ల తోపాటు మిగిలిన కేడర్ అంతా గ్రామస్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి హాజరై ప్రభుత్వ పథకాలను వివరించడం చేస్తున్నారు. వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం తద్వారా ప్రజలకు మరింత చేరువకావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటి వరకూ జరిగిన గ్రామదర్శిని కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎక్కడెక్కడ పాల్గొన్నది లేనిదీ ఏ రోజుకారోజు ఆరా తీస్తున్నారు. ఒక వేళ వెనుకబడితే హెచ్చరించి మరీ పంపుతున్నారు. ఒకరంగా చెప్పాలంటే ఎమ్మెల్యేలతోపాటు స్థానిక నాయకత్వాన్ని గ్రామదర్శిని కార్యక్రమంతోనే ఎన్నికలకు తెలుగుదేశం సమాయత్తపరిచింది. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లోని వార్డుల్లో ప్రజల నుండి వ్యతిరేకత ఎదురవుతుందా లేక ప్రభుత్వ కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారా అనేదానిపై ఆరా తీస్తున్నారు. మరోపక్క చంద్రబాబునాయుడు నేతృత్వంలో ధర్మ పోరాట దీక్ష కార్యక్రమాలను జోరుగా నిర్వహిస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దీక్షను చేపట్టి ప్రజాదరణ పొందాలన్నది ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఇక జనసేన పార్టీ ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో నిర్మాణాత్మక పాత్ర కనిపించడం లేదు. అయితే జనసేన తరంగం పేరిట సరికొత్త కార్యక్రమాన్ని రూపొందించి ఇటీవల ఆరంభించింది. ఫేస్‌బుక్ లైవ్‌ను ఈ కార్యక్రమంలోనే ఓటర్లకు పరిచయం చేస్తున్నారు. అంతకంటే మించి ఎంత మంది ఓటర్లతో మమేకమయ్యారో గుర్తించి అటువంటి వారితో జనసేనాధిపతి పవన్‌కల్యాణ్ నేరుగా వీడియో కాన్ఫరెన్స్‌లో సంభాషిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు, పార్టీకి అనుకూల మద్దతుకు కార్యకర్తలంతా నియోజకవర్గాల్లో కలియతిరుగుతున్నారు. ఇక పవన్‌కల్యాణ్ కూడా జనసేన పోరాట యాత్ర పేరుతో ప్రజల మధ్య తిరిగే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అనంతపురం జిల్లాల్లో పర్యటనలు చేసిన పవన్‌కల్యాణ్ ఎన్నికల నాటికి పూర్తిస్థాయిలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించే అవకాశం ఉంది. వీటికి తగినట్లుగా క్షేత్ర స్థాయిలో ప్రజలను కలిసేందుకు కాంగ్రెస్, బిజెపిలు ఇంటింటికీ పేరిట కార్యక్రమాలను రూపొందించారు. వీధుల్లోకి వెళ్లి అందు బాటులో ఉన్న స్థానికులతో మాట్లాడడం, పార్టీకి అనుకూలంగా మద్దతు ఇవ్వాల్సిందిగా కోరడం, ఇదే తరుణంలో ఎదుటిపక్షంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రజా సేవలో అసలు సిసలైన పార్టీ తమదేనంటూ ప్రజల సానుభూతి పొందేందుకు యత్నాలు చేస్తున్నాయి. ఇక అభ్యర్థుల విషయంలో పార్టీలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. సాధారణంగా తెలుగుదేశం పార్టీ తమ అభ్యర్థుల ప్రకటన విషయంలో ఏమాత్రం తొందరపడేది కాదు. అలాంటిది ఈసారి మాత్రం ఆ పార్టీ దూకుడు మంత్రాన్ని నమ్ము కుంటోంది. ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గతానికి భిన్నంగా ఈసారి ఎన్నికల టికెట్లను ముందే ప్రకటిస్తామని చెప్పారు. తొలి జాబితాను సంక్రాంతి తరువాత విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో దాదాపు 70 మంది పేర్లు ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆ జాబితాలో తమ పేరు ఉంటుందని ఇప్పటికే చాలా మంది ఆశావహులు లెక్కలేసుకుంటున్నారు. పేర్లు ప్రకటించగానే ఇక ఎన్నికల ప్రచారంపైనే దృష్టి పెట్టేందుకు, డబ్బులు సమకూర్చుకు నేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే ఇదే పార్టీలో మరి కొందరు మాత్రం తమకు టిక్కెట్ దక్కుతుందో లేదో అన్న టెన్షన్‌లో ఉన్నారు. తెలుగుదేశం కంటే దూకుడుగా వ్యవహరించే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా విషయంలో అత్యంత జాగ్రతగా వ్యవహరిస్తోంది. చంద్రబాబు వలె త్వరగా జాబితాను విడుదల చేయాలని అనుకుంటూనే మరోవైపు తెలుగుదేశం ఎలాంటి అభ్యర్థులను నిలబెడుతుందో దానికి తగినట్లుగా తమ అభ్యర్థులను బరిలో దింపాలనే ఆలోచనలో ఉంది. అందువల్ల ఈ పార్టీ కూడా ఫిబ్రవరిలోనే అసలు ప్రక్రియను మొదలు పెడుతుంది. ఇక జనసేన పార్టీ విషయానికి వస్తే అప్పుడప్పుడూ ఆవేశ పూరిత ప్రసంగాలు, కవాతులతో తాము సైతం పోటీలో ఉన్నామని నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తోంది. అభ్యర్థుల ఎంపిక కార్యక్రమాన్ని రహస్యంగా నిర్వహిస్తోంది. పైకి ఏమీ లేనట్లుగా కనిపిస్తున్నా ఇప్పటికే ఆ పార్టీ ఆశావహుల గుణగణాలు, జనసేన పార్టీలో చేరడానికి గత ఉద్దేశాలు, గెలుపు అవకాశాలు, కులాల సమీకరణలు ఇలా అన్నంటినీ లెక్కలోకి తీసుకుని జాబితా డ్రాఫ్ట్ లిస్టును తయారు చేస్తున్నారు. తాజాగా ఆ పార్టీకి గాజు గ్లాసు గుర్తు కూడా రావడంతో జోరు పెంచినప్పటికీ ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థులను ప్రకటించిన తర్వాతే జనసేన చీఫ్ పవన్‌కల్యాణ్ కూడా తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించే అవశాలు ఉన్నాయి. ●

శబరిమలలో గందరగోళం

కేరళ

కోనేటి రంగయ్య

సనాతన ధర్మం- సంప్రదాయం-విశ్వాసం ఒక వైపు, దేశంలోని అత్యున్నత న్యాయస్థానం తీర్పు-దానిని అమలుచేయాలనే సంకల్పంతో కేరళ రాష్ట్ర వామపక్షం, ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం మరోవైపు వయస్సుతో సంబంధం లేకుండా అయ్యప్పస్వామి దర్శనం విషయంలో జరుగుతున్న సంఘర్షణ ఇది.బిందు, కనకదుర్గ అనే ఇద్దరు మహిళలు బుధవారంతెల్లవారు జామున 3.45 గంటల ప్రాంతంలో ఆలయాన్ని సందర్శించుకున్నట్లు వెల్లడైన తర్వాత కేరళలో జరిగిన బంద్, తర్వాతి పరిణామాలు అధిక చర్చనీయాంశమవుతున్నాయి. ఈ పరిణామాలతో దాదాపు అయిదు వందల కోట్ల ఆస్తినష్టంతోపాటు ఒకరు మృతి చెందారు. కేరళ ముఖ్యమంత్రి ఈ సంఘటనల పట్ల తీవ్రంగా స్పందించడంతోపాటు దీనికి ఆర్ఎస్ఎస్‌దే కీలక బాధ్యత అని ఆరోపించారు. అయితే హిందూ సమాజం మాత్రం ఎప్పటినుంచో అమలులో ఉన్న సంప్రదాయాన్ని ఎందుకు ఉల్లంఘించాలని ప్రశ్నిస్తున్నది. దేవున్ని సందర్శించే వారికి ఈ మేరకు భక్తీ,ప్రపత్తులుండాలే కానీ కావాలని కొందరు ఈ సమస్యను పెంచుతున్నారనేది హిందూ దర్శపరిరక్షకుల వాదనగా ఉంది.అయితే సమాజంలో సగభాగం ఉన్న మహిళల పట్ల వివక్షత ఎప్పటికీ కొనసాగాలనడంలో అర్థంలేదని, ప్రభుత్వ పరంగా, కోర్టు పరంగా అన్ని విధాలుగా సానుకూల పరిస్థితి ఏర్పడి ఎలాంటి ఇబ్బందులు లేని స్థితిలో కూడా మహిళలను అనుమతించమని భీష్మించుకోవడం ఎంతవరకు సమంజసమని మహిళా సంఘాల నాయకురాళ్లు కొందరు గట్టిగానే ప్రశ్నిస్తున్నారు.దీంతో సమస్య మరింత జఠిలం అయింది. తన భర్తతోపాటు ఒక మహిళ శుక్రవారం నాడు ఆలయ ప్రవేశంకోసం చేసిన ప్రయత్నాన్ని విఫలం చేశారు. పదేళ్ల నుంచి అరవై సంవత్సరాల వయస్సు ఉన్న వారికి అయ్యప్ప దేవస్థానంలోకి ప్రవేశం లేదనే సంప్రదాయాన్ని వారు పట్టించుకోకుండా, సుప్రీం కోర్టు తీర్పుమేరకుపోలీసుల సహకారంతో తమ ప్రయత్నాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు.పైగా దీనికి సాక్ష్యంఅన్నట్లుగా వారి ఆలయ ప్రవేశంపై వీడియో కూడా విడుదలైంది. దీంతో ఆలయ పవిత్రతకు భంగంకలిగిందనిదిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తంత్రి, ఆలయాన్ని మూసి వేసి శుద్ధి కార్యక్రమం నిర్వహించిన తర్వాతనే తిరిగి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. ఆలయ ప్రవేశంచేసిన ఇద్దరు మహిళలతో కేరళ రాష్ట్రం భగ్గు మంది.బంద్ పిలుపుతో తిరువనంతపురంలోని సచివాలయం ముందు అయ్యప్పసమితి నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. బిజెపి, సిపిఎం కార్యకర్తలు పలు చోట్ల ఘర్షణకు దిగారు. వారిని చెదర గొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్‌ను ప్రయోగించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనజరిగింది. తెలంగాణ తోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఆందోళనలు కొనసాగాయి. కొల్లామ్ ప్రాంతంలో అయ్యప్ప సమితి



శబరిమల

నిరసన ప్రదర్శనలు చేపట్టడంతోపాటు ఆర్టీసీ బస్సులపై రాళ్లురువ్వింది. దీంతో చెలరేగినహింసతో ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. తర్వాతరోజు యుడిఎఫ్ బ్లాక్‌డేను నిర్వహించింది. ఆందోళనలు ఇప్పటితో ముగిసే పరిస్థితి కనిపించడం లేదు. మహిళలు కొందరు ఏదోవిధంగా ఆలయ దర్శనానికి ప్రయత్నాలు సాగిస్తుండటం మరోవైపు ప్రభుత్వ సహకారంతో పోలీసుల రక్షణ కొనసాగుతుండటం వల్ల పరిస్థితిఎప్పటికి సద్దుమణుగుతుందో తెలియని పరిస్థితి కనిపిస్తున్నది. పైగా ఈ సమస్యకు మరో పరిష్కారం ఏమిటనే విషయంలోనూ ఎవరికీ స్పష్టత లేదు.తిరిగి సుప్రీం కోర్టులో అప్పీల్ చేయాలనే ఆలోచన జరుగుతున్నప్పటికీ సమాజంలో మహిళలకు సమాన హక్కులను ఉన్నత న్యాయస్థానం ఎలా కాదంటుందనేదిమిలియన్ డాలర్ల ప్రశ్న. అయితే ఏళ్లతరబడి అమలులో ఉన్న ఒక సంప్రాయాన్ని మధ్యలో ఎలా మార్చుతారనే చర్చ కూడా కొనసాగుతున్నది. హిందూ మత విశ్వాసం కలవారు ఎంతగా వ్యతిరేకత వ్యక్తం అవుతున్నప్పటికీ కేరళ ప్రభుత్వం తప్పనిసరిగాసుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాల్సిందేనని ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. మహిళా భక్తులకు తగిన రక్షణ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వ పరంగా ముందుకు వస్తున్నది. పైగా సమాజంలో స్త్రీ-పురుష సమానత్వానికి ప్రతీకగా కేరళలో సిపిఎం నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వమే స్వయంగా అతి పెద్ద మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించి రికార్డులకు ఎక్కింది, 50 లక్షల మందికి పైగా మహిళలు, యువతులు, బాలికలు చేయిచేయి కలిపి సుమారు 620 కిలోమీటర్ల పొడవుగా మానవహారంగా నిల్చుని అందరూ ఒక్కటే అని ప్రదర్శన చేశారు.రికార్డుల పరంగా పరిశీలిస్తే ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద మానవ హారంగా ఈ ప్రదర్శన ఖ్యాతిగాంచింది. రికార్డులను పరిశీలిస్తే 2017లో బీహార్ రాష్ట్రంలో మద్యపాన నిషేధానికి మద్దతుగా నిర్వహించిన మానవహారం ప్రపంచంలోనే అతి పెద్దదిగా చెబుతున్నారు.నితీశ్ కుమార్‌ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమంగా మద్యపాన నిషేధం అమలు ప్రారంభించగా దీనికి ప్రజల సహకారం అధికంగా ఉందని నిరూపించేలా ఈ రాష్ట్రప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. దాదాపు రెండు కోట్ల మంది 12,760 కిలో మీటర్ల దూరం వరకు చేతులు కలిపి నిలబడి మానవహారాన్ని చాటారు. అందుకే ప్రపంచంలోనే ఇప్పటివరకు ఇంత పెద్దయెత్తున జనం పోగై చేసిన కార్యక్రమం ఇదేకావడం విశేషం. కాగా అమెరికాలో నిర్వహించిన హ్యాండ్ ఎక్రాస్ యునైటెడ్ స్టేట్స్ నినాదంతో 1986లో జరిగిన కూడారికార్డుల్లోకి ఎక్కింది. ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులకు, దారిద్ర్యంతో సతమతమవుతున్న ప్రజలకు సహాయం అందించే లక్ష్యంతో అమెరికాలోని ఒక చారిటీ సంస్థ ఆ మానవహారాన్ని నిర్వహించింది. దాదాపు 65 లక్షల మంది ఈ ప్రదర్శనలో పాలుపంచుకొన్నారు.●

వణికిస్తున్న సైబర్ హ్యాకర్లు!

జర్మనీ

గన్ని మోహన్

అంతర్జాతీయంగా ప్రపంచ దేశాల్లో ఇప్పుడు డేటా లీక్ పెద్ద సమస్యలు సృష్టిస్తోంది కొన్ని సామాజిక వెబ్‌సైట్లను నిషేధించే స్థాయివరకువెళుతోంది. అయితే సోషల్ మీడియాకు బానిసలుగా మారిన ప్రజానీకం ఎట్టి పరిస్థితుల్లోను వీటిని నిషేధించేందుకు సమ్మతించడంలేదు. వాట్సాప్, ఫేస్‌బుక్‌ల పైనే ముందు ఎక్కువగా ఫోకస్ పెట్టారు. ఫేస్‌బుక్ డేటా లీక్ అయిందన్న ఫిర్యాదులపై యూరోపియన్ దేశాలు సైతం ఆ సంస్థ యాజమాన్యాన్ని కట్టడి చేయనిపక్షంలో కఠిన చర్యలు ఉంటాయని సైతం హెచ్చరించాయి. ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా ఇలాంటి సంస్థలు అన్నింటిలోనూ ఫేస్‌బుక్ డేటా లీక్ అవుతుందన్నది ఇటీవలికాలంలో సర్వసాధారణంగా వినిపిస్తున్న సమాచారం. తాజాగా జర్మనీ రాజకీయాలను సైతం ఇప్పుడు ఈ డేటా తస్కరణ పెద్ద సమస్యగా సతమతం చేస్తోంది. జర్మనీ రాజకీయ వేత్తలకు సంబంధించిన డేటా మొత్తం లీక్ అయిందన్నది ఇప్పుడు ఆ దేశాన్ని కుదిపేస్తోంది. జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మార్కెల్‌సైతం ఇందుకు అతీతమేమీ కాదన్నట్లు ఆమె డేటాను కూడా తస్కరించారు. చిరునామాలు, మొబైల్‌ఫోన్ నెంబర్లు, లేఖలు, ఇన్వాయిస్‌లు, గుర్తింపునిచ్చే దస్త్రాల కాపీలు వంటివి మొత్తం బైటికి వెళ్లినట్లు విమర్శలు వస్తున్నాయి. వీటిని ట్విట్టర్‌ద్వారానే గడచిన డిసెంబరుల్లో బాహ్య ప్రపంచానికి చేరవేయడాన్ని చూస్తే ఖచ్చితంగా తస్కరణకు గురయిందని ఆదేశ నిపుణులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. వందలాది మంది రాజకీయ వేత్తల వ్యక్తిగత సమాచారం మొత్తం తస్కరించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రభుత్వ అధికార మహిళా ప్రతినిధి మార్టినా ఫీట్జ్‌సైతం ఇదే విషయాన్ని ధృవీకరిస్తు తమ ఛాన్సలర్ ఏంజెల్లా మార్కెల్ డేటాను సైతం దొంగిలించారని వెల్లడించారు. జర్మనీప్రభుత్వం ఈ చోరీని తీవ్రంగా పరిగణించి ఇప్పటికే ప్రభుత్వ పరంగా కఠిన కార్యాచరణను అమలుచేసింది. ఇందుకు అంతర్గతంగా ఎవరైనా సహకరించారా అన్న అంశంపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తోంది. పార్లమెంటులోని బుంబేస్టాగ్ దిగువసభలో యూరోపియన్ పార్లమెంటు, ప్రాంతీయ, స్థానిక అసెంబ్లీల ప్రతినిధుల డేటాను కూడా తస్కరించారు. అన్ని పార్టీలకు చెందిన డిప్యూటీలను సైతం టార్గెట్‌చేసి మరీ చోరీ చేసినట్లు తేలింది. బుండెస్టాగ్‌లో అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ సీన్‌మియర్ కూడా డేటా తస్కరణ బాధితుడేనని చెపుతున్నారు. అయితే ఛాన్సలర్ కార్యాలయం నుంచి మాత్రం ఎలాంటి సునిశిత సమాచారం లీక్ కాలేదని తేలడంతో ఒకింత ఊపిరిపీల్చుకున్నారు. బెర్లిన్‌లోని రాజకీయ ప్రపంచం మొత్తం ఈ డేటా లీక్‌తో మొత్తం అప్రమత్తం అయింది. దీనివెనుక ఉన్న ఎంతటివారైనారే ప్రజాస్వామ్య సంస్థలను నిస్తేజపరిచి నిర్వీర్యం చేయాలనిచూస్తే ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించేదిలేదని జస్టిస్‌మంత్రి కత్రినా బేర్లీ స్పష్టంచేసారు.లీకేజిలు జర్మనీ రాజకీయ వేత్తలకే కాకుండా సెలబ్రిటీలు, జర్నలిస్టుల ప్రైవేటు డేటానుసైతం తస్కరించారని తేలింది. జర్మనీలో రోజువారి ప్రసార సంస్థ ఆర్‌బిబి ఈ లీకేజి గురించి మొట్టమొదటిసారి ప్రస్తావించింది.అయితే లీకుల్లో సున్నితమైన రాజకీయ నేతలకు సంబంధించిన కీలక సమాచారం మాత్రం లీక్ కాలేదని చెపుతున్నారు. ట్విట్టర్‌వేదికగా ప్రచురించిన డేటా మాత్రం ఎంతో కీలకమైనదని సంబంధిత నేతలు వ్యాఖ్యానిస్తుండటంతో ఇప్పుడు ఏంజెలా మార్కెల్‌ప్రభుత్వానికి డేటా లీక్ సంక్షోభం ఎదురవుతుందన్న అంచనాలు పెరిగాయి. పరిశీలకులు సైతం ప్రభుత్వంలోమార్పులు సంభవించవచ్చన్న విశ్లేషణలు జోరుగా చేసారు. పార్లమెంటరీ గ్రూప్ నేతలు ఈ సైబర్ దాడులపై కొంతమేర అప్రమత్తంచేడయంతో వారు అప్పటికప్పుడు డేటాను సురక్షితంచేసుకున్నట్లు ఫెడరల్ ఆఫీస్ ఫర్ ఇన్‌ఫర్మేషన్ సెక్యూరిటీ(బిఎస్ఐ), జర్మనీ దేశ


ఏంజెలా మార్కెల్

నిఘా సేవల సంస్థలు వెల్లడించాయి.ట్విట్టర్ అకౌంట్ అండర్‌స్కోర్ ఆర్బిట్ మొత్తం లింకులన్నింటినీ గత నెలలో మొత్తంగా ప్రచురించిందని, ఈ లింకుల్లో ప్రభుత్వ నెట్‌వర్క్ ఎక్కడా లేదని బిఎస్ఐ స్పష్టం చేసింది. ఒక లింకు వెనుక టెక్నికల్ డోర్‌ను ఏర్పాటు చేసి ఆపై విడుదల చేస్తున్నట్లు సైబర్ దాడుల నిరోధక విభాగం గుర్తించింది. 2017 మధ్యస్తంలోనే గాడ్‌పేరిట డేటాను చోరీచేసినట్లు హ్యాకర్లు ప్రకటించారు. మొత్తంగా 18వేల మంది ఫాలోవర్ల డేటా తస్కరణకు గురైంది. హాంబర్గ్ కేంద్రంగా ఉన్నఆర్టిస్ట్, సెటైర్, ఐరనీ పేర్లతో డేటాను చోరీచేసి ట్విట్టర్‌లో పెడుతున్నట్లు తేల్చారు. అంతేకాకుండా చోరీచేసిన డేటాను ఏదేశానికి వినియోగిస్తున్నారన్న అంశంపైనే ఇప్పుడు జర్మనీ అధికార యంత్రాంగం దర్యాప్తులు చేపట్టింది. జర్మనీ ఛాన్సలర్ ఏంజెల్లా మార్కెల్ వినియోగించే రెండు ఇమెయిల్ చిరునామాలను ఫ్యాక్స్ నంబర్లు, ఆమె తరచూ రాసే లేఖలను కూడా చోరీ చేసినట్లు ముందు ప్రచారం జరిగింది. అయితే వారంతంలో ఈ భారీ లీకేజి వ్యవహారం భగ్గుమనడంతో ట్విట్టర్ ఈ ఖాతాను సస్పెండ్ చేసింది. గతంలో అనేక దేశాల రాయబార కార్యాలయాలపై కూడా రష్యాకు చెందిన ఇంటర్నెట్‌గ్రూప్ స్నేక్‌పేరుతో దాడులు నిర్వహించే ప్రమాదం లేకపోలేదని హెచ్చరికలతో మొత్తం అప్రమత్తం అయ్యారు. ఒక దశలో రష్యా స్నేక్ ఈ దాడులకుసైతం పాల్పడిందని జర్మనీ వర్గాలు ధృవీకరించాయి. అంతేకాకుండా "తుర్లా" "ఎరుబురోస్'- గ్రూప్లపేరిట ప్రభుత్వ శాఖలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దౌత్యకార్యాలయాలనే లక్ష్యంగా చేసుకుని రష్యా నిఘా వ్యవస్థలతో ఉన్న లింకుల ఆధారంగా సైబర్ దాడులకు పాల్పడుతు న్నట్లు కూడా జర్మనీ గుర్తించింది. మొత్తం మీద జర్మనీని ఇప్పుడు సైబర్ దాడులు కుదిపేస్తున్నాయి. ముఖ్యంగా రాజకీయ వేత్తలకు ఈ దాడులు అత్యంత కలవరం కలిగిస్తున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

దేశానికి వెన్నెముక రైతు


కాళంరాజు వేణుగోపాల్

పల్లె సీమలే దేశానికి పట్టు కొమ్మలు వ్యవసాయానికి వెన్నుముక రైతు అన్నారు గాంధీజీ. 'జై జవాన్! జై కిసాన్!' అనే నినాదం ఇచ్చారు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ. మాజీ రాష్ట్రపతి డా. అబ్దుల్ కలాం 'జై జవాన్ ! జై కిసాన్ !,జై విజ్ఞాన్ ' అనే నినాదమిచ్చారు. ఇక్కడ మనం తెలుసుకోవాల్సింది ఏమిటంటే, రైతుకు మన నాయకులు ఎంతటి గౌరవాన్ని, ప్రాధాన్యతను ఇచ్చారు అని, వ్యవసాయ చరిత్ర మానవ చరిత్రలో అతి పెద్ద అంశం. ప్రపంచవ్యాప్త సామాజిక ఆర్థిక ప్రగతిలో వ్యవసాయాభివృద్ధి ఒక కీలకాంశం. ప్రపంచంలోని శ్రామికులలో 42%మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. అందుచేతనే వ్యవసాయం ప్రపంచంలోనే అధిక శాతం ప్రజల వృత్తి అయింది. సుమారుగా 70% మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతతగిన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మొదటి పంచవర్ష ప్రణాళికలలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్న దాతలైన రైతులను రక్షించుకోవాలనీ,ఆనాటి పాలకులు గుర్తించారు. ఒకప్పుడు అందరి వృత్తి వ్యవసాయమే. మన దేశంలో, రాష్ట్రంలో సారవంతమైన భూములు, అనుభవజ్ఞులైన కష్టపడే రైతులు, ఆదాయాలు పెరిగిన ప్రజాప్రభుత్వాలు ఉండి మూడు పూవ్వులు ఆరు కాయలుగా వర్థిల్లింది. మోతుబరి రైతు అంటే పెల్లెల్లో ఒకింత గర్వం, యువకులకు ఎంతో అభిమానం. పారిశ్రామికాభివృద్ధి, మార్కెటింగ్ సౌకర్యాలు వచ్చాక పెద్ద రైతులు చాలా బాగుపడ్డారు. ఎప్పుడయితే దళారీ వ్యవస్థ అడుగు పెట్టిందో రైతాంగం తీవ్ర దుర్భిక్ష పరిస్థితులలోకి నెట్టబడింది. అన్ని రంగాలు దినదినాభివృద్ధి సాధిస్తున్నా ఒక్క వ్యవసాయం రంగం మాత్రమే ఎందుకు కుంచించుకపోతున్నది? ఆర్థికాభివృద్ధి ఎగసిపడుతున్నదని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు వ్యవసాయాభివృద్ధిపై నీళ్ళు నమలడం ఎందుకు? ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనుకకు తగ్గకుండా మొండి ధైర్యంతో రైతులు సేద్యం కొనసాగిస్తున్నారు కాబట్టే ఈ మాత్రం అన్నమైనా జాతికి దొరుకుతున్నది. వారు కూడా విరక్తితో ఒక ఏడాది కాడి పడేస్తే, మన దేశంలో ఉన్న 120కోట్ల జనాభా గతి అధోగతి కాక తప్పదు. వ్యవసాయ రంగాన్ని ఇతర పరిశ్రమలతో సమానంగా పరిగణించి రైతుకు ఆర్థికవ్యవస్థలో భాగస్వామ్యం కల్పించి పెద్ద ఎత్తున నిధులు ప్రవహింపచేస్తే తప్ప ఈ రంగం బతికిబట్ట కట్టే పరిస్థితి కనిపించడం లేదని ఎన్నో కమిటీలు ప్రభుత్వాలకు సిఫారసు చేశాయి.వాటి అమలుకు మాత్రం ప్రభుత్వాలు పూనుకోవడం లేదు. రైతు సౌభాగ్యమే తమ ధ్యేయమంటూ ప్రభుత్వాలు జోల పాటలతో రైతుల్ని మభ్యపెడుతున్నాయి. అలుపెరుగనిశ్రామికుల్లా రైతులు బతుకు పోరు చేస్తూ జాతికి ఆహారాన్ని అందిస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారిని బిచ్చగాళ్ళుగాచేస్తున్నాయి.

నిజంగా రైతు రాజేనా?

వ్యవసాయం కలిసి రాక రైతులు కష్టాల కొలిమిలో కొట్టుమిట్టాడుతున్నారు. భద్రత లేని బతుకులతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. భూమి తల్లిని నమ్ముకున్న రైతులు కూలీలుగా మారుతున్నారు. కనీస గిట్టుబాటు ధర రాకపోయినా కష్టనష్టాలను ఓర్చుకుంటూ, నిరాశ నిస్పృహాల మధ్యలో నిరాధరణకు గురౌతూ, ఆకలినీ అప్పులనీ అనారోగ్యాలను మౌనంగా భరిస్తూ కూడా ప్రజలకి అన్నం పెట్టాలనే సదుద్దేశ్యంతో వేరే ఉపాధిని వెతుక్కోకుండా ఆశగా, అమాయకంగా వ్యవసాయం చేస్తూ తమ చెమటను చిందించి, రక్తాన్ని ధారబోసి, జీవితాన్ని పణంగా పెట్టి మన ఆకలి తీర్చి అన్నదానం చేస్తున్న రైతులకు అభినందనలు. నేల తల్లిని నమ్ముకొని, పలు రకాల ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ, శ్రమించి పంటలను పండించి దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారు వ్యవసాయదారులు. పాలకులు అంగీకరించినా, అంగీకరించకపోయినా వ్యవసాయ రంగాన్ని,రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విజయవంతమైనాయి.అయినా వాస్తవాలను విస్మరించి, తమని రైతు ప్రభుత్వాలుగా గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వం అందించే రాయితీలు, రుణ మాఫీలు స్వయంగా వ్యవసాయం చేయకుండా



ఉన్న భూకామందులకే లభిస్తున్నాయని తెలిసినా ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలపట్ల దృష్టి సారించడం లేదు.వ్యవసాయం ద్వారా రోజుగడవని రైతులు, ధరలు పెరిగి ఆహారం సమకూర్చుకోలేకపోతున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చలోకి రాకుండా వాస్తవాలను మెరుగుపరచి అప్రధాన సమస్యల్ని ప్రధాన సమస్యలుగా ముందుకు తెస్తూ ప్రజల దృష్టిని మరలుస్తున్నారు. రైతులు, ప్రజల సమస్యలపై ఆందోళనలు చేపడితే పోలీసు బలగాలు సహాయంతో అణిచివేస్తున్నారు.ఇప్పుడు పదిమందికి అన్నం పెట్టే రైతన్నలు కరువైయ్యారు.దేశం ఎంత అభివృద్ధి చెందినా రైతుల కష్టాలు మాత్రం తగ్గడం లేదు. అన్నం పెట్టే రైతును గౌరవించే దేశం అన్నపూర్ణ నిలయంగా మారుతుందంటారు. అప్పులు చేసి పంట చేతికోచ్చాక కనీస మద్దతు ధర లేకుండా తెలిసిన పని, ఉన్న ఊరుని వదిలేసి పట్టణాలకు వలస కూలీలుగా వచ్చి స్థిరపడుతున్న వారికి వ్యవసాయం చేయడానికి ప్రభుత్వ సహకారం ఉండాలి. భారతీయ వ్యవసాయ క్షేత్రమే ప్రపంచానికి విజ్ఞానం అందించినది. ప్రజలలో, రైతులలో చైతన్యం లేనిదే ఏ ప్రభుత్వం కూడా సమర్థవంతంగా పనిచేయలేదు. కనుక ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో రైతు సంక్షేమం గురించి, వారు ఆర్థిక అభివృద్ధి సాధించటానికి తోడ్పాటు అందించాలి. పిడుగులు పడడం, వరదల్లో కొట్టుకుపోవడం, పొలంలో పనిచేసే సమయంలో పాము కాటుకు మృతి చెందడం వంటి ఘటనలు నిత్యం వెలుగులోకి వస్తున్నాయి. ఇటువంటి సందర్భాల్లో మృతి చెందిన రైతులు, వారి కుటుంబాలకు సరైన రక్షణ సౌకర్యం లేదు. ఇతర విభాగాల్లో పని చేస్తూ చనిపోతే మాత్రం బీమా సౌకర్యం ఉంది. రైతన్నకు, ఆయనను నమ్ముకున్న కూలీలకు మాత్రం ఎటువంటి చట్టభద్రతను ప్రభుత్వం కల్పించలేదు.ఉపాధిహామీ పథకం వల్ల పేద ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో మనకు తెలియదు కానీ కూలీలు దొరకక రైతులు నానా అగచాట్లు పడుతున్నారు.పెట్టుబడి పెట్టే వ్యవసాయదారుడి నడ్డి విరిచిన పథకంగా దీనిని చెప్పుకోవచ్చు. యంత్రాలు పెట్టే స్థాయి లేక కూలీలు సరైన సంఖ్యలో దొరకక ఆర్థికంగా చాలా నష్టాలు అనుభవించవలసి వస్తుంది.ఎక్కువ ధరకు కూలీలను తెచ్చుకొని పెట్టిన పెట్టుబడికి, వచ్చే రాబడికి సంబంధం లేకుండా ఆర్థికంగా చితికిపోతున్నాడు. వ్యవసాయ రంగానికి ప్రకృతి విధ్వంసం మరొక సవాలు! అందువల్ల కూడా ఆ రంగం గాలిలో దీపంగా మారింది. నాలుగేళ్ల క్రితం వచ్చిన హుదూద్ తుఫాను సృష్టించిన బీభత్సం ఇంకా మన మనసుల నుండి తొలగిపోకముందే పెథాయ్ తుఫాన్ సృష్టించిన బీభత్సం చూస్తూనే ఉన్నాం. అది అటు వెళ్లగానే గజ అని ఉత్తరాంధ్రను ఒణికించింది. వాటి వల్ల జరిగే నష్టం అపారం. వాతావరణం అనుకూలంగా ఉంటే అది తమ ఘనతగా చెప్పుకుంటూ, నష్టం జరిగితే దాన్ని ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నెట్టేస్తోంది ప్రభుత్వం. దేశంలో అరగంటకొక చావు గంట మోగుతోంది. ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కాకాపోయినా, వాటివల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంపై, వాటిని ప్రణాళికా బద్ధంగా ఎదుర్కొని తగ్గించే శాశ్వత పథకాలను చేపట్టడంపైనప్రభుత్వాలు శ్రద్ధ చూపడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి సెజ్ పేరుతో పంట భూముల్ని చేజిక్కించుకుంటూ వారిని వ్యవసాయానికి దూరం చేస్తున్నది. దాంతో సారవంతమైన భూముల్లో కాంక్రీట్ భవనాలు వెలుస్తున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహం లేక, వ్యవసాయం గిట్టుబాటు కాక అనేక మంది రైతులు సొంత భూముల్ని కౌలుకిచ్చి వలసలు పోతున్నారు. కౌలు రైతులు వ్యవ సాయం గిట్టుబాటు కాక, యజమానులకు కిస్తీలు కట్టలేక కుదేలై అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇటీవల ఓ రైతు ఉల్లి మార్కెట్‌కు ఒక లోడు లారీతో వచ్చి, అమ్మడానికి ప్రయత్నిస్తే దళారులు అంతా కలిసి సిండికేట్‌గా మారి సరుకు ఎవ్వరిని కొననివ్వలేదు. పాపం ఆకలి వేసి ఉన్న డబ్బులు అయిపోతే భోజనం చేద్దామని ఒకషాప్ అతడిని ఒక సంచి ఉల్లిపాబలు కొనమంటే 20 రూపాయలు ఇస్తాన్నాడట. కేజీకి కాదండోయ్, సంచి ఉల్లిపాయలకు. సంచిలో సరాసరిన 50 కేజీలు ఉంటాయనుకుంటే కేజీ కనీసం అర్థ రూపాయి కూడా పడలేదు. అదే రోజు పక్కన కేజీ 20 రూపాయలు అమ్ముతుంటే ఆ రైతు పరిస్థితి తలచుకుంటే ఎంత విషాదమో చూడండి. పంట దేశంలో ఎప్పుడైతే రైతు సంతోషంగా ఉంటాడో అప్పుడే దేశం చల్లగా ఉంటుందని మనమందరం అర్థం చేసుకోవాలి. రైతు లేనిదే రాజ్యం లేదు. ●



అడిగినవన్నీ అందిస్తుంటే...

◆ దంపతులిద్దరూ ఉద్యోగాల్లో పడి పిల్లలకు ఎక్కువ సమయం కేటాయించలేకపోవడం తదితర కారణాలతో తమకు తెలియకుండానే గిల్టీగా ఫీలవుతుంటారు. పిల్లలను సరిగా చూడలేకపోతున్నామనే భావన వారిని ఇతర ప్రత్యామ్నాయాల వైపు దృష్టిసారించేలా చేస్తుంది.

వాటిలో ఒకటి ఈ డబ్బు ఇవ్వడం, అడగంగానే కాదనకుండా వారి గొంతెమ్మకోరికలు తీర్చే ప్రయత్నం చేస్తారు. ఈ క్రమంలోనే కంప్యూటర్, సెల్‌ఫోన్, ద్విచక్రవాహనం లాంటి సదుపాయాలను సమకూర్చడం మొదలుపెడతారు. దీంతో, పిల్లల్లో ఓ ధీమా పెరుగుతుంది. తల్లిదండ్రులు తమ అవసరాలు తీర్చడం కోసమే ఉన్నారనుకుంటారు. ఇది చాలా ప్రమాదకరం. అందుకే ఇలాంటి ధోరణి పెరగకుండా చూడాలి.

కోరిన వస్తువును నిమిషాల మీద తెచ్చిపెట్టడం, పాకెట్‌మనీ పేరుతో అదేపనిగా డబ్బులివ్వడం లాంటి చర్యలన్నీ పిల్లల పట్ల మీ ప్రేమకు నిదర్శనాలే. అయితే, ఎక్కడైనా సరే అతి చేయకూడదు. ఇలా మీరు తరచూ అలవాటు చేస్తే డబ్బుంటే చాలు, ఏమైనా చేయవచ్చనే ఓ ధీమా పిల్లల్లో బలీయమౌతుంది. అది కాస్తా వయసుతో పాటే పెరిగి ఎన్నో సమస్యలకు దారితీస్తుంది.

◆ కుటుంబ అవసరాల కోసం ఏటిఎం నుంచి డబ్బును తీసుకోడం, చెక్కులు ఇవ్వడం, బ్యాంకు లావాదేవీలు లాంటివన్నీ ఈ రోజుల్లో పిల్లలు చిన్న వయసు నుంచే చూస్తున్నారు. దాంతో తల్లిదండ్రుల వద్ద ఎంతో డబ్బుందని భావిస్తారు. పర్యవసానం చూసిందల్లా కావాలనే మంకుపట్టు. అందుకే చిన్నప్పటి నుంచే పిల్లలకు డబ్బు విలువ తెలియచెప్పాలి.

తామెంత కష్టపడితే డబ్బు వస్తోందో అర్థమయ్యేలా చెప్పాలి. క్రెడిట్ లేదా డెబిట్ కార్డు ఉంటే చాలు ఏమైనా కొనవచ్చని అపోహను పిల్లల్లో నుంచి తొలగించాలి.

◆ పిల్లలు ఏదైనా ఓ మంచి పనిచేస్తే ప్రశంసించండి. ఏదైనా ఓ బహుమతివ్వండి. అది కూడా ప్రోత్సహించే రీతిలోనే సుమా! అంతేకానీ, వారేదో పెద్ద ఘనకార్యం చేసినట్లు అస్తమానం వారిని పొగిడితే, వారిలో మితిమీరిన ఆత్మవిశ్వాసానికి మీరే నారు పోసినవారవుతారు.

◆ అవసరాలకు తగినట్లుగా పిల్లలకు డబ్బును ఇవ్వండి. అలాగే, ఏవిధంగా ఖర్చుపెడుతున్నారో తెలివిగా తెలుసుకోండి. ఖర్చులన్నిటిని ఓ పుస్తకంలో రాయమని చెప్పండి.

◆ పిల్లలకోసం కొంత సమయాన్ని వెచ్చించండి. మీరు బిజీగా ఉంటే... పిల్లలు తమకు కాలక్షేపంగా ఆట వస్తువులను ఎంచుకుంటారు. అందుకే వారితో కలిసి ఆడటం, స్కూలు విషయాలు తెలుసుకోవడం, వాకింగ్ లాంటివన్నీ తప్పనిసరి. మీలో వారు తల్లిదండ్రులనే కాదు, స్నేహితులను చూసుకోవాలి. అప్పుడే వారిలో మీ పట్ల అచంచల విశ్వాసం. భద్రతా భావమూ పెరిగి తమలో ఉన్న అన్ని రకాల భావాలనూ మీతో పంచుకోగలుగుతారు.

లేకపోతే వారి భావాలను వేరొకరితో చెప్పినప్పుడు మీరు బాధపడవలసి ఉంటుంది. అలాంటి పరిస్థితి రానివ్వకపోవడమే మీకు, మీ అమ్మాయికి మంచిది. ముందు నుంచీ అడిగిందల్లా ఇవ్వడం అలవాటు చేసి ఎప్పుడైనా కుదరదు అన్నారనుకోండి. ఇక అంతే...కొందరు అలుగుతారు. అన్నం మానేస్తారు. మరికొందరు అసహనం ప్రదర్శిస్తారు. అందినవి పగల కొట్టేస్తారు. ఇంకొందరు నిరుత్సాహపడి ఈ మధ్య అమ్మా,నాన్న ఎందుకో తనను పట్టించుకోవడం లేదనుకుని కుంగిపోతారు. మానసికంగా చాలా డిస్టర్బ్ అయ్యి చదువు మీద శ్రద్ధ చూపలేరు. అందుకే వారేదైనా అడిగితే, ఆఘమేఘాలపై సమకూర్చకండి. సకాలంలో వారికి అందేలా చూడండి చాలు. అప్పుడే వారికి సహనం అలవడుతుంది. ఇతరులకు సాయం చేసే ధోరణులను చిన్నతనం నుంచే నేర్పాలి. వారిచేతే చిన్నచిన్న సేవలు చేయించడం, వారికి నచ్చని దుస్తులను, అవసరమైన వారికి ఇవ్వమని చెప్పడం, ఎదుటివారితో తమ వస్తువులను, బొమ్మలను పంచుకునేలా ప్రోత్సహించడం, తదితర చర్యలన్నీ పిల్లలో సేవాభావాన్ని పెంచేవే.

అంతేకాకుండా మీకున్న ఖాళీ సమయంలో ఒకసారి వాళ్లను అనాథాశ్రమాలకు తీసుకెళ్లి అక్కడి పిల్లలతో గడిపి, వారిచేత పండ్లు, బట్టలు ఇచ్చేటట్లుగా చేస్తే అటువంటి వారిని ఆదుకోవాలనే ఆలోచన ఆ చిన్ని మనసులో ఏర్పడుతుంది. ఇలాంటివి పెద్దలు అలవాటు చేస్తేనే పిల్లలు నేర్చుకునేది. పిల్లలకు చెప్పడమెందుకని తేలిగ్గా తీసుకోకుండా వయసును బట్టి మీ ఉద్యోగాలు, కుటుంబ ఆదాయం, భవిష్యత్ అవసరాలు, ఖర్చులు వంటి వాటిపై చర్చించాలి. అపుడు వారికి కుటుంబ ఆదాయ, వ్యయాలపై చిన్నప్పటి నుంచే అవగాహన ఏర్పడి దుబారా ఖర్చులకు దూరంగా ఉంటారు. మిమ్మల్ని అనవసర వస్తువులు కొనమని అడగరు. ❐



22వ పాశురం

అంగణ్ మా జ్ఞాలత్త రశర్ అభిమాన బంగమాయ్
వన్దు నిన్ పళ్ళిక్కట్టి త్కీళే
శంగ మిరుప్పార్ పోల్ వన్దు తలై ప్పెయిదోమ్
కింగిణివాయ్ చ్చెయ్‌త తామరైప్పూప్పోలే
శెంగణ్ శిఱిచ్చిఱిదే యేమ్మేల్ విళియావో తింగళు
మాదిత్తియను మెళున్దాఱ్పోల్
అంగణిరండుంగొ ణ్డెంగళ్ మేల్ నోక్కుతియేల్
ఎంగళ్‌మేల్ శాబమిళిన్దేలో రెమ్బావాయ్॥



తిరుప్పావై

ఇరవై రెండవ పాట
సర్వము తామని సర్వేషు తామని
అవని అంతయు తమ దన్న అహము చేత
విర్రవీగెడు రాజాధిరాజులంత
వచ్చిదూరిరి
సర్వలోకైకనాథ నీపాదపీటకింద
అల్లనల్లన
శశిసూర్యులవతరించినయట్లు
మెల్లమెల్లన నీ కనుల కమలాలు విప్పి
చల్లచల్లగ కరుణ వర్షించు కమలనాథ
జలకమాడాలి మనమంత జగన్నాథ
జన్మజన్మాల మా పాపమంతరించ
మేమునోచిన మానోము పంటపండ.

భావం: సుందరమైన, విశాలమైన ప్రదేశములను ఏలుతున్న, ఎంతోమంది రాజులు తమకంటే గొప్పవారు లేరని అహంకారమును వీడి, తాము జయించిన సార్వభౌముని సింహాసనము క్రింద సమూహాములు చేరినట్లు, మేము కూడా నీ సింహాసనము క్రింద గుంపులు గుంపులుగా చేరినాము. గోపికలు కృష్ణునితో అంటున్నారు. చిరుగంట ముఖమువలె విడియున్న తామరపూలను పోలిన, వాత్సల్యముతో ఎర్రగా నున్న, నీ కనులను మెల్లమెల్లగా విచ్చి మాపై ప్రసరింపచేయుము.

సూర్యచంద్రులు ఆకాశములో ఒకేసారి కనబడితే ఎంత ఆనందం ఉంటుందో, ఆ అందము గల నీ రెండు నేత్రములు మాపై పడునట్లు చేయి. అప్పుడు ఏవైన శాపములుంటే అవి తొలగిపోతాయని వెలుపలి గోపికలు కృష్ణునితో చెపుతున్నారు !

ఫలం: అహంకారం నశిస్తుంది. ❐

ప్రాణాయామ బంధనాలు

ప్రాణాయామం చేసేటప్పుడు యోగ శాస్త్ర ప్రకారం కొన్ని బంధనలను వివరించారు. వాటిని ఆచరిస్తూ అందులో ప్రయోజనాలను కూడా తెలుసుకోవాలి.



మూలబంధం

ముందుగా సిద్ధాసనం వేయాలి. ఆసనంలో స్థితి కుదిరిన తర్వాత కడుపు అడుగు భాగంలో గల కండరాలను పైకి మడిచే ప్రయత్నం చేస్తూ ఉండాలి.

అంటే కండర సముదాయాన్ని వెన్ను వైపుకు మడవాలి. దీని వలన అపాన వాయువు పైకి తన్నుకొచ్చినట్లవుతుంది. ఈ విధంగా కనీసం ఐదుసార్లయినా చేయాలి.

దీనివలన ఉదరంలోని నాళములు, గ్రంధులు శక్తివంతమవుతాయి. మొలలు గలవారికి అవి నివారణ అవుతాయి. ముఖ్యంగా కామనిగ్రహాశక్తి వృద్ధి చెందుతుంది. బ్రహ్మచర్యం పాటించే రోజుల్లో ఇది చాలా దోహదమవుతుంది. ప్రాణశక్తి అధికమవుతుంది. ❐

టమాట జ్యూస్ మంచిది

పాలు తాగడం ద్వారానే ఎముకలు బలపడతాయన్నది అందరికీ తెలిసిన విషయమే. ఎముకల బలాన్ని పెంచడానికి టమాటో రసం కూడా దోహదపడుతుందని కెనెడియన్ పరిశోధనల్లో తేలింది. దీనిలో ఉండే లైకోపిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ వల్ల ఎముకలు బలపడతాయని తెలిసింది. రుతుక్రమం ఆగిపోయిన (మెనోపాజ్ వచ్చిన) కొందరు మహిళలపై నిర్వహించిన అధ్యయనంలో టమాటో రసం వల్ల ఎముకలు బలపడతాయని నిరూపితమైంది. అయితే తాజా టమాట జ్యూస్ వల్లనే ఈ ఫలితం ఉంటుందని, దాన్ని సాస్, కెచప్ రూపంలో నిల్వ ఉంచడం వల్ల లైకోపిన్ తగ్గుతుందని నిరూపితమైంది.



ఈ లైకోపిన్ అన్నది ఎర్ర రంగులో ఉండే కేరట్, పసుపుపచ్చ రంగులో ఉండే బొప్పాయి, పింక్ రంగులో ఉండే ద్రాక్షపళ్లలోనూ ఉంటాయని తెలిసింది. ఇకపై ఎముకలబలానికి టమాటాజ్యూస్‌నూ ఒక మార్గంగా మీరు ప్రయత్నించవచ్చు.

ఒకవేళ టమాటాను జ్యూస్‌గా తీసుకోవడం ఇష్టం లేకపోతే రుచి కరంగా ఉండే కేరట్, బొప్పాయి, ద్రాక్షలనూ ట్రై చేయ వచ్చు. కానీ. వాటన్నింటిలో కంటే టమాటా జ్యూస్ లోనే లైకోపిన్ ఎక్కువ ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ❐

బాధించే మొటిమలకు చెక్

స్త్రీ, పురుష వ్యత్యాసం లేకుండా ఇద్దరిని మొటిమల సమస్య వెంటాడుతుంటుంది. అది సహజం. ఇవి కనిపించగానే ఏదో తెలియని దిగులు, వ్యధ, మాటిమాటికి అద్దంలో చూసుకోవటం. ఇంకా ఆ మొటిమలు పోకపోవటము, పోకపోతే టెన్షన్. కలవరపాటు, తెలియని మానసిక ఒత్తిడి. వెరసి పెద్ద సమస్యగా భావిస్తారు చాలామంది.

యుక్త వయస్సులో, గర్భం దాల్చినప్పుడు, ముప్పయి ఐదు నలభై మధ్య వయస్సు వచ్చినప్పుడు ఇవి వస్తాయని వైద్యులు చెబుతున్నారు. అది ప్రకృతి ధర్మం. అవి మొటిమలో కాదో ఖచ్చితంగా తెలుసుకుని. నిర్ధారించుకోవాలి.

యుక్తవయసులో వచ్చే మొటిమలకు కారణాలు:

❂ హార్మోనుల ప్రభావం కావచ్చు.

❂ గర్భము, ఋతుక్రమం లాంటి సమయాల్లో హార్మోనుల హెచ్చుతగ్గుల వల్ల కూడా మొటిమలు రావచ్చు.

❂ కుటుంబ నియంత్రణ మాత్రల వల్ల హార్మోను స్థాయిలో మార్పులు రావచ్చు.

❂ ఒత్తిడి కారణంగా నూనెగ్రంథులు అధికంగా నష్టపోయి మొటిమలు వచ్చే పరిస్థితి రావచ్చు. దారితీయవచ్చు.

ముఖచర్మంపై ఏదైనా అధికంగా ఒత్తిడి పెట్టినప్పుడు యాంత్రికంగా ఆ ప్రదేశంలో మొటిమలు రావచ్చు. ఉదా. వయోలిన్ ఉపయోగించేటప్పుడు గడ్డము, దవడలపై ఒత్తిడి పెరుగుతుంది. దాని కారణంగా మొటిమలు రావడానికి ఆస్కారం ఉంది. విపరీతంగా ఆవేశం వచ్చినపుడు అరిచేస్తుంటాం. అలాంటప్పుడు కూడా. సో ఎల్లప్పుడే ప్రశాంతంగా ఉండాలి. అరవటం వల్ల ఆవేశపడటం వల్ల ఏమి చెయ్యలేము. చేయించలేము. ఆరువందల సంవత్సరాలకి పైగా ఎంత అరచినా, గోల చేసినా రాని స్వాతంత్ర్యము ఈ దేశానికి మౌనంగానే, శాంతితోనే వచ్చిందని గుర్తుపెట్టుకోవాలి మనం.

మందులు:

అనేక రకాల ఆరోగ్య సమస్యలకి మందులు వాడుతుంటాం. వాటి తాలూకు సైడ్ ఎఫెక్ట్స్ వల్ల కూడా రావటానికి ఆస్కారం ఉంది. డాక్టర్‌ను కలిసినప్పుడు ఈ విషయాన్ని కూడా చెప్పి మెడిసిన్ మార్చమని అడగొచ్చు.

నాసిరకం అందాల ఉత్పత్తులు

వీటివల్ల కూడా మొటిమలు రావచ్చు. సన్‌స్క్రీన్ లోషన్‌లు, మాయిశ్చరైజర్‌లు, సరైన నాణ్యత లేనప్పుడు చర్మానికి హాని చేసే మొటిమల రూపంలో రావచ్చు. మొటిమలకి ఔషధాలు ఎన్నుకున్నప్పుడు నూనె లేనివి, ఔషధ గుణాలున్న వాటిని, స్యాలిసిలిక్ ఆమ్లం కలిగినవి ఎన్నుకోండి. మొటిమలు రావటానికి మరొక కారణం క్లోరిన్ లాంటి పారిశ్రామిక రసాయనాలు కలిగి ఉండే వాతావరణంలో ఉండటం వల్ల కూడా మొటిమలు రావచ్చు.

వీటిని ఎలా పోగొట్టుకోవాలి


❂ హార్మోనుల ప్రభావం వల్ల, యుక్తవయస్సులో వచ్చే మొటిమలు మార్కెట్‌లో దొరికే మందులతో పోవు. విడిచిపెట్టవు. స్కిన్ డాక్టర్‌ని సంప్రదించండి. హార్మోనుల పరిస్థితి పరిశీలించి సరైన వైద్యాన్ని వైద్యుడు మాత్రమే సూచించగలరు.

❂ క్లెన్సర్‌లను వాడుతున్నవారు పెరాక్సైడ్, బెంజాయిల్ లేదా స్వాలిసిలిక్ ఆమ్లము గల ఔషధ గుణాలను ఉత్పత్తులనే వాడండి.

❂ స్వాలిసిలిక్ ఆమ్లముపై పొరలను తొలగించి, చర్మ సూక్ష్మ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. వారంలో రెండు లేదా మూడుసార్లు మాత్రమే క్లెన్సర్‌ని వాడండి. నిమ్మరసం, కీర దోసకాయ రసం రెండూ కలిసి నెలరోజుల పాటు ముఖానికి రాస్తే మొటిమల బాధ మాయమవడమే కాక ముఖచర్మానికి మెరుపు వస్తుంది. ❐



ముత్యాల ముగ్గులు




కాసర సింధూరెడ్డి
జంగారెడ్డిగూడెం



18 చుక్కలు
4 వరుసలు
4 వచ్చేవరకు
సరిచుక్క



జాస్తి భాగ్యలక్ష్మి
జయపురం
బంటుమిల్లి మండలం
కృష్ణాజిల్లా



14 చుక్కలు
14 వరుసలు
నాలుగువైపుల
చుక్క విడచి
నాలుగు చుక్కల
వరకు




సి.హెచ్.మాధవి
అల్వాల్,
సికింద్రాబాద్



19 చుక్కలు
3 వరుసలు
ఇటు అటు వదిలి
3 వరకు

బోర్‌కొడుతోంది...



ఇప్పటి పిల్లలకు ఈ బోర్ కొడుతోందనడం ఎక్కువయింది. ఏ పనీ పూర్తిగా చేయరు. అదేమని అడిగితే 'అబ్బా...ఆ పని బోర్ డాడీ...' అంటారు. టీవి చూడటం, ఆడుకోవడం కూడా వారికి బోరుగానే ఉంటుంది. ఇలా బోరు కొట్టడం అనేది ఏదైనా మానసిక సమస్యా లేక సాధారణ ధోరణేనా!

ఇంట్లోనూ..బయట కూడా చాలామంది పిల్లలు ఇలా బోరు కొడుతోందంటూ తల్లిదండ్రుల్ని వేధించడం సర్వసాధారణమై పోయింది. పిల్లల ఈ ధోరణి పెద్దలకు చిరాకు తెప్పిస్తుంటుంది. ఇలాంటి పిల్లలు ఏ పనీ ఎక్కువసేపు చేయలేరు. పిల్లాడికి ఓ పని అప్పచెప్పాం. కాసేపు రిలాక్స్ అవుదామనుకునే లోగానే వాళ్లు వచ్చేస్తారు. మమ్మీ ఆ పని బోర్‌కొడుతోంది. ఇంకేదైనా చెప్పు అంటారు. పిల్లలు బోర్ కొడుతోంద నడానికి అనేక కారణాలు ఉండొచ్చు. ఇలా చేయండి.

❂ పిల్లలతో ప్రతిరోజూ కాసేపు ఆడాలి. చెస్, క్యారమ్స్, బాడ్మింటన్ వంటి ఆటలు. వాళ్లకి ఏది ఇష్టమైతే వాటిని ఆడండి.

❂ ఎంతసేపూ ఆటలే కాకుండా కాసేపు కథలు, మీకు ఎదురైనా సంఘటనలు వివరంగా చెప్పండి.

❂ ఆటల మధ్య చిన్న చిన్న పనులు చెబుతుండాలి. 'నువ్వాపని పూర్తి చేస్తే మనం మళ్లీ ఆడుకుందాం' అంటూ ఉత్సాహం కలుగచేయాలి.

❂పిల్లలు 'బోర్' అనకుండా క్రమంగా శ్రద్ధను, ఇష్టాన్ని పెంచాలి. ఏ పనినైనా కష్టంగా కాక ఇష్టంగా చేసేలా ప్రోత్సహించాలి. ❐



జూన్‌లో సుకుమార్‌తో

సుకుమార్ దర్శకత్వంలో సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన 26వ చిత్రాన్ని చేయనున్న సంగతి తెలిసిందే.. కాగా ఈసినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి మొదలు కానుందని, గతంలో టాక్ వచ్చింది..అయితే తాజా సమాచారం ప్రకారం మే నుంచి మొదలు కానుందని తెలుస్తోంది.. మహేష్ ఈసినిమాకు జూన్ నుండి వరుసగా డేట్లుఇచ్చారని తెలిసింది.. మహేష్ కాంబినేషన్‌లో ఉన్న సీన్లును జూన్ నుంచి విదేశాల్లోని లోకేషన్లలో షూట్ చేయనున్నారని తెలిసింది..



ఎఫ్2 మూవీ సెన్సార్ కంప్లీట్

విక్టరీ వెంకటేష్., వరుణ్‌తేజ్ కలయికలో దర్శకుడుఅనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న మల్టీస్టారర్ చిత్రం వినయ విధేయ రామ... ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుంది.. యుబైఎ సర్టిఫికెట్‌తో ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రావటానికి సిద్ధమైంది.. ఇక అనిల్ రావిపూడి ఈచిత్రాన్ని పూర్తి హాస్యభరితంగా చిత్రీకరించారని తెలిసింది.. ఈచిత్రంలో వెంకటేశ్‌కు జోడీగా తమన్నా. వరుణ్‌తేజ్‌కు జోడీగా మెహరీన్ కౌర్ నటిస్తున్నారు. ఓ కీలకపాత్రలో నటకిరీటి రాజేంద్రప్రసాద్ కన్పించనున్నారు.. దిల్‌రాజు నిర్మిస్తున్న ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఇక ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది.

ప్రీరిలీజ్ ఈవెంట్‌కు భారీ ఏర్పాట్లు



సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా రాబోతున్న తాజా చిత్రం పేట.. తాజాగా ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకుంది. సంక్రాంతి కానుకగా జనవరి 10న యుబైఎ సర్టిఫికెట్‌తో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌కు కూడ ముహూర్తం ఫిక్స్ అయ్యింది..ఆదివారం సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌లోని సైబర కన్వెన్షన్‌లో జరగనుందని యూనిట్ పోస్టర్ ద్వారా అధికారికంగా ప్రకటించింది.. ఈ వేడుకకు రజనీతోపాటు టాలీవుడ్ ప్రముఖులు కూడ హాజరు కానున్నారు.. కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కించిన ఈచిత్రంలో సిమ్రాన్, విజయ్ సేతుపతి, నవాజుద్దీన్ సిద్ధిఖీ, త్రిష ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.. పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.


యమ్ 6 ట్రైలర్ విడుదల

విశ్వనాధ్ ఫిల్మ్‌ఫ్యాక్టరీ , శ్రీలక్ష్మి వెంకటాద్రి క్రియేషన్‌స బ్యానర్లపై విశ్వనాధ్ తన్నీరు నిర్మిస్తున్న చిత్రం యమ్6.. ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ ఆవిష్కరించి యూనిట్‌ను అభినందించారు.. కార్యక్రమంలో హీరో ధ్రువ, నిర్మాత విశ్వనాధ్ తన్నీరు పాల్గొనానరు.. నిర్మాత మాట్లాడుతూ, ట్రైలర్‌కుమంచి స్పందన వస్తోందనానరు. సస్పెన్స్‌తో కూడుకున్న థ్రిల్లర్ చిత్రంగా రూపొందుతోం



దన్నారు..ఖర్చువిషయంలో ఎక్కడా రాజీపడకుండా ఎంతో క్వాలిటీగా నిర్మించామన్నారు. దర్శకుడు జైరాం ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారన్నారు.. హీరో ధ్రువ కొత్తహీరోఅయినప్పటికీ చక్కటి నటన ప్రదర్శించాడని అన్నారు.. ధ్రువ, శ్రావణి, అశ్విని, తిలక్, సాధన , అప్పలరాజు, హరిత, వంపీ, ఇంద్రతేజ ప్రధాన తారాగణంగా నటించారు.

ఆదా బెల్లీ డ్యాన్స్ వైరల్



ఆదా... ట్విట్టర్.. ఇన్‌స్టాలో ఎంత జోరుగా ఉంటుందో తెలిసిందే.. అంత రాయం అన్నదేలేకుండా ఇక్కడనిరంతరం కుర్రకారును కవ్వించటం..ఈ భామకు అలవాటని అంటుంటారు..ఆదా కవ్వింత తుళ్లింతకు సంబంధించిన రెగ్యులర్ ఫొటోలు వీడియోలుఇప్పటికే నెట్టింట జోరుగా వైరల్‌అవుతున్నాయి.. ఏంచేసినా కుర్రాళ్లకు వీనుల విందు ఆదాకు కమర్షియల్‌యాడ్స్ బాగానే వర్కవుట్ అవుతున్నాయి.. ఇదిగో మరో ట్విస్టు... బెల్లీ నృత్యం. బీర్ బాటిల్ కాన్సెప్ట్‌తో మరోసారి ఓ రేంజ్‌లో విరుచుకుపడింది.. బెల్లీ డ్యాన్సులల్లో కిర్రాక్ పుట్టించిన లేటెస్ట్ వీడియో జోరుగా వైరల్ అవుతోంది..



స్టైలిష్ గెటప్

బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా రాబోతున్న సినిమా 'వినయ విదేయ రమా'.. ఈ చిత్రం ఈనెల 11న విడుదల కాబోతోంది.. దీంతో చిత్ర బృందం ప్రమోషన్‌సలో భాగంగా సినిమాలోని రామ్‌చరణ్‌కు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. కాగా శనివారం రోజు కూడ రామ్‌చరణ్ పోస్టర్‌ను విడుదల చేశారు..ఈ పోస్టర్‌లో రామచరణ్ చాలా కొత్తగా స్టైలిష్‌గా కన్పిస్తున్నారు.. ప్రస్తుతం ఈపోస్టర్‌సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తోంది.. ఈచిత్రం రామ్ సరనన కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ హీరో, హీరోయున్లు , ప్రశాంత్, స్నేహ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

బాబీ చే 'ధీవర' ఫస్ట్‌లుక్





తెలుగులో వైవిధ్యమైన సినిమాల హవా కొనసాగుతోంది.. కొత్తగా వస్తున్న దర్శకులే కాదు.. నిర్మాతలుకూడ ఈ తరహా కథలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తునానరు.. ఈ క్రమంలో మరో విడత డిఫరెంట్ మూవీ రాబోతోంది.. సినిమాపేరు ధీవర. నాగసాయి , ఫిదా చైతన్య హీరోహీరోయిన్లుగా నటించారు. టైటిల్‌కు తగ్గట్టుఆనే డైనమిక్ స్క్రిప్టుతో డిఫరెంట్ స్క్రీన్‌ప్లేతో సాగే ఈమూవీ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రాబోతోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను దర్శకుడు బాబీ చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు.. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ, ధీవరకాన్సెప్ట్ బాగుందని, యూత్ రిలేట్ అయ్యే విధంగా కథ ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విజయ్ జిక్కి, నిర్మాత హరనాధ్‌బాబు, తదితరులు మాట్లాడారు. భగీరథ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై ఈచిత్రం రూపొందుతోంది..

రౌడీ బేబీ వీడియో సాంగ్ ట్రెండింగ్



తమిళ హీరో ధనుష్ నటించిన మాస్ ఎంటర్‌టైనర్ మారి2.. ఇటీవల విడుదలై మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది.. సూపర్‌హిట్‌చిత్రం మారి కి సీక్వెల్‌గా తెరకెక్కిన ఈచిత్రంలో ధనుష్ సరసన సాయి పల్లవి హీరోయిన్‌గా నటించింది.. ఇక ఈ చిత్రం తెలుగులోనూ విడుదలై ఇక్కడ కూడ మిక్స్‌డ్ టాక్‌నే సొంతం చేసుకుంది.. ఇక ఈచిత్రం నుంచి రౌడీ బేబీ అనే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు.. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండింగ్ జరుగుతోంది.. ఈ సాంగ్ విడుదలైన 45 గంటల్లోనే 11 మిలియన్ల వ్యూస్‌ను, అలాగే రూ.4లక్షల పైచిలుకు లైక్స్ రాబట్టి కొత్తరికార్డు సృష్టించింది.. ముఖ్యంగా ఈసినిమాలో సాయిపల్లవి, వేసిన స్టెప్పులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.. ఇండియన్ మైకైల్ జాక్సన్ అందించగా, ఇండియన్ మైకేల్ జాక్సన్ ప్రభుదేవా ఈ సాంగ్‌కు కొరియోగ్రఫీ అందించారు.. బాలాజీ మోహన్ తెరకెక్కించిన ఈచిత్రానికి యువన్‌శంకర్ సంగీతం అందిస్తున్నారు.

న్యూ ఫొటోషూట్ రకుల్‌ప్రీత్ సింగ్



త్వరలో కేరెక్టర్ ఆర్టిస్టుతో హీరోయిన్ వివాహం



తేజ దర్శకత్వం వహించిన 1000 అబద్ధాలు సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది ఎస్తేర్ నొరోన్హా.. ఆ తర్వాత భీమవరం బుల్లోడు, జయ జానకి నాయక వంటి చిత్రాల్లో ఎస్తేర్ నొరోన్హా నటించింది.. కాగా ఎస్తేర్ త్వరలో ఓ క్యారెక్టర్ ఆర్టిస్టును పెళ్లిచేసుకోబోతందని తెలిసింది.. కాగా ఎస్తేర్ మంగలూరుకు చెందిన కొంకణి భామ..భరతనాట్యంతోపాటు ఆమె పాటలు కూడ పాడుతుంది. త్వరలో నోయెల్, ఎస్తేర్ ఓ ఇంటివారుకాబోతున్నారు.. ఈ విషయాన్ని నోయెలే తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేస్తూ మేము ఇద్దరంగా ఉన్నాఒకటే , తను నా హార్ట్ క్వీన్‌అంటూ పోస్ట్‌చేశాడు. త్వరలోనే వీరిద్దరూపెళ్లిచేసుకోబోతున్నట్టు తెలుస్తోంది.







కుటుంబం

వార్త, ఖమ్మం, ఆదివారం 6 జనవరి 2019

సంతోషకరమైన జీవనానికి..

పాతరం వారు క్రమశిక్షణ కలిగి, కష్టపడే తత్వంతో ఉండేవారు. మనిషిని మనిషిగా ప్రేమించేవాళ్లు. మనుషలతో స్నేహంగా గడిపేవారు. ఇవన్నీ నెమ్మదిగా మనల్ని వదిలిపెట్టి వెళ్లిపోతున్నవి. స్ఫూర్తిదాయక జీవనం, సంతోషకర జీవనం గడిపిన,కల్లా కపటం లేని జీవనం గడిపిన తరం. ఇరుగుపురుగుతో కలిసిమెలిసి జీవనం గడిపిన తరం అది.

ఉమ్మడి కుటుంబంలో అన్నదమ్ములు, అక్కలు, బావలు, పిన్ని,బాబాయి, అత్తమామలు, అమ్మమ్మ, తాతయ్య అందరూ కలిసి ఉండంతో పిల్లలకు మానసికంగా బలం ఉండేది. తప్పులు జరిగేవి కావు. తప్పు జరిగినా తప్పును వెంటనే సరిదిద్దేవారు. అమ్మమ్మ చెప్పిన నీతి కథలు, తాతయ్య పాడే చక్కటి పద్యాలు పిల్లలకు స్ఫూర్తివంతంగా ఉండేవి. మనలోని మంచిగుణాలను వ్యకి త్వవికాసంగా మలిచేవారు. సంబంధాలు బలంగా ఉండటం, రాకపోకలు, మానవసంబంధాలు బలంగా ఉన్నవాడు సామాజిక రుగ్మతలు తక్కువగా ఉండేవి. నేటియాంత్రిక జీవనంలో పక్కవారితో కూడా కనీస సంబంధాలు లేని నేటి స్థితిలో తల్లిదండ్రులు ఏమీ చేయలేకపోతున్నారు.

బందాలు, అనుబంధాలు, స్నేహబంధాలు, జీవితానికెంతో ఆనందాన్నిస్తాయి. మనసునమనసై, బ్రతుకున బ్రతుకై అన్నట్లు ఒక్కరు కాదు అందరు ఒకటిగా ఉంటే జీవితం ఎంత అందంగా, ఆనందంగా ఆహ్లాదంగా ఉంటుంది. గతంలో ఉమ్మడి కుటుంబాలున్నాయి. తరువాత చిన్న కటుంబాలుగా మారాయి.

నా కుటుంబం నా వారు అన్న విధంగా మారింది. నా ఆనందం, నా సంతోషంగా పరిగణించి, నేను నా కుటుంబం అనుకునే స్థాయి నుండి ప్రస్తుతం కుటుంబ సంబంధాలు నేను నా పిల్లలు అంటూ వృత్తాకారంలో బంధించి మరీ కుంచించుకుపోతున్నది. అన్న తమ్ముడ్ని పలుకరించడు, తమ్ముడు అన్నను పలుకరించడు. అక్కాచెల్లెళ్లు, బావా బావమరదులు, మామలు, మేనమామలు కూడా ఇదే పరిస్థితి. తల్లిదండ్రుల్ని కూడా ఒకవేళ వారు దూరంగా ఉంటే ఆప్యాయంగా పలకరించడం చేయలేని దుస్థితిలో మనలో చాలా మంది ఉన్నారు. ఎప్పుడో ఏదో పెళ్లిలోనో, పేరంటంలోనో కనిపిస్తే తప్ప ఒకరినొకరు పలకరించుకోలేని స్థాయి దిగజారిపోతున్నాయి బంధుత్వ బంధాలు

> నా కుటుంబం నా వారు అన్న విధంగా మారింది. నా ఆనందం, నా సంతోషంగా పరిగణించి, నేను నా కుటుంబం అనుకునే స్థాయి నుండి ప్రస్తుతం కుటుంబ సంబంధాలు నేను నా పిల్లలు అంటూ వృత్తాకారంలో బంధించి మరీ కుంచించుకుపోతున్నది. అన్న తమ్ముడ్ని పలుకరించడు, తమ్ముడు అన్నను పలుకరించడు. అక్కాచెల్లెళ్లు, బావా బావమరదులు, మామలు, మేనమామలు కూడా ఇదే పరిస్థితి. తల్లిదండ్రుల్ని కూడా ఒకవేళ వారు దూరంగా ఉంటే ఆప్యాయంగా పలకరించలేని దుస్థితిలో మనలో చాలా మంది ఉన్నారు.





కుటుంబంలో పెద్దవారిని గౌరవించడం ద్వారా పిల్లలకు మంచి సంస్కారం నేర్పాలి. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో స్నేహంగా ఉండేలా వారిని తయారు చేయాలి. రాబోయే తరాలకు ఆస్తులనే కాదు, ఆప్యాయతలను స్నేహాన్ని అందివాలి.


లేకుంటే రాబోయే తరాల వారిని మనుషులుగా కాక యంత్రాలుగా పిలుస్తారు. అందరితో మంచిగా ఉండాలి. ఆత్మీయంగా నెలకోసారయినా పలకరించాలి. భుజంతట్టి మేమున్నామన్న ధైర్యం చెప్పేవారు ఆత్మీయంగా అక్కున చేర్చుకునేవారు ప్రేమ పూరిత హృదయాలతో సహకరించేవారు సాయం అందించేవారు కరువైతే ఆ రోజు బ్రతుకెంత భారమవుతుందో ఆలోచించంచాలి. సమాజం అంటేనే వ్యక్తుల సమూహం, కుటుంబాల సముదాయం మన సంస్కృతి ఎంతో గొప్పతనం కలిగింది. కుటుంబంలో కూడా ఒకరినొకరు సపోర్టు చేసుకోవడం పరస్పరం గౌరవించుకోవడం ఎదుటి వారి అభిప్రాయాలకు విలువనివ్వడం వీటి వల్ల మాత్రమే మంచి పాజిటివ్ వాతావరణం ఏర్పడగలదు. బ్రతుకు బండలైనప్పుడు, మనసు కృంగిపోయినపుడు ఆపన్న హస్తం కావాలి. మనీ సంబంధాలే జీవితం అనుకుని మానవసంబంధాలను మానవీయ బంధాలే ఆత్మీయ అనుబంధాలను బంధుజన సత్సంబంధాలను నిర్లక్ష ం చచేయవద్దు. మంచిని ప్రేమించి, మానవత్వాన్ని అలవరచుకుంటే మనిషి అనిపించుకునే అర్హత వస్తుంది. ఒక వ్యక్తి ఔన్నత్యం మనసులో కాదు, వారి హృదయంలో ఉండాలి. ఆత్మీయతను పెంచుకోవాలి. ఆత్మీయుల్ని, స్నేహితుల్ని వృద్ధి చేసుకోవాలి. ఎవరిపైనా గెలుపొందాలని చూడకూడదు. మానవ సంబంధాను పెంచుకుని మంచి మేనర్స్ కలిగి ఉండాలి.

మంచివారిగా ఉండటం చాలా కష్టమైనది.

అందరితో మంచిగా మసలుకోవటం మరీ కష్టం.

అయినా మరీ కష్టమైనా సరే మంచివారుగానే ఉండాలి. మంచివారనిపించుకునేందుకు తపించాలి.

అందరితోనూ మంచిగా మసలాలి.



అనురాగబంధం

అన్యోన్యంగా ఉండే భార్యాభర్తల్లో ఒకరిపట్ల ఒకరికి గౌరవం, ప్రేమ, ఆకర్షణ.. వంటివన్నీ ఉంటాయన్నది తెలిసిందే. అయితే కొన్ని సందర్భాల్లో అవన్నీ ఉన్నప్పటికీ తమది నిజంగానే గాఢమైన అనుబంధమేనా అనే సందేహం సహజం. అందుకే మీరెలా ఉంటున్నారో ఒకసారి సరిచూసుకోవాలి. భార్యాభర్తలిద్దరూ ఇంట్లో ఉన్నప్పుడు మాటలతో పని లేకుండా ఎవరి పనుల్లో వాళ్లు నిశ్శబ్దంగా ఉన్నా ఇద్దరిలో ఏ ఒక్కరికి అసహనంగానో చిరాగ్గానో అనిపించకపోతే అది ఆరోగ్యకరమైన బంధమే. ప్రస్తుతం సోషల్‌మీడియా కారణంగా చెడి పోతున్న బంధాలే ఎక్కువ. నెట్‌లో ఏం చూస్తున్నారు, ఫోనులో ఎవరితో మాట్లాడుతున్నారు, భాగస్వామి ఆలస్యంగా వచ్చినా, క్యాంపుకెళ్లినా వాళ్లని అనుమా నించడం వంటివి చేయకపోతే ఒకరిపిట్ల ఒకరికి పూర్తి విశ్వాసం ఉందన్న మాట. ఇద్దరూ ఉద్యోగస్తులయితే వృత్తి సంబంధమైన ఒత్తిడు లు ఎదురైనప్పుడు ఒకరికొకరు సలహాలు ఇచ్చు కుంటూ చక్కని సమన్వయంతో వాటి నుంచి బయటపడగలుగుతున్నారంటే ఇద్దరి మధ్య పూర్తి అవగాహన ఉన్నట్లు. నీ వాళ్లు, నా వాళ్లు అని కాకుండా ఇద్దరి తరపు బంధువులూ స్నేహితుల పట్ల గౌరవంగా ఉంటే భార్యభర్తల బంధం అనురాగబంధమే అవుతుంది.



రచనలకు ఆహ్వానం

కుటుంబ సంబంధాలు, అనుబంధాలలో వస్తున్న మార్పులు, ఆధునిక సాంకేతికత ప్రభావం, ఆదర్శవంతమైన జీవనం, గృహోపకరణాల వినియోగం సంబంధిత అంశాలపై రచనలు 'కుటుంబం' శీర్షికకు పంపండి. చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

ఇంటిని పట్టించుకోండి

ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని అందరికీ ఉంటుంది. కానీ సమయం లేకపోవడం అందరికీ ఉంటుంది. కానీ సమయం లేకపోవడం అందరికీ పెద్ద సమస్య అవుతోంది. అయినా సరే తరచూ ఇంట్లో వాడే వస్తువుల మెయిన్‌టెనెన్స్ చూడాలి. ఇంట్లో ఏదో ఒక ఇబ్బంది ఉంటే ఇంటికా రావాలంటేనే ఇబ్బందిగా ఉంటుంది. చిన్న చిన్న ఇబ్బందులే తలనొప్పిగా మారతాయి. ఫ్రిజ్ వెనుక ఉండే కండెన్సర్ కాయిల్స్‌ను ప్రతి ఏడాది శుభ్రం చేయాలి. తరచూ ఫర్నేస్ ఫిల్టర్స్‌ను మారుస్తుండాలి. నేచురల్ వుడ్‌తో చేసిన ఫ్రంట్ డోర్‌ని మధ్య మధ్యలో పాలిష్ చేయించాలి. ఎయిర్ కండిషన్ గ్రిల్‌ను శుభ్రం చేయాలి. స్మోక్, కార్బన్ మోనాక్సైడ్ డిటెక్టర్స్‌ను ఏడాదికి రెండు సార్లు దులిపి పనిచేస్తున్నాయో లేదో పరీక్షించాలి. స్మోక్ డిటెక్టర్స్ బ్యాటరీలను తప్పనిసరిగా మారుస్తుండాలి. మైక్రో ఓవెన్‌ని శుభ్రం చేయాలి. వంటింట్లోని ఎగ్జాస్ట్ హుడ్‌ని కూడా తరచూ శుభ్రం చేయాలి. అవసరమైతే ఫిల్టర్ మార్చాలి. వాటర్ హీటర్ కారుతోంది లేదా తుప్పు పట్టిందా చూసుకోవాలి. ఎమర్జెన్సీ ఫ్లాష్‌లైటులో బ్యాటరీలు పనిచేస్తున్నాయో లేదో గమనించాలి. లేకపోతే రీప్లేస్ చేయాలి.





పిల్లలతో సరదాగా

ఆర్థికంగా, విద్యాపరంగా ఉన్నత స్థితిలో గల వాళ్ల పిల్లలకు ఏం తక్కువ? సామాన్యుల పిల్లలతో పోలిస్తే వాళ్లు అన్నింటా మెరుగ్గా ఉంటారు అనే అభిప్రాయం చాలా మందిలో ఉంటుంది. పేరెంట్స్‌లో స్థాయీపరమైన వ్యత్యాసాలు ఎలాగూ ఉంటాయి. అయితే, వాటికన్నా, పిల్లల స్కూలు, చదువుల విషయాల్లో తల్లితండ్రులు ఎంతగా పాలుపంచుకుంటారున్నారు అనేదే పిల్లల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. కేవలం పుస్తకాలు, దుస్తులు, ఆహార పానీయాల విషయాల్లోనే కాదు.. తల్లిదండ్రులు స్కూలు ఈవెంట్స్‌లోనూ చురుగ్గా పాల్గొంటే వారి పిల్లల చదువులో మంచి ర్యాంకులే సాధిస్తారు. డబ్బు ఎంత ఉన్నా, పేరెంట్స్ విద్యావంతులైనా అది కొంతమేరకే పనికొస్తుంది. వాటి ప్రభావం అసలే ఉండదని కాదు. ఆ ప్రభావం కొద్గిఆ ఉన్నా, తమ పట్ల తల్లిదండ్రులు చూసే శ్రద్ధాసక్తుల ఆధారంగానే పిల్లలు వేటిలోనైనా రాణించగలుగుతారు. సంపన్నుల పిల్లలకు ధీటుగా నిలబడగలుగుతారు. సంపన్నుల పిల్లల్లో కొందరు అప్పటికే తమ తల్లిదండ్రులకు ఉన్న వ్యాపారాల కారణంగానో, సంపద కారణంగానో ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదు కాబట్టి తమకు చదువు అంత ముఖ్యం కాదనుకునే అవకాశం ఉంది. అందుకే వాళ్లలో కొంతమంది పిల్లలు చదువుపై మనసును లగ్నం చేయలేరు. అదే సామాన్యుల పిల్లలకు తమ ఆర్థిన నేపథ్యం గురించి తెలుసు కాబట్టి, తమ బతుక్కి, తమ భవిష్యత్తుకీ చదువు తప్ప మరో ఆధారమే లేదని గ్రహిస్తారు. అందుకే మరో ఆలోచన లేకుండా సర్వశక్తుల్నీ చదువుపైనే లగ్నం చేస్తారు. వారి తల్లిదండ్రులు కూడా పిల్లాడే తమ జీవనాధారంగా, తమ సమస్తంగా అనుకుని అహోరాత్రులూ వారినే కనిపెట్టుకుని ఉంటారు. సామాన్యుల పిల్లలకు కొన్ని లోటుపాట్లు ఉన్నట్లే, సంపన్నుల పిల్లలకు మానసికమైన తోడ్పాటుకు సంబంధించిన లోటుపాట్లు ఉంటాయి. ఇలా చూస్తే సామాన్యుల పిల్లలకు ఒకరకంగా.. సంపన్నుల పిల్లలకు మరో రకమైన సానుకూల, ప్రతికూల విషయాలు ఉంటాయి. మొత్తంగా చేస్తూ, పేరెంట్స్ కేవలం ఆర్థికంగా, విద్యాపరంగా ఉన్నతస్థితిలో ఉన్నంత మాత్రాన వారి పిల్లలు, సామాన్యుల పిల్లల కన్నా మెరుగ్గా ఉండే అవకాశమేమీ లేదు. అయితే వాటికి అతీతంగా పిల్లల్ని ప్రభావితం చేసే విషయాల్లో మానసికంగా ఎంతవరకు పాలుపంచుకుంటున్నారన్నది మాత్రమే ప్రధానమవుతుంది. పిల్లల అభివృద్ధిలో అదే అత్యంత కీలకమవుతుందనే నిజాన్ని పేరెంట్స్ గుర్తించాలి.







వేతనజీవులకు పన్ను ఆదా మార్గాలివే..!

ముంబై, జనవరి 5: ఇన్‌కమ్ టాక్స్, ఈ మాట వింటే వేతనజీవుల గుండెల్లో ఝల్లుమంటుంది. కష్టపడి సంపాదించుకున్న డబ్బును పన్నుల రూపంలో చెల్లించాల్సి వస్తుందేమో అన్న ఆందోళన వెంటాడుతుంది. వేతనజీవులు కచ్చితంగా పన్నులు చెల్లించాల్సిందే. అయితే కాస్త తెలివిగా ప్లాన్ చేసుకొని పెట్టుబడులు పెడితే ఆదాయపు పన్నును తగ్గించుకోవచ్చు. కానీ నిర్లక్ష్యంతో మొదట్లో పట్టించుకోరు. గడువు దగ్గరకు వచ్చాక కంగారుపడుతుంటారు. అసలు చాలా మందికి ఏఏ పన్ను మినహాయింపులు ఉంటాయో తెలియదు. ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం పన్ను ఆదా చేసే అవకాశాలను ప్రభుత్వమే కల్పించింది. వాటిని ఉపయోగించుకుంటే పన్నులు మొత్తం, వీలైనంత తక్కువ మినహాయించుకోవచ్చు. ఇంటి అద్దె కోసం అలవెన్స్. జీతంలో హెచ్‌ఆర్‌ఏ చాలా ముఖ్యమైన భాగం. ఉద్యోగి అద్దె ఇంట్లో ఉన్నట్లయితే పలు నిబంధనల ప్రకారం హెచ్‌ఆర్‌ఎ క్లెయిమ్ చేసుకొని పన్ను మినహాయింపు పొందవచ్చు. మెట్రో నగరాల్లో అయితే వేతనంలో 50శాతం, నాన్ మెట్రో నగరాల్లో అయితే 40శాతం వరకు హెచ్‌ఆర్‌ఎ పొందవచ్చు. హోమ్ లోన్‌తో కొన్న ఇంట్లో ఉంటున్నవాళ్లు ఇఎంఐలపై వార్షికంగా రూ.2లక్షల వరకు పన్ను మినహాయింపులు పొందవచ్చు. సీనియర్ సిటిజన్లు అయితే రూ.3 లక్షల వరకు మినహాయింపు లభిస్తుంది. గతంలో వైద్యం, రవాణా ఖర్చులకోసం వేర్వేరుగా అలవెన్సులు ఉండేవి. 2018-19లో రెండింటికీ కలిపి రూ.40,000 మినహాయింపులు ఇస్తోంది ప్రభుత్వం. గతంతో పోలిస్తే రూ.5800 ఎక్కువ పన్ను మినహాయింపు లభిస్తోంది. పన్ను ఆదా చేసుకోవడానికి అనేక అవకాశాలను కల్పించింది ఆదాయపు పన్నుశాఖ. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ప్రీమియం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, సుకన్య సమృద్ధి యోజన, ఇంటి రుణం అసలు చెల్లింపు, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్, బ్యాంకులు, పోస్టాఫీసుల్లో 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పిల్లల చదువుల కోసం ట్యూషన్ ఫీజ్ లాంటి వాటిపై రూ.1,50,000వరకు మినహాయింపులు పొందవచ్చు. నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో జమ చేయడం ద్వారా ఏడాదికి రూ.50,000అదనంగా మినహాయింపు పొందవచ్చు. 2009 వరకు నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో పెట్టుబడులు కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పరిమితంగా ఉండేది. ప్రస్తుతం ఎవరైనా ఎన్‌పిఎస్‌లో జమ చేయొచ్చు. మెడికల్ ఇన్సూరెన్స్ చెల్లింపులపైనా పన్ను మినహాయింపు పొందవచ్చు. ఉద్యోగులు తనతోపాటు జీవిత భాగస్వామి, పిల్లల పేరు మీ రూ.25,000 వరకు మెడికల్ ఇన్సూరెన్స్ చెల్లించి పన్ను మినహాయింపు పొందవచ్చు. దాంతో పాటు 60ఏళ్ల అంతకన్నా ఎక్కువ ఉన్న తల్లిదండ్రులకు మెడికల్ ఇన్సూరెన్స్ తీసుకుంటే అదనంగా రూ.50వేల మినహాయింపు పొందవచ్చు. ఉన్నత విద్య కోసం ఎడ్యుకేషన్ లోన్ తీసుకుంటే కొంతవరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. తల్లిదండ్రులు పిల్లల కోసం ఎడ్యుకేషన్ లోన్ తీసుకుంటే సెక్షన్ 80ఇ కింద ఆ ఆర్థిక సంవత్సరంలో చెల్లించిన వడ్డీకి మినహాయింపు పొందవచ్చు. ఇలా ఎనిమిది ఆర్థిక సంవత్సరాల వరకు పొందవచ్చు. అయితే ఇది రుణంలో అసలుకు వర్తించదు. కేవలం వడ్డీకి మాత్రమే వర్తిస్తుంది. పన్ను చెల్లింపుదారులు పైన వివరించినవన్నీ క్లెయిమ్ చేసుకుంటే రూ.6,15,000పన్ను మినహాయింపులు పొందవచ్చు. దాదాపు రూ.1,91,880పన్ను ఆదా చేయొచ్చు. అయితే వేతన జీవులు తమ ఈ మినహాయింపుల్నిల సరిగ్గా అర్థం చేసుకొని తమ అవసరాలకు తగ్గట్టుగా ఉపయోగించుకోవడం మంచిది.

జెట్‌ఎయిర్ వేస్‌కు ఎస్‌బిఐ బాసట?

రుణ పునర్వ్యవస్థీకరణకు జెట్ యత్నాలు

న్యూఢిల్లీ, జనవరి 5: గత కొంత కాలంగా అప్పులతో సతమతమవుతున్న ప్రైవేట్ విమానయాన సంస్థ అయిన జెట్‌ఎయిర్‌వేస్ ఇప్పుడు ఆ అప్పుల నుంచి బయటపడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)తో నిధుల సమీకరణకై చర్చలు జరుపుతుంది. కాగా ఇవి ఒక కొలిక్కి వచ్చినట్లు జెట్ అధికార ప్రతినిధులు అంటున్నారు. దాదాపు రూ.215మిలియన్ల నిధుల సమీకరణ కోసం ఎస్‌బిఐతో చర్చలు జరుపుతున్నట్లు జెట్ ఎయిర్‌వేస్ పేర్కొంది. కాగా తన రుణ దాతలు, ఇన్వెస్టర్లను ఈ జనవరి 8న చర్చలకు పిలిచింది. గడువులోగా రుణాలను చెలించలేకపోవడం, నిర్వాహణకు అవసరమైన నిధులేమీ వంటి కారణాలు ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇదే సమావేశానికి ఎస్‌బిఐ అధికారులను కూడా పిలిచినట్లు సమాచారం. రుణ దాతలకు భరోసానివ్వడం కోసమే ఈ బ్యాంకర్స్ సమావేశం ఏర్పాటు చేసినట్లు జెట్ తెలిపింది. రుణాల మంజూరు, తిరిగి చెల్లింపులు ఎలా చేస్తారన్న దానిపై బ్యాంకు అధికారులకు సవివరంగా తెలిపేందుకు జెట్ కసరత్తులు ప్రారంభించింది. ఇప్పటికే తన విమాన పైలెట్లకు జీతాలు చెల్లించలేకపోవడం, రుణదాతలకు బకాయిపడటం, అంతర్జాతీయంగా ఇంధన ఖర్చులు పెరిగిపోవడం, ఆక్యుపెన్సీ కొరత వంటి సమస్యలతో అతలాకుతలం అవుతుంది జెట్‌ఎయిర్‌వేస్. కాగా జెట్‌ఎయిర్ వేస్‌లో వాటా కలిగి ఉన్న ఎతిహాడ్ ఎయిర్ వేస్‌తో మరిన్ని నిధుల సమీకరణ కోసం చర్చలు జరిపామని, జెట్‌ఎయిర్‌వేస్ ఫౌండర్ నరేష్ గోయల్ పేర్కొన్నారు. జెట్ సంస్థకు విమానాలు లీజుకు ఇచ్చిన వారికి పేమెంట్లు చేయకపోవడంతో ఇప్పటికే నాలుగు బోయింగ్ 737 మాక్స్ విమానాలను నిలిపివేశారు. బకాయిలు చెల్లింపు జరపకపోతే, మిగిలిన విమానాలను కూడా సీజ్ చేస్తామని విమానాలు లీజుకిచ్చిన సంస్థలు పేర్కొనడం విశేషం. ఇప్పటికే బ్యాంకులకు రుణాలను తిరిగి చెల్లించలేకపోవుతున్నామని జెట్‌ఎయిర్‌వేస్ తెలిపింది. దాంతో రేటింగ్ ఏజెన్సీ ఇక్రా జెట్ రేటింగ్స్‌ను తగ్గించడంతో జెట్‌ఎయిర్‌వేస స్టాక్స్ మరింత దిగజారాయి. జనవరి 8న ఎస్‌బిఐతో చర్చలు అనుకూలంగా ఉంటే జెట్‌ఎయిర్‌వేస్ విలువ కొంత పెరగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.



ఒడుదుడుకులతో ముగిసిన మార్కెట్లు

ముంబై, జనవరి 5: గడచిన వారం దేశీయ స్టాక్ మార్కెట్లు ఎక్కువగా నష్టాలనే చవి చూశాయి. ముఖ్యంగా టెక్ దిగ్గజం ఆయిల్ డిసెంబరు త్రైమాసికంలో విక్రయాలు క్షీణించనున్నట్లు ప్రకటించడంతో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మందగమన ఆందోళనలు చెలరేగాయి. దీంతో గురువారం 3న పలు విదేశీ మార్కెట్లు అమ్మకాలతో వణికాయి. ఈ నేపథ్యంలో దేశీయంగానూ అమ్మకాలు జరిగాయి. వెరసి శుక్రవారం 4తో ముగిసిన వారం సెన్సెక్స్ నికరంగా 382 పాయింట్లు పతనమై 35,695వద్ద ముగిసింది. ఫలితంగా కీకలమైన 36,000పాయింట్ల మార్క్‌ను కోల్పోయింది. ఈ దారిలోనే నిఫ్టీ 133 పాయింట్లు క్షీణించి 10,727వద్ద స్థిర పడింది. గత వారం మార్కెట్లను మించుతూ మిడ్‌క్యాప్‌లో అమ్మకాలు పెరిగాయి. దీంతో బిఎస్ఇలో మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.4శాతం నీరసించగా, స్మాల్‌క్యాప్‌లో కూడా అంతంత మాత్రం నష్టంతో ముగిసింది. గత వారం సెన్సెక్స్ దిగ్గజాలో ఎంఅండ్‌ఎం దాదాపు 10 శాతం క్షీణించింది. డిసెంబర్‌లో ట్రాక్టర్ల సహా వాహన విక్రయాలు నిరాశపరచడం దీనికి కారణంగా చెప్పవచ్చు. హీరోమోటోకార్ప్ 4.5శాతం, మారుతిసుజుకి 3.6శాతం చొప్పున నీరసించాయి. ఈ దారిలోనే ఎల్‌అండ్‌టి, వేదాంతా, కోల్‌ఇండియా, ఆర్‌ఐఎల్ 3.5శాతం నుంచి 2.4శాతం మధ్య నీరసించాయి. ఎస్ బ్యాంకు 4.4శాతం, సన్‌ఫార్మా 2 శాతం చొప్పున పెరిగాయి. అదేవిధంగా మధ్య, చిన్న తరహా షేర్లలో గత వారం హెచ్‌సిసి 21 శాతం పెరగ్గా, క్వెస్‌కార్ప్, బలరామ్‌పూర్, ఏజిస్, ఐనాక్స్ లీజర్, జెకెలక్ష్మీ, ప్రెస్టేజ్, ఇన్‌ఫ్రాటెల్, ఎపిఎల్ అపోలో, యూనియన్ బ్యాంకు, అషాహి, ఇన్ఫోఎడ్జ్, ఎయు స్మాల్, బజాజ్ కార్ప్, వరుణ్, సద్భావ్ తదితరాలు 14నుంచి 6 శాతం మధ్య పెరిగాయి. అయితే మరోవైపు దేనా బ్యాంకు, ఐఎల్‌ఎఫ్‌ఎస్ ట్రాన్స్, ఐషర్ ఇండి యా, ఫ్యూచర్ రిటైల్, జెట్‌ఎయిర్ వేస్, పేజ్, సుప్రీం, పెర్సిస్టెంట్, శ్రేయీ, పిసి, ఎంఫసిస్, గేట్‌వే, ఎల్‌అండ్‌టి ఫైనాన్స్, ఎల్జీ, విఎస్‌టి, వీగార్డ్, అశోక్ లేలాండ్ తదితరాలు 16 నుంచి 6శాతం మధ్య క్షీణించాయి.



గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (6 - 1 - 2019) (రిటైల్ ధర రూ.5.00		NECC RATES (Retail Price Rs.5.00)
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

బులియన్ ధరలు

	5 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మారిన వడ్డీరేట్లు!

న్యూఢిల్లీ, జనవరి 5: చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను మార్చింది కేంద్రప్రభుత్వం. కొత్త వడ్డీరేట్లు 2019 జనవరి 1 నుంచి అమలులోకి వచ్చాయి. పోస్ట్ ఆఫీసుల్లో ఏడాది ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఎక్కువ వడ్డీ, మూడేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లకు తక్కువ వడ్డీ రావడం విశేషం. కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్ ప్రకారం జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో 1,2,3ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 7శాతం లభిస్తుంది. గతంలో ఇది ఒక ఏడాదికి 6.9శాతం, మూడేళ్లకు 7.2 శాతం ఉండేది. పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్, కిసాన్ వికాస్ పత్ర, సుకన్య సమృద్ధి అకౌంట్, 5 ఏళ్ల మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్, 5 ఏళ్ల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీమ్‌పై వడ్డీరేట్‌లో ఎలాంటి మార్పు లేదు. ప్రతీ త్రైమాసికంలో కేంద్ర ప్రభుత్వం వడ్డీరేట్లను సమీక్షిస్తూ ఉంటుంది. ఇంతకుముందు సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లను సమీక్షించింది. అక్టోబర్-డిసెంబరు త్రైమాసికానికి 0.4శాతం వడ్డీని పెంచింది. పిపిఎఫ్, కిసాన్ వికాస్ పత్ర, సుకన్య సమృద్ధి అకౌంట్, 5వేల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీమ్‌పై చక్రవడ్డీని వార్షికంగా లెక్కిస్తారు. టర్మ్ డిపాజిట్లపై చక్రవడ్డీని మూడు నెలలకోసారి లెక్కిస్తారు.



హైదరాబాద్, తిరుపతికి ఇండిగో కొత్త సర్వీసులు

న్యూఢిల్లీ, జనవరి 5: ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ ఇండిగో జనవరి 5 నుంచి కొత్త సర్వీసుల్ని నడపనుంది. హైదరాబాద్ నుంచి తిరుపతి, కన్నూర్, భోపాల్ నుంచి హైదరాబాద్, బెంగళూరు నుంచి గోరఖ్‌పూర్, చెన్నై నుంచి కన్నూర్ మధ్య కొత్త సర్వీసులు ప్రారంభమయ్యాయి. బెంగళూరు నుంచి భువనేశ్వర్, సూరత్, శ్రీనగర్, ఇంఫాల్, గోరఖ్ పూర్, భోపాల్‌కు, కన్నూర్ నుంచి గోవా, హైదరాబాద్, హుబ్లీ, చెన్నై, బెంగళూరుకు, హైదరాబాద్ నుంచి భోపాల్, జబల్పూర్, తిరుపతికి, ముంబై నుంచి భోపాల్‌కు ఇండిగో కార్యకలాపాలు మొదలుకానున్నాయి. దాంతో పాటు బెంగళూర నుంచి పుకెట్‌కు ఇంటర్నేషనల్ ఫ్లైట్ రూట్ కూడా ప్రారంభం కానుంది. హైదరాబాద్ నుంచి తిరుపతి, జబల్పూర్, భోపాల్ మధ్య రిటర్న్ ఫ్లైట్స్ జనవరి 5న, బెంగళూరు నుంచి గోరఖ్ పూర్‌కు జనవరి 7న సేవలు ప్రారంభమవుతాయి. 2019 ఫిబ్రవరి 15న కొయంబత్తూర్ నుంచి బెంగళూరు మధ్య ఫ్లైట్ టికెట్ కేవలం రూ.1,471 మాత్రమే. కన్నూర్ నుంచి గోవాకు రూ.2,235, కన్నూర్ నుంచి హుబ్లీకి రూ.1,699 టికెట్ ధరలు ఉండటం విశేషం. ఈ రెండు సర్వీసులు జనవరి 25న ప్రారంభమవుతాయి.



ఎస్‌బిఐ బంపర్ ఆఫర్ తెలిస్తే ఎగిరి గంతే!



ముంబై, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎస్‌బిఐ ఒక శుభ వార్త అందించింది. ఎస్‌బిఐ అకౌంట్ నుంచి జీతాలు పొందుతున్న ఉద్యోగుల అందరి అకౌంట్లను స్టేట్ గవర్నమెంట్ సాలరీ ప్యాకేజ్‌గా పరిగణించనున్నారు. ప్రస్తుతం వేతనాలు పొందుతున్న ఉద్యోగులు ఈ ప్యాకేజీకి మారితే పలు ప్రయోజనాలు పొందనున్నారు. ఈ అకౌంట్ మార్పు గురించి ఎస్‌బిఐ ఉన్నత అధికారుల నుంచి ఆదేశాలు జారీఅయ్యాయి. ఈ ఆదశ్రాలు సామర్లకోటలో ఎస్‌బిఐ మూడు శాఖల మేనేజర్లకి ఇప్పటికే అందాయి. దీనివల్ల ఇతర ఖాతాదారుల కంటే మెరుగైన సేవలు రాయితీలు మరియు ఇతర ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది అని బ్యాంకు ఉన్నత అధికారులు తెలిపారు. ఈ అవకాశం రెగ్యులర్ ఉద్యోగులు మాత్రమే కాకుండా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకి కూడా అమలుకానుండడం గమనార్హం. బ్యాంకు అకౌంట్లలో విలువ ఉండాలి అని నిబంధన లేదు ఎటిఎంల నుంచి నగదు డ్రా చేసుకొనే విషయంలో కూడా పరిమితులు ఉండవు. వ్యక్తిగత రుణం తీసుకునే వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. రూ.20లక్షల బీమాకి ఏడాదికి రూ.1000, రూ.10లక్షల బీమాకి ఏడాదికి రూ.500ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. జీతం ప్యాకేజీ ఖాతాదారులు ఎటువంటి ప్రీమియం చెల్లించనవసరం లేదు. వ్యక్తిగత, విద్య మరియు గృహ రుణాలు తీసుకున్నవారి దగ్గర నుంచి ప్రాసెసింగ్ పీజు వసూల్ చేస్తారు కానీ, ఎస్‌బిఎస్‌పి ఖాతాదారులకు రుణాల విషయంలో 50శాతం రాయితీ ఉంటుంది. లాకర్ ఛార్జ్‌లతో కూడా 20 శాతం ఉంటుంది. డిడిలకు ఎటువంటి ఛార్జీలు వసూలు చేయరు. సేవింగ్ అకౌంట్‌ను రెగ్యులర్ గవర్నమెంట్ ఎంప్లాయ్ సాలరీ అకౌంట్‌లోకి మార్చుకునేందుకు ఉద్యోగి గుర్తింపు కార్డు, పాన్ కార్డు అలాగే ఇటీవల తీసుకున్న జీతం బిల్లు, ఆధార్ కార్డు, బ్యాంకు వారు ఇచ్చిన దరఖాస్తు పూర్తిచేసే సదరు ఉద్యోగి సంతాలు చేసిన సెట్‌ను స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలో సమర్పించాలి. బ్యాంకు అధికారులే రెండు, మూడు రోజుల్లో ఖాతాదారుని అకౌంట్ ఎస్‌బిఎస్‌పి అకౌంట్‌గా మార్పుచేస్తారు. ఆన్‌లైన్ అకౌంట్ ఉన్న ఉద్యోగికి సదరు అకౌంట్ స్టేటస్ రిపోర్ట్ మెసేజ్ రూపంలో వస్తుంది. ఉద్యోగి పొందే వేతనం ఆధారంగా వివిధ పేర్లతో ఎస్‌జిఎస్‌పి అకౌంట్ కేటాయిస్తారు. రూ.5వేల నుంచి రూ.20వేలలోపు జీతం తీసుకొనే ఉద్యోగులని సిల్వర్ కార్డులు అలాగే రూ.20వేల నుంచి రూ.50వేల లోపు వేతనం తీసుకొనే వారికి గోల్డ్ కార్డులు జారీచేస్తారు. ఇక రూ.50వేల నుంచి రూ.ఒక లక్ష వరకు జీతం తీసుకొనే వారికి డైమండ్ కార్డులు జారీచేస్తారు. ఇక రూ.ఒక లక్ష పైన జీతం వచ్చే వారికి ప్లాటినమ్ కార్డు ఇవ్వాలి అని బ్యాంకు అధికారులు నిర్ణయించారు. డైమండ్ కార్డులు అందుబాటులో లేకపోవడంతో వాటి స్థానంలో గోల్డ్‌కార్డులు ఇవ్వనున్నారు. బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయాలి అని నిర్ణయించింది. పైసా ఖర్చు లేకుండా ఉద్యోగులకి సేవలు అందించాలని ఎస్‌బిఐ అనుకుంటోంది.

కస్టమర్లకు ఎస్‌బిఐ కొత్త వార్నింగ్

ముంబై, జనవరి 5: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)లో మీకు అకౌంట్ ఉందా? అయితే జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరిస్తోంది. ఎస్‌బిఐ. కారణం, ఇటీవల పెరిగిపోతున్న మోసాల విషయంలో అప్రమత్తం చేస్తోంది. ధృవీకరించిన, అధికారిక ఎస్‌బిఐ హ్యాండిల్స్ ద్వారానే తమతో సంప్ర దించాలని వినియోగ దారులకు సూచిస్తోంది. ఈ రోజుల్లో సైబర్ నేరాలు కొత్తేమీ కాదు. సర్వసాధారణమైపోయాయి. టెక్నాలజీ విషయంలో అందరూ తెలివిగానే ఉంటున్నారు. అయితే అందరికి కంటే ఎక్కువ సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్‌లోనే తేలికగా నేరాలు చేస్తున్నారు. ఎక్కువగా ఆర్థిక నేరాలే ఉంటున్నాయి. వినియోగదారులకు ఫేక్ బ్యాంక్ యాప్స్ పెద్ద సమస్యగా మారింది. దానికి తోడు ఫేక్ సోషల్ మీడియా అకౌంట్స్ కుప్పలుతెప్పలుగా ఉన్నాయి. అందుకే వీటన్నింటి నుంచీ కాపాడేందుకు స్వయంగా బ్యాంకులే రంగంలోకి దిగుతున్నాయి. ఇప్పుడు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అదేపని చేస్తోంది. తమకు ఏఏ సైట్లలో అఫిషియల్ హ్యాండిల్స్ ఉన్నాయో వివరిస్తూ పోస్ట్ చేసింది. వెరిఫైడ్, అఫిషియల్ హ్యాండిల్స్‌ని మాత్రమే ఫాలో కావాలని సూచిస్తోంది.



వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	92
డ్రెస్డ్	(Dressed)	114
విత్ స్కిన్	(with skin)	165
స్కిన్‌లెస్	(Skinless)	188

జిఎస్‌టి రిటర్నులు మరింత పెరిగేందుకు కార్యాచరణ



పన్నుల ఎగవేతను అరికట్టేందుకు డిజిటల్ పరిజ్ఞానం

న్యూఢిల్లీ, జనవరి 5: వస్తు సేవల పన్ను చట్టం అమలులోకి వచ్చినతర్వాత పన్ను రిటర్నులు దాఖలు పెరిగిందని, పన్నులు చెల్లించేవారి బేస్ పెరిగిందని చెపుతున్న ప్రభుత్వం అదేస్థాయిలో పెరిగిన ఇన్‌పుట్‌టాక్స్‌క్రెడిట్ మోసాలను గుర్తించడంలేదు. గుజరాత్‌లో వెలుగుచూసిన భారీ మోసాలనుచూస్తే ఇప్పటికీ జిఎస్‌టి రిటర్నుల్లో తప్పులు తడకలు నివేదిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఇక రిటర్నులు దాఖలును పరిశీలిస్తే గడచిన ఏడాదిగా 28.75శాతం తగ్గింది. వీరంతా నవంబరు 2018 వరకూ రిటర్నులు దాఖలు చేయలేదని తేలింది. అదే 2017 నవంబరు నాటికి 10.56శాతం మంది రిటర్నులు దాఖలుచేసారు. దీన్నిబట్టిచూస్తే రిటర్నులు దాఖలుచేయనివారిసంఖ్య మరింతగా పెరుగుతున్నట్లు తేలిందని సాక్షాత్తూ ఆర్థికశాఖ అంగీకరించింది. ఇక కాంపోజిషన్ పన్ను చెల్లింపుదారుల్లో రిటర్నులు దాఖలుచేయనివారు కూడా 25.37శాతం వరకూ జులై సెప్టెంబరు మధ్యకాలంలో పెరిగారు. కాంపోజిషన్ స్కీంలో బిజినెస్ సంస్థలు పన్నులు రాయితీలరేట్‌లో చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. జిఎస్‌టి పరిధిలో పన్నుచెల్లింపులు మరింత సులభతరం చేసేందుకు వీలవుతుందని అంచనా. ఒక కోటి రూపాయలకు మించిన టర్నోవర్ ఉన్న సంస్థలు వ్యాపారులు ఈ కాంపోజిట్ స్కీంకు అర్హులు. ఈ నిర్లక్ష్యంపై అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి. అయితే సంబంధిత పరిధుల్లోని అధికారులు ఈ పన్నుచెల్లింపుదారుల రిటర్నుల వివరాలను ఎప్పటి కప్పుడు పరిశీలన చేస్తున్నట్లు తేలింది. తరచూ తనిఖీలద్వారా రిటర్నులు పరిశీలనచేయాలని నిర్ణయించారు. నకిలీ ఇన్వాయిస్‌లు ఉపయోగించి ఐటిసి లబ్ధిపొందుతున్న వారిసంఖ్య కూడా పెరుగుతుంది. నాలుగు కేసుల్లో 9.75 కోట్లు ఉన్నట్లు తేలింది. మరో 499 కేసుల్లో 39894.94 కోట్లు వరకూ ఉందని తేల్చింది. ఉత్పత్తిపై జరిపే చెల్లింపుల వ్యవధి, ఇన్‌పుట్స్‌పై అప్పటికే చెల్లించిన పన్నును మినహాయించుకునేందుకు ఐటిసిని ఉపయోగిస్తారు. తొమ్మిదినెలల్లో ఏడునెలలు కొంతమేర రిటర్నులు దాకలు తగ్గింది. జిఎస్‌టి పన్నువసూళ్లు సైతం తగ్గాయి. జిఎస్‌టి వసూళ్లు జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో సగటున 1.23 లక్షల కోట్లుగా ఉండాలని బడ్జెట్ అంచనాలు వేసారు. ఈ ఆర్థికసంవత్సరంలో కొంత తగ్గుతుందని ఆర్థికశాఖ అధికారులే అంగీకరించారు. సుమారు 40వేల కోట్ల వరకూ తగ్గొచ్చని అంచనా. ఇక పన్నుల ఎగవేతనుసైతం ఏప్రిల్ నవంబరు నెలల మధ్య కాలంలో 12,767 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో 7910 కోట్లు రికవరీచేసారు. అలాగే జిఎస్‌టి రిటర్నుల్లో జాప్యం జరిగితే లేట్ ఫీజులుసైతం వసూలు చేయడాన్ని రద్దుచేసారు. పన్నురిటర్నులు మరింతగా పొందుపరిచేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నారు. జిఎస్‌టి మండలి సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తేలింది.

మధ్యప్రదేశ్‌లో పెరిగిన గోధుమ ఆయకట్టు

దిగుబడి పెరుగుదలతో రేట్లు తగ్గే ప్రమాదం

భోపాల్, జనవరి 5: మధ్యప్రదేశ్‌లో గోదుమ సేద్యం పెరగడంతో ఈసారి ఆయకట్టులో దిగుబడి రెట్టింపు అవుతుందని రైతులు, వ్యవసాయ రంగ నిపుణులు అంచనావేస్తున్నారు. దీనిఫలితంగా వ్యాపారులు కొనుగోలు ధరలు తగ్గించే ప్రమాదం సైతం లేకపోలేదు. మధ్యప్రదేశ్‌లో ఈ సారి రైతులు భారీ ఆయకట్టులో సాగుచేసారు. సుమారు 59 లక్షల హెక్టార్లలో సాగుఅయింది.



సీజన్‌లో కేవలం 44.53 లక్షల హెక్టార్లలో సాగుచేస్తే ఈ ఏడాది భారీగా పెరిగింది. అలాగే మధ్యప్రదేశ్ వ్యవసాయ శాఖ ఈ ఏడాది 65.40 లక్షల హెక్టార్లలో సాగుచేయాలని లక్ష్యం నిర్దేశించింది. ఇక ఇతరత్రా ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల తరాహాల్లో చూస్తే అక్కడ ఆయకట్టు గత ఏడాదిస్థాయిలోనే ఉంది. గోధుమల ఆయకట్టు ఉత్తరప్రదేశ్‌లో 94.70 లక్షల హెక్టార్లు ఉంటే గత ఏడాది ఇదేసీజన్‌లో 94.88 లక్షలహెక్టార్లు ఉంది. పంజాబ్‌లో యేకరేజి 35.01 లక్షల హెక్టార్ల నుంచి 34.97 లక్షల హెక్టార్లుకు తగ్గింది. హర్యానాలో కూడా 25.03 లక్షల హెక్టార్లనుంచి 24.61 లక్షల హెక్టార్లకు తగ్గింది. ఇక హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, కర్ణాటక రాష్ట్రాలుసైతం ఆయకట్టును పెంచుకున్నాయి. ఆముదం ఇతర శీతాకాలపంటలసాగు కూడా పెరిగింది. రాజస్థాన్‌లో శీతా కాల పంటలకింద నూనెగింజలసాగు 23.29 లక్షల హెక్టార్లలో ఉంది. ఇతరత్రా ఉత్తరప్రదేశ్‌లో ఆముదం 12.29 లోల హెక్టార్లు, ఎంపిలో 7.78 లక్షల హెక్టార్లు, పశ్చిమబెంగాల్‌లో 5.56 లక్షల హెక్టార్లు సాగయింది. భూమిలో తేమ స్థాయి తగ్గుతుండటంతో కొన్నిచోట్ల రుతుపవనాల ప్రభావం కూడా శీతాకాలం నాట్లను దెబ్బతీసింది. గోధుమలు, నూనెగింజలు, ఆముదం వంటి పంటలు మినహా ఇతరత్రా గత సీజన్‌స్థాయికి చేరనేలేదు. ఇక పప్పుదినుసుల్లో ప్రధాన పంట చనాదాల్ ఈ ఏడాది తగ్గింది. మధ్యప్రదేశ్‌లో ఈ పంట ఏకరేజి 34.32 లక్షల హెక్టార్లుగా ఉంది.రాజస్థాన్‌లో 15.02 లక్షల హెక్టార్లుగా ఉంది. మహారాష్ట్రలో కూడా 11.88 లక్షల హెక్టార్లకు పడిపోయింది ఇక కర్ణాటకలో అయితే 11.70 లక్షల హెక్టార్లుగా ఉన్నట్లు తేలింది.

క్షీణించిన కాఫీ ఎగుమతులు


న్యూఢిల్లీ, జనవరి 5: దేశవ్యాప్తంగా కాఫీ ఎగుమతులు 7.36శాతం క్షీణించాయి. ఏటికేడాది పద్ధతిలో చూస్తే 3.50 లక్షల టన్నులు 2018లో ఎగుమతులు జరిగాయి. రోబుస్టా, ఇన్‌స్టంట్ కాఫీ వెరైటీల్లో వాణిజ్య ఎగుమతులు క్షీణించినట్లు కాఫీబోర్డు వివరాలే చెపుతున్నాయి. విలువల పరంగా కాఫీ ఎగుమతులు రూ.5770.48 కోట్లుగా ఉంది. అదే గత ఏడాదిలో చూస్తే రూ.6091కోట్ల వరకూ ఎగుమతులు నిర్వహించింది. భారత్‌కు సహజంగానే ఇటలీ టాప్ మార్కెట్‌గా నిలుస్తుంది. 76,437.56 టన్నులు కాఫీని ఎగుమతి చేసింది. ఆ తర్వాత జర్మనీకి



28,582 టన్నులు, రష్యాకు 21,397 టన్నులు ఎగుమతి చేసినట్లు కాఫీబోర్డు గణాంకాలు చెపుతున్నాయి. బోర్డు తాజా గణాంకాలను చూస్తే దేశం మొత్తంగా 3,50,280 టన్నుల కాఫీని కేలండర్ సంవత్సరంలో ఎగుమతులుచేసింది. అంతకుముందు చేసిన 3,78,119 టన్నులతో పోలిస్తే తక్కువే. ఈ మొత్తంలో రోబుస్టా ఎగుమతులు 17.65శాతం ఓఈణించి 1,79,903 టనన్లకు చేరింది. అంతకుముందు ఏడాది రోబుస్టా ఎగుమతులు 2,18,463 టన్నులుగా ఉన్నాయి. ఇక ఇన్‌స్టెంట్ కాఫీ కూడా 39.87శాతం తగ్గి 29,157 టన్నులకు పడిపోయింది. గత ఏడాది కేలండర్ సంవత్సరంలో 48,496 టన్నులతో పోలిస్తే తక్కువగానే ఎగుమతులున్నట్లు బోర్డు చెపుతోంది. అయితే అరబికా కాఫీ మాత్రం స్వల్పంగా పెరిగింది. 47,314 టన్నుల నుంచి 53,302 టన్నులకు పెరిగింది. ఎగుమతుల పరంగా రూ.1,64,738 టన్నులు ఎగుమతి చేసింది. అంతకుముందు ఏడాది జరిగిన 1,61,086 టన్నులతో పోలిస్తే ఎక్కువగానే ఉందని బోర్డు ప్రకటించింది. ఆసియాలోనే మూడో అతిపెద్ద దేశంగా కాఫీ ఉత్పత్తిలో భారత్ నిలిచింది. అలాగే ఎగుమతుల్లో కూడా పెద్ద దేశంగానే నిలిచింది. సెప్టెంబరుతో ముగిసిన మార్కెటింగ్ సంవత్సరంలో భారత్‌లో కాఫీ ఉత్పత్తి 3.16లక్షల టన్నులుగా ఉన్నట్లు వెల్లడించింది. అంతర్జాతీయ మార్కెట్ మాంద్యం వల్ల ఒక కారణం అయితే ప్రస్తుతం ఎగుమతులుచేస్తున్న దేశాలకు ఇతర దేశాలపోటీపెరగడం కూడా మరికొంత కారణమని తెలుస్తోంది. ఇందుకోసం భారత్ ఇపుడిపుడే కొత్త మార్కెట్లు అంటే ప్రపంచంలోని ఇతర మార్కెట్లవైపు దృష్టిసారిస్తోంది.

ఫెడ్‌రిజర్వు వైఖరితో ప్రపంచ మార్కెట్లకు ఊతం!

వాషింగ్టన్, జనవరి 5: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపు అనుసరిస్తున్న వైఖరిపై ధిక్కారధోరణి అవలంభిస్తున్న సెంట్రల్‌బ్యాంకు ఛైర్మన్ జోరోమ్‌పావెల్ ఆర్థిక మార్కెట్లకు కొంత సడలింపులు తెచ్చారు. అమెరికా ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉందని, సెంట్రల్‌బ్యాంకు ఇన్వెస్టర్లు లేవనెత్తిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తుందని 2019లో మానిటరీ పాలసీ సమీక్షలో ఇవన్నీ పరిశీలిస్తామని స్పష్టంచేయడంతో ప్రపంచ మార్కెట్లకు కొంత ఊతం ఇచ్చినట్లయింది. బాండ్లు, స్టాక్‌మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితిపై పావెల్ మాట్లాడుతూ ఫెడ్‌రిజర్వు భవిష్యత్ వడ్డీరేట్ల పెంపును నిర్ణయించడంలో కొంతమేర సడలింపు ధోరణి ఉంటుందని స్పష్టంచేసారు. పటిష్టమైన ఆర్థిక గణాంకాల సమాచారంతోపాటు ఎదురయ్యే సమస్యలను సైతం పరిగణనలోకి తీసుకుని వాణిజ్యపరంగా ఇన్వెస్టర్లకు మరింత మేలుచేస్తామని చెపుతున్నారు. భవిష్యత్తులో ఆర్థికవ్యవస్థ తీరుతెన్నుల ఆధారంగా కొంత అప్రమత్తత అవసరం అవుతుందని అమెరికన్ ఎకనమిక్ అసోసియేషన్ సదస్సులో ఆయన స్పష్టంచేసారు. అవసరమైతే వడ్డీరేట్ల పెంపు నిర్ణయాన్ని మార్చుకుంటుందని, 2016లో చేసిన విధంగా నిర్ణయించనూ వచ్చని అంతర్జాతీయ వృద్ధిపరిణామాలు, అమెరికా ఆర్థికవృద్ధి రికవరీ ఆధారంగా ఉంటుందన్న సంకేతాలిచ్చారు. అమెరికా ప్రధాన స్టాక్‌సూచీలు పావెల్ వ్యాఖ్యలతో కొంత రికవరీ అయ్యాయి. ఎస అండ్‌పి 500 సూచి మూడుశాతానికిపైగా మధ్యాహ్నం ట్రేడింగ్‌లో పరిగింది. అమెరికా ట్రెజరీ రాబడులు సైతం పెరిగాయి. అవసరమైన తరుణాల్లో తాము మానిటరీ పాలసీ విధానాలను సైతం



మార్చామని వెల్లడించారు. ఫెడ్‌రిజర్వు ఆస్తి అప్పులపట్టీ నెలవారీ తగ్గింపులను సైతం బేరీజువేస్తామని వెల్లడించారు. డిసెంబరులో వడ్డీరేట్ల పెంపు తర్వాత జెరోమ్‌పావెల్ మొట్ట మొదటిసారి అట్లాంటాకు వచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పదేపదే జెరోమ్‌పావెల్ తీరుపై ధ్వజమెత్తుతున్న తరుణంలో పావెల్ ట్రంప్ కోరినా తాను దిగిపోయే పరిస్థితి లేదని స్పష్టంచేయడం చూస్తే ఆర్థికవ్యవస్థ మెరుగుదలకు పావెల్ అవసరమైతే ట్రంప్‌ను సైతం ధిక్కరిస్తామన్న భావన వ్యక్తం అవుతున్నది. సెనెట్ ధృవీకరిస్తే తప్ప ఫెడ్ ఛైర్మన్‌ను తొలగించే అవకాశం లేదు. కేవలం పాలసీలపరంగా తొలగించే వీలులేదు. అందువల్లనే పావెల్ తనను ట్రంప్ రాజీనామా చేయమన్నా నో చెపుతానని అన్నారు. అమెరికా కార్మిక శాఖ 3.12 లోల ఉపాధిని గతనెలలో కల్పించినట్లు ప్రకటించింది. ద్రవ్యోల్బణం ఆర్థికవృద్ధి అంచనాలు, దేశంలోని ఆర్థిక స్థితిగతుల ఆధారంగా మాత్రమే వడ్డీరేట్లపై నిర్ణయాలు ఉంటాయని ఫెడ్‌రిజర్వుఛైర్మన్ చేసిన వ్యాఖ్యలు సంస్థ స్వయం ప్రతిపత్తిని పరిరక్షించేందుకు ఛైర్మన్ ధృఢసంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది.

దేశంలో ఏడుశాతం పెరిగిన చక్కెర ఉత్పత్తి

ముంబయి, జనవరి 4: భారత్‌లో చక్కెర ఉత్పత్తి 2018-19 ఆర్థికసంవత్సరం తొలిత్రైమాసికంలో ఏడుశాతం పెరిగింది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో చక్కెర మిల్లులు ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించడంవల్ల చక్కెర ఉత్పత్తి ఏడుశాతం పెరిగిందని ఉత్పత్తిదారులసంఘం ఇస్మా వెల్లడించింది. గత ఏడాది డిసెంబరు 31వ తేదీనాటికి దేశంలో 510 చక్కెర మిల్లుల్లో ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభం అయ్యాయి. 110.52 లక్షల టన్నుల చక్కెరను ఉత్పత్తిచేసాయి. అదే 2017 డిసెంబరు 31వ తేదీనాటికి దేశంలో 505 చక్కెరమిల్లులు 103.56 లక్షల టన్నుల ఉత్పత్తితో పోలిస్తే గణనీయంగా పెరిగిందని ఇస్మా వెల్లడించింది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో చక్కెరమిల్లులు ముందుగానే క్రషింగ్ ప్రారంభించాయి. దీనివల్లనే మొదటి త్రైమాసికంలో అంటే అక్టోబరునుంచి ఈ ఏడాది డిసెంబరు నెలలమధ్య ఉన్న మార్కెటింగ్ సంవత్సరంలో ఉత్పత్తి మరింత పెరుగుతుందని అంచనా. మహారాష్ట్రలో ఈ ఏడాది తక్కువ వర్షపాతం, తెల్లటి చీడపీడల కారణంగా తక్కువ పరిమాణంలోనే ఈసారి చెరకకు ఉత్పత్తి అవుతుదని అంచనావేసింది. దేశం మొత్తంగాచూస్తే ఈ సీజన్‌లో గత ఏడాదికంటే తక్కువ ఉత్పత్తిచేసే అవకాశం ఉందని ఇస్మా చెపుతోంది. అంతకుముందు అసోసియేషన్ చక్కెర ఉత్పత్తి 315 లక్షల టన్నులుగా ఉంటుందని అంచేఆవేసింది. గతంలో ఉన్న 325 లక్షల టన్నులనుంచి కొంత తగ్గుతుందని విశ్లేషించింది. దేశంలో వార్షిక దేశీయ చక్కెర ఉత్పత్తి 260 లక్షల టన్నులుగా ఉంటుందని వెల్లడించింది. ఇక మిల్లుల పరంగాచూస్తే ఉత్తరప్రదేశ్‌లో 31 లక్షల టన్నులను అక్టోబరు-డిసెంబరు సీజన్‌లో ఉత్పత్తిచేసింది. గత ఏడాదితో పోలిస్తే



10.84శాతం రికవరీ ఉంది. గత ఏడాది 33 లోల టన్నులతో 10.14 శాతం అంతకుముందు సంవత్సరం నుంచి రికవరీ ఉత్పత్తిజరిగిందని అంచనా వేసింది. చెరకునుంచి సగటు చెక్కెర ఉత్పత్తి గణిష్టంగానే ఉంది. దీనివల్ల యుపిలో చక్కెర హెక్టారుకు దిగుబడి పెరుగుతుందని చెపుతున్నారు. మొత్తం మీద ఈ ఏడాది ఎటు చూసినా చెరకు దిగుబడులు ఆశాజనకంగా కొన్ని రాష్ట్రాల్లో కనిపించడం, మరికొన్ని మిల్లుల్లో ముందస్తుగానే క్రషింగ్‌ప్రారంభించడం వల్ల ఏడుశాతం చక్కెర దిగుబడి పెరుగుతుందని చెపుతున్నారు.

ఎరువుల సబ్సిడీ బకాయిలు రూ.23వేల కోట్లు!

న్యూఢిల్లీ, జనవరి 5: ప్రభుత్వం ఎరువుల సబ్సిడీ బకాయిలు రూ.23,284 కోట్లకు పెరిగినట్లు వెల్లడించింది. గత ఏడాది డిసెంబరు నాటికి ఈ బకాయిలు చెల్లించాల్సి ఉందని పార్లమెంటుకు వివరించింది. అందుబాటులో ఉన్న నిధులతో వీటిలో కొన్నింటిని క్లియర్ చేస్తున్నట్లు మిగిలిన వాటిని అదనపు నిధులు అందితే క్లియర్ చేస్తామని ఎరువులు రసాయనాల మంత్రి రావ్ ఇంద్రజిత్‌సింగ్ పార్లమెంటులో వెల్లడించారు. ఎరువుల కంపెనీలకు సబ్సిడీలు విడుదలచేయడం నిరంతర ప్రక్రియ అని ఆయన చెపుతూ బడ్జెట్ అందుబాటును పురస్కరించుకుని నిధులు కేటాయిస్తామని, అలాగే సబ్సిడీలను సైతం చెల్లిస్తామని చెప్పారు. గత ఏడాది డిసెంబరు నాటికి 23,283.66 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. ఈ మొత్తంలో రూ.11,293 కోట్లు దేశీయ యూరియాపైనా, రూ.2,341.16 కోట్లు దిగుమతి చేసుకున్న యూరియాపైనా, దిగుమతి చేసుకున్న పాస్ఫేట్, పొటాషియంలపై రూ.5963 కోట్లవరకూ ఉన్నట్లు వెల్లడించారు. ఈ మొత్తాలను క్లియర్ చేయాలంటే అదనపు నిధుల కేటాయింపు అవసరం అవుతుందని, ప్రస్తుత ఆర్థికసంవత్సరంలోనే ఈ నిధుల కేటాయింపు ఉంటే పెండింగ్ బకాయిలను క్లియర్ చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం డిసెంబరు నెలాఖరువరకూ 13,056 మిగులు నిదులు ఉన్నాయని, బడ్జెట్‌లో అంచనాలు ఎరువుల సబ్సిడీ కోసం రూ.73,439.85 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించారు. ముందు ధృవీకరణను క్రమబద్ధీకరించాల్సి ఉంటుందని, కొత్త ఎరువులు,



ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ఆధారంగా సబ్సిడీలు ఉంటాయని వెల్లడించారు. కేంద్ర ఎరువుల కమిటీని 1985 ఎఫ్‌సిఒ పరిధిలో ఏర్పాటు చేసామని, ఈ కమిటీ చేసిన ధృవీకరణల ఆధారంగా మాత్రమే సబ్సిడీలు ఉంటాయని వెల్లడించారు. అలాగే పార్లమెంటరీ ప్యానెల్ కూడా ఈ కమిటీతోపాటు సిఫారసులు చేస్తుందని, అంతే కాకుండా ప్యానెల్ ఇటీవలే ఒక చట్టబద్ధమైన ప్రభుత్వ సంస్థలను ఏర్పాటుచేసి ఎరువుల నాణ్యత నియంత్రణ పర్యవేక్షణ చేయించాలని సూచించిందని, ఈ నివేదిక సైతం సత్వరమే పార్లమెంటుకు ప్రవేశపెడతామని మంత్రి వివరించారు.

హౌసింగ్ ఫైనాన్స్‌కు ఈ ఏడాది కష్టకాలమే: ఇక్రా

న్యూఢిల్లీ, జనవరి 5: హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలకు రాబోయే ఆర్థిక సంవత్సరం పెద్దగా కలిసి రాకపోవచ్చని, ప్రముఖ సంస్థ ఇక్రా తెలిపింది. 2018-19 సంవత్సరంలో రెండవ అర్థభాగంలో ద్రవ్య లభ్యత తగ్గిపోవడం, పోటీ పెరగడం, డిమాండ్ తగ్గడంతో హౌసింగ్ కంపెనీలపై ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. ఈ ఏడాది హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలకు గడ్డుకాలమేనని ఇక్రా తెలిపింది. గత సంవత్సరం చూపినట్లయితే హెచ్‌ఎఫ్‌సిల హోమ్ లోన్ బుక్ పెరుగుదల చూపినట్లయితే సెప్టెంబరు 30, 2018 నాటికి 18శాతంగా ఉంది. అదే సమయంలో హెచ్‌ఎఫ్‌సిల నాన్ హౌసింగ్ లోన్ పోర్ట్‌ఫోలియో సుమారు 29శాతం పెరిగింది. అదే సమయంలో హెచ్‌ఎఫ్‌సిల లోన్ టికెట్‌సైజ్ యావరేజ్ చూసినట్లయితే, సుమారురూ.25లక్షలుగా ఉంది. ఈ హోమ్ లోన్స్ పోర్ట్‌ఫోలియో చూసినట్లయితే రూ.10లక్షల నుంచి రూ.కోటి మధ్యలోనే ఉన్నాయి. ఇక మొండి బకాయిల విషయానికి వస్తే 30సెప్టెంబరు 2018, నాటికి 1.3శాతంగా ఉంది. హెచ్‌ఎఫ్‌సిల్లోనే హౌసింగ్ లోన్ విభాగంలో, స్వయం ఉపాధి వర్గానికి చెందిన వారి సెగ్మెంట్‌లో 30 సెప్టెంబరు నాటికి 29శాతం పెరుగుదల కనిపించింది. వేతన విభాగంలో కన్నా స్వయం ఉపాధి వర్గంలో ఎక్కువగా హౌసింగ్ లోన్ల గ్రోత్ కనిపించింది.

పామోలిన్‌పై దిగుమతి సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, జనవరి 5: ఆగ్నేయాసియా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న పామోలిన్‌పై సుంకాలను తగ్గించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 11శాతం నుంచి 5.5శాతం తగ్గించింది. ముడిపామోలిన్, శుద్ధిచేసిన పామోలిన్‌లను ఆగ్నేయాసియా దేశాలతో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలకు అనుగుణంగా సుంకాలను తగ్గించి దేశీయంగా ఎదురవుతున్న డిమాండ్‌ను అధిగమించేందుకు కసరత్తులు చేస్తోంది. ప్రపంచంలోనే వంటనూనెల దిగుమతుల్లో అతిపెద్ద దేశంగా నిలిచిన భారత్ ఈచర్యల వల్ల ముడిచమురు, శుద్ధి చేసిన పామోలిన్‌ను మరింతగా దిగుమతి చేసుకునేందుకు వీలుంది. గతంలో శుద్ధిచేసిన ఆపామోలిన్‌పై 50శాతంగా ఉండేది. మలేసియా నుంచే ఎక్కువగా దిగుమతులు చేసుకుంటుండటంతో ఈ దేశ ఎగుమతిదారులకు ఎక్కువ లాభదాయకంగా ఉంటుందని అంచనా. అయితే ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయం వల్ల దేశీయంగా ఉన్న ఉత్పత్తిదారులకు, ఎగుమతి దారులకు కొంత నష్టం వాటిల్లుతుంది. ప్రస్తుతం ముడిచమురుపై సుంకాన్ని 44 నుంచి 40 శాతానికి తగ్గించింది. ఇక శుద్ధిచేసిన వెరైటీ పామోలిన్‌పై 54నుంచి 50శాతానికి తగ్గిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నోటిఫికేషన్ మంగళవారంనుంచే అమలుకు వస్తుంది. ఇక రిఫైన్డ్ పామాయిల్ మలేసియా ఎగుమతులపై 45శాతంగా ఉంటుంది. అంతకుముందు 54శాతం నుంచి కొంత తగ్గినట్లే భావించాలి. 2018 మార్చినెలలో దిగుమతి సుంకం 30శాతం నుంచి 44శాతానికి పెంచింది. శుద్ధిచేసిన పామాయిల్‌పై 40నుంచి 54శాతానికి పెంచింది. భారత్‌కు ఎక్కువగా ఇండోనేసియా, మలేసియాల నుంచి పామాయిల్ దిగుమతి అవుతుంది. అర్జంటైనా, బ్రెజిల్ దేశాలనుంచి సోయా ఆయిల్ దిగుమతి అవుతుంది. ఇక పొద్దుతిరుగుడు నూనెలను ఉక్రెయన్, కనోలాయిల్‌ను కెనడా నుంచి దిగుమతి చేసుకుంటున్నది. ఇక 2017/18 మార్కెటింగ్ సంవత్సరంలో పామాయిల్ దిగుమతులు 8.7శాతం నుంచి 6.4శాతంకు పడిపోయాయి. ఇండోనేసియా, మలేసియా ఈ రెండుదేశాలే ఎక్కువగా పామాయిల్ ఉత్పత్తి చేస్తాయి. ఈ రెండూ ప్రస్తుతం భారత్‌పరంగా దిగుమతి సుంకం భారీగా తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. సడలింపులు పెరిగితే తమ దేశాల్లో ఉత్పత్తి, ఎగుమతులు మరింత పెరుగుతాయని చెపుతున్నది. ఈ సుంకం తగ్గింపులవల్ల ఇపుడు 11శాతం నుంచి 5.5 శాతానికి ఎగుమతుల్లో తేడా వస్తోంది. అయితే దేశీయంగా జరిగే ఉత్పత్తి ఎగుమతులు ఈ సుంకం తగ్గింపువల్ల భారీగా దెబ్బతింటాయని చెపుతున్నారు. భారత్ వంటనూనెలపరంగా 70శాతం దిగుమతులపైనే ఆధార పడుతోంది. 2001/02ల్లో అయితే 44శాతం ఉన్న దిగుమతులు ఇపుడు 70శాతం వరకూ దిగుమతి చేసుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది.



ఎమ్మెల్యే, ఎంపీ ఇళ్లపై బాంబు దాడులు

కన్నూర్,జనవరి 5: శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలోకి ఇద్దరు మహిళల ప్రవేశంతో కేరళలో రాజుకున్న అలజడి ఇంకా చల్లారలేదు. ఆందోళనలు, దాడులతో కేరళ అట్టుడుకుతోంది. కన్నూర్ జిల్లాలో హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. తలాసరీ ప్రాంత ఎమ్మెల్యే, సీపీఎం నాయకుడు ఏఎన్ షమీర్, బీజెపి ఎంపీ వి.మురళీధరన్ నివాసాలతో పాటు పలుచోట్ల శుక్రవారం రాత్రి బాంబు దాడులు జరిగాయి. షమీర్ ఇంటిపైకి దుండగులు నాటు బాంబులు విసిరారు. ఇరిట్టి ప్రాంతంలో సీపీఎం కార్యకర్త కత్తిపోట్లకు గురయ్యాడు. రాష్ట్రంలో దాడులకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కుట్రలు చేస్తోందని షమీర్ ఆరోపించారు. కల్లోల పరిస్థితులను సృష్టించి హింసను ప్రేరేపించేందుకు ప్రయత్నింస్తోందని మండిపడ్డారు. తన ఇంటిపై దాడి వెనుక సీపీఎం హస్తం ఉందని మురళీధరన్ ఆరోపించారు. ఆందోళనకారుల దాడుల్లో 99 ఆర్టీసీ బస్సులకు నష్టం వాటిల్లింది. ధ్వంసమైన బస్సులతో ఆర్టీసీ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు.ప్రధాని మోడీ ర్యాలీ వాయిదా: కేరళలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన వాయిదా పడింది. 'జనవరి 6న పతాన్‌మత్తిట్టాలో జరగాల్సిన ప్రధాని మోడీ పర్యటన ఇతర కార్యక్రమాల కారణంగా వాయిదా పడింది. కేరళలో ప్రస్తుత పరిస్థితులకు, ప్రధాని పర్యటన వాయిదా పడటానికి సంబంధం లేదని' బీజెపి ప్రకటించింది. ఈ ఏడాది దక్షిణాదిలో ప్రధాని మోడీ పాల్గొనబోయే మొదటి రాజకీయ ర్యాలీ ఇదే..

షటిల్ ఆడిన మమతా బెనర్జీ!



కోల్‌కత్తా, జనవరి 5: నిత్యం రాజకీయ క్రీడా మైదానంలో ఎత్తుకు పై ఎత్తులు, వ్యూహాలతో బిజీగా గడిపే పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కాసేపు రాజకీయాలు పక్కన పెట్టారు. బ్యాట్ అందుకుని కాసేపు షటిల్ కోర్టులో తన ప్రతిభ చాటారు. మరో ముగ్గురు క్రీడాకారులతో కలిసి డబుల్స్ ఆడారు.ఇటీవల చోటు చేసుకున్న ఈ క్రీడా వినోదాన్ని తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన నాయకుడు ఒకరు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ఉంచడంతో నెటిజన్లు ఆసక్తిగా తిలకి స్తున్నారు. బిర్భూమ్ జిల్లా బోల్‌పూర్‌లోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో 63 ఏళ్ల మమత తన ప్రావీణ్యం చాటారు. ఆమె బాదిన స్మాష్‌లు అందరిని ఆశ్చర్యపరిచాయి.

3 నెలల్లో విమానాల్లో మొబైల్ సేవలు కమిటీ ఏర్పాటు చేసిన కేంద్రం!

న్యూఢిల్లీ, జనవరి 5: విమానాల్లో మొబైల్ సేవలను అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కార్యాచరణ కోసం మంత్రిత్వ కమిటీని నియంత్రించాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే 3 నెలల్లో విమానాలు, నౌకల్లో ఐఎఫ్ఎంసీ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలను ఈ కమిటి సూచిస్తుంది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ.. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి 15 రోజులకు ఒకసారి కమిటీ సమావేశం అవుతుందని తెలిపారు.ఈ సేవలను అందించే విషయమై విమానయాన సంస్థలు, షిప్పింగ్ కంపెనీలు, టెలీకాం ఆపరేటర్లు, ప్రభుత్వ శాఖలతో భేటీ అయ్యాయని వెల్లడించారు. టెలికాం శాఖ అదనపు కార్యదర్శి అన్షు ప్రకాష్ అధ్యక్షతన రెండు గంటల పాటు సమావేశం సాగిందని పేర్కొన్నారు. భారత భూభాగంలో ఈ సేవలు అందించడానికి ప్రభుత్వం నిబంధనలను నోటిఫై చేసిందన్నారు.

"ఆప్ నుంచి బయటకు వచ్చిన ఫూల్కా సంచలన వ్యాఖ్యలు "


న్యూఢిల్లీ జనవరి 5: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రి వాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి న పంజాబ్ నేత, సీనియర్ అడ్వకేట్ హెచ్ఎస్ ఫూల్కా సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం రాజీనామా చేసిన ఆయన శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యచరణను ప్రకటించారు. అన్నా హజారే ప్రారంభించిన అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని 2012లో రాజకీయ పార్టీ (ఆప్)గా మార్చడం పెద్ద పొరపాటని పేర్కొన్నారు. పంజాబ్‌లో మరో ఆరు నెలల్లో తానో సంస్థను ప్రారంభిస్తానని, అది అన్ని పార్టీలకు సమాంతర శక్తి (ప్యారలెల్ ఫోర్స్)గా పని చేస్తుందని తెలిపారు. ఎనిమిదేళ్ళ క్రితం అన్నా హజారే ప్రారంభించిన అవి నీతి వ్యతిరేక ఉద్యమం అన్ని రాజకీయ పార్టీలకు సమాంతర శక్తిగా కనిపించిందని పేర్కొన్న ఫుల్కా.. దానిని రాజకీయ పార్టీగా మార్చి తప్పు చేశారని ఇప్పుడు అనిపిస్తోందన్నారు. ఉద్యమం ముగిసిపోలేదని, మళ్లీ అటువంటి ఉద్యమమే రావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఆరు నెలల్లో పంజాబ్‌లో తానో సంస్థను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఇది అన్ని పార్టీ లకు సమాంతర శక్తిగా పని చేస్తుందని పేర్కొన్న ఫుల్కా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోవడం లేదని స్పష్టం చేశారు.

పివి తర్వాత దేశంలో విజయవంతమైన ప్రధాని

మన్మోహాన్ మాత్రమే!: శివసేన నేత సంజయ్ రౌత్!

న్యూఢిల్లీ, జనవరి 5: దేశంలో ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన వారిలో పి.వి నరసింహారావు తర్వాత అత్యంత విజయవంతమైన ప్రధాని ఎవరైనా ఉన్నారంటే అది మన్మోహన్ సింగ్ మాత్రమేనని, ఆయనను యాక్సిడెంటల్ పిఎం అనడం సరికాదని శివపేన నాయకుడు సంజయ్ రౌత్ అన్నారు. మన్మోహన్ బయోపిక్ 'ది యాక్సిడెంటల్ ప్రైమినిస్టర్' ఈ నెల 11వ తేదీన విడుదలవుతున్న నేపథ్యంలో రౌత్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ఈ చిత్రంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ మన్మోహన్ సింగ్‌లా నటించారు. పదేల్లపాటు దేశానికి సేవలందించిన మన్మోహన్‌ను గౌరవించాల్సి ఉందని, ఆయనను అనుకోకుండా వచ్చిన నాయకునిలా చూడకూడదన్నారు. ఎన్‌డీఏలో భాగస్వామ్య పక్షమైన శివసేన ఇటీవల కాలంలో బీజేపీకి వ్యతిరేకంగా విమర్శలు చేస్తూనే ఉంది.

శశికళతో విజయశాంతి చర్చలు!



బెంగుళూరు (శివాజీనగర్), న్యూస్‌టుడే: సీనియర్ నటి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయశాంతి ఈ వారం ప్రారంభంలో శశికళతో ములాఖత్ అయ్యారని బెంగుళూరు కారాగారం అధికారులు శుక్రవారం ధ్రువీకరించారు. జయలలిత ఆసుపత్రిలో ఉన్నప్పుడు కూడా ఆమె శశికలను కలుసుకున్నారు. డీఎంకే ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే. అన్నా డీఎంకే నుంచి విడిపోయి 'అమ్మ మక్కళ్ మున్నేట్ర కళగం పార్టీ'ని శశికళ నెలకొల్పారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు కోరేందుకు విజయశాంతి వచ్చినట్లు సమాచారం. తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్ర శేఖరరావు ప్రతిపాదించిన ఫెడరల్ ఫ్రంట్ విషయమై విజయవాంతి వద్ద శశికళ ఆరాతీశారని సమాచారం.

ఇద్దరు గోహంతకులను కాల్చి చంపిన పోలీసులు!

ఉత్తరప్రదేశ్, జనవరి 5: గోహంతకులకు, పోలీసులకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్ నగర్ సమీపంలో ఉన్న శికర్పూర్ గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే, గ్రామంలోని కొందరు వ్యక్తులు ఆవులను చంపి, వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లారు. ఈ సందర్భంగా పోలీసులపై వారు కాల్పులు ప్రారంభించారు. పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు గోహంతకులు మరణించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మరో ఇద్దరు గోహంతకులు పారిపోయారని చెప్పారు. ఘటనా స్థలంలో వంద కిలోల ఆవు మాంసాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

సెలెబ్రిటీలకు గాలం వేస్తున్న బిజెపి



న్యూఢిల్లీ, జనవరి 5: 2019 సాధారణ ఎన్నికలకు అన్ని పార్టీలవారు తమకు మద్దతునిచ్చే పార్టీల కోసం, ప్రముఖ వ్యక్తుల కోసం అన్వేషిస్తున్నాయి. ఇందులో భాగంగా బిజెపి కూడా సినిమా స్టార్లపై కన్నేసింది. వీలైనంత ఎక్కు వమంది సినీ స్టార్లు బీజెపిలో చేర్పించే బాధ్యతను స్థానిక నాయకులకు అప్పగించింది బీజెపి.ఇందులో భాగంగానే నిన్నటి తరం బాలీవుడ్ నటి బీజెపి కండువా కప్పుకున్నారు. ఆమె పలు హింది బెంగాలీ సినిమాల్లో నటించారు. ఇంకా బీజెపి తీర్థం పుచ్చుకునే సినిమా స్టార్లు ఎవరో ఓలుక్కేద్దాం.

బిజెపిలో చేరిన నటి మేషమీ ఛటర్జీ: 2019 లోక్‌సభ ఎన్నికలకు బీజెపి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ప్రజల్లో గుర్తింపు పొందిన సినిమా స్టార్లను టార్గెట్‌గా ఆ పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నం ప్రారంభించింది. ఇప్పటికే కమలం పార్టీలో పలువురు సినీ స్టార్లు ఉండగా.. తాజాగా నిన్నటి తరం నటి మెషమీ ఛటర్జీ కాషాయం కండువాను కప్పుకున్నారు. కోల్‌కత్తాలో బుధవారం ఆమె అధికారికంగా పార్టీలో చేరారు. మోషమీ ఛటర్జీ పలు హిందీ సినిమాలతో పాటు బెంగాలీ సినిమాల్లో కూడా నటించారు. ఇదిలా ఉంటే ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున సినిమా స్టార్లు పాల్గొనేలా వ్యూహం రచిస్తున్నారు కమలనాథులు. ఇందులో భాగంగానే సినీరంగం నుంచి మరికొందరు స్టార్లు కమలం తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమా చారం. బాలీవుడ్ స్టార్లు, క్రికెటర్ల పై కన్నేసిన కమలం : అత్యంత విశ్వసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారం ప్రకారం 2019 ఎన్నికల సమయానికి బీజెపిలో పెద్ద ఎత్తున సిని మా స్టార్లు చేరనున్నట్లు తెలుస్తోంది. వీరిలో స్టార్ హీరోయిన్ మాధురీ దీక్షిత్, కంగనా రౌనత్, ప్రీతి జింటా, పల్లవి జోషి, రవీనా టాండన్, అక్షయ్ కుమార్‌లు ఉన్నట్లు సమాచారం. అంతేకాదు దేశంలో అత్యంత ప్రజాదరణ ఉన్న క్రికెటర్లకు కూడా బీజెపి గాలం వేస్తోంది. ఇప్పటికే కపిల్ దేవ్, రాహుల్ ద్రావిడ్, అనిల్ కుంబ్లే, వీరేంద్ర సెహ్వాగ్, గౌతమ్ గంభీర్లతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మరోవైపు ఫుట్‌బాల్ క్రీడాకారుడు బైచుంగ్ భూటియాతో కూడా బీజెపి వర్గాలు మాట్లాడినట్లు తెలు స్తోంది. మాధురీ దీక్షిత్‌తో అమిత్ షా భేటీ :2008-13 మధ్య నాడు కర్నాటకలో అధికారంలో ఉన్న బీజెపి ప్రభుత్వం ప్రముఖ క్రికెటర్ అనిల్ కుంబ్లేను కార్నాటక రాష్ట్ర వన్యప్రాణుల బోర్డుకు ఉపాధ్యక్షుడిగా నియమించింది. అది క్యాబినెట్ ర్యాంకుతో సమానం. నాడు యద్యూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇక బీజెపి జాతీ యాధ్యక్షుడు అమిత్ షా చేపట్టిన సంపర్క్ ఫర్ సమర్థన్ కార్యక్రమంలో నటి మాధురీ దీక్షిత్‌తో సమావేశం అయ్యారు. ఆమెను మహారాష్ట్ర నుంచి బరిలోకి దిండచేలా బీజెపి వ్యూహాలను రచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మాధురి ప్రస్తుతం తాను ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని చెప్పడం జరిగింది. బెంగాల్‌లో 20కి పైచిలుకు స్థానాలపై కమలనాథులు కన్నేశారు. అయితే తృణముల్ కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉన్న నేపథ్యంలో కమలం పార్టీ ప్రజాదరణ కలిగిన సినిమా స్టార్లపై కన్నేసింది. ఇందులో భాగంగానే మోషమీ ఛటర్జీని బీజెపిలోకి తీసుకొచ్చింది. అయితే సినిమా రంగానికి చెందిన వ్యక్తులను పార్టీలోకి తీసుకురావడం బీజెపికి ఇది కొత్తేమీ కాదు. 2015లో టీవీ సీరియల్ మహాభారతంలో ద్రౌపతి వేశం వేసిన రైపా గంగూలీని పార్టీలోకి తీసుకొచ్చింది. ఆ తర్వాత సింగర్ బాబుల్ సుప్రియోను నిలబెట్టి ఎంపీగా గెలిపించుకుంది. ఇప్పటికే పార్లమెంటులో బీజెపి నుంచి పులువురు సినీ ప్రముఖులు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అహ్మదాబాద్ ఈస్ట్ ఎంపీగా సుపరిచిత నటుడు పరేష్ రావల్ ఉన్నారు.

ఢిల్లీ కాంగ్రెస్‌లో పెద్ద కుదుపు!



న్యూఢిల్లీ, జనవరి 5: ఢిల్లీ కాంగ్రెస్‌లో ఇటీవల పెద్ద కుదుపు వచ్చింది. ప్రస్తుతం ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న అజయ్ మాకెన్ తన పదవికి రాజీనామా చేయడంతో ఈ పరిస్థితి ఎదురైంది. ఆరోగ్య కారణాలను ఉటంకిస్తూ ఆయన రాజీనామా సమర్పించారని అంటున్నారు. ఢిల్లీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ పీసీ చాకో, అజయ్‌మాకెన్ గురువారం సాయంత్రం కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీని కలిశారని, రాహుల్ గాంధీ ఆయన రాజీనామాను అంగీకరించారని పార్టీ వర్గాలు అంటున్నాయి. 2015 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయం తరువాత 54 సంవత్సరాల అజయ్ మాకెన్ ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తపాంమాకెన్ తన రాజీనామా విషయాన్ని అజయ్ మాకెన్ ట్వీట్ చేసి తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తనకు అందించిన సహకారానికి ఆయన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. 2015 అసెంబ్లీ ఎన్నికల తరువాత తనకు పార్టీ కార్యకర్తల నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను కవర్ చేసే మీడియా నుంచి, రాహుల్ గాంధీ నుంచి పూర్తి సహాయ సహకారాలు లభించాయని ఆయన ట్వీట్‌లో పేర్నొన్నారు. ఈ కఠిన పరిస్థితులలో నాయకత్వం సులభం కాదని, అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన ట్వీట్ చేశారు. సెప్టెంబర్‌లోనే వార్తలు మాకెన్ డీపీసీసీ అధ్యక్షపదవికి రాజీనామా చేసినట్లు సెప్టెంబర్‌లో కూడా వార్తలు వచ్చాయి. అప్పుడు కూడా ఆరోగ్య కారణాల వల్లనే ఆయన రాజీనామా చేసినట్లు చెప్పారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఆయన రాజీనామా వార్తను ఖండించింది. ఈ సారి కూడా రాజీనామాకు కారణాన్ని మాకెన్ వెల్లడించలేదు. కానీ రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ పొత్తు కుదుర్చుకుంటున్నాయన్న వార్తల నేపథ్యంలో ఆయన రాజీనామాపై అనేక ఊహాగానాలు జరుగుతున్నాయి. ఢిల్లీలో కాంగ్రెస్, ఆప్‌ల మధ్య పొత్తును మాకెన్ తీవ్రంగా వ్యతిరేకించారు. మాకెన్‌ను మళ్లీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో కీలక బాధ్యతలు అప్పగిస్తారని అంటున్నారు. రేసులో షీలాదీక్షిత్: మాకెన్ డీపీసీసీ అధ్యక్షపదవికి రాజీనామా చేసిన దృష్ట్యా మాజీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ ఆ పదవిని ఆక్రమిస్తారని కూడా పార్టీలో కొందరు అంటున్నారు. పార్టీ అధిష్టానం కోరితే తిరిగి ఢిల్లీ రాజకీయాలలో పాత్ర పోషించేందుకు తాను సిద్ధమని, అధిష్టానం కుదుర్చుకునే పొత్తులు తనకు ఆమోదయోగ్యమని ఆమె ఇదివరకే ప్రకటించారు. పొత్తు ఊహాగానాలను కాంగ్రెస్, ఆప్ కూడా ఖండించడం లేదు. కాంగ్రెస్ నేతలు యోగానందశాస్త్రి, రాజ్‌కుమార్ చౌహాన్, హరూన్ యూసఫ్, చతర్ సింగ్‌ల పేర్లను కూడా పార్టీ డీపీసీసీ అధ్యక్షపదవికి పరిశీలించవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ రెండు మూడు రోజులు అమేథీ పర్యటనకు వెళ్తున్నందువల్ల డీపీసీసీ అధ్యక్షపదవిపై నిర్ణయాన్ని త్వరలో తీసుకుంటారని వారు చెప్పారు.

అమెరికాలో 3లక్షల ఉద్యోగావకాశాలు

వాషింగ్టన్. జనవరి 5: అమెరికాలో గత డిసెంబర్‌లో కొత్తగా సుమారు 3 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించినట్లు అధికారిక నివేదిక ఒకటి వెల్లడించింది దేశంలో నిరుద్యోగిత రేటు 3.9 శాతంగా




నమోదైందని వ్యవసాయేతర రంగాల్లో కొత్తగా 3.12 లక్షల ఉద్యోగాలు వచ్చాయని బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ తన నెలవారీ నివేదికలో పేర్కొంది అమెరికా తొలిసారిగా 150 మిలియన్ జాబ్ మార్క్‌ను అందుకుందని కార్మిక శాఖ మంత్రి అలెగ్జాండర్ పేర్కొన్నారు.ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ: సీనియర్ డెమోక్రాట్, భారత్ అనుకూల నేతగా పేరున్న నాన్సీ పెలోసీ(78) అమెరికా ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) స్పీకర్‌గా రెండోసారి ఎన్నికయ్యారు. దీంతో పాటు ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించి పెలోసీ నేతృత్వంలో సమావేశమైన సభ షట్‌డౌన్ కు ముగింపు పలుకుతూ మెక్సికో సరిహద్దు గోడ నిర్మాణానికి నిధుల కేటాయింపు లేకుండానే బిల్లును ఆమోదించింది.

శబరిమల ఆలయంలోకి శ్రీలంక మహిళ ప్రవేశం నిజమే



శబరిమలై, జనవరి 5: శ్రీలంకకు చెందిన 47 ఏళ్ళ మహిళ శశికళ అయ్యప్ప ఆలయంలోకి ప్రవేవించిందా? లేదా? వెళ్లిందని కొందరు, లేదని ఆమె చెబుతున్న దాంట్లో నిజమెంత? ఎవరి వాదనలు ఎలా ఉన్నా.. ఆమె ఆలయంలోకి వెళ్లడాన్ని మూడో కన్ను (సీసీ టీవీ) పట్టేసింది. ఆమె సన్నిధానం చుట్టూ నడుస్తున్నట్టు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమైంది. శ్రీకోవిల్‌లోని పోలీసుల సీసీటీవీ కెమెరా దీన్ని రికార్డు చేసింది. మరికొందరితో కలుసి ఆమె గర్భగుడి నుంచి బయటకు వస్తుండడం వీడియోలో స్పష్టంగా కన్పిస్తోంది. ఇటీవల శ్రీలంక మహిళ శశికల 18 మెట్లు ఎక్కి స్వామిని దర్శించుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అప్పటికే ఇద్దరరు మహిళల ఆలయ ప్రవేశంతో వేడెక్కిన కేరళ.. శశికళ ఆలయ ప్రవేశ వార్తలతో మరింత ఉద్రిక్తంగా మారింది. జనవరి 2న కేరళకు చెందిన బిందు, కనకదుర్గలు అయ్యప్పను దర్శించుకోడంతో పరిస్థితులు ఒక్కసారిగా అదుపుతప్పాయి. వారి ప్రవేశానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బంద్ కూడా నిర్వహించారు. ఇక తనను 18 మెట్ల నుంచి వెనక్కి పంపారని శశికళ చెబుతన్న దాంట్లో వాస్తవం లేదని సీసీటీవీ ఫుటేజీ నిరూపించింది.

నిబంధనను తిరగరాస్తూ కొత్త చరిత్ర



వాషింగ్టన్, జనవరి 5: కొత్తగా కొలువుదీరిన ప్రతినిధుల సభ (హౌజ్ ఆఫ్ రిప్రజంటేటివ్స్) 181 ఏళ్ల నిబంధనను తిరగరాస్తూ కొత్త చరిత్రను లిఖించింది. మత సాంప్రదాయాలకు విలువనిస్తూ వివిధ మతాలకు చెందిన ప్రతినిధులు తమ ఆచారం ప్రకారం తలపాగా(హిజాబ్, టర్బెన్)ధరించి సభకు హాజరయ్యేలా రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలిపింది. హౌజ్‌కు తొలిసారిగా ఎన్నికైన తొలి ముస్లిం మహిళలుగా సరికొత్త రికార్డు సృష్టించిన రషిదా త్లాయిబ్, ఇల్హాన్ ఒమర్‌లు ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఈ బిల్లు ఆమోదం పొందడం విశేషం. 'హెడ్‌గేర్ ధరించడంపై 181 ఏళ్లుగా ఉన్న నిషేదాన్ని 116వ కాంగ్రెస్ సభ్యులు ఎత్తివేశారు. నాకు ఇంతటి సాదర స్వాగతం పలికిన నా సహచరులకు ధన్యవాదాలు. ఈ విధంగానే .. ముస్లిం కుటుంబాలను అమెరికా నుంచి విడదీసే నిషేదానికి కూడా ముగింపు పలికే రోజు కోసం ఎదురుచూస్తున్నా' అంటూ ఇల్హాన్ ఒమర్ ట్విటర్ వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. కాగా నవంబరులో జరిగిన అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 100 మంది మహిళలు దిగువ సభ (హౌజు)కు ఎన్నికయ్యారు. ఇందులో 28 మంది తొలిసారిగా ఈ సభలో అడుగుపెట్టబోతున్నారు. వీరంతా డెమోక్రటిక్ పార్టీకి చెందిన వారే కావడం విశేషం. ఇక ప్రతినిధుల సభకు ఎన్నికైన తొలి ముస్లిం మహిళలుగా రషిదా త్లాయిబా, సోమాలియాకు చెందిన ఇల్హాన్ ఒమర్‌లు గుర్తింపు పొందిన విషయం తెలిసిందే.

కేరళ విధ్వంసం వెనుక మోడీ ప్రభుత్వం!

హైదరాబాద్, జనవరి 5: మహిళలకు శబరిమల ఆలయం ప్రవేవం కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ కేరళలో జరుగుతోన్న విధ్వంసకాండ వెనుక మోడీ ప్రభుత్వ హస్తముందని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి ఆరోపించారు. హైద్రాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 1991 వరకు శబరిమల ఆలయంలోకి మహిళలకు ప్రవేశం ఉందన్నారు. స్త్రీలకు ప్రవేశం కల్పించకపోవడమనేది సంప్రదాయానికి సంబంధించిన అంశంమంటూ ఓ ఇంటర్వ్యూలో మోడీ తప్పుడు వార్తను ప్రచారం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. తాను చెప్పింది విని చప్పట్లు కొట్టాలే తప్పా ప్రశ్నలు అడగొద్దని మోడీ భావిస్తున్నారని, అందుకే నాలుగునరేళ్లలో విలేకరుల సమావేశాలకు బదులు ఇంటర్వ్యూలు, మన్‌కీబాత్‌లో మాత్రమే మాట్లాడుతున్నారన్నారు. ఇటీవల కేసీఆర్ కలిసి విచారించాక కూడా మోడీ ఫెడరల్ ఫ్రంట్ గురించి తెలియదనడం 2019లో నిలిచిపోయే పెద్ద అబద్ధమని సురవరం వ్యాఖ్యానించారు. రఫేల్ వ్యవహారంపై సంయుక్త పార్లిమెంటరీ సంఘాన్ని (జేపీసీ) ఏర్పాటు చేసి, తన నిజాయితీని మోడీ నిరూపించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టలను నిర్వీర్యం చేస్తోందని, ఈ నెల 8,9 తేదీల్లో కార్మికుల దేశవ్యాప్త సమ్మె తోనైనా వారి సమస్యల పరిష్కారానికి సర్కారు సానుకూలంగా స్పందించాలని ఆయనకోరారు. పంచాయితీ ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్లను తేరాస ప్రభుత్వం హరించడం ఎంత వరకు సబబు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిచేసుకోకపోతే భవిష్యత్తులో తెరాస తగిన మూల్యం చెల్లించ కోకతప్పదని హెచ్చరించారు.



అమెరికాకు.. చైనా సరికొత్త సవాల్!



బీజింగ్,జనవరి 5: అమెరికా ప్రయోగించిన ,మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్,అనే బాంబు దీటుగా ..చైనా కూడా అంతటి సామర్థ్యం గల బాంబును రూపొందించినట్లు తెలుస్తోంది. హెచ్-6కె అనే బాంబర్ సాయంతో దానికి పరీక్షించినట్లు చైనా మీడియా గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. ఈ మేరకు ..చైనా అమ్ములపొదిలో ఉన్న అతి శక్తివంతమైన బాంబు చేరింది . దీనికి మదర్ ఆఫ్ ఆల్‌బాంబ్స్ అని నామకరణం చేశారు. చైనా రక్షణ సంస్థ ఎన్ఓఆర్ఎన్‌సీఓ రూపొందించిన. ఈ బాంబును అణు బాంబులకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. దీనిని ఉపయోగించి అత్యధిక స్థాయిలో విధ్వంసాన్ని సృష్టించవచ్చు, అని ట్వీట్ చేసింది.కాగా మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్‌గా చైనా చెప్పుకొంటున్న ఈ బాంబును పరీక్షించిన వీడియోను ..ఆ దేశ రక్షణ సంస్థ నార్త్ ఇండస్ట్రీస్ గ్రూప్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఓఆర్ఎన్‌సీఓ) తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. తద్వారా తమ వద్ద కూడా అణు బాంబులకు ప్రత్యామ్నాయ ,అత్యంత శక్తిమంతమైన బాంబుల ఉన్నాయని చైనా ప్రపంచ దేశాలకు ముఖ్యంగా అమెరికాకు పరోక్ష హెచ్చరికలు జారీచేసింది. హెచ్-6 కె అనే బాంబర్ ద్వారా దీనిని ప్రయోగించినట్లు పేర్కొంది. ఈ విషయం గురించి ఓ అధికారి మాట్లాడుతూ. అమెరికా రూపొందించిన బాంబు కంటే తాము రూపొందిన ఈ బాంబు అత్యంత చిన్నిది తేలికైనదని, దీనిని మోసుకువెళ్లేందుకు పెద్ద పెద్ద ఎయిర్‌క్రాఫ్టులు అక్కర్లేదని తెలిపారు.ఇక అఫ్గనిస్తాన్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు అమెరికా సైన్యం గతేడాది జీబీయా -43/బి అనే బాంబును ప్రయోగించిన సంగతి తెలిసిందే .దీనికి మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్ అనే పేరు పెట్టారు. ఈ క్రమంలో చైనా కూడా తమ కొత్త బాంబుకు అదే పేరు పెట్టి . అగ్రరాజ్యానికి సవాల్ విసిరింది. కాగా రష్యా కూడా ఇటువంటి బాంబునే తయారు చేసి దానికి ఫాదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్‌గా నామకరణం చేసింది. అత్యంత పెద్దది థర్మోబరిక్ అయిన ఈ బాంబు గ్యాస్‌ను ఉపయోగించుకుని ..పెద్ద పెద్ద ఫైర్ బాల్స్‌ను విసరడం ద్వారా లక్ష్యాలను ధ్వంసం చేస్తుంది, అయితే చైనా రూపొందించిన బాంబు మాత్రం థర్మోబరిక్ బాంబు కాదని గ్లోబల్ టైమ్స్ వెల్లడించింది.





Career
విద్య-ఉపాధి-వికాసం

బహు భాషాజ్ఞానంతో ఉద్యోగ సాధన సులువు!



మాటల్లేని ప్రపంచాన్ని ఊహించగలమా! మాట అంటే భాషే. భూగోళం నిండా భాషలే, ప్రతిభాషకూ ఎన్నో మాండలికాలు. వాటి మధ్య మరెన్నో పోలికలు, భేదాలు, ఎవరైన ఒక భాష నేర్చుకోవాలంటే శాస్త్రీయమైన మార్గాలు ఉండాలి. పదాల పుట్టుక అభివృద్ధి ఇతర భాషలతో ఉన్న సంబంధం తదితరాలు తెలియాలి. ఇలాంటి వాటన్నింటినీ అధ్యయనం చేసేదే భాషాశాస్త్రం (లింగ్విస్టిక్స్) ప్రతి రంగంలోనూ భాషాశాస్త్ర నిపుణులవసరం ఉంటోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునికసాంకేతిక టెక్నాలజీల వినియోగంలో కూడా లింగ్విస్టిక్స్ తెలిసినవారి అవసరం పెరుగుతోంది. అందుకే మనిషి ఉన్నంత వరకూ మాట ఉంటుంది. మాట ఉన్నంత కాలం భాష ఉంటుంది. భాష బతికినంత వరకు ఈ ఉద్యోగాలూ ఉంటాయి. మనం చిన్నప్పుడు అమ్మ నేర్పిన భాషనే నేర్చుకుంటాం. స్కూల్‌కి వెళ్లిన తర్వాత మరో రెండు మూడు భాషలు వస్తాయి. అయితే ఎప్పుడైనా వీటి మధ్య సారూప్యతను గమనించారా! అంత ఆలోచించి ఉండకపోవచ్చు. కాస్త గమనిస్తే భాషల మధ్య కొన్ని పోలికలు, తేడాలు కనిపిస్తాయి. అలా వాటిని ఆధ్యయనం చేయడానికి ఒక శాస్త్రం ఉంది. ఆదే భాషాశాస్త్రం (లింగ్విస్టిక్స్), ఇది భాషల్లోని భేదభావాలే, సారూప్యతలను తెలుసుకుని వాటికి అర్థాలను వివరిస్తుంది. ఇలా అధ్యయనాలు సాగించే వారినే భాషాశాస్త్రవేత్తలు అంటారు. ఇప్పుడు ఇదో మంచి కెరియర్‌గా వేగంగా ఎదుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనికేషన్ రంగం వృద్ధి చెందుతుండటంతో భాషాశాస్త్రానికి డిమాండ్ పెరుగుతోంది. సునిశితంగా పరిశీలించే గుణం, కొత్త సంస్కృతి, సంప్రదాయాలను, భాషలను తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటే ఈ రంగంలో స్థిరపడొచ్చు. ప్రపంచం బహుభాషల నిలయం. ఒకరి భావాలను మరొకరితో పంచుకోవడానికి ఉపయోగపడే సాధనమే భాషకు సంబంధించి ఏ సందేహమొచ్చినా వెంటనే మనం డిక్షనరీ చూస్తాం. అయితే అందులోని పదాలకు అర్థాలను ఎవరు పొందుపరిచారు. ఆ శబ్దాలను పలికే విధానాన్ని ఎవరు మనకందించారు? విద్యార్థులుగా మనం చదివిన పాఠ్యపుస్తకాల్లోని భాషా విధానం ఒకేలా ఎందుకుంటుంది. ?మనం టివిలో వార్తలు చూస్తుంటాం. వారి పదజాలం మన వాడుక భాషలా కాకుండా ఎందుకంత సౌమ్యంగా ఉంటుంది. ప్రపంచంలో ఇన్నిభాషలు ఎలా వచ్చాయి. మనందరికి సుపరిచితమైన ఆంగ్లాన్ని ఒక్కోదేశంలో ఒక్కో విధంగా ఎందుకు ఉచ్చరిస్తారు? చాలా భాషల్లో మామా, పాపా, దాదా, నాన్నలాంటి ఎన్నో పదాల్లో సారూప్యత ఎందుకుంటుంది? చిన్న భాషలు, మాండలికాలకు మధ్య బేధమేమిటి? సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో సిబ్బందికి ప్రత్యేక భాషాట్రెయినర్లు ఎందుకుంటారు? అనేక సందేహాలకు సమాధానం భాషాశాస్త్రం. దీన్ని ఆధ్యయనం చేసేవారే భాషాశాస్త్రవేత్తలు.

శాస్త్రీయ అధ్యయనం భాషాశాస్త్రం అనేది భాషకు సంబంధించిన శాస్త్రీయ పరిశీలన, దీన్ని ఆంగ్లంలో లింగ్విస్టిక్స్ అంటారు. ఒక భాష నిర్మాణం, దాని అభివృద్ధి ఇతర భాషలతో ఉండే సంబంధాన్ని లింగ్విస్టిక్స్ తెలియజేస్తుంది. ఇందులో భాష ధ్వని ,నిర్మాణం, అర్థం క్రియల తీరు తదితరాలను ఆధ్యయనం చేస్తారు. భాషా శాస్త్రవేత్త భాషకు సంబంధించిన అన్ని అంశాలపై ప్రపంచంలోని అన్ని భాషలపైన ఆసక్తిని కలిగి ఉంటాడు.ప్రధానంగా సామాజిక వ్యవస్థ(సామాజిక ఆధార భాషాశాస్త్రం) భౌగోళిక ప్రాంతాలు (మాండలిక ఆధార భాషాశాస్త్రం) సమయ వ్యవధులు (చారిత్రక ఆధార భాషాశాస్త్రం), భాష- మనసు (మానసిక విశ్లేషణ)కు వధ్య సంబంధం ఇలా అనేక అంశా లను వీరు ఆధ్యయనం చేస్తారు. **అర్హత:** ప్రభుత్వ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన వారెవరైని యూనివర్సిటీలు నిర్వహించే ప్రవేశపరీక్ష ఉత్తీర్ణులై ఎంఏ లింగ్విస్టిక్స్ చేయవచ్చు కొన్ని విశ్వవిద్యాలయాలకు 55శాతం మార్కులు తప్పనిసరి. ఆపై ఆసక్తి ఉంటే ఎంఫిల్, పిహెచ్‌డి చేసుకోవచ్చు. డిప్లొమాలు కూడా ఉన్నియి.

కోర్సులు: డిప్లొమా కాలవ్యవధి సంవత్సరం. గజరాత్ కర్ణాటక ముంబయి. తదితర విశ్వవిద్యాలయాలు ఈ కోర్సును ఆందిస్తున్నాయి. ఎంఏ నాలుగు సెమిస్టర్లతో రెండు సంవత్సరాలు ఉంటుంది. ఇందులో వీరు ఫొనెటిక్స్, ఫొనాలజీ, సింటాక్స్, సిమాంటిక్స్, ప్రాగ్మాటిక్స్ గురించి ఆధ్యయనం చేస్తారు. ఇండో- యూరోపియన్, హిస్టారికల్, ఇండో-అర్యన్, సోషియో, అడ్వాన్స్‌డ్ ఇండో-యూరోపియన్, ఆప్లైడ, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్ మొదలైనవాటిలో స్పెషలైజేషన్‌లు ఉంటాయి. జనవరి నెలాఖరు నుంచి మేలోపు ఆడ్మిషన్‌లు ఉంటాయి. జనవరి నెలాఖరు నుంచి మేలోపు ఆడ్మిషన్స్‌కు సంబంధిచిన విశ్వవిద్యాయాల నోటిఫికేషన్లు విడుదలవతాయి.


ఉద్యోగావకాశాలు: లింగ్విస్టిక్స్‌లో డిప్లొమా, ఎంఎ పూర్తిచే సినవారికి అడ్వర్‌టైజింగ్ ఇండస్ట్రీ, కాల్ సెంటర్లు, ఆంథో పొలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సెంట్రల్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ ఒండియన్ లాంగ్వేజెస్, మైసూరు, సింథసిస్ ఆఫ్ స్పీచ్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్, ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ హిందీ లాంగ్వేజ్‌స్,న్యూఢిల్లీ, జర్నలిజమ్, న్యూస్ అండ్ మీడియా, చైల్డ్ లాంగ్వేజ్, మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్ సెంటర్స్,స్పీచ్ ట్రెయినర్, లింగ్విస్ట్, న్యూరో లింగిస్ట్, ప్రూఫ్‌రీడర, హాస్పిట ల్ స్పీచ్ థెరపిస్ట్, టీచర్‌గా పని చేయవచ్చు. ఎంఫిల్ వ్యవధి రెండేళ్లు, ఎంఏ లింగ్విస్టిక్స్ కనీసం 55%తో పూర్తి చేసిన వారు అర్హులు. వీరు సోషియో లింగ్విస్టిక్స్, లాంగ్వేజ్ టీచింగ్ అండ్ టెస్టింగ్, లెక్సియోగ్రఫీ, సైకోలింగ్విస్టిక్స్, ఇండియాన్ గ్రమాటికల్ ట్రెడిషన్ మొదలైన అంశాల గురించి అధ్యయనం చేస్తారు.



ఇది చేసిన వారికి గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్ అండ్ఏజెన్సీస్, విద్యా-ఆరోగ్య సెక్టార్, ట్రావెల్ అండ్ టూరి జమ్, జర్నలిజమ్ అండ్ మాస్ కమ్యూనికేషన్ సంబంధ సంస్థలు, సాఫ్ట్‌వేర్ అండ్ కంప్యూటేషనల్ కంపెనీలు, పబ్లిషింగ్ హౌసెస్, ఇంటర్‌ప్రిటింగ్ అండ్ ఆడ్వర్‌టైజింగ్, ఇంటర్ నేషనల ఆర్గనైజేషన్స్, మార్కెట్ రిసర్చ్ అండ్ పబ్లిక్ రిలేషన్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు ఉంటాయి. ఇందులో వీరు టెక్నికల్ రైటర్, ఎడిటర్, కాఫీరైటర్, లెక్సికోగ్రాఫంలుగా విధులు నిర్వహిస్తారు. పిహెచ్‌డి కాలవ్యవధి మూడేళ్లు. అయితే అయిదు నుంచి ఆరేళ్లలోపు పూర్త వుతుంది. ఎంఏ లింగ్విస్టిక్స్ తర్వాత ఎంఫిల్ కూడా విజయ వంతంగా పూర్తి వుతుంది. ఎంఎ లింగ్విస్టిక్స్ తర్వాత ఎంఫిల కైడా విజయ వంతంగా పూర్తిచేసినవారు విశ్వవిద్యాలయాలు నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణలై పిహెచ్‌డి చేసిన వారికి విద్యాసంస్థలు, డేటా కేంద్రాలు, న్యూస్ అండ్ మీడియా, ట్రాన్స్‌లేషన్ డిపార్ట్‌మెంట్స్, హియరింగ్ సెంటర్లలో ఉద్యోగాలు లభిస్తాయి. ఆడియాలజిస్ట్, కమ్యూనికేషన్ డిజార్డర్, ఇంటర్‌ప్రిటర్, లాంగ్వేజ్ ప్లానర్, టీచర్, టెక్సికోగ్రాఫర్, సైకోలింగ్విస్ట్, టూర్ ఆపరేటర్,రిసర్చర్‌గా చేరవచ్చు.

వివిధ పరిశ్రమల్లోనూ..! సమర్ధ భాషాశాస్త్రవేత్తలకు ఇటివలి కాలంలో వివిధ పరిశ్రమల నుంచి డిమాండ్ పెరిగింది. ఎడ్యుకేషన్ పబ్లిషింగ్, మీడియా, సోషల్ సర్వీస్, కమ్యూనికేషన్, కంప్యూటర్ లాంగ్వేజెస్, వాయిస్ ఆనాలిసిస్ రిసర్చ్ కమ్యూనికేటివ్ డిజార్డర్స్ తదితరాలతోపాటు ఇతర భాషా సంబంధ రంగాల్లోనూ అనేక ఉద్యోగాలు ఉన్నాయి. ఇన్‌ఫర్మేషన్ సైన్సెస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కమ్యూనికేషన్ సైన్సెస్ కంప్యూటర్ ఆప్లికేషన్స్‌ల్లోనూ భాషాశాస్త్రవేత్తల పాత్ర పెరిగిఒంది. బోధన రంగంలో స్కూళ్ల కాలేజీలు, ఫారన్ లాంగ్వేజెస్ ట్రెయినింగ్/ టీచింగ్ ప్రోగ్రామ్ పర్యవేక్షకులు, వివిధ భాషలపై పరిశోధకులు, మ్యాపింగ్‌కు సంబంధించిన నిపుణులుగా భాషాశాస్త్రవేతలకు అవకాశాలు లభిస్తున్నాయి. భాషా నిఘంటువుల, పాఠ్యపుస్తకాల ప్రచురణలో పదాల ఉచ్చారణ, వ్యాకరణ పదాల నిర్వచనం, వివిధ భాష మాండలిక వైవిధ్యం, శబ్ద వ్యుత్పత్తి వంటి అంశాలకు సంబంధిచి లెక్సికోగ్రాఫర్ల ఆవసరం ఉంటుంది. స్పీచ్ పాథాలజీ అండ్ ఆడియాలజీ విభాగంలో భాషాశాస్త్రవేత్తలకు భాషా సమస్యలను విశ్లేషించడం, మూల్యాంకనం చేయడం, మార్గాలను సూచించడం పిల్లల భాష అభివృద్ధి, సమస్యలకు సంబంధిచిన ఉద్యోగాలుంటాయి. ఈ మధ్యకాలంలో దీనికి డిమాండ్ పెరుగుతోంది. ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీల్లో క్రిమినల్ కేసులను పరిష్కరించడానికి ఫోరోటిక్స్ విభాగంలో భాషాశాస్త్రవేత్తలు సాయపడతారు. కాల్ సెంటర్లలో ట్రెయినింగ్ మాడ్యూవలస్, ఇన్‌స్ట్రక్షనల్ మెటీరియల్స్ అండ్ ఇంజినీరింగ్ రిపోర్ట్స్)ను అందరికి అర్థమయ్యేట్లు భాషాశాస్త్రవేత్తలు రూపొందిస్తారు. అనవాద ఆధ్యయనాలు భాషాశాస్త్రంలో ఒక భాగం కావడంతో వివిధ ప్రభుత్వ ప్రైవేట్ సెక్టార్‌లలో ట్రాన్స్‌లేటర్‌లుగా చేరవచ్చు. వీటితోపాటు బ్యాంకింగ్ అండ్ ఫినాన్స్ రంగంలో అక్కడి ఉన్నతాధికారులకు కస్టమర్స్‌తో భాషాసంబంధ విషయంలో సాయపడటానికి అవకాశాలు వస్తున్నాయి.

రూరల్ మేనేజ్ మెంట్‌లో పిజి ప్రోగ్రాములు



ఆనంద్ (గుజరాత్)లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్ (ఐఆర్ఎంఏ) కింది ప్రోగ్రాముల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. 1) పిజి ప్రోగ్రామ ఇన్ రూరల్ మేనేజ్‌మెంట్ (2019-21)(40వ బ్యాచ్)**అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. **ఎంపిక:** ఐఆర్ఎంఏఎస్‌టి,గ్రూప్ యాక్టివిటీ, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా. క్యాట్-2018 గ్జాట్-2019- స్కోరు ఆధారంగా అభ్యర్థులను ఐఆర్ఎంఏఎస్‌ఏటికి షార్ట్ లిస్ట్ చేస్తారు. 2) ఫెలో ప్రోగ్రామ్ ఇన్ రూరల్ మేనేజ్మెంట్ '18వ బ్యాచ్) **అర్హత:** ఏదైనా విభాగంలో పిజి లేదా తత్సమాన డిగ్రీ/ డిప్లొమా ఉత్తీర్ణతతోపాటు జాతీయ స్థాయి పరీక్షల్లో అర్హత సాధించి ఉండాలి. **ఎంపిక:** ప్రజెంటేషన్ ఆఫ్ రిసెర్చ్ ప్రపోజల్, పర్సనల్ ఇంటర్వ్యూ, ఆధారంగా **దరఖాస్తు:** ఆన్‌లైన్. చివరితేది: పిజి ప్రోగ్రాముకు జనవరి 21, ఫెలో ప్రోగ్రాముకు ఫిబ్రవరి 20 **వెబ్‌సైట్:** https//www.irma.ac.in/

తెలంగాణ డిసిసిబిల్లో పోస్టులు

తెలంగాణ స్టేట్ కో-అపరేటివ్ ఆపెక్స్ బ్యాంక్ లిమిటెడ రాష్ట్రంలోని వివిధ డిసిసిబిల్లో కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఐబిపిఎస్ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. **పోస్టులు:** స్టాఫ్ అసిస్టెంట్ మేనేజర్ మొత్తం ఖాళీలు: ఆదిలాబాద్-16 హైదరాబాద్88, కరీంనగర్-103, మెదక్-49 నల్లగొండ-50 నిజామాబాద్-12, వరంగల్72, వరంగల్-16. **ఆన్‌లైన్ దరఖాస్తు:** డిసెంబరు 19 నుంచి జనవరి 5 వరకు **పరీక్ష తేది:** 2019 ఫిబ్రవరి 16,17 గమనిక: పూర్తి వివరాలకు డిసెంబరు19 నుంచి సంబంధిత డిసిసిబిల వెబ్‌సూట్లు చూడవచ్చు. **వెబ్‌సైట్:** https://tscab.org/recuitmrnts/

ఇఎస్ఐసి భర్తీలు

తెలంగాణ రిజియన్‌లోని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఇఎస్ఐసి) వైద్య, విద్యాసంస్థలు, డిస్పెన్సరీలలో పారామెడికల్, నర్సింగ్ స్టాఫ్ నర్స్ ఫార్మసిస్ట్, ఈ సిజి టెక్నిషియన్ తదితరాలు. **మొత్తం ఖాళీలు:** 185 **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్. **చివరితేది:** జనవరి 21 గమనిక: ఇతర వివరాలకుఈ ఎస్ఐసి అధికారిక వెబ్‌సైట్ చూడవచ్చు. **వెబ్‌సైట్:** www. esic.

ఇపిర్టి, బెంగళూరు పోస్టులు

బెంగళూరులోని ఇండియన్ ప్లైవుడ్ ఇండస్ట్రీస్ రిసెర్చ్ అండ్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఇపిర్టి) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతుంది. **పోస్టులు :** లోయర్ డివిజన్ క్లర్క్ అప్పర్ డివిజన్ క్లర్క్ లైబ్రరీ ఆసిస్టెంట్ తదితరాలు, **ఖాళీలు :** 10 **ఆర్హత :**పదోతరగతి ఇంటర్ ఐటిఐ బ్యాచిలర్స్ డిగ్రి బీఈ బిటెక్ డ్రైవింగ్ టైపింగ్ సామర్థ్యం **దరఖాస్తు :** ఆఫ్‌లైన్ **ఫీజు :** రూ 300 **చివరితేది :** జనవరి 15 **వెబ్‌సైట్ :** kttp://www.ipirti.gov.in/

సీడ్వాక్, హైదరాబాద్

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఆడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడ్వాక్) కింది కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. **కోర్సు:** డిప్లొమా ఇన్ మాడర్న్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఎసెన్షియల్స్ **కాలవ్యవధి:** 5 నెలలు **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బిఇ/బిటెక్, ఎంఎస్సీ, ఎంసిఎ ఉత్తీర్ణత **దరఖాస్తు:** ఆన్‌లైన్ చివరితేదీ: జనవరి 13 **వెబ్‌సైట్:** http://www.meghshak.in/cfac/fmsfe.

జర్నలిజం కోర్సుల్లో ప్రవేశాలు

హైదరాబాద్‌లోని ఎపి కాలేజ్ ఆఫ్ జర్నలిజం 2019-20 విద్యా సంవత్సరానికి వివిధ జర్నలిజం(డిప్లొమా) కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది. **కోర్సుల వివరాలు :** పిజి డిప్లొమా ఇన్ జర్నలిజం డిప్లొమా ఇన్ టివి జర్నలిజం డిప్లొమా జర్నలిజం కోర్సులన్నీ రెగ్యులర్‌గాను లేదా కరస్పాండెన్స్‌లోను చేయవచ్చు. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో. పూర్తి వివరాలకు మెబైల్ నంబర్: 9848512767లో సంప్రదించవచ్చు. **చివరితేదీ:** 2019 జనవరి12 **వెబ్‌సైట్:** http://apcj.in...

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

పోటీ పరీక్షల ప్రత్యేకం

1. న్యూఢిల్లీ లో నార్త్ ఈస్ట్ ఫెస్టివల్' నార్త్- ఈస్ట్ కాలింగ్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి?
1. స్మృతి ఇరానీ 2. రవిశంకర్ ప్రసాద్ 3. ఉమా భారతి 4. జితేంద్రసింగ్ **(4)**

2. పౌరుల కోసం 'పీపుల్స్ ఫస్ట్ ' మొబైల్ యాప్‌ను ఏ రాష్ట్రప్రభుత్వం ప్రారంభించింది?
1. ఒడిషా 2. ఆంధ్రప్రదేశ్ 3. పంజాబ్ 4. ఉత్తర ప్రదేశ్ **(2)**

3. మధ్య తరగతి ప్రజలందరికీ గృహ వసతి కల్పించాలన్న లక్ష్యంతో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రిఆవాస్ యోజన(పట్టణ) పథకాన్ని ఎప్పటి వరకు పొడిగించారు?
1. 2019 మార్చి 2. 2017 డిసెంబర్ 2. 2018 ఏప్రిల్ 4. 2018 ఫిబ్రవరి **(1)**

4. జీక్యూ మెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు - 2017లోయాక్టర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఎవరు అందుకున్నారు?
1. ఇర్ఫాన్‌ఖాన్ 2. రణ్‌వీర్‌సింగ్ 3. రాజ్‌కుమార్‌రావు 4.అమీర్‌ఖాన్ **(3)**

5. 2017 ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్‌సదస్సు ఆతిథ్య దేశం?
1. ఇండియా 2. ఇండోనేషియా 3. వియత్నాం 4. మలేషియా **(3)**

6. ప్రపంచంలో కెల్ల అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలు ఫ్యుక్సింగ్‌ను ఏ దేశంప్రారంభించింది?
1. చైనా 2. జర్మనీ 3. జపాన్ 4. రష్యా **(1)**

7. సౌదీ అరేబియాలో ఇటీవల ఇంటర్నెట్ కాలింగ్ పై అంక్షలను ఎత్తివేశారు. ఈ అంక్షలు ఎప్పుడు విధించారు?
1. 2014 2. 2013 3. 2012 4. 2011 **(2)**

8. ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ జాతీయ అవార్డును పొందిన విమానాశ్రయం?
1. చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు 2. రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు 3. చౌదరి చరణ్ సింగ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు 4. విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు **(2)**

9. 2017 సెప్టెంబర్ 21 నుంచి 24 వరకు నిర్వహించిన ఇంటర్నేషనల్ టెక్స్‌టైల్ అండ్ అప్పెరల్ ఫెయిర్ ' వస్త్ర' ఎన్నవది?
1. 5 2.6 3. 4 4. 7 **(2)**

10 కింది వాటిలో వస్త్ర-2017లో భాగస్వామి అయిన రాష్ట్రం?
1. ఒడిషా 2. కర్ణాటక 3. ఉత్తరాఖండ్ 4.మహారాష్ట్ర **(2)**

11 'పాండా- కంగారూ 2017' పేరిట చైనా ఏ దేశంతో కలసి జాయింట్ మిలటరీ ట్రెనింగ్ ఎక్సర్‌సైజ్‌ను నిర్వహించింది?
1. రష్యా 2. జపాన్ 3. ఇండియా 4. ఆస్ట్రేలియా **(4)**

12 2017 ఫిఫా అండర్-17 వరల్డ్ కప్ అతిథ్య దేశం?
1. ఇండియా 2. కొలంబియా 3. ఘనా 4. అమెరికా **(1)**

13 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖప్రారంభించిన ఎన్విరాన్‌మెంట్ క్విజ్ పేరు?
1. ప్రకృతి ఖోజ్ 2. పర్యావరణ్ ప్రెరక్ 3. గ్రీన్‌మార్క్4. ప్రకృతి పర్యావరణ్ **(1)**

14 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ మహిళల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచినవారు?
1. సైనా నెహాల్ 2. కరోలిన మారిన్ 3. తైత్జుయింగ్ 4. పి.వి. సింధు **(3)**

15 ఐరన్ యూనియన్ 5 ' పేరిట జాయింట్ మిలిటరీ ఎక ్సర్‌సైజ్‌ను అమెరికా ఏ దేశంతో కలసి నిర్వహించింది?
1. ఇజ్రాయెల్ 2. యుఎఇ 3. రష్యా4. ఆఫ్ఘనిస్థాన్ **(2)**



16 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ మహిళల సింగిల్స్‌లో పి.వి. సింధు ఏరాంక్‌సాధించింది?
1. 1 2. 2 3. 3 4. 4 **(2)**

17 41.1 బిలియన్ డాలర్ల సంపదతో పోర్బ్స్ రియల్ టైమ్ బిలియనిర్స్ జాబితాలోఆసియాలో ధన వంతుడిగా నిలిచినావారు ఎవరు?
1. హుయ్ కాయాన్ 2. మహుటెంగ్ 3. జాక్ మా 4.వాంగ్ జియాన్‌లిన్ **(1)**

18 సముద్ర భద్రతను పటిష్టం చేయడానికి హెచ్ఒఎస్‌టిఎసీ కార్యక్రమాన్ని భారత్ ఏదేశంతోకలసి చేపట్టనుంది?
1.జపాన్ 2.అమెరికా3. రష్యా4.జర్మనీ **(2)**

19 37వ ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో ఏ దేశానికి భాగస్వామ్యం ఉంది?
1. కిర్గిస్తాన్ 2. వియత్నాం 3. జపాన్ 4. మలేషియా **(2)**

20 భారత సీనియర్ పురుషుల హాకీ టీం నూతన కోచ్ ఎవరు?
1. వాల్తేరస్ మారిజ్నే 2. స్టీఫెన్ కాన్‌స్టెంటైన్ 3. జోహన్న మరియా జాకబ్ 4. ఫిల్ బాటి **(1)**

21. ప్రపంచంలో కెల్ల అతి పెద్ద ఎయిర్‌క్రాఫ్ట్ స్ట్రాటోలాంచ్ ఇటీవల తన మొదటి ఇంజన్ టెస్ట్‌ను పూర్తి ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫయిర్‌లో ఏ దేశానికి భాగస్వామ్యం ఉంది?
1. కిర్గిస్తాన్ 2. వియత్నాం 3. జపాన్4. మలేషియా **(2)**

22 2024 ఒలింపిక్స్ అతిథ్య నగరం ఏది?
1. పారిస్ ఫ్రాన్స్ 2. టోక్యో జపాన్ 3. రియో, బ్రెజిల్ 4. బీజింగ్, చైనా **(1)**

23 ఎగుమతులపై కేంద్ర ఆర్థిక శాఖ ఏర్పాటుచేసిన జిఎస్‌టి కమిటి ఏది?
1. రీతురాయ్ కమిటి 2. రఘురామ్ కమిటి 3. హస్ముఖ్ ఆదియా కమిటి 4. సుశీల్‌మోడి కమిట**(3)**

24 2022 ఆసియన్ క్రీడలకు మొదటిసారి ఆహ్వానం అందుకున్న దేశం?
1. దక్షిణాఫ్రికా 2. న్యూజిలాండ్ 3. మారిషన్ 4. ఆస్ట్రేలియా **(4)**

25 2019లో జరిగే 8వ ఫిఫా మహిళల వరల్డ్ కప్ అతిథ్య దేశం?
1. చైనా 2. జర్మనీ 3. ఫ్రాన్స్4. రష్యా **(3)**

రాష్ట్ర రక్షణకు సైనికునిలా పని చేస్తున్న సిఎం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

శ్రీకాకుళం,జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధికి, రక్షణకు ఓ గణాంక శాస్త్రవేత్తగా, సైనికునిలా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పని చేస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. ఈ నెల 2 నుంచి ప్రారంభమైన జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో ఆయన నియోజక వర్గంలోని అన్ని మండలాలతో పాటు మున్సిపల్ ప్రాంతాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మున్సిపల పరిధిలోని 14,15 వార్డుల్లో జరిగిన సభల్లో పాల్గొని ఆయన ప్రసంగిస్తూ మనకు కాంగ్రెస్ ఒక విధంగా అన్యాయం చేస్తే బిజెపి అన్ని విధాల మోసం చేసిందన్నారు. రాజధాని లేకుండా, నిర్మాణానికి నిధులేక, ఆర్థిక సంక్షోభంలో, కూర్చొనటానికి కనీసం కుర్చీ కూడా ఇవ్వకుండా ఎవరిలో వదలిపెట్టినట్లు విభజన చేసారన్నారు.అన్ని ఉన్న హైదరాబాదులో పదేళ్లపాటు తలదాచుకోవచ్చునని చట్టం ఉన్నా అక్కడ సిఎం వ్యవహారం దారుణంగా మారిందన్నారు. ఈసందర్భంలో సమీపించిన ఆంధ్రుల ఆత్మగౌరవంను వారి కాళ్ళు వద్ద పెట్టలేక చంద్రబాబునాయుడు ఛాలెంజ్ గా రాజధాని నిర్మాణానికి పూనుకున్నారన్నారు. అయితే ఒడుదుడుకులు సాధారణ మన్నారు. రాజధాని నిర్మాణం శంకుస్థాపనకు ప్రధానిని ఆహ్వానిస్తే ఆయన మనకు రెండు చెంబుల మట్టి, ఒ గ్లాసుడు నీళ్ళు ఇచ్చి వెళ్ళారు తప్ప నిధులు ఇవ్వలేదన్నారు. ఏమి ఇవ్వకున్నా మనకున్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ విదేశాల్లో ముఖ్యమంత్రికున్న మంచిపేరును సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించటం పెట్టుబడులతో నేడు దేశంలోనే బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా లేని ఆర్థిక స్వయంప్రతిపత్తిని సాధించి శెభాష్ అనిపించుకుంటున్నారని డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు.మళ్ళీ 2019 ఎన్నికలు వస్తున్నాయి. ఒకరు రోడ్ల వెంబడి తిరుగుతూ తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. మరోకరు తానే ముఖ్యమంత్రి అయినట్లు కలలు కంటున్నారు.ఆంధ్రా ఓటర్లు చైతన్యవంతులు, ఉబ్బుసపోతలకు తలవంచరు. ఎవరు పని చేస్తున్నారో వారికి అవకాశం కల్పించాలని రాష్ట్రాభివృద్ధికి దోహద పడాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ముత్యాల పార్థసారథి వైస్ చైర్మన్ మిన్నల రవి పార్టీ పట్టణాధ్యక్షుడు విజయకుమార్ నాయుడు మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, వార్డు కౌన్సిలర్లు కంఠా ఉదయ్‌కుమార్, గురునాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి లోకేష్



ఎపి పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న దృశ్యం

కడప, జనవరి 05ప్రభాతవార్త: రాయచోటి నియోజక వర్గంలో 6వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పంచాయితిరాజ్, గ్రామీణాభివృద్ధి ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయడం జరిగింది. రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లిలో 294.08 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. నీలకంఠారావు పేట రోడ్డు నుండి ఆడపాలమాలపల్లి వరకు 86 లక్షలతో 3.20 కిలో మీటర్ల మేర నిర్మించిన అప్‌గ్రేడ్ డిటి రోడ్డును మంత్రి ప్రారంభించారు. సూర్యనారాయణపురం హాబిటేషన్‌లో 8.08 లక్షలతో చెత్తనుండి సంపద కేంద్రాన్ని ప్రారంభించారు. శుద్ధమాలవద్ద 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో 2.00 కోట్లతో శంఖుస్థాపన. చింతొకొమ్మదిన్నె రోడ్డు నుండి చేరువుముందరపల్లి వరకు 85 లక్షలతో నిర్మించిన బీటి రోడ్డును ప్రారంభించారు. నల్లగుట్టపల్లి బిసి కాలనీలో 15 లక్షలతో అంతర్గత సిసి రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. ఎపి మోడల్ స్కూల్‌కు 46.99 లక్షలతో కాంపౌండ్ వాల్ మరియు అప్రోచ్‌రోడ్డుకు శంఖుస్థాపన. నల్లగుటపల్లిలో కేజీబివి పాఠశాలకు 2749 లక్షలతో కాంపౌండ్ వాల్ మరియు అప్రోచ్‌రోడ్డుకు శంఖుస్థాపన. 46.00 లక్షలతో చేరువుముందరపల్లి నుంచి అనంతపురం వరకు నిర్మించిన బిటి రోడ్డు ప్రారంభం. అనంతపురం గ్రామ పంచాయితిలో 3.54 లక్షలతో నిర్మించిన చెత్తను నుండి సంపద తయారు చేయు కేంద్రం ప్రారంభం. 21.00 లక్షలతో గోకులం ప్రారంభం. 7.00 లక్షలతో ఎ ఇడిగపల్లెలో అంగన్వాడీ కేంద్రానికి శంఖుస్థాపన. 138.55 లక్షలతో గంగమ్మ దేవాయలం మరియు రాజగోపురాలను ప్రారంభించిన మంత్రి. లక్కిరెడ్డిపల్లి మండలంలో 4.50 లక్షలతో లక్కిరెడ్డిపల్లెలో విలేజ్ పార్కు ప్రారంభం. హిందు క్రిష్టియన్, ముస్లిం శ్మశాన వాటికలకు 39.00 లక్షలతో శంఖుస్థాపన. లక్కిరెడ్డిపల్లెలోని 2, 5 వార్డులకు సంబంధించి 14.00 లక్షలతో అంగన్వాడీ కేంద్రాలకు శంఖుస్థాపన. చేయడం జరిగింది. అనంతరం లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోనే జిల్లాపరిషత్ పాఠశాలలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలకు 67.69 కోట్లతో సంబంధించి పలు ప్రారంభోత్సవాలు శంఖుస్థాపన చేశారు. రాయచోటి మండలంలోనే చిన్నముక్కాపల్లెలో 61.00 లక్షలతో సిసి రోడ్లకు శంఖుస్థాపన. 60.00 లక్షలతో గంగన్నపల్లిలో బిటి అప్రోచ్‌రోడ్డు ప్రారంభం. 56.00 లక్షలతో లక్కిరెడ్డిపల్లి మండలం ఆర్వీ రోడ్డులో సోమవాండ్లపల్లె వరకు బిటి రోడ్డు ప్రారంభం. 500 లక్షలతో లక్కిరెడ్డిపల్లి మరియు హ్యాబిటేషన్స్‌కు ఎంవిఎస్ పథకం ప్రారంభం. 40 లక్షలతో కుమ్మరపల్లి గ్రామ పంచాయితిలో ఆర్వీ రోడ్డు నుండి బసిరెడ్డిపల్లి హ్యాబిటేషన్ వరకు సిసి అప్రోచ్‌రోడ్డు ప్రారంభం. లక్కిరెడ్డిపలి మండల కేంద్రంలో 36 లక్షలతో నిర్మించిన ఎన్టీఆర్ అన్నా క్యాంటిన్ ప్రారంభం. 7 లక్షలతో సోమండ్లపల్లి, నెహ్రు నగరాల్లో అంగన్వాడీ కేంద్రాలకు శంఖుస్థాపన. 2420 లక్షలతో రాయచోటి నియోజక వర్గంలోనే లక్కిరెడ్డిపల్లె మండలంలో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభం. రాయచోటి నియోజక వర్గంలోనే 199 పాఠశాలలకు 11.80 లక్షలతో ప్రహరి గోడల నిర్మాణానికి శంఖుస్థాపన. 385 లక్షలతో రాయచోటిలో 55 అంగన్వాడీ కేంద్రాలకు శంఖుస్థాపన. 50 లక్షలతో రాయచోటి నియోజక వర్గంలోని 40వ జాతీయ రహదారి బాండ్లపల్లె రోడ్డు నుంచి మైనేని హరిజనవాడ వరకు సిసి అప్రోచ్‌రోడ్డును మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపనలు ప్రారంభించడంతో రాయచోటి నియోజక వర్గంలోని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మంత్రి లోకేష్ వెంట సిఎం రమేష్, జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాయచోటి ఇన్‌ఛార్జ రమేష్‌రెడ్డితో పాటు మార్కెట్ యార్డు ఛైర్మెన్లు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి లక్కిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు.

నకిలీ దస్త్రాల తయారీలో అసలు సూత్రధారులెవరు?

- చర్యలు సస్పెన్షలతో సరా?
- క్రిమినల్ కేసులుండవా?



శ్రీ కాళహస్తీశ్వరాలయం దృశ్యం

శ్రీకాళహస్తి, జనవరి 5 ప్రభాతవార్త: చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నకిలి దస్త్రాలతో ఎస్ ఎస్ ఆర్ రేట్ల సాధనకు ప్రయత్నించిన ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల చర్యల వెనుక అసలు సూత్రధారులెవరు? ఉన్నతాధికారుల సహకారం లేకుండా ఎఇఓ సాహసించగలదా? ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించే ఇఓ ఈ ఫైల్‌పై ఎలా స ంతకం పెట్టారన్నది నేడు పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. దీని వెనుక రాజకీయనాయకుల మద్దతు లేకుండా సాగిందా? అనేది మరో కోణం. గతంలో క్రిమినల్ కేసులున్న సూపరింటెండెంట్‌కు ఎలా ఇఓ ఎఇఓగా పదోన్నతి అవకాశం కల్పించారు? అనేది మరో అంశం హాల్ చల్ చేస్తుంది. మరి ఇన్ని అవకతవకలు జరుగుతున్నా ఎందుకు ప్రభుత్వాలు స్పందించవు? అనేది మరో కోణం. ఒక్క శ్రీకాళహస్తీశ్వరాలయంలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల్లో ఎన్నో అవకతవకలు బయటపడు తున్నాయి. పవిత్రమైన దేవాలయాల్లో సంప్రదాయాలకు వ్యతిరేకంగా 'క్షుద్రపూజలు' జరుగుతున్నట్లు గుప్పు మంటుంది. వాటిపై ఎందుకు కఠిన చర్యలుండవు? అనేది మరో అంశం ఇలా దేవాదాయశాఖలో చోటు చేసుకున్న అవకతవకలు, అవినీతిపై నేడు చర్చనీయాం శంగా మారింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో అవినీతి పరులకు అందలం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'ఉద్యోగవకాశ కల్పన రాజకీయంగా మారింది'. నియోజకవర్గంలో ఇదో ఉపాధి కేంద్రంగా మారింది. ఇక్కడి ఆలయంలో ఎవరైనా ఒకరు స్థిరపడితే ఇక ఆ కుటుంబానికి చెందిన వారికే మిరాశీ'గా మారింది. అన్ని అర్హతలున్న వారు ఉద్యోగన్వేషణలో రోడ్ల మీద పచార్లు కొడుతుంటే ఎలాంటి అర్హతలు లేని వారు ఎవరో ఒక రాజకీయ నాయకుని పంచన చేరి దేవస్థానంలో ఎక్కడోచోట ప్రవేశించి ఇక అక్కడ నుంచి పైరవీలు సాగిస్తూ కొందరు అధికారుల్ని వశ పరచుకొని తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయంలో అధికారుల చుట్టూ చేరే కొందరు అక్రమ సంపాదనలకు పాల్పడుతున్నారనే విమర్శలు బాహాటంగా ఉన్నాయి. గతంలో ఆలయంలో పని చేస్తూ ఎన్నో అవకతవకలకు పాల్పడుతూ అవినీతి ఆరోపణలే కాకుండా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ వారిపై గతంలో పని చేసిన ఇఓలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రిమినల్ కేసులు బనాయించారు. అయితే ఆ కేసులు ఏమయ్యాయో కానీ కొందరు పోలీసు అధికారులు దేవస్థానం సిబ్బందితో కుమ్మక్కై పోలీసు కేసుల్ని రెఫర్ చేయించుకున్న సంఘటనలు ఉన్నాయి. అయితే ఒక సారి కేసు నమోదు చేసి కోర్టు విచారణలో ఉండగా రెఫర్ చేసే అధికారం ఓ సిఐకు ఉంటుందా? అంటే దానికి సమాధానం లేదు.డివైయస్‌పి పరిశీలించాల్సిన కేసును సిఐ ఎలా రెఫర్ చేస్తారు? అనేది మరో అంశం. అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న ఉద్యోగికి సంబంధించి నిబంధనలకు వ్యతిరేకంగా ఎలా ప్రయోషన్ ఇచ్చారు?

చర్యలు లేకపోవటంతో విచ్చల విడితనం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో అ వినితి అవకతవకలకు పాల్పడుతున్న కొందరిని రాజకీయ నాయకులు రక్షణ కవచంలా మారారు.తన అనుయాయులు ఎలాంటి అవకతవకలకు పాల్పడ్డా ఉత్తుత్తి సస్పెన్షన్లతో సరిపెడుతున్నారు. ఆ శాఖలో కాకుండా మరో శాఖలో అవకాశం కల్పించటంతో అవకతవకలకు పాల్పడే వారికి భయం లేకుండా పోతుంది. 20 సంవత్సరాల చరిత్రను పరిశీలిస్తే ఈ ఆలయంలో పని చేస్తున్న కొందరు ఎన్నో అవకతవకలకు పాల్పడుతూ పట్టుబడ్డారు.కానీ చర్యలు నామమాత్రం. దాంతో వారు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజల్లోనూ, ఆలయంలోనూ, ఎన్నో అవకతవకలకు పాల్పడుతూ పట్టుబడి ఉన్నారు. టెంకాయల వ్యవహారంలో ఓ ఉద్యోగి పట్టుబడి ఉద్యోగానికి దూరమై మళ్ళీ చేరి పెత్తనం చెలాయిస్తున్నారు. ఇక్కడ పని చేస్తున్న సిబ్బందికి ఏదో ఒక రాజకీయ పార్టీ నాయకుని నీడ ఉండటంతో అధికారులు కూడా ఏమి చేయలేని దుస్థితి చోటు చేసుకుంది.

నకిలి దస్త్రాల సాహసం ఎవరిది? : ఓ ఉన్నధికారి సంతకంతో నకిలి దస్త్రాలు రూపొందించిన సంఘటనలో 'అవుట్ సోర్సింగ్ ఉద్యోగులని' వారిని పక్కన పెడుతున్నట్లు అధికారి ప్రకటించారు. అయితే వారిని మరో సీటుకు బదిలి చేసినంత మాత్రాన అవినీతి సమసి పోతుందా? దీని మూలమెక్కడుంది? నకిలి దస్త్రాలే కాదు. ఈ దేవస్థానంలోని భూములకు సంబంధించిన రికార్డులు, కోర్టు కేసుల్లోని ఆధారాల్ని కూడా తారు మారు చేసిన ఘనులు ఇక్కడ ఉన్నారు.ఇక ఈ ఆలయంలో రెగ్యూలర్ ఉద్యోగులు మూల పడి ఉండగా అవుట్‌సోర్సింగ్, తాత్కాలిక ఉద్యోగులు ప్రధాన సీట్లలో కూర్చొని పెత్తనం చెలాయిస్తూ పబ్బంగడుపుకుంటున్నారు. ఉపాధి కల్పనకు ప్రత్యేక విభాగం ఉండగా రాష్ట్రంలోని దేవాలయాల్లో ఏ నాడైనా ఖాళీలకు సంబంధించిన నియామకాలను భర్తీకి నోటిఫికేషన్ జారి చేశారా? మరి ఉపాధి కల్పనా కేంద్రాలు ఎందుకు? ఏ ప్రభుత్వ అధికారంలో ఉన్నా దేవాలయాలు రాజకీయ ఉపాధి కేంద్రాలుగా మారాయి. దాంతో పరిస్థితి చేయిదాటింది.

ఏమండి! మా డాక్టర్లు వైద్య సేవలు బాగా అందిస్తున్నారా.?

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త: ఏమండి.. మా డాక్టర్లు మీకు వైద్య సేవలను బాగా అందిస్తున్నారా ?లేదా అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ డా.పూనం మాలకొండయ్య రోగులకు అడిగి తెలుసుకున్నారు. శనివారం అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రెటరీ డా.పూనం మాలకొండయ్య సాయంత్రం అనంతపురంలోని సర్వజన ఆసుపత్రికి ఆకస్మిత తనిఖీ చేసింది.మొదట ఆమెకు ఆసుపత్రి సూపరిటెండెంట్ డా.జగన్నాథం, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర్రరావు, డిసిహెచ్ఎస్ అధికారి డా.రమేష్‌నాథ్ కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సూపరిటెండెంట్ ఛాంబర్‌కు వెళ్ళి అక్కడ ఆసుపత్రి లోని సమస్యలపై ఆరా తీశారు. తర్వాత అక్కడ నుంచి గైనిక్‌వార్డుకు వెళ్ళి బాలింతల బంధువుల వద్ద ఉన్న చిన్ని పిల్లలను పలకరించారు. వైద్య సేవలు బాగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తర్వాత బరువు తక్కువ పిల్లలు చికిత్స పొందుతున్న వార్డుకు వెళ్ళి అక్కడ పిల్లల ఆరోగ్యంపై ఆరా తీశారు.అక్కడ నుంచి సిటీ స్కాన్‌ను పరిశీలించారు.తర్వాత డయాలసిస్ వార్డుకు వెళ్ళి అక కడ చికిత్స పొందుతున్న రోగులతో వారికి అందుతున్న వైద్య చికిత్సలపై అడిగి తెలుసుకున్నారు. అలాగే డయాలసిస్ బాధితులకు పింఛన్ వస్తుందా లేదా అని అడిగి తెలుసు కున్నారు. అక్కడ నుంచి నేరుగా సమావేశం మందిరంలోకి వెళ్ళి అన్ని విభాగాల హెచ్‌వోడిలతో సమావేశం నిర్వహించారు. హెచ్‌వోడిల వారిగా వారు అందిస్తున్న సేవలను, అలాగే వారి పరిధిలోని సమస్యలను వినతి పత్రాల ద్వారా స్వీకరించారు. హెచ్‌వోడిలతో పాటు డాక్టర్లు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని అభినందించారు.ఆసుపత్రి సూప రిటెండెంట్ డా.జగన్నాథం కూడా బాగా పనిచేస్తున్నారని అభినందించారు.అనంతరం ఉద్యోగులు, సంఘాల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1300 పీహె చ్‌సీ డాక్టర్లను రిక్రూట్‌చేశామన్నారు. తల్లిబిడ్డల ఎక్స్‌ప్రెస్ తరహాలో చిన్నారుల ఎక్స్‌ప్రెస్ కూడా ప్రవేశపెడుతున్నామన్నారు. అన్ని విధాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య ఆరోగ్య శాఖ పని నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్‌వో డా.అనిల్‌కుమార్, ఆసుపత్రి సూపరిటెండెంట్ డా.జగన్నాథం, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర్రరావు, డిసిహెచ్ఎస్ అధికారి డా.రమేష్‌నాథ్,ఆర్ఎంవో డా.లలిత, డా.జమీల్‌భాషా, అసిస్టెంట్ ఆర్ఎంవో డా.విజయమ్మలతో పాటు అన్ని విభాగాల హెచ్‌వోడిలు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాబును దూషిస్తే మోడీ నవ్వుతూ ఆస్వాదించడమా?

- ప్రత్యేకహోదా మాటతప్పిన మోడీని నిలదీయడం తప్పా?
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్

అమరావతి,జనవరి5,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : బిజెపినేతలు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అసభ్యపదజాలంతో దూషిస్తుంటే బాధ్యత కల్గిన దేశప్రధానమంత్రి నరే ంద్రమోదీ నవ్వుతూ ఆస్వాధించడం ఏంటని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్రమంత్రి నారా లోకేష్ శనివారం ఆయనతో కలసిన విలేఖరులతో ఆవేదన వ్యక్తంచేశారు.విభజన చట్టం అంశాల్లో భాగంగా ప్రత్యేకహోదా ,విభజన చట్టం హామీల అమలుపై 2014ఎన్నికల ప్రచారంలోని, ప్రధాని పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన హామీలపై మోదీని నిలదీయడంతో తపే ్పమిటని లోకేష్ ప్రశ ్నించారు.ఎంతో సుదీర్ఘ రాజకీయ అనుభవం,పరిపాలనాదక్షుడైన బాబును బిజెపి నేతలు దూషిస్తే ప్రజలు క్షమించరని ఇక దేశానికి పెద్దన్న అయిన ప్రధాని మోదీ నవ్వుతూ ప్రజలకు సంకేతాలు ఇవ్వడం ఏంటని లోకేష్ మండిపడ్డారు.ఐదుకోట్ల ప్రజల ఆకాంక్ష,సెంటిమెంట్‌తో మోదీ ఇచ్చిన హామీలపై రాజ్యాంగపరంగా విభజన చట్టం ప్రకారమే ఏపి ప్రజలతో పాటు సీఎం బాబు మోదీని ప్రశ్నిసే ్త తప్పేమిటి అని లోకేష్ ప్రశ్నించారు.దీంతో ప్రధాని మోదీ ఏపిపై కక్షకట్టి ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగుతున్నారని లోకేష్ ఆరోపించారు.ఏపీ ప్రజలు ఎదురు తిరిగితే అణిచివేస్తాననే విధంగా మోదీ వ్యవహరించడం ఆయన ధోరణి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ప్రధాని ఇటివల రాష్ట్ర బిజెపి నేతలతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర బిజెపి నేతలు సీఎం బాబుపై అసభ్య పదజాలంతో దూషించడంపై లోకేష్ ఖండించారు.ఏపిలో జరుగుతున్న అభివృద్ధిని మోదీతోపాటు బిజెపి నేతలు జీర్ణించుకోలేక ఈర ్ష్యతో ఏపిపై పగపట్టారని లోకేష్ గుర్తుచేశారు.కొత ్త రా ష్ట్రానికి కేంద్రం సహాకరించాల్సిందిపోయి పెట్టుబడులు పెట్టడానికి స్వదేశీ విదేశీయుల స ్పందన చూసి కేంద్రం జీర్ణించుకోలేకపోతోందని ఆరోపించారు.ప్రపంచ ఆర్థిక సంస్థచే దావోస్‌లో జరిగే సదస్సుకు సీఎం బాబుతోపాటు యంత్రాంగం వెళుతుంటే కేంద్రం ఏపిపై ఆంక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ విదేశ పర్యటనలపై షరతులేమైనా పెట్టారా అని లోకేష్ నిలదీశారు.పెట్టుబడుల ద్వారా ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో పలు పరిశ్రమలు,ఐటి కంపెనీలు, పారిశ్రామిక, వాణిజ్యంగా ఏపి ఎదుగుదలపై కేంద్రానికి ఎందుకు అంతకసి అని లోకేష్ ప్రశ్నించారు.

ప్రతి కార్యకర్త భూమా కుటుంబ సభ్యులతో సమానం

- పోలీసు బందోబస్తు, ప్రభుత్వం ఇచ్చిన గన్‌మన్లు అవసరం లేదు : మంత్రి భూమా అఖిలప్రియ



శనివారం రుద్రవరంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అఖిల ప్రియ

రుద్రవరం, జనవరి 5, ప్రభాతవార్త : ఒకప్పుడు ఆళ్లగడ్డ అంటే బాంబులమోత, కత్తులు కరాళ నృత్యం చేసేవి. నేడు నియోజకవర్గంలో శాంతివాతావరణం నెలకొంది. గత ఏడాది నవంబరు నెలలో మం త్రి అనుచరుడైన అహోబిలం గ్రామానికి చెందిన గూడూరు సంజీవరాయుడుపై పిడియాక్టు నమోదు చేశారు. శుక్రవారం మంత్రి అనుచరులు, ఇతర పార్టీలకు చెందిన నేతల ఇళ్లపై పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ విషయాన్ని కార్యకర్తలు, ముఖ్య నాయకులు మంత్రికి ఫిర్యాదు చేశారు. కార్యకర్తలంటే భూమా కుటుంబంలో ఒకరని అలాంటి వారి ఇంటిలో సోదాలు నిర్వహించడమంటే భూమా ఇంటిలో సోదాలు నిర వ్హించడమేనని మంత్రి భావించారు. ఎలాంటి కేసులు లేని కార్యకర్తల ఇళ్లపై సోదాలు చేయడంతో మంత్రి మనసు గాయపరచినట్లయింది. ఈ నేపథ్యంలో తనకు ఎలాంటి పోలీసుబందోబస్తు, ప్రభుత్వం ఇచ్చిన గన్‌మెన్లు అవసరం లేదని, కార్యకర్తలతో పాటు ఒంటరిగా గ్రామాల్లో తిరుగుతానని మంత్రి భూమా అఖిలప్రియ కర్నూలు జిల్లా రుద్రవరం మండలంలోని టి.లింగందిన్నె గ్రామంలో శనివారం విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. పోలీసులు తనను టార్గెట్ చేసి దెబ్బతీసేందుకు తన కార్యకర్తల ఇళ్లలో సోదాలు నిర్వహించారని, భూమా కుటుంబ సభ్యులకు రక్షణ లేనప్పుడు నాకెందుకు రక్షణ అంటు పోలీసు సిబ్బందిని, గన్‌మెన్లను ఇంటికి పంపించానని మంత్రి తెలిపారు. నియోజక వర్గంలో కార్యకర్తలను నమ్ముకున్నానని, ఇకమీదట ఏ గ్రామానికి వెళ్లినా కార్యకర్తలే తనకు సెక్యూరిటీగా ఉంటారని మంత్రి తెలిపారు. మంత్రికి తెలియకుండ దూరంగా ఉంటూ శిరువెళ్ల సిఐ శివశంకర్, రుద్రవరం ఎస్ఐ చిన్నపీరయ్య యాదవ్, తనసిబ్బంది, ఇంటెలిజెన్సు సిబ్బంది మం త్రికి రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు చైర్మన్ బివి రామి రెడ్డి, రామతీర్థం పుట్టాలమ్మ చైర్మన్ అంబటి మహేశ్వరరెడ్డి, ఆళ్లగడ్డ నియోజకవర్గ టిడిపి నాయకులు గంధం విజయ భాస్కరరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, లింగం వెంకట రంగనాయకులు, టి.లింగం దిన్నె మాజీ సర్పంచ్ మీసాల చిన్నిక్రిష్ణయాదవ్, వెంకటరమణ, బీరవోలు మాజీ సర్పంచ్ లక్ష్మికాంత్ యాదవ్, రుద్రవరం మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండారు బాలరాజుయాదవ్ పాల్గొన్నారు.

జగన్ ఎన్ఐఎ విచారణపై బాబు, లోకేష్‌కు బాధెందుకు?

రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న సిఎం: వైఎస్సార్సీ నేత రోజా

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడానికి నాలుగు సంవత్సరాలలో ఎన్ని చేయాలో అన్ని చేశారని వైఎస్సార్సీ ఎంఎల్ఏ ఆర్.కె.రోజా అన్నారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైకోర్టులో ఇచ్చిన ఆర్డర్‌ను కూడా గౌరవించను అంటున్నారంటే చంద్రబాబును ఏమనాలని ప్రశ్నించారు. దొంగల్ని, ఆర్థిక నేరగాల్లను కాపాడే అడ్డాగా ఏపిని చంద్రబాబు మార్చేశారు అంటూ నిప్పులు చెరిగారు. వంద శాతం వైఎస్ జగన్‌పై హత్యాయత్నం చంద్రబాబే చేయించారనడానికి ఆయన మాటలే నిదర్శనమన్నారు. ఇదంతా ఆపరేషన్ గరుడ అని సిమినాలు లేని శివాజీ అనే నటుడితో చెప్పించారని ఆమె ఆరోపించారు. ఈ కేసులో ఇప్పటి వరకు అతన్ని ఎందుకు విచారించలేదని మండిపడ్డారు. చంద్రబాబు హిట్లర్‌లా, నియంత్రలా వ్యవహరిస్తున్నారన్నారు. చంద్రబాబును ఎవరూ ప్రశ్నించకూడదు. మహిళలను కాకినాడలో పట్టుకుని ఫినిష్ చేస్తానని, గుండలా బెదిరించారన్నారు. అసెంబ్లీ కూడా చాలా సార్లు ప్రతిపక్షాన్ని లేకుండా చేస్తానని బెదిరించారు. కేంద్ర పరిధిలో ఉన్న ఎయిర్‌పోర్టులో వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి హత్య చేస్తే నేరం కేంద్రంపైకి పోతుందని చంద్రబాబు ప్లాన్ చేశారన్నారు. ఎన్ఐఏ విచారణకి నిందితుడు శ్రీనివాస్‌కు లేని బాధ చంద్రబాబు, లోకేష్‌కు ఎందుకని ప్రశ్నించారు. మీకు బాధ లేనప్పుడు ఆ కేసునుఎన్ఐఏకి అప్పగించాలి అన్నారు. రెస్టారెంట్ యజమాని హర్షవర్ధన్ చౌదరి చంద్రబాబు బినామి అన్నారు. ఆ రెస్టారెంట్ ప్రారంభించింది చంద్రబాబే అన్నారు. దానికి ఉపయోగించి కత్తి ఎంతో కాలంగా అక్కడ ఉంచారన్నారు.

ఎన్ఐఏకి కేసు అప్పగించాలని ఆ అధికారులు కోరితే రాష్ట్ర పోలీసులు సహకరిం చడం లేదంట అని అన్నారు. హత్యాయత్నం వెనుక ఉన్న హర్షవర్ధన్ చౌదరిగానీ, శివాజి చౌదరిగానీ అందర్ని బయటకు లాగాలన్నారు. వైఎస్ జగన్, బిజెపి కలిసి కుట్ర చేస్తున్నారంటారు. బిజెపితో కలిసి ఎన్నికలకు వెళ్లింది ఎవరూ అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం కలిసి పనిచేసింది మీరు కాదా అంటూ ప్రశ ్నించారు. ఏపిలో వేల కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్న ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. బిజెపిపై బురద జల్లి బయటకు వెళ్లడం మళ్లీ అధికారం కోసం బిజెపితో పొత్తు పెట్టుకుంది మీరు కాదా? మహారాష్ట్ర బిజెపి మంత్రి భార్యకు టిటిడి బోర్డు మెంబరు చేసింది ఎవరని ప్రశ్నించారు. కేంద్రంపై యుద్ధం అని చెప్పి నీతి అయోగ్ మీటింగ్ వెళ్లి వంగి, వంగి దండాలు పెట్టింది చంద్రబాబు కాదా అంటూ ప్రశ్నించారు. ఎన్టీఆర్ బయోపిక్ క్లాప్ కొట్టింది వెంకయ్య నాయుడు కాదా అంటూ ప్రశ్నింశారు. కిడారి సర్వేశ్వర రావు హత్య చేస్తే ఎన్ఐఏకి అప్పగించింది మీరు కాదా? అది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధ కాదా? ఎమ్మెల్యేను రక్షించుకోలేని చేతకాని దద్దమ్మ చంద్రబాబు అన్నారు. మరోసారి అధికారంలోకి రాను అని భావించి చంద్రబాబు ఎయిర్‌పోర్టులో భౌతికంగా వైఎస్ జగన్‌ను లేకుండా చేయడానికి ప్లాన్ చేసినా, భగవంతుడి దయ వల్ల ఆయన బయటపడ్డారని అన్నారు.

కాలిఫోర్నియాలో కాల్పులు

ముగ్గురి మృతి - నలుగురికి గాయాలు



టొర్రేన్స్(కాలిఫోర్నియా),జనవరి 5: కాలిఫోర్నియా బౌలింగ్ అల్లేప్రాంతంలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు చనిపోగా మరో నలుగురు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు పోలీసులు కాల్పుల సంఘటనపై వెంటనే స్పందించారు. బౌలింగ్ అల్లే ప్రాంతంలో జరిగిన ఈకాల్పుల సంఘటనపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అయింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8.20 గంటలకు గేబుల్ హౌస్ బౌల్ వద్దజరిగాయని పోలీసులు తెలిపారు. లాస్‌ఏంజిల్స్ టైమ్స్ ఈ ఘటనపై వార్తను ప్రచురిస్తూ ఈప్రాంతంలో ఇలాంటి సంఘటన అత్యంత అరుదుగా జరిగిందని, ఇప్పటివరకూ చిన్నచిన్న ఘర్షణలుమినహా ఎలాంటి సంఘటనలు లేవని వెల్లడించింది. పోలీసులు ఈ సంఘటనపై స్పందిస్తూ ఇద్దరు తీవ్రగా గాయపడిన వ్యక్తులనుస్థానిక ఆసుపత్రికి తరలించామని, వారికి తీవ్ర గాయాలయినట్లు తేలిందన్నారు. మరో ఇద్దరు వారి సొంతంగా చికిత్సలకు వెళ్లిపోయారన్నారు. సోషల్‌మీడియాలో వీడియో వైరల్ కావడంతో అమెరికాలో తీవ్ర సంచలనం కలిగింది. గేబుల్‌హౌస్‌బే లోపల ఒక బాధితుడు నేతలపై రక్తపు మడుగులో పడి ఉన్నట్లు తేలింది. మరోఫోటోలో ఒక వ్యక్తికి వెనుకవైపున గాయం అయి పడి ఉన్నట్లు కనిపించింది. ఆతని తెల్లటిచొక్కా చింపివేసారని, రక్తపు చారికలతోఉన్నట్లు వీడియోలో చూసినట్లు సాక్షులు చెపుతున్నారు. పార్కింగ్ లాట్‌లవద్ద చిన్నపాటి ఘర్షణలుమినహా కాల్పులు సంఘటనలు ఎప్పుడూలేవని ఆప్రాంత వాసులు చెప్పారు. గేబుల్ హౌస్‌లో వివిధ క్రీడలకు వేదికగా ఉంది. కాలిఫోర్నియా కోస్తానగరం టోర్రెన్స్ లాస్‌ఏంజెల్స్‌కు 32 కిలోమీటర్ల దూరంలో ఉంది.

కేరళ అల్లర్లలో 1700 మంది అరెస్టు



కన్నూరు, జనవరి 5: శబరిమలైలో భక్తులు, వామపక్ష కార్యకర్తలకు వివాదం రోజురోజుకూ ఉద్రిక్తభరితంగా మారుతోంది. ఇప్పటిరకూ సుమారు 1700 మందికిపైగా ఆందోళనకారులను కేరళ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. ముగ్గురుమహిళలు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు పోలీసులుప్రకటించడంతో అయ్యప్ప భక్తులు మరింత హింసాత్మక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. బిజెపి రాజ్యసభ సభ్యుడు వి మురళీధరన్‌కు చెందిన వారసత్వంగా ఉన్న ఇంటిపైకి నాటుబాంబులు విసిరడంతో ఉద్రిక్తతలు మరింతపెరిగాయి. అలాగే కన్నూరులోని ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని ఆందోళన కారులు తగులబెట్టారు. శబరి మలై ఆలయంలోనికి బుధవారం ఉదయమే రుతుక్రమం వచ్చే వయసున్న ఇద్దరుమహిళలు ప్రవేశించారన్న వార్తలు అయ్యప్ప భక్తులు, మహిళా భక్తుల్లో పెద్ద ఎత్తున ఆగ్రహాన్ని రగిలించింది. కేరళ వ్యాప్తంగా భారీ ఎత్తున నిరసనలు ఎగిసిపడ్డాయి. కేరళలోని వివిద ప్రాంతాల్లో ఇప్పటివరకూ మొత్తం 1700 మందినిఅరెస్టుచేసారు. శనివారం గుర్తుతెలియని వ్యక్తులు సిపిఐఎం ఎంఎల్ఏ ఎన్ షాంసీ, పార్టీ మాజీ కన్నూరు జిల్లా కార్యదర్శి పి.శశి ఇళ్లపై నాటుబాంబులను విసరడంతో వామపక్ష కార్యకర్తలు,అయ్యప్ప భక్తుల సంఘాలమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు చెలరేగాయి. బిజెపి ఎంపి మురళీధరన్ ఇంటిపై దాడికేసులో ఎవ్వరూ గాయపడలేదని పోలీసులు వెల్లడించారు. తలస్సేరి సమీపంలోని వైదియిల్ పీదికియా వద్ద ఉన్న తమ వంశపారంపర్యంగా వస్తున్న ఇంటిపై నాటుంబాబులతో దాడిచేసినట్లు ఎంపి స్వయంగా వెల్లడించారు. నాసోదరి, బావమరిది, వారి కుమార్తె ఇంటిలో ఉంటున్నారని, దాడిచేసే సమయంలో వారు ఇంట్లోనే ఉన్నారని ప్రస్తుతం క్షేమంగానే ఉన్నట్లు వెల్లడించారు. ఎన్ఐఎ అధికారులు ఈకుట్రపై దర్యాప్తుచేయాలని, కోరారు. అంతేకాకుండా పోలీసులు మావోయిస్టు లింకులున్న ఇద్దరు మహిళలకు శబరిమలై ఆలయంలోనికి ఎస్కార్టు ఇవ్వడంపై దర్యాప్తుచేయాలని డిమాండ్‌చేశారు. మరొక సంఘటనలో ఆందోళనకారులు పరియారమ్ ప్రాంతంలో ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని దగ్ధంచేసారు. పార్టీ కార్యదర్శి శశి మీడియాతో మాట్లాడుతూ శక్తివంతమైన బాంబును తన ఇంటిపైకి విసిరారని దీనివల్ల భవనం సైతం దెబ్బతిన్నదని పేర్కొన్నారు.

తాడేపల్లిగూడెంలో నిట్ భవనాలు వేగంగా నిర్మాణం

172.8 ఎకరాలు కేటాయింపు

తాడేపల్లిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన ఏపి నిట్ విమానాశ్రయ భూములు 172 ఎకరాల్లో నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఏపి నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ చిలకలపల్లి సూర్యప్రకాశరావు 'ప్రభాతవార్త'కు చెప్పారు. తాను బాధ్యతలు చేపట్టే నాటికి అనేక సమస్యలను విద్యార్థిని, విద్యార్థులు ఎదుర్కొన్న విషయాన్ని గ్రహించానని మౌలిక వసతులు కల్పించడానికి వివిధ పథకాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల హాస్టల్స్ వారాడారంగా ఉండేవని పేర్కొన్నారు. బిల్డింగ్ నిర్మాణంపైకూడా ప్రత్యేకదృష్టి సారించానన్నారు. లక్ష యూనిట్ల ఉత్పత్తి అయ్యే సోలార్ సిస్టమ్‌ను సోలార్ వైర్ ఇన్‌స్టలేషన్ చేస్తున్నామన్నారు. నూతన క్యాంపస్‌లో 8 లక్షల వ్యయంతో వెస్టులేటర్, మొక్కలు పెంపకం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, పోస్టాఫీసు, ఎస్‌బిఐ వివిధ బ్యాంకులు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. స్మార్ట్ కాంప్లెక్స్‌గా డిజైన్ చేస్తున్నామన్నారు. సోలార్ పవర్‌షేడ్ స్మార్ట్ కాంప్లెక్స్ పనిచేస్తుందన్నారు. అలాగే ఈ నెల 4వ తేదీ నుంచి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా గేట్ కోచింగ్ ఏపి నిట్ తాత్కాలిక ప్రాంగణంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇక్కడ చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతోపాటు జిల్లాలోని పలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 40 మందికి శని, ఆదివారాల్లో కోచింగ్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఏపి నిట్ రెండో దశకు సంబంధించిన భవన నిర్మాణ పనులకు రూ. 145 కోట్లతో టెండర్లు పిలిచామన్నారు. వాటికి సంబంధించిన డిజైన్లు పూర్తయ్యాయన్నారు. దీనికి సిటీయుడబ్ల్యు అధికారులుకూడా ఆమోదం తెలిపారన్నారు. టెండర్లు దక్కించుకున్న కంపెనీ 398 రోజుల్లో భవన నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. ప్రస్తుతం మొదటిదశ ఫేజ్ వరకిండ రూ. 206 కోట్లతో బిజి షిర్కే కంపెనీ భవన నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టిందన్నారు. పరిపాలన భవనం, లైబ్రరీ, ఆసుపత్రి, స్టూడెంట్స్ యాక్టివిటీస్ సెంటర్, ఫ్యాకల్టీ, సిబ్బంది క్వార్టర్స్, డైరెక్టర్ బంగ్లావంటివి చేపట్టారన్నారు. నిట్‌లో విద్యనభ్యసిస్తున్న నాలుగు సంవత్సరాల విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు ముగిసాయన్నారు. జనవరి నుంచి రెండవ సెమిస్టర్ తరగతులను నిర్వహిస్తామన్నారు. నిట్ ప్రాంగణానికి వచ్చి విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



నిర్మాణ పనులపై సూచనలు ఇస్తున్న నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ చిలకలపల్లి సూర్యప్రకాశరావు

అలాగే ట్యూషన్ ఫీజు చెల్లించాలని నిట్‌లో మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరాలకు సంబంధించి 1,694 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. మొదటి తరగతి, నాల్గవ తరగతికి సంబంధించి క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. నల్లజర్లలో ఉన్న నిట్ అద్దె భవనాలను ఖాళీ చేయించడం జరిగిందన్నారు. రూ. 145 కోట్లతో రెండవ దశ పనులకు సంబంధించి టెండర్లు పిలుస్తామన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నామన్నారు.

వేగవంతంగా నిర్మాణ పనులు

మొదటి దశ కింద పట్టణంలోని విమానాశ్రయ భూముల్లో నిట్‌కు కేటాయించిన 172 ఎకరాలలో విద్యార్థులకు తరగతి గదులు, బాలురు, బాలికలు హాస్టల్స్, భోజన శాలలు, ప్రయోగశాల సముదాయం, ఫ్యాకల్టీ, స్టాఫ్ క్వార్టర్స్, క్యాంటీన్, కార్యశాల సముదాయాలను నిర్మిస్తున్నాను. జి ప్లస్ కేటగిరీలో నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఎపి నిట్ డైరెక్టర్ రావు వివరించారు. షీర్కే కంపెనీ ప్రతీ నిర్మాణం వద్ద పవర్ క్రెయిన్‌ను ఏర్పాటుచేసి సిమెంట్ దిమ్మలను అమరుస్తుంది. వీటికి సంబంధించి ఆ ప్రాంతంలోనే ఒక ఫ్యాక్టరీని ఏర్పాటుచేసి వీటిని తయారుచేస్తున్నారు. వచ్చే సంవత్సరం నిట్‌లో చేరే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. 350 సిసి కెమెరాలతో స్మార్ట్ క్యాంపస్ తయారవుతుందన్నారు. బిల్డింగ్ మానిటరింగ్ సిస్టమ్‌ద్వారా తరగతి గదిలో జరిగే ప్రతీ అంశం డ్యాష్‌బోర్డుకు వస్తుందన్నారు. ఎసి గదులు, కంప్యూటర్, ఇంటర్నెట్‌వంటి పనితీరునుకూడా గమనించవచ్చన్నారు. 6 లక్షల లీటర్లు కెపాసిటీ గల హైడ్రో న్యూనేటమ్ నిట్ ప్రాంతంలోని భూముల్లో గుర్తించి ఫ్రెష్ వాటర్‌ను మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. 1300 మంది బాలురకు, 750 మంది బాలికలకు సరిపడా హాస్టల్స్ నిర్మస్తున్నామన్నారు. రీసైక్లింగ్ సిస్టమ్‌ద్వారా 400 కిలో లీటర్ల నీటిని ఎస్‌టిపి పద్ధతిలో నీటి శుద్ధి యంత్రాలుద్వారా శుద్ధి చేస్తామన్నారు. డిపార్ట్‌మెంట్ వర్క్‌షాపులు మొత్తం 6 ఉన్నాయన్నారు. అత్యాధునిక సైంటిఫిక్ లేబరేటరీ నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రత్యేకంగా నిర్మించుకుంటున్నామన్నారు. నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వచ్చే ఏడాదికి పూర్తి చేయాలని పట్టుదలతో ఉన్నామన్నారు. పర్మినెంట్ ల్యాబ్‌కోసం రూ. 50 కోట్లు అంచనా వ్యయంతో టెండర్లు పిలిచామన్నారు. ఈ నెలలో నాన్ టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించి 74 పోస్టులకుగాను ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని, ఇప్పటివరకు సుమారు 8 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇంటర్వ్యూలు పారదర్శకంగా నిట్ నిబంధనల ప్రకారం నిర్వహిస్తామన్నారు. నిట్‌కు ఇంకా పాలకవర్గం ఏర్పాటు కాలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రస్తుతం అడ్‌హాక్ కమిటీ ఛైర్మన్‌గా రెడ్డి సుబ్రహ్మణ్యం వ్యవహరిస్తున్నారన్నారు. ఆయనతోపాటు నిట్ పిఆర్‌ఓ యాళ్లబండి రామప్రసాద్ పాల్గొన్నారు.

జగన్‌పై హత్యాయత్నం కేసులో కీలక మలుపు

- సెలవుపై విశాఖ సిటీ పోలీస్ బాస్
- కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్ఐఏ
- రెండు కొండల మధ్య ఐపిఎస్

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగిన నాటి నుంచి కేసు దర్యాప్తులో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జగన్ ఫిర్యాదు ఇవ్వలేదని ఒకసారి, ఆయన కేసు దర్యాప్తునకు సహకరించడం లేదని మరోసారి, సిట్ దర్యాప్తు బృందం వ్యాఖ్యలు చేస్తూనే ఉంది. జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసునకు సంబంధించి ఆయనే పాపులార్టీ కోసం తనపై దాడి చేయించుకున్నారని అధికార తెలుగుదేశం పార్టీ ఆరోపించడం కాదు కాదు అధికార పార్టీకి చెందిన కొంతమంది కావాలనే జగన్‌పై దాడి చేయించారని ఆరోపణలు, ప్రత్యారోపణలు వెల్లువెత్తాయి. అదే సమయంలో సిట్ బృందం నింధితుడు శ్రీనివాసరావుతో పాటు మరికొంత మందిని విచారించి శ్రీనివాసరావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయంలో వైసీపీ సంతృప్తి చెందలేదు. శ్రీనివాసరావు వెనుక ఉన్న వ్యక్తులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆది నుంచి ఆరోపిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని హైకోర్టును ఆశ్రయించారు. పూర్వాపరాలను పరిశీలించిన రాష్ట్ర హైకోర్టు తాజాగా ఈ కేసును ఎన్ఐఏకు అప్పగించారని ఆదేశించింది. వెనువెంటనే ఎన్ఐఏ రంగంలోకి దిగిపోయింది. ఇక్కడే అసలు కథ అడ్డం తిరిగింది. సిట్ దర్యాప్తు బృందం తమకు సహకరించడం లేదంటూ ఎన్ఐఏ అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం ఇలాంటి సున్నితమైన కేసునకు సంబంధించి ఉన్నత స్థాయి అధికారులుమాత్రమే జవాబీదారులుగా ఉంటారు. తాజాగా నగర పోలీసు కమిషనర్ మహేష్‌చంద్ర లడ్డా సెలవుపై వెళ్ళిపోవడంతో ఎన్ఐఏకు ఈ కేసులో ఆదిలోనే హంసపాదు ఎదురైనట్టయింది. మేధావులు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్న ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకు పోతుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అత్యంత పారదర్శికంగా సిట్ బృందం కేసును దర్యాప్తు చేస్తున్న సమయంలో ఎన్ఐఏ చేతుల్లోకి ఈ కేసును అప్పగించాల్సిన అవసరం ఉందా అంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్ర ప్రతిపక్ష నేత విశాఖ విమానాశ్రయంలో అత్యంత భద్రత మధ్య ఉన్న సమయంలో అతనిపై హత్యాయత్నం జరిగితే ఏ విధంగా ఈ కేసును మామూలుగా తీసుకుంటారంటూ కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది. జగన్‌పై హత్యాయత్నం కేసులో రెండు కొండల మధ్య పోలీసు అధికారులు నలిగిపోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా హైకోర్టు ఆదేశాల మేరకు కేసు సిట్ నుంచి ఎన్ఐఏ కు బదిలీ అయ్యే సమయంలో పూర్తి స్థాయిలో సిట్ సహకరించి ఇప్పటి వరకూ చేసిన దర్యాప్తునకు సంబంధించిన వివరాల నివేదికను ఎన్ఐఏ కు అప్పగించాల్సిన ఆవశ్యకత ఉందన్న భావన వ్యక్తం అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా వివరాలు అందించలేమని ఓ పోలీసు ఉన్నతాధికారి నేరుగా ఎన్ఐఏ అధికారులు చెప్పారన్న వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఎన్ఐఏకు కేసు విషయంలో ఎలా ముందుకు వెళ్ళాలన్న దానిపై సందిగ్ధంలో పడ్డారు. ఈనెల 8 వరకూ నగర సీపీ మహేష్‌చంద్ర లడ్డా సెలవులో ఉంటారని అప్పటివరకూ వేచి చూడాల్సిందేనని పోలీసు వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. రెండు రోజులు కిందట నగర పోలీసు కమిషనర్ లడ్డా జగన్ హత్యాయత్నం కేసునకు సంబంధించి మీడియాకు వివరించిన సమాచారం చర్చనీయాంశంగా మారింది. ఏదైనప్పటికీ హై కోర్టు ఈ కేసును ఎన్ఐఏ కు అప్పగించినా పోలీసు అధికారులు కేసునకు సంబంధించిన నివేదికను ఎన్ఐఏకు అప్పగించినప్పుడే కేసు దర్యాప్తులో పురోగతి ఉంటుందన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోసం వేచి చూడాల్సి ఉంది.

పింఛను రెట్టింపు చేసేందుకు సిఎం ఆలోచన: మంత్రి రవీంద్ర

రాష్ట్రంలో 1.4 కోట్ల రేషన్‌కార్డులు, 55 లక్షల మందికి పింఛన్లు

మచిలీపట్నం, జనవరి 5, ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్థిక వనరులు అనుకూలిస్తే పింఛను మొత్తం రూ1000ను రెట్టింపు చేసేందుకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని రాష్ట్ర న్యాయ, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా మచిలీపట్నంలోని 13, 14 వార్డుల్లో శనివారం జరిగిన సభల్లో మంత్రి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదరణ-2 పథకం కింద 90శాతం సబ్సిడీతో పనిముట్లు పంపిణీ, కాపు కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. చంద్రన్న భీమా పథకం కింద సహజ మరణానికి 50సంవత్సరాల లోపు వారికి రూ.2లక్షలు, 50 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి రూ.30వేలు భీమా అందచేస్తున్నామని చెప్పారు. మత్స్యకారులు, చేనేత పనివారలు, కల్లుగీత కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛన్లు అందచేస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గంలో కొత్తగా 10వేల మందికి పింఛన్లు అందచేశామన్నారు. మచిలీపట్నంలో పేదల కోసం నిర్మిస్తున్న 6400 జిప్లస్ 3 గృహాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని చెప్పారు. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచడం వలన గతంలో కంటే ఒపి బాగా పెరిగిందన్నారు. ఇప్పటికే సిటి స్కాన్ ఏర్పాటు చేయగా త్వరలో ఎంఆర్ఐ స్కాన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నంలో ప్రతిరోజు తాగునీరు అందించాలనే లక్ష్యంతో తాగునీరు శుద్ధిచేసే ఫిల్టర్‌బెడ్స్ 20ఎంఎల్‌డి సౌకర్యంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోపు సిఎం బందరు పోర్టుపనులు ప్రారంభిస్తారని వెల్లడించారు. తద్వారా పోర్టు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటై ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని అన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, జిప్లస్ 3గృహాల కేటాయింపు పత్రాలు పంపిణీ చేశారు. గర్భిణీ మహిళలకు సీమంతాలు కార్యక్రమంలో పాల్గొని వారికి నూతన వస్త్రాలు అందచేశారు. జన్మభూమి సభలో మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ చిలంకర్తి సుబ్రహ్మణ్యం, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మరకాని పరబ్రహ్మం, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, నారగాని ఆంజనేయప్రసాద్, ఇలియాస్ పాషా, అబ్దుల్ అజీమ్, కౌన్సిలర్ హాసీం బేగ్ తదితరులు పాల్గొన్నారు.



గర్భిణీలకు సీమంతాలు కార్యక్రమంలో నూతన వస్త్రాలు అందిస్తున్న మంత్రి రవీంద్ర

పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేయాలి: అరుణ్‌కుమార్

రాజమహేంద్రవరం, రంపచోడవరం, జనవరి 5, ప్రభాతవార్త: భూసార పరీక్షల ద్వారా స్పష్టత పొంది రైతాంగం సాగుకు ఉపక్రమించి అధిక దిగబడులు సాధిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడంతో పాటు ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలు ద్వారా ఆహారభద్రత దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మహిళా శిశుసంక్షేమశాఖ కమీషనర్ హెచ్.అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం తూర్పుగోదావరిజిల్లా రంపచోడవరం మండల పరిధిలో 6వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రైతు సంక్షేమం, ఆహార భద్రత అంశాలపై నిర్వహించారు. ఈ గ్రామసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ భూసార పరీక్షలు అనంతరం సదరు పొలంలో నత్రజని, భాస్వరం, జింకు, పొటాషియం,ఐరన్ శాతం ఎంత ఉందో పరీక్షించి తదనుగుణంగా దిగుబడులు సాధించాలన్నారు. పూర్వపు సాంప్రదాయం చిరుదాన్యాలకు ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుందని, చిరుదాన్యాల వినియోగం రోజురోజుకు పెరుగుతోందని వీటిని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఆరోగ్యరీత్యా ఉందన్నారు. అత్యంత పోషక విలువలు చిరుదాన్యాలులో ఉన్నాయని వైద్యులు సైతం చెప్పడంతో ఆదిశగా మంచి డిమాండ్ వస్తోందని,కావున గిరిజన రైతాంగం పూర్వపు చిరుదాన్యాలు సాగును పునరుద్దరించే దిశగా రాయితీలతో ముందుకు సాగాలన్నారు. ప్రకృతితో సహవాసం చేసే గిరిజన రైతులకు పాలేకర్ సూచించినరీతిలో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం బాగా కలిసివచ్చే అవకాశాలు మెండుగా ఉండి లాభసాటిగా మారుతున్నాయని ఇప్పటికే నిరూపితం అయ్యిందన్నారు. గో ఆదారిత కషాయి సహిత ప్రకృతి వ్యవసాయాన్ని గిరిజన రైతాంగం మరింత పెద ఎత్తున ఆచరించాలన్నారు.గిర్భణీ స్త్రీలలో ఐరన్ శాతము తక్కువగా ఉండటం వల్ల మాతాశిశు మరణాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం గుర్తించి పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని వాటిలో రక్తహీనతను తగ్గించేందుకు బాల సంజీవని కార్యక్రమం అమలు చేస్తున్నామని, అలాగే రూ.400లు విలువ చేసే పోషకాహారకిట్‌ను అందించడం జరుగుతోందన్నారు. గిరిజన ప్రాంతాలలో గిరిగోరుముద్దలు,ఈ ఏడాది చంద్రన్న గిరిపోషణద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు శివారు గ్రామాలలో అక్కడికక్కడే వండి లబ్దిదారులకు తాజాగా వడ్డించడం జరుగుతోందన్నారు.సామాజిక వేడుకలుగా సీమంతాలు, అన్నప్రాసన్న, గర్భవతులు నమోదు చేయడం, మహిళాశిశుదర్శిని పేరిటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. వయస్సులకు తగ్గ బరువు ఉండేలా చర్యలుతీసుకోవాలని, కిశోర వికాసంపేరిట పాఠశాలలు, కళాశాలలో బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, రక్తహీనత నివారణ, బాలల వేదింపులపై సమవయస్సువాళ్లద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేకచర్యలు మూలంగా నేడు మాతాశిశు మరణాలు చాలావరకు తగ్గాయన్నారు.కేరళ, తమిళనాడు మాదరి మాతాశిశు మరణాలు తగ్గించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచిస్తున్నారన్నారు.గర్భిణీలు తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.వైద్య సిబ్బందికూడా గర్భందాల్చిననాటినుండి వైద్యపరీక్షలు క్రమంతప్పకుండానిర్వహిస్తూ సుఖప్రసవాలు నిర్వహణకు పాటుపడాలన్నారు.

పిజిలో ఎమర్జెన్సీ మెడిసిన్

విశాఖ, కాకినాడ, గుంటూరు మెడికల్ కళాశాలల్లో ఏర్పాటు

త్వరలో నర్సింగ్ స్కూళ్లలో తనిఖీలు

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త: అత్యవసర వైద్య చికిత్సలో ఎమర్జన్సీ మెడిసిన్ ప్రాధాన్యత, పెరుగుతున్న దృష్ట్యా సంబంధిత కోర్సును పోస్టుగ్రాడ్యుయేషన్‌లో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ (డిఎంఈ) డాక్టర్ బాబ్జీ అన్నారు. దాంతో పాటు సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ కోర్సులకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. కింగ్‌జార్జి ఆసుపత్రికి శనివారం వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంతవరకూ జనరల్ మెడిసిన్‌లోనే అంతర్భాగంగా ఉండే ఎమర్జన్సీ మెడిసిన్‌ను ఇకపై ప్రత్యేక కోర్సుగా గుర్తించే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ కారణంగానే పీజీ విద్యలో ఎమర్జన్సీ మెడిసిన్‌కు సంబంధించి విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ మెడికల్ కళాశాలల్లో కోర్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు నర్సింగ్ స్కూళ్లపై పలు రోపణలు వస్తున్నాయన్నారు.మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత చాలా స్కూళ్లలో ఉన్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్న దృష్ట్యా త్వరలోనే తనిఖీలను చేపడుతున్నట్టు చెప్పారు. విశాఖపట్నం కేజీహెచ్ కార్డియాలజీ విభాగం ప్రస్తుతానికి ఒక యూనిట్‌తోనే నడుస్తుందన్నారు. మరిన్ని యూనిట్లు పెంచడం వలన పీసీ సీట్ల సంఖ్య పెరగడంతో పాటు రోగులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. సంబంధిత స్పెషలిస్టు డాక్టర్లు ప్రభుత్వ సర్వీసులో చేరేందుకు ముందుకు రావటం లేదన్నారు. ప్రభుత్వ సర్వీసులో జీతాలు తక్కువగా ఉండటమే దీనికి కారణమని చెప్పారు.

రాష్ట్రాన్ని మోసంచేసిన ప్రధాని మోడీకి గుణపాఠం తప్పదు

కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు



శనివారం ఏలూరులో మీడియాతో మాట్లాడుతున్న కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు

ఏలూరు, జనవరి 5, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశకు ప్రత్యేక హోదా ఇస్తామని మాట ఇచ్చి రాష్ట్రాన్ని మోసం చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు విమర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం అమరావతిలో శంఖుస్థాపనకు వచ్చిన ప్రధాని మోడీ ఆ సమయంలో కూడా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పారని సుబ్బారాయుడు గుర్తు చేసారు. దేశ రాజధాని ఢిల్లీ నగరాన్ని మించిన నగరాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధానికి నిర్మిస్తామని చెప్పారన్నారు. నేడు మాట మార్చి రాష్ట్ర అభివృద్ధిని అడుగడుగునా కేంద్రం అడ్డుకుంటుందన్నారు. ప్రధాని మోడీ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రావలసిన నిధులను బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని సుబ్బారాయుడు ఆరోపించారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. రాష్ట్రానికి రావలసిన హక్కులను మోడీ ప్రభుత్వం మెడలువంచయినా సాధిస్తామన్నారు. కాపులకు బిసి రిజర్వేషన్లు కల్పించేందుకు టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని కాపు కార్పొరేషన్ ఛైర్మన్ సుబ్బారాయుడు ఉద్ఘాటించారు. ఇప్పటికే రాష్ట్రంలో వున్న కాపులకు మూడు వేల కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ ఎదుట ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు



ఎస్పీ ఎదుట లొంగిపోయిన ఇద్దరు మావోలు

విశాఖపట్నం, జనవరి 5, ప్రభాతవార్త: సిపిఐ మావోయిస్టులు ఇద్దరు జిల్లా ఎస్పీ ముందు లొంగిపోయారు. జిల్లా ఎస్పీ బాబూజీ శనివారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం లొంగిపోయిన డివిజనల్ కమిటీ మెంబరు చేవ్వ లక్ష్మీనారాయణరెడ్డి అలియాస్ నరసింహులు అలియాస్ అశోక్ (51), ఏరియా కమిటీ మెంబరు శ్రావణం దుర్గాదేవి అలియాస్ ఇరిమీ (39) ఇద్దరూ భార్యాభర్తలు. నారాయణరెడ్డి కడప జిల్లా లింగాల మండలం దొండ్లవాగు గ్రామానికి చెందినవాడు. భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించాలనీ, అందరూ సమానంగా జీవించాలనే లక్ష్యాలతో మావోయిస్టు ఉద్యమంలో చేరాడు. బిఎ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో పనిచేశాడు. 1997 సంవత్సరంలో కడప జిల్లా రాయవరం వద్ద పోలీసులకూ మావోలకూ మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నారాయణరెడ్డికి మూడు బుల్లెట్‌లు తగిలాయి. చికిత్స అనంతరం జైలుకి వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడు. మళ్లీ సిపిఐ మావోయిస్టులతో సంబంధాలు పెట్టుకొని బాహుద దళంలోకి వెళ్లిపోయాడు. 2000 నుంచి 2003 వరకూ తలకోన దళంలో డిప్యూటీ కమాండర్‌గానూ, 2003 నుంచి విశాఖ జిల్లా గాజువాక ప్రాంతంలో డ్రైవర్‌గా పనిచేస్తూ మావోయిస్టులకు డెన్ కీపర్‌గా ఉపయోగపడేవాడు. 2005లో శ్రావణితో వివాహం జరిగిన పిదప శ్రీకాకుళం, బరంపురం తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటూ మావోయిస్టులకు రహస్యంగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి చేరవేసేవారు. 1995లో పోలీసు ఇన్‌ఫార్మర్ నెపంతో జయరామ్ అనే వ్యక్తినీ, అదే సంవత్సరంలో భాషా అనే వ్యక్తులను హత్య చేసిన సంఘటనల్లో పాలు పంచుకున్నాడు. 2000 సంవత్సరంలో పోలీసు ఔట్‌పోస్టు ముట్టడించి 9 తుపాకులను ఎత్తుకెళ్లిన సంఘటనలో పాల్గొన్నాడు. ఇంకా అనేక విధ్వంస సంఘటనల్లో పాల్గొన్నాడు. వీరికి వడ్కపూర్ చంద్రమౌళి అలియాస్ బికె అండదండలు ఉన్నంతవరకూ వీరు పార్టీలో భార్యాభర్తలిద్దరూ చురుగ్గా పాల్గొనేవారు. 2013లో బికె అరెస్టు కావడంతో వీరికి పార్టీతో సంబంధాలు తెగిపోయాయి. ఇరిమీ విషయానికి వస్తే..పేదరికం కారణంగా ఆమె చెప్పుల దుకాణంలో పనిచేసేది. ఆ సమయంలో విరసం ప్రసాద్ అనే వ్యక్తితో పరిచయం పెరిగి మావోయిజం వైపు అడుగులు వేసింది. భార్యాభర్తలిద్దరికీ ఒక పాప పుట్టిన తర్వాత వారి ఆలోచనల్లో మార్పు వచ్చింది. పాప భవిష్యత్ గురించి ఆలోచించడం మొదలుపెట్టారు. పోలీసు రికార్డుల్లో నారాయణరెడ్డి పేరుండటం, అరెస్టు భయం వెంటాడుతుండటంతో స్వచ్ఛందంగా లొంగిపోయారు.

ప్రజల్లోకి శ్రవణం సేవలు: సుధాకర్ యాదవ్

తిరుమల, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహి స్తున్న శ్రీవేంకటేశ్వర వినికిడిలోపనిర్ధారణ, శిక్షణసంస్థలో జరుగుతున్న చక్కటిసేవలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షుడుపుట్టా సుధాకర్ యాదవ్ కోరారు. శనివారం ఉదయం ఆయన తిరుపతిలోని శ్రవణం ప్రాజెక్టును పరిశీలించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వినికిడిలోపం ఉన్న పిల్లలకు తొలిదశలోనే శిక్షణ ఇస్తే సమస్యను అధిగమించవచ్చన్నారు. 3 ఏళ్ళలోపు వయసు గల వినికిడి లోపం ఉన్న చిన్నారులను చేర్చుకుని వారికి 8 దశల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారని తెలిపారు. చదవడం,రాయడం, చిత్రలేఖనం, గణితం, సాంఘిక ,సామాన్య శాస్త్రాలపై శిక్షణ ఇస్తారని వివరించారు. పిల్లలతోపాటు తల్లి లేదా సంరక్షకురాలికి ఉచితంగా వసతి,భోజనం, వైద్యం కల్పిస్తారని ,అంతేకాకుండా పిల్లల సమస్యను బట్టి వారికి యంత్రాలను అందిస్తారని తెలిపారు. 15 మంది పిల్లలు, ఇద్దరు ఉపాధ్యాయులతో ప్రారంభమైన ఈ సంస్థ నేడు 152మంది విద్యార్థులతో,28 మంది ఉపాధ్యాయులతో,23 మంది సిబ్బందితో విజయవంతంగా ముందుకు నడుస్తోందన్నారు. ఎస్వీబిసీలో ప్రత్యేక కథనాలు, కరపత్రాలు, గోడపత్రికలు హోర్డింగుల ద్వారా ప్రజలకు మరింత చేరువచేయాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు. అనంతరం శిక్షణ పొందుతున్న చిన్నపిల్లలను తరగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇవో కె.భారతి, ఎవిఎస్వో రాజేష్,శ్రవణం ప్రాజెక్టు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతిలోనూ ఆలయాల దర్శన వేళలు, ఆర్జితసేవల బోర్డులు: సింఘాల్



తిరుమల, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి: పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరం లోని ముఖ్యకూడళ్లలో తిరుమల, తిరుపతి లోని ఆలయాల దర్శన వేళలు, ఆర్జిత సేవలు, వసతి గదుల వివరాల సమాచా రాన్ని ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులద్వారా ప్రదర్శించాలని టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ సూచించారు. సర్వదర్శనం, దివ్యదర్శనం, ప్రత్యేక ప్రవేశదర్శనం టోకెన్లుపొందిన భక్తులు వారికి కేటా యించిన సమయంలోనే క్యూకాంప్లెక్స్‌లోనికి చేరుకునేలా తిరుమలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. శనివారం టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ తిరుపతి జెఇవో పోలాభాస్కర్‌తో కలసి సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇవో సింఘాల్ మాట్లాడుతూ తిరుమలలో రద్దీరోజుల్లో భక్తులు లగేజీ ఎక్కడ డిపాజిట్ చేయాలి, ఎక్కడ తిరిగి పొందాలి అనే విషయాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. రథసప్తమినాటికి మాఢవీధుల్లో చక్కటి ఏర్పాట్లుచేయాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న శ్రీవారి కల్యాణోత్సవల్లో భక్తులకు ఆయా భాషల సప్తగిరి మాసపత్రికను ఉచితంగా పంపిణీచేయాలని ఇవో ఆదేశించారు. నేటి యువతకు పండుగలు,వాటి విశిష్టత, సంప్రదాయాలు గురించి ప్రజలకు యోగా ప్రాముఖ్యత తెలియజేసేలా ఎస్వీబిసిలో ప్రత్యేక కథనాలు ప్రసారం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో తిరుపతి జెఇవో పోలాభాస్కర్,సివిఎస్వో గోపీనాథజెట్టీ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి కవిత కృషితోనే టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం

మెట్‌పల్లి మాజీ జడ్పీటిసి ఆకుల లింగారెడ్డి



ఎంపి కవితకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మాజీ జడ్పీటిసి లింగారెడ్డి

మెట్‌పల్లి, జనవరి 5, ప్రభాతవార్త : నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ...ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేల గెలుపుకు కృషి చేసినందుకు, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్‌లో టిఆర్ఎస్ జెండా ఎగురవేసి ఎమ్మెల్యే డా.సంజయ్‌కి అపూర్వ మెజారిటి అందించేందుకు కృషి చేసిన ఎంపి కవితకు ప్రత్యేకంగా ఆమెకు కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

7న ఎఐసిసి కిసాన్ కాంగ్రెస్ సమావేశం

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కిసాన్ సమావేశం జనవరి 7వ తేది సోమవారం ఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశంలో దేశంలోని అన్ని ఏఐసిసి కిషాన్ కాంగ్రెస్ చైర్మన్‌లు పాల్గొంటారని, ఈ సమావేశంలో దేశంలోని రాబోయే పార్లమెంటు ఎన్నికల వ్యూహంపై, ఎన్నికలలో వ్యవసాయం, రైతుల అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపైన చర్చ ఉంటుందని చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు.

'జానారెడ్డి, షబ్బీర్ అలీలకు ఇంటెలిజెన్స్ తాఖీదులు'

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఎన్నికల పోలీసు శాఖ సమకూర్చిన బుల్లెట్ ప్రూఫ్ కార్లు వాడినందుకు డబ్బులు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్‌లకు ఇంటెలిజెన్స్ విభాగం తాఖీదులు జారీ చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో గత ఏడాది సెప్టెంబర్ ఆరవ తేదీ నుంచి డిసెంబర్ ఏడవ తేదీ వరకు ఇద్దరు నాయకులు పోలీసు శాఖ సమకూర్చిన బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు వాడారు. ఇందులో షబ్బీర్ అలి టిఎస్09 పిఎ 1654 వాహనాన్ని, జానారెడ్డి టిఎస్09పిఎ 1653 వాహనాన్ని వాడారు. ఇందుకుగానూ ప్రతీ కిలోమీటర్‌కు 37 రూపాయలు ఛార్జీ చేశారు. ఇదే సమయంలో రోజుకు డ్రైవర్ బత్తా వంద రూపాయలుగా నిర్ణయించారు. ఈ క్రమంలో షబ్బీర్ అలి నాలుగు లక్షల 79 వేల 936 రూపాయలు, జానారెడ్డి నాలుగు లక్షల 20 వేల 924 రూపాయలు పోలీసు శాఖకు చెల్లించాల్సి వుంది. ఈ ఇద్దరు నాయకులు మొత్తం మీద తొమ్మిది లక్షల 860 రూపాయలు పోలీసు శాఖకు బకాయి పడడంతో ఈ రొక్కాన్ని వెంటనే చెల్లించాలని నిఘా విభాగం ఈ నెల రెండవ తేదీన తాఖీదులు జారీ చేసింది.

పంచాయతీ ఎన్నికలకు కలెక్టర్లు సిద్ధం కావాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి
- కలెక్టర్లు, ఎస్‌పిలు, కమిషనర్లు

సమన్వయంతో పనిచేయాలి: డా.ఎస్.కె.జోషి

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో మూడు విడతలలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలు, కమిషనర్లు సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి కోరారు. శనివారం సచివాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి, డిజిపి మహేందర్‌రెడ్డిలతో కలిసి పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి జోషి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ ఎన్నికలకు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు అందరు కలిసి సమన్వయంతో పనిచేయలన్నారు. ఎవరైనా పోలింగ్ సిబ్బందికి అనుకోని సంఘటన ఎదురైనప్పుడు తక్షణమే స్పందిచేలా ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. సదరు అధికారి వివరాలను పోలింగ్ సిబ్బందికి తెలపాలన్నారు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సిబ్బంది, పోలింగ్ మెటిరియల్, సెక్యురిటీ ప్లాన్, వాహనాలు, పోలింగ్ స్టేషన్లు, కౌంటింగ్ హాళ్లు, డిస్ట్రిబ్యూషన్ కౌంటింగ్, స్టోరేజ్ సెంటర్ల గుర్తింపు, బడ్జెట్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు ఇచ్చారు. 25 రోజులలలో ఎన్నికలు పూర్తి కావాల్సి ఉన్నందున కలెక్టర్లు పూర్తిగా సన్నద్ధంగా ఉండాలన్నారు. గ్రామపంచాయితీలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ప్రజలకు తెలిసేలా పోలింగ్ స్టేషన్లు వార్డుల సూచికలను ఏర్పాటుచేయాలన్నారు. జిల్లాలో పోలీస్, రెవెన్యూ , పంచాయితీ రాజ్ శాఖలు, సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు ఏర్పాటు చేపట్టాలన్నారు. మొదటి, రెండవ విడత ఎన్నికలు జరిగే గ్రామపంచాయితీలకు రిటర్నింగ్ అధికారుల నియామకం, గుర్తించిన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మొదటి దశ శిక్షణ, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ, మైక్రో పరిశీలకులు నియామకం, మండలాలకు అసిస్టెంట్ ఎన్నికల ఖర్చుల పరిశీలకులు నియామకం తదితర అంశాలపై సమీక్షించారు. పోలింగ్ మెటీరియల్‌ను సిద్దంగా ఉంచుకుని పంపిణీ చేయాలన్నారు. ఈనెల 7వ ఎన్నికల నిర్వహణ ప్రారంభం అవుతుందన్నారు. అప్పటి నుంచే ఎన్నికలు ఏకగ్రీవం చేసుకోవచు ్చనన్నారు. ఏకగ్రీవం అనేది ప్రభుత్వం పరంగా ఉన్నదేనని, బలవంతపు ఏకగ్రీవంపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అసెంబ్లీ, మంత్రి వర్గ విస్తరణకు తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్, కలెక్షన్ స్టోరేజ్ సెంటర్ల ఎంపికను పూర్తిచేయాలన్నారు. అవసరమైన వాహనాలను అంచనా వేయాలన్నారు. పోలింగ్‌స్టేషన్లు, కౌంటింగ్ హాళ్లతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణకు మీటింగ్ హాళ్లను ఎంపిక చేయాలన్నారు. జిల్లాల వారీగా పోలింగ్ స్టేషన్‌లలో సెక్యురిటీ ప్లాన్‌ను రూపొందించుకోవాలని, సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. వెబ్‌కాస్టింగ్, వీడియో రికార్డింగ్‌లకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మంచి లైటింగ్ ఏర్పాటు చేయలన్నారు.

డిజిపి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎస్‌పిలందరికి అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అనుభవం ఉందని, ఎక్కడా రీపోలింగ్ జరలేదని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, అదే లక్ష్యంతో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళ్లాలన్నారు. ఎన్నికలు మూడు విడతలలో జరుగుతున్నందున పోలిం గ్ సిబ్బందిని రోటేషన పద్దతిలో వినియోగించు కోవచ్చని, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు ఏర్పాటు చేపట్టా లన్నారు. అధికా రులు మధ్య మంది కమ్యూనికేషన్ ఉండాల న్నారు.

అదనపు డిజి జితేందర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరగానికి గ్రామాల వారీగా సెన్సిటీవ్ మ్యాపింగ్ చేయాలన్నార. వార్డుల వారీగా పోలింగ్ సిబ్బందిని నియ మించాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ పార్టీస్ ఏర్పాటు చేయా లన్నారు. గ్రామాల వారీగా, ప్రాంతాల వారీగా, పోలీసు స్టేషన్‌ల వారీగా బందోబస్తు ఉండాలన్నారు. జిల్లా మెత్తానికి సెక్యురిటీ ప్లాన్ ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద అవసరమైన బారీకేడింగ్ ఉండాలన్నారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి రాజీవ్ త్రివేది, పంచాయితీ రాజ్‌కమిషనర్ నీతు ప్రసాద్, రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి అశోక్‌కుమార్, అదనపు డిజి జితేందర్‌లు పాల్గొన్నారు.



శనివారం సచివాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి, డిజిపి మహేందర్‌రెడ్డిలతో కలిసి పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి

బిసి రిజర్వేషన్ల తగ్గింపునకు నిరసనగా

తెలంగాణ జనసమితి నిరసన దీక్ష

కవాడిగూడ, జనవరి 5, ప్రభాతవార్త: గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు తగ్గింపును నిరసిస్తూ తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్కు వద్ద నిరసన దీక్షను చేపట్టారు. టిజెఎస్ బిసి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలో తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం, ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ఎఐసిసి అధికార ప్రతినిధి దాసోజు శ్రవన్, జస్టిస్ ఈశ్వరయ్య, బసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితర సంఘాల నాయకులు హాజరై మద్దతు పలికారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రిజర్వేషన్లు ఉండాలి: కోదండరామ్

బిసి నాయకులను ఎదగకుండా చేయడానికే రిజర్వేషన్లు తగ్గించారని తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రిజర్వేషన్లు ఉండాలన్నారు. రాజకీయాల్లో ప్రజల భాగస్వామ్యం పెరిగితేనే రాజకీయ వ్యవస్థ బలపడుతుందన్నారు. తగ్గించిన రిజర్వేషన్లు ఇప్పటితో ఆగిపోవని రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లోనూ కొనసాగుతాయన్నారు. బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.

బిసిల మీద కసితో రిజర్వేషన్లు తగ్గించారు: ఆర్.కృష్ణయ్య

ప్రపంచంలో చాలామంది లీడర్లను చూసామని, కెసిఆర్ అంత గొప్ప లీడర్ కాదని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. బిసిల మీద కసితోనే కెసిఆర్ రిజర్వేషన్లు తగ్గించారని మండిపడ్డారు. బిసి రిజర్వేషన్లు 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో 34 శాతం రిజర్వేషన్లతోనే పంచాయితీ ఎన్నికలను నిర్వహించిందని గుర్తుచేశారు. రిజర్వేషన్లు తగ్గించడం వల్ల దాదాపు 1500 మంది సర్పంచ్ అయ్యే అవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. బిసి రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో రిట్ ఫిటిషన్ వేయాలన్నారు. బిసి రిజర్వేషన్ ఉద్యమంలో అన్ని పార్టీలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

సమగ్ర సర్వే ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి: దాసోజు

సమగ్ర సర్వే ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని ఎఐసిసి అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. రాజకీయ రంగంలో బిసిలకు కూడా ఎబిసిడి వర్గీకరణ చేయాలన్నారు. బిసిలు రాజకీయంగా ఎదగకూడదనే రిజర్వేషన్లు తగ్గించారని ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. పార్టీలకు అతీతంగా బిసి ఉద్యమంలో అందరూ కలిసి రావాలన్నారు.

ఐఎపిటి ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విజయకేతనం

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం హెచ్‌బిసిఎస్ఇ (హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ కమ్యూనికేషన్) ముంబాయి, ఐఎపిటి (ఇండియన్ అసోసియేషన్ ఫిజిక్స్ టీచర్స్) వారు సంయుక్తంగా నిర్వహించిన ఐఎపిటి ఒలింపియాడ్‌లో ఒక్క శ్రీచైతన్య నుండే 144 మంది విద్యార్థులు ఎంపికై విజయకేతనం ఎగురవేశారని శ్రీచైతన్య సూ ్కల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ నుండి 82 మంది విద్యార్థులు, తెలంగాణ నుండి 59 మంది విద్యార్థులు, బెంగుళూరు సిటీ నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఈ విద్యార్థులంతా ఫిబ్రవరి నెలలో జరగబోయే ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్‌లో పాల్గొంటారని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డా.బి.యస్..రావు తెలిపారు. అలాగే ఇటీవల విడుదలైన కెవిపివై ఒలింపియాడ్‌లో కూడా శ్రీచైతన్య నుండి అత్యధికంగా 171 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.

ఈ ఫలితాలు ఒలింపియాడ్ పరీక్షలలో శ్రీచైతన్య యొక్క ఆధిపత్యాన్ని మరోమారు నిరూపించాయని శ్రీచైతన్య స్కూల్క్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. అంతేకాకుండా ఇటీవల విడుదలైన ఆర్ఎంఒ, కెవిపివై ఒలింపియాడ్‌లో కూడా శ్రీచైతన్య ఆల్ ఇండియా నెం.1గా నిలిచిందన్నారు. ఈసందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డా.బి.యస్.రావు మాట్లాడుతూ ఐకాన్, ఐపిఎల్, ఎంపిఎల్ వంటి ప్రత్యేక అకడమిక్ ప్రోగ్రామ్స్, అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల వల్లనే తాము ఇంతటి ఘన విజయాలు సాధించగల్లుతున్నామని తెలిపారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థికి, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

సంక్రాంతి ప్రత్యేక బస్సుల్లో 50% అదనపు చార్జీలు

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగకు జంట నగరాల నుంచి స్వస్థలాలకు వెళ్లేందుకు టిఎస్ఆర్టీసీ చర్యలు చేపట్టిం ది. అదనంగా 5252 బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రత్యేక బస్సులకు 50% మేర అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు తెలిపారు ఆంధ్రా ప్రాంతం వైపు వెళ్లేందుకు ఆన్‌లైన్‌లో ఎక్కువ బస్సులు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఈ నెల 10 నుంచి 14 వరకు ఈ బసు ్సలు అదుబాటులో ఉంటాయన్నారు.

కాగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు జేబిఎస్ నుంచి బస్సులు నడుపుతున్నారు. నల్గొండ, కోదాడ, యాదగిరిగుట్ట, వరంగల్ జిల్లాలకు ఉప్పల్ నుంచి బస్సులు వెళ్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. కడప, నంద్యాల వైపు కాచిగూడ నుంచి..కర్నూలు, అనంతపురం వైపువెళ్లే బస్సులు పాత సిబిఎస్ నుంచి వెళ్తాయని చెప్పారు. ఖమ్మం జిల్లాకు మాత్రం ఎంజీబిఎస్ నుంచే వెళ్తాయన్నారు. విజయవాడ వైపు నగర శివారులో నుంచి బస్సులు నడుపుతామని టిఎస్ ఆర్టీసీ అధికారులు వివరించారు.

వైఎస్సార్సీ సంఘీభావ బైక్‌ర్యాలీ

జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జనవరి 5, ప్రభాతవార్త : ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ ప్రజా సంకల్ప పాదయాత్రకు మద్దతుగా అనంతపుర జిల్లా ఉరవకొండ పట్టణంలోని శనివారం వైసీపీ భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది. పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి కణేకల్లు క్రాస్ రోడ్డు వద్ద ర్యాలీను ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి జెండా ఊపి ప్రారంభించగా వైసీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా వివిద మండలాల నుండి వందల సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాన రోడ్డు గుండా క్లాక్‌టవర్ సర్కిల్ మీదుగా గాంధీ బజార్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక క్లాక్ టవర్ సర్కిల్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర దేశ చరిత్రలోనే చెప్పుకోదగిన ఘట్టమన్నారు. ఏడాది పాటు పాదయాత్ర కొనసాగించడం సామాన్యమైన విషయం కాదని వచ్చే ఎన్నికల్లో వైసీపీ అఖండ విజయం సాధించి జగన్ సీయం కావడం ఖాయమన్నారు. యువనేత ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తుందని పేర్కొన్నారు. ఈక్రమంలో ఎస్ఐ సుధాకర్ యాదవ్ తమ కార్యకర్తలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకొని ద్విచక్రవాహనాలను పట్టుకున్నారని నిరశిస్తూ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి పార్టీ కార్యకర్తలతో పోలీస్ స్టేషన్ చేరుకొని పోలీసుల వైఖరిని నిరశిస్తూ స్టేషన్ ముందు బైటాయించి కొద్దిసేపు ధర్నా నిర్వహించడం విశేషం. అనుమతి లేకుండా బైక్ ర్యాలీ నిర్వహించడంతోపాటు ఎస్ఐ విధులకు అడ్డుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ న్యూసెన్స్ చేసినందుకుగాను వైసీపీ యువ నాయకుడు వై.ప్రణయ్‌రెడ్డితోపాటు మరికొందరిపై వీడియో సాక్షాల ఆధారంగా 353, 341, 188, 290 రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తున్నామని గుంతకల్లు డీఎస్పీ యం. ఖాసీంసాహెబ్ తెలిపారు. శనివారం సాయంత్రం పట్టణంలోని స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆయన సీఐ సయ్యద్ చిన్నగౌస్‌తో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.



శనివారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న పిసిసి చీఫ్ ఉత్తమ్, చిత్రంలో జారారెడ్డి ఉన్నారు

హైదరాబాద్ శివార్లలోని శీతలగిడ్డంగిలో గ్యాస్‌లీక్

- పలువురికి తీవ్ర అస్వస్థత.. ఆస్పత్రిలో చేరిక

సరూర్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని ఎర్రగుంటలో ఓ మాంసం కోల్డ్ స్టోరేజీ నుండి గ్యాస్ లీకై పక్కనున్న ఒక ఫంక్షన్‌హాల్‌లోకి వ్యాపించడంతో శుభకార్యానికి వచ్చిన వారిలో పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర భయాందోళలు రేకెత్తించడంతో పాటు కలకలం రేపింది. ప్రమాదకరమైన గ్యాస్ పీల్చుకోవడం వల్ల వివాహ వేడుకకు వచ్చిన వారిలో పెండ్లి కూతురు, పెండ్లి కొడుకుతో పాటు పలువురు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులకు గురై ఉరుకులు, పరుగులు తీశారు. ఈ ఘటనలో 15 మంది వరకు తీవ్ర అస్వస్థతకు లోనుకాగా వారిని హుటాహుటిన చంద్రాయణగుట్టలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఎనిమిది మందిని మెరుగైన చికిత్స నిమిత్తం పిసల్‌బండలోని ఒవైసీ ఆసుపత్రికి పంపారు. తీవ్ర కలకలం రేపిన ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బాలాపూర్ ఉస్మాన్‌నగర్‌కు చెందిన ఫర్జానా అనే యువతి వివాహం శుక్రవారం రాత్రి నిజామాబాద్‌కు చెందిన ముక్తార్‌తో షాహిన్‌నగర్ సమీపంలోని ఎర్రగుంటలోనున్న ఎన్‌జె ఫంక్షన్ హాల్‌లో జరిగింది. వివాహం అయిపోయిన తర్వాత చాలా మంది బంధు, మిత్రులు భోజనాలు చేసి వెళ్ళారు.




ప్రమాదానికి కారణమైన కోల్డ్ స్టోరేజీని సీజ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

అయితే అర్ధరాత్రి 12.15 గంటల సమయంలో ఫంక్షన్‌హాల్‌లో మెయిన్ టేబుల్‌పై వధువు, వురుని తరువు వారు సామూహిక భోజనాలు చేస్తుండగా ఫంక్షన్ హాల్‌కు ఆనుకొని ఉన్న ఒక మాంసం ఎగుమతి చేసే కోల్డ్ స్టోరేజీ నుండి పెద్ద శబ్దంతో గ్యాస్ లీకైంది. ఈ లీకైన ప్రమాదకర గ్యాస్ ఫంక్షన్‌హాల్‌లోకి వ్యాపించడంతో భోజనాలు చేస్తున్న వారు శ్వాస పీల్చుకోవడంలో ఇబ్బందులకు గురై ఉక్కిరిబిక్కిరి అయ్యారు. వారిలో కొందరు వాంతులు చేసుకొని స్పృహ తప్పి పడిపోగా వధువు, వరునితో పాటు వారి సంబంధీకులు అందరూ బయటకు పరుగులు తీశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న స్థానికులైన సరూర్‌నగర్ వైస్ ఎంపిపి, ఎంఐఎం నాయకుడు ఒమర్ బామ్, కాంగ్రెస్ నేత అమ్జద్‌ఖాన్, టిఆర్ఎస్ నాయకుడు ఖలీఫాలు తమ వారితో అక్కడికి చేరుకొని అంబులెన్స్‌లను రప్పించి బాధితులను హుటాహుటిన చంద్రాయణగుట్టలోని బకోబన్ ఆసుపత్రికి తరలించారు. వారిలో వధువు ఫర్జానాతో పాటు ఆరు సంవత్సరాల బాలిక కూడా ఉంది. కాగా ప్రమాద వార్త తెలిసిన బాలాపూర్ పిఎస్ నైట్ డ్యూటీ ఎస్ఐ నాగరాజు సంఘటనా ప్రాంతానికి చేరుకొని విచారణ జరిపారు.

అనంతరం ఆయన ఆసుపత్రికి వచ్చి వివరాలు తెలుసుకున్నారు. అయితే దాదాపు 15 మంది వరకు ఆసుపత్రిలో చేరగా వారికి అక్కడి వైద్యులు, సిబ్బంది ఆక్సిజన్‌ను అందించి చికిత్సలు చేశారు. వారిలో ఎనిమిది మందిని మెరుగైన వైద్యం కోసం పిసల్‌బండలోని ఒవైసీ ఆసుపత్రికి తరలించి మిగతా వారిని ఉదయం డిశ్చార్జి చేశారు. ఈ ఘటనలో తీవ్ర అస్వస్థకు గురైన వారిలో యమాన్, హలీమా, మహ్మద్ అజీమ్, జువేరి బేగం, ఫర్జానా బేగం, అల్తాఫ్ ఖాన్, మహ్మద్ అబ్దుల్, ఫర్జానా తదితరులు ఉన్నారు.

ఘటనా ప్రాంతాన్ని సందర్శించిన ఎసిపి గాంధీనారాయణ

కాగా ప్రమాదానికి కారణమైన ఎర్రగుంటలోని మాంసం ఎగుమతి చేసే కోల్డ్ స్టోరేజీని వనస్థలిపురం ఎసిపి గాంధీ నారాయణ బాలాపూర్ ఇన్‌స్పెక్టర్లు సైదులు, సుధీర్‌కృష్ణ, ఎస్ఐ నాగరాజులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. అయితే ఫంక్షన్ హాల్‌కు అనుకొని ఉన ్న స్థలాన్ని కోల్డ్ స్టోరేజీకి అద్దెకు ఇచ్చారని నిర్ధారించారు. కాగా కోల్డ్ స్టోరేజీకి ఎలాంటి అనుమతి లేనందున జల్‌పల్లి మున్సిపాలిటీ వారు కోల్డ్ స్టోరేజీని సీజ్ చేశారు.



అంబులెన్స్‌లో చిన్నారిని తరలిస్తున్న దృశ్యం

ఆగని మందుబాబుల ఆగడాలు

2018లో 29,484 మంది పట్టివేత.. 5,441 మందికి జైలు

1,424 మంది లైసెన్స్ రద్దు.. రూ.5.88 కోట్ల జరిమానా వసూలు

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: మందు బాబులపై పోలీసులు వరుసగా దాడులు చేస్తున్నా వారి ఆగడాలు మాత్రం నిరంతరాయంగా కొనసాగుతూనే వుంది. 2018 ఏడాదిలో జంట నగరాలలో మొత్తం మీద 29,484 మంది మందు బాబులను పోలీసులు పట్టుకోగా ఇందులో 191 మంది మహిళలు వున్నా రు. పోలీసులకు పట్టుబడ్డ వారిలో 5441 మందికి పలు రకాల జైలు శిక్షలు పడ్డాయి. ఇదే సమయంలో 1424 మంది మందు బాబుల డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేయగా, మద్యం సేవించి పట్టుబడిన వారి నుంచి ఐదు కోట్ల 88 లక్షల 99 వేల 500 రూపాయలను జరిమానాగా వసూలు చేశారు. 2017 ఏడాదితో పోలిస్తే 2018లో మద్యం సేవించి పోలీసులకు దొరికిపోయిన వారి సంఖ్య ఎక్కువగా వుండడం గమనార్హం.

2017లో 20,811 మంది మందు బాబులు పట్టుబడగా 4015 మందికి జైలు శిక్షలు పడ్డాయి. 203 మంది లైసెన్స్‌లను రద్దు చేశారు. 2018 ఏడాదిలో జైలు శిక్ష పడ్డ మందు బాబుల వివరాలు ఇలా వు న్నాయి. ఒకరికి మూడు నెలలు, 10 మందికి రెండు నెలలు, 26 మందికి నెల రోజులు, 31 మందికి 15 రోజులు, ముగ్గురికి 11 రోజులు, 177 మందికి 10 రోజులు, ఇద్దరికి తొమ్మిది రోజులు, 30 మందికి ఎనిమిది రోజులు, 155 మందికి వారం రోజులు, 140 మందికి ఆరు రోజులు, 566 మందికి ఐదు రోజు లు, 563 మందికి ఐదు రోజులు, 1083 మందికి మూడు రోజులు, 2624 మందికి రెండు రోజులు, ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష పడింది. కాగా లైసెన్స్ లు రద్దయిన వారిలో 189 మంది లైసెన్స్ శాశ్వతంగా రద్దయ్యాయి. ఒకరి లైసెన్స్‌ను పదేళ్లు, 11 మంది లైసెన్స్ ఏడేళ్లు, ఒకరి లైసెన్స్ ఆరేళ్లు, 64 మంది లైసెన్స్ ఐదేళ్లు, 32 మంది లైసెన్స్ నాలుగేళ్లు, 155 మంది లైసెన్స్ మూడేళ్లు, 192 మంది లైసెన్స్ రెండేళ్లు, 252 మంది లైసెన్స్ ఏడాది, ఒకరి లైసెన్స్ తొమ్మిది నెలలు, 62 మంది లైసెన్స్ ఆరు నెలలు, 464 మంది లైసెన్స్ మూడు నెలల పాటు రద్దు చేశారు. కాగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడు పుతూ పట్టుబడిన వారు, ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ దొరికిపోయిన వారు, మైనర్లు దొరికిపోయిన ఉదంతాలు 814 నమోదు కాగా ఇందులో టాప్ వాయిలేటర్లుగా పోలీసు శాఖ 129 మందిని గుర్తించింది. వీరిలో 87 మందికి ఒక రోజు, 41 మందికి రెండు రోజులు, ఒకరికి నాలుగు రోజుల జైలు శిక్ష పడి ంది. సెల్‌ఫోన్లు వాడుతూ వాహనాలు నడిపిన 212 మందిలో 24 మందికి ఒకరోజు 164 మందికి రెండు రోజులు, 22 మందికి మూడు రోజులు, ఇద్దరికి నా లుగు రోజుల జైలు శిక్ష పడింది. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 401 మందిలో 236 మందికి ఒక రోజు, 134 మందికి రెండు రోజులు, 23 మంది కి మూడు రోజులు, నలుగురికి నాలుగు రోజులు, ఒకరికి ఐదు రోజులు, ఒకరికి ఆరు రోజులు, ఇద్దరికి వారం రోజుల జైలు శిక్ష పడింది. కాగా రోడ్డుపై వాహనాలు నడుపుతూ దొరికిపోయిన 42 మంది మైనర్లలో 22 మందికి ఒకరోజు, ఒకరికి రెండు రోజులు, ఒకరికి ఆరు రోజులు, 17 మందికి వారం రోజులు, మరొక రికి నెల రోజుల జైలు శిక్ష పడింది. ప్రమాదకరంగా వాహనాలు నడిపిన 19 మందిలో పది మందికి ఒక రోజు, తొమ్మిది మందికి రెండు రోజుల జైలు శిక్ష పడింది. మోటారు వాహనం చట్టం కింద కేసులు నమోదైన 11 మందికి రెండు రోజుల జైలు శిక్ష పడింది. మందు బాబులపై దాడులు నిరంతరాయంగా కొనసా గిస్తూనే వుంటామని, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించబోమని సిటీ ట్రాఫిక్ చీఫ్ అనిల్ కుమార్ తెలిపారు.

మహాకూటమి వద్దని ఎన్నికల ముందే చెప్పాను : కోమటిరెడ్డి

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : మహా కూటమి వద్దని ఎన్నికల ముందే చెప్పానని మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎన్నికల్లో జరిగిన అవకతవకలపై అభ్యర్థులు తమ అభిప్రాయాలను చెప్పారన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశం మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో పొత్తు వద్దని సమీక్షా సమావేశంలో చెప్పానన్నారు. సీట్లు పంచుకొని వాళ్ల రాష్ట్రాన్ని ఏం పాలిస్తారని కెసిఆర్ ప్రజల్లోకి తీసుకువెళ్లారన్నారు. కెసిఆర్ మాటలను ప్రజలు నమ్మరన్నారు. ఒంటరిగా పోటీ చేస్తే కనీసం 40-45 స్థానాలను గెలిచేవాళ్లం అన్నారు. నాలాంటి వాళ్ల ఓటమికి పొత్తులే కారణమన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో పొత్తుల లేకుండా పోటీచేస్తే ఏడు నుంచి ఎనిమిది స్థానాలు గెలుస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో ఎవరికి టికెట్ వస్తుందో ప్రజలు ఆయోమయానికి గురైనవారు. కెసిఆర్ నా నియోజకవర్గంలో రెండుసార్లు ప్రచారం చేస్తారన్నారు. నల్గొండను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానన్నారు. కెసిఆర్ మాటలను ప్రజలు నమ్మరని, ప్రజాకూటమి గెలిస్తే చంద్రబాబ పాలన సాగిస్తారని టిఆర్ఎస్ ప్రచారం చేసిందన్నారు. హైకమాండ్ టికెట్ ఇస్తే నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీచేస్తా విజయం సాధించనున్నట్లు తెలిపారు. తొందరగా అభ్యర్థులను ప్రకటిస్తే ఎనిమిది స్థానాలు గెలుస్తామన్నారు. కాంగ్రెస్ ఇంత ఘోరంగా ఓడిపోవడానికి నేతలు చేసిన తప్పులేనన్నారు.

ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

మే 3 నుంచి 9 వరకు ఎంసెట్

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : తెలంగాణలో 2019 విద్యా సంవత్సరంలో నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ పాపిరెడ్డి శనివారం ఈ పరీక్షల వివరాలను ప్రకటించారు. ఈ ఏడాది ఆయా ప్రవేశ పరీక్షలు (సెట్లు) నిర్వహించే యూనివర్సిటీ వివరాలతోపాటు..పరీక్ష తేదీలను ఆయన వెల్లడించారు. టిఎస్ ఎంసెట్ మే 3,4,6 తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలను జెఎన్‌టియుహెచ్ నిర్వహిస్తుంది. అలాగే 8, 9 తేదీల్లో అగ్రికల్చర్ విభాగంలో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు..మధ్యాహ్నం 3 గంటల వరకు సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. టిఎస్ ఈసెట్ పరీక్షను కూడా మే 11వ తేదీన జేఎన్‌టియూహెచ్ నిర్వహిస్తుంది. దయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు..మధ్యాహ్నం 3 గంటల వరకు సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. టిఎస్ పిఇసెట్‌ను నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ మే 20న నిర్వహిస్తుంది. టిఎస్ ఐసెట్‌ను వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ మే 23, 24 తేదీల్లో నిర్వహిస్తుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు..మధ్యాహ్నం 2-30 గంటల వరకు సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. టిఎస్ లాసెట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ మే 26న నిర్వహిస్తుంది. ఉదయం 11 గంటల నుంచి 12-30 గంటల వరకు నిర్వహిస్తుంది. ఇదేరోజు..అదే సమయానికి టిఎస్ పిజిఎల్‌సెట్‌ను కూడా ఓయూనే నిర్వహిస్తుంది. టిఎస్ పిజిఇసెట్‌ను ఓయూ మే 27, 29 తేదీల్లో నిర్వహిస్తుంది. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహానం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఈపరీక్ష నిర్వహించనుంది. టిఎస్ ఎడ్‌సెట్‌ను కూడా ఓయూనే మే 30, 31 తేదీల్లో నిర్వహించనుంది. ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు..మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు ఈ పరీక్షను నిర్వహిస్తారు.

పార్టీ ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తా

ప్రచార కమిటీ ఛైర్మన్ భట్టి విక్రమార్క

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అన్ని వ్యవస్థలను కలుషితం చేశారని కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ భట్టి విక్రమార్క అన్నారు. పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వహిస్తానన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలను కెసిఆర్ డబ్బు చుట్టూ తిప్పారు. అన్ని వ్యవస్థలను కలుషితం చేశారన్నారు. ఆరు నెలల ముందు నుంచే ముఖ్య నాయకులు నియోజక వర్గాలపై సిఎం దృష్టిసారించాన్నారు. మండల, గ్రామ స్థాయిలో ఇతర పార్టీ ముఖ్యనాయకులు, కుల సంఘాల నాయకులను పార్టీలో చేర్చుకున్నారన్నారు. ఎన్నికలను కెసిఆర్ వర్సెస్ చంద్రబాబులా మార్చారు. చంద్రబాబుతో కొన్ని చోట్ల లాభం జరిగిందని, ఓటమికి సమష్టికి బాధ్యత అన్నారు.

ఇసితో కలిసి కెసిఆర్ కుటుంబం అకృత్యాలకు పాల్పడింది : పిసిసి

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: ఎలక్షన్ కమిషన్‌తో కలిసి కెసిఆర్ కుటుంబ ఆకృత్యాలకు పాల్పడిందని పిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివిప్యాట్‌ల స్లిప్‌ల లెక్కల చేయమంటే రజత్‌కుమార్ ఎందుకు లెక్క చేయడని ప్రశ్నించారు. తెలంగాణలో జరిగిన దొంగతనాన్ని దేశ ఆ్యప్త చర్చకు తేనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఎన్నికల అధికారులు సమాధానం చెప్పడం లేదన్నారు. సూర్యాపేట కలెక్టర్‌నే ఎందుకు బదిలీ చేయాల్సి వచ్చిందన్నారు. టిఆర్ఎస్ చెప్పినట్లు వినలేదని మార్చారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ కూడా అట్లనే ఉందన్నారు. ఎన్నికల అధికారుల ఆన్‌లైన్‌లో అప్‌డేట్ కూడా చేయలేదన్నారు. తెలంగాణలో రాజరికపు వ్యవస్తను నెలకొల్పాలని కెసిఆర్ ప్రయత్నిస్తున్నారన్నారు. కెసిఆర్ వ్యవహార శైలి జుగుప్సాకరంగా ఉందన్నారు. ఇప్పటి వరకు ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల డిటైల్స్ వెబ్‌సైట్‌లో పెట్టలేదన్నారు. ఎన్నికల ముందు రైతుబంధు పేరుతో కోట్ల రూపాయలను పంచిపెట్టారన్నారు. మోడి కెసిఆర్ బంధం వల్ల ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు.

కెటిఆర్..నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి

పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కె.తారకరామారావు నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, ఆయన అహంకారం సభ్యసమాజం గమనిస్తుందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం పొన్నం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏ గ్రామానికైనా పోదాం...వస్తావా అంటూ పేర్కొన్నారు. నీ పార్టీ అయినా ఏదో ఓ గ్రామంలో లేకపోవచ్చు. కానీ నా పార్టీ ప్రతి గ్రామంలో ఉందన్నారు. రాజకీయం అంటేనే జుగుప్సాకరం చేసింది టిఆర్ఎస్ అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రూ.10లక్షలు అని ఎన్నికల అధికారులు చెప్తుంటే, కెటిఆర్ రూ.15లక్షలు అంటున్నాడని, ఎన్నికల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కెటిఆర్ మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. గెలుపు ఓటమి సహజం అన్నారు. కానీ గెలుపు అహంకారం పనికి రాదన్నారు. పక్క రాష్ట్రం రుణమాఫీ చేసింది, ముందుగా అది చేయాలన్నారు.

కేంద్ర హామీల అమలుపై నివేదిక: లోక్‌సత్తా

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర హామీల అమలు తీరుపై ఈ నెల 7న విజయవాడలో స్వతంత్ర నిపుణుల బృందం నివేదికను విడుదల చేస్తుందని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ వెల్లడించారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటనలో విభజన నేపథ్యంలో ఏపీకి ఇచ్చిన హామీల అమలుపై వాస్తవాల అధ్యయ నానికి, పరిష్కారాలను అందించేందుకు పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసిన స్వతంత్ర నిపుణుల బృందం అధ్యయనం చేసిందన్నారు. దీనికి సంబంధించిన నివేదికను విడుదల చేస్తామని చెప్పారు. 15 మంది నిష్ణాతులు నిష్పాక్షికంగా నివేదికను రూపొందించారని వివరించారు. ఈ నివేదికను సోమవారం విజయవాడ బెంజిసర్కిల్ వద్ద ఉన్న వేదికహాలులో విడుదల చేయనున్నట్లు చెప్పారు. స్వతంత్ర నిపుణుల బృందం సభ్యులైన మాజీ హైకోర్టు న్యాయ మూర్తి పర్వతరావు, కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య, ఏపీ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, సెస్ ఛైర్మన్ ఆర్ రాధాకృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి అజయ్‌కల్లాం, సెస్ డైరెక్టర్ ఎస్ గలాబ్ పాల్గొంటారన్నారు.

గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు సొంత ఉపాధి 'అవర్‌ఫుడ్' సంస్థ

పంజాగుట్ట, జనవరి 5, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతంలో నివసించే నిరు ద్యోగ యువకులకు తక్కువ ఖర్చులతో సొంత ఊరిలోనే ఉపాధి కల్పించేం దుకు అవర్‌ఫుడ్ సంస్థ అవకాశం కల్పిస్తుందని సంస్థ ఫౌండర్, సిఈవో బాలరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కో ఫౌండర్ శశి మంచుతో కలిసి ఇందుకు సంబంధిం చిన వివరాలను వెల్లడించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అవర్‌ఫుడ్ సంస్థ ప్రతినిధులు

అవర్‌ఫుడ్ సంస్థ స్థాపించడానికి కారణం రైతు కష్టపడి పండించే పంటకు గిట్టుబాటు ధరలేక అమ్మడం, మధ్య దళారులచేతి లో శుద్ధిచేసిన పంటను మళ్లీ ఎక్కువ రేటుపెట్టి కొనడం ద్వారా రైతు ఎంతో నష్టపోతున్నాడు అందువల్ల మా సంస్థ ముందుకు వచ్చి దేశంలో ఇంటర్ డిగ్రీ చదువుకొని ఖాళీగా ఉన్న యువకులను ఎంచుకొని వారికి ట్రైనింగ్ ఇచ్చి రైతు పండించిన పంటను రైతు ప్రాసెసింగ్ చేసుకునే విధంగా సొంత పరిశ్ర మను స్థాపించుకోవడానికి వీలుగా వారికి రుణసదుపాయం కల్పిస్తామని అన్నారు. అలాగే పండించిన పంటను స్థానికంగా ఉన్న హోటల్స్, రెస్టారెంట్స్‌కు అమ్మడం ద్వారా ఎక్కువ లాభాలు రాడమే కాకుండా ఇప్పటివరకు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో 70 రైతు ఫ్రాంచైజ్ అందుబాటులో ఉన్నాయి. వచ్చే మే నెలలో నాటికి దేశవ్యాప్తంగా మరో 500 ఫ్రాంచైజ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని అర్హతను బట్టి ప్రతినెల 50మందిని సెలెక్ట్ చేస్తామన్నారు. భవిష్యత్తులో దేశంలోని అన్ని గ్రామాలలో రైతు ఫ్రాంచైజీను ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రమాదాల నివారణ, సామగ్రి వాడకంపై అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణ సంవత్సరంగా ఈ యేడాది కూడా పాటించాలని తెలంగాణ అటవీ శాఖ నిర్ణయించింది. అగ్ని ప్రమాదాల నివారణ కోసం గత యేడాది తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇవ్వటంతో, వాటిని కొనసాగించటంతో పాటు మరింత జాగ్రత్తగా నివారణ చర్యలు చేపట్టే దిశగా శాఖ పనిచేస్తుంది. అడవుల్లో అగ్ని ప్రమాదా కారక చర్యలను ముందే పసిగట్టడం, తగిన నివారణ చర్యలు తీసుకోవటం, వాటిపై అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండే ప్రజలను చైతన్యవంతం చేయటం, అడవిపై ఆధారపడే జీవించేవారి చర్యలను నిత్యం గమనించటంతో పాటు, ప్రమాదాల నివారణలో వారిని భాగస్వామ్యం చేయాలని అటవీశాఖ నిర్ణయించింది. ప్రమాదాలను తొందరగా పసిగట్ట క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసేందుకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో ఒప్పందాన్ని కూడా అటవీ శాఖ కుదుర్చుకుంది.

అగ్ని ప్రమాదాల నివారణకు మరింత సాంకేతికతను జోడించేందుకు ఈ ఒప్పదం ద్వారా వీలు అవుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రమాదాల నివారణ, అవసరమైన యంత్ర సమాగ్రి వాడకంపై దూలపల్లి అటవీ అకాడమీ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ ఇచ్చారు. మానవ నిర్లక్ష్యం వల్ల జరిగే అటవీ అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తుపిసిసిఎఫ్ రఘువీర్ అన్నారు. అటవీ సమీ ప్రాంతాల్లో నివసించే వారిని, బీడి ఆకుల, అటవీ ఉత్పత్తుల కోసం అడవిలోకి వెళ్లే వారిని సిబ్బంది నిత్యం అప్రమత్తం చేయాలన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్షేత్రస్థాయి అటవీ సిబ్బందికి రీజనల్ ఫైర్ ఆఫీసర్ ఇచ్చారు మంటలను ఆర్పే సమయంలో ఎలా వ్యవహరించాలి. ఎలాంటి దస్తులు, సామాగ్రి వాడలి అనే దానిపై అధికారులు లైవ్ డెమో కూడా నిర్వహించారు. అగ్ని ప్రమాదాల నివారణ దిశగా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు రిటైర్డ్ టీచర్ నాగేశ్వరరావు రూపొందించిన కళారూపాన్ని కూడా ప్రదర్శించారు. ఈ రెండు రోజుల శిక్షణ తమకు ఫీల్డ్‌లో భాగా ఉపయోగపడుతుందని, డివిజన్ స్థాయిలో ఇతర సిబ్బందికి తాము శిక్షణ ఇస్తామని కార్యాక్రమంలో పాల్గొన్న అటవీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు డైరక్టర్ కోట తిరుపతయ్యతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

భోఫోర్స్ గురించి మాట్లాడే హక్కు నిర్మలా సీతారామన్‌కు లేదు

మాజీ ఎంపి వి.హానుమంతరావు

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: భోఫోర్స్ గురించి మాట్లాడే హక్కు కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌కి లేదని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. భోఫోర్స్‌ని తెరమీదకు తేలడం సిగ్గుచేటన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాఫెల్ విమానాల కొనుగోలుపై దమ్ముంటే జెపిసి వేయాలన్నారు. రాహుల్ అడిగినా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఎదురుదాడి చేయటం సరికాదన్నారు. బోఫోర్స్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, రాజీవ్ గాంధీకి క్లీన్ చీట్ వచ్చిందన్నారు. మోడికి కూడా రాఫెల్‌లో అవినీతికి జరగలేదని నిరూపించుకోవాలన్నారు. కెటిఆర్ ఎక్కువ మాట్లాడుతున్నారన్నారు. ఒక్కసారి గెలవగానే ఈ గెలిపించినట్లు మాట్లాడుతున్నారు.

మీ నాయనకు చెప్పు గెలవగానే ఊర్లు తిరుగుతున్నాడు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెవరేర్చమని చెప్పు అన్నారు. ఇందిరాగా:ధీ కూడా ఓడిపోయారని, గెలుపు ఓటములు సహజం అన్నారు. బిసిలను రాజకీయగా ఎదగకుండా చేశారన్నారు. బిసి నాయకులు అప్రమత్తం అవ్వాలన్నారు.

ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తాం

- రేపు జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో ప్రతుల దగ్ధం
- బిసి సంఘాల నేతల హెచ్చరిక

సైఫాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చినందుకు వ్యతిరేకంగా ఈ నెల 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఆర్డినెన్స్ పత్రులను దగ్ధం చేయాలని పలు బిసి సంఘాల నాయకులు బిసి సామాజిక వర్గానికి పిలుపునిచ్చారు. జనరల్ స్థానాల్లో బిసి అభ్యర్థులను పోటికి నిలబెట్టి గెలిపించుకుంటామని, తగ్గించిన రిజర్వేషన్‌లను తిరిగి సాధించుకోవడానికి పెద్ద ఎత్తున లక్షలాది మంది బిసిలతో ప్రజా పోరాటం, న్యాయ పోరాటం కొనసాగిస్తామని వారు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ వి.ఈశ్వరయ్య, చిత్రంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్, పి.ఎస్.ఎన్.మూర్తి తదితరులు

ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ ఓబిసి ఫెడరేషన్ అధ్యక్షుడు జస్టిస్ వి.ఈశ్వరయ్య, తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బహుజన మేధావుల ఫోరం కన్వీనర్ పి.సత్యనారాయణమూర్తి (పిఎస్ఎన్ మూర్తి), బిసి ఉద్యమాల నేత యు.సాంబశివరావు తదితరలు మాట్లాడారు. జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన న్యాయ వ్యవస్థ, శాసన సభ, కార్యనిర్వాహక వర్గం, ప్రభుత్వం బిసిల రిజర్వేషన్‌ల తగ్గింపు విషయంలో పక్షపాతంగా వ్యవహరించాయని, రిజర్వేషన్‌లు పునరుద్ధరణకు యావత్ బిసి సంఘాలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి ఈ నెల 25వ తేదీ నుంచి భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. బిసిలు రాజ్యాధికారంలోకి రాకుండా ఒక కుట్రతో హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక కుంటిసాకుగా చూపించి ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చారని, దళితుడ్ని ముఖ్యమంత్రిగా చేస్తానని, లేకుంటే తలను నరుక్కుంటానని ప్రకటించిన కెసిఆర్ ప్రస్తుతం దళితుల తలలను నరుకుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. బిసిల జనాభాను ప్రభుత్వం తక్షణమ బయట పెట్టాలని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్‌లు కల్పించాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.

జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అప్రకటిత రాష్ట్రపతి పాలన కొనసాగుతున్నదని, రిజర్వేషన్‌ల అంశంపై చర్చించడానికి కెసిఆర్‌కు పది నిమిషాలు సమయం ఇవ్వడం లేదని, ఇతర విషయాలపై గంటల కొద్ది మాట్లాడుతున్నారని ఆరోపించారు. బిసి రిజర్వేషన్‌లపై కెసిఆర్ శాశ్వత పరిష్కారం ఆలోచించకుండా టిఆర్ఎస్ పార్టీ బిసి నాయకులతో ఎదురుదాడికి దిగారని, రిజర్వేషన్‌ల తగ్గింపుతో తిరిగి దొరల, పటేళ్ల దోపిడీ రాజ్యం రాబోతున్నదని ఆయన ధ్వజమెత్తారు. రిజర్వేషన్ల తగ్గింపుతో అనేక జిల్లాల్లో బిసిలు పోటి చేసే అవకాశం లేకుండా పోయిందని, దీంతో బిసిలకు కేవలం పది శాతం మాత్రమే రిజర్వేషన్‌లు దక్కుతాయని, రిజర్వేషన్‌లు తగ్గింపుకు వ్యతిరేకంగా బిసి సంఘాలు ప్రజా పోరాటం, న్యాయ పోరాటం చేస్తుంటే కొంపలు మునిపోయినట్లుగా అధరాబధరా ఎన్నికల నోటిఫికేషన్‌ను కెసిఆర్ తీసుకువచ్చారని ఆయన దుయ్యాబట్టారు. పి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్‌లు దక్కనీయకుండా ప్రభుత్వాలు కుట్ర చేశాయని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కుటుంబాలు రిజర్వేషన్‌ల సాధన కోసం ఉద్యమాలు చేస్తుంటే ప్రధాని నరేంద్రమోదీ, సిఎం కెసిఆర్ కుట్ర పన్ని కోర్టుల ద్వారా రిజర్వేషన్‌ల శాతాన్ని తగ్గించారని ఆయన ఆరోపించారు. పంచాయితీ ఎన్నికల్లో బహుజనులను గెలిపించేందుకు ఎస్సీ,ఎస్టీలు సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వచ్చిన తరువాత నీటి పారుదల ప్రాజెక్టులు వచ్చాయని, దీంతో భూముల ధరలు పెరిగాయని పాలకులు గ్రామాలలో భూ దందాలు చేసేందుకే బిసి రిజర్వేషన్‌ల శాతాన్ని తగ్గించారని ఆయన ఆరోపించారు. యు.సాంబశివరావు మాట్లాడుతూ 2013, 2016 సంవత్సరాల్లో బిసిల రిజర్వేషన్‌ల అంశంపై సుప్రీంకోర్టుకు ప్రభుత్వం వివరణ ఇవ్వకుండా కేసులను ఉపసంహరించుకున్నాయని ఆరోపించారు.ఈ సమావేశంలో బిసి నాయకులు విజయభాస్కర్, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కులను కాపాడాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : చట్టాలను గౌరవించి మహిళా హక్కులను కాపాడాలని పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం మహిళా హక్కులపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ మూకలు కావాలని శబరిమలై విషయంలో రాద్ధాంతం చేస్తున్నారు. శబరిమలైని అయ్యప్పను దర్శించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ మతోన్మాద శక్తులు అడ్డుకోవడం సిగ్గుచేటని చెప్పారు. 2006లో శబరిమలైలో మహిళలకు ప్రవేశం కల్పించాలని ఆర్ఎస్ఎస్ కోర్టులో కేసు వేయడంతోపాటు, తిరువనంతపురం వరకూ ఐదు రోజుల పాటు పాదయాత్ర నిర్వహించిందన్నారు. కేంద్రప్రభుత్వం కేరళలో అల్లర్లను సృష్టించాలని కుట్రలు చేయడంతో ఆ రాష్ట్రంలో అశాంతి నెలకొందని వెల్లడించారు. దేవాలయంలో మహిళల ప్రవేశంపై కోర్టు తీర్పును మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తే లేని తీర్పు కేరళలో ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. సృష్టికి మూలమైన మహిళలను ఆచార సంప్రదాయాల పేరుతో వారి హక్కులను కాలరాయడం బాధాకరమని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సృజన, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ జ్యోతి, సామాజిక కార్యకర్తలు దేవి, సజయ, ఐద్వా ఉపాధ్యక్షురాలు కృష్ణకుమారి, ఆశ శ్రామిక మహిళాఫోరం కన్వీనర్ ప్రేం పావని తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 2న పట్టభద్రుల, టీచర్ల నియోజకవర్గ ఓటర్ల జాబితా

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త : రాష్ట్రంలోని పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా ఫిబ్ర వరి 20వ తేదీన ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. దీనికి సంబంధించి శనివారం ఒక ప్రకటనలో ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, క్లైములను ఈనెల 31వ తేదీ వరకూ గడువు ఉందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి డాక్టర్ రాజత్‌కుమార్ వెల్లడించారు. అలాగే అభ్యంతరాలు, క్లైముల పరిష్కారం అనంతరం ఓట్లకు సంబంధించి అనుబంధ జాబితా 15వ తేదీన ముద్రణకు పంపనున్నారు. రాష్ట్రంలోని మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గాలు, వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజక వర్గాలకు సంబంధించి ఓటు హక్కు కోసం అక్టోబర్ నెల 1వ తేదీనే నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలియచేశారు.

ఎపిఎస్ ఆర్‌టిసి సిబ్బందికి తీపికబురు

2016 లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌కు సంస్థ అంగీకారం

విజయవాడ, జనవరి 5 , ప్రభాతవార్త ప్రతినిధి: ఏపిఎస్ ఆర్‌టిసి సిబ్బందికి 2016 సంవత్సరానికి సంబందించి సిబ్బందికి చెల్లించాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌ను ఇచ్చేందుకు సంస్థ అంగీకరించింది. ఈ మేరకు పర్సనల్ ఆఫీసర్లకు, డిప్యూటి సిపిఎంలకు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్0 ఏ కోటేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. జనవరి 11లోగా అన్ని రీజియన్లలో సంబంధిత లీవ్ రికార్డులను ఆడిట్ చేసి ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లును సమర్పించాలని ఈడి తెలిపారు. దీనివల్ల పండగ సమయంలోకార్మికులకు ఆర్థికపరంగా ఎంతో వెసులుబాటు కల్పించినట్లయింది. దీంతో కార్మికుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. దీనివల్ల కార్మిక నేతలు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అర్హులకు కారుణ్య నియామకాలు:
సంస్థకు సేవలందించి చనిపోయిన ఉద్యోగుల సంక్షేమం కోసం ఏపిఎస్‌ఆర్‌టిసి కారుణ్యనియామకాలు చేపట్టింది. ఇప్పటికే బ్రెడ్ విన్నింగ్‌స్కీం నిమిత్తం 1065 అప్లికేషన్లు పెండింగ్‌లో వున్నాయి. ఈ కారుణ్య నియామకాల పోస్టులను ఐదు దఫాలుగా భర్తీ చేసేందుకు సంస్థ నిర్ణయించింది. దీనిలో భాగంగా డ్రైవర్, కండక్టర్, శ్రామిక్ పోస్టులకు అర్హత కలిగిన చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు నియామాకాలనుచేపట్టింది. అన్ని రీజియన్ల డిపో మేనేజర్లు స్క్రూటినీ నిర్వహించి అర్హత కలిగిన అభ్యర్థుల జాబితాను ఆయారీజియన్ల మేనేజర్లకు పంపాలని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అడ్మిన్ ఏ కోటేశ్వరరావు తెలిపారు. ధృవపత్రాల పరిశీలన ఫిజికల్ వెరిఫికేషన్ అనంతరం అర్హత కలిగిన జాబితాను రీజినల్ మేనేజర్లు జనవరి 18లోగా సంస్థ చీఫ్ పర్సనల్ మేనేజర్ పర్సనల్‌కు, వెరిఫికేషన్‌నిమిత్తం పంపాలన్నారు. త్వరలో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి కారుణ్య నియామకాలు ఇస్తామన్నారు.

ఏకగ్రీవ ఎన్నికలకు శ్రీకారం చుట్టిన నర్సాపూర్

- కొలువుదీరిన గూడెంగడ్డ పంచాయతీ పాలకవర్గం
- ఖాతా ఆరంభించిన అధికారపార్టీ

నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త : పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు ముందే ఏకగ్రీవాల బోణికి మెదక్ జిల్లాలో తెరలేచింది. ఇందుకు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ మండలం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు శనివారం మండలంలో కొత్తగా ఏర్పాటైన గూడెంగడ్డ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ ప్రజలు తీర్మానించారు. ఇది అధికార టిఆర్‌ఎస్ పార్టీ ఖాతాలో జమకావడం విశేషం, ఈ రకంగా అధికార పార్టీ గెలుపుఖాతాను ఏకగ్రీవంతో ప్రారంభించినట్లు అయ్యింది. పూర్తి వివరాలిలా ఉన్నాయి. నర్సాపూర్ మండలంలోని 34 గ్రామపంచాయతీలకు రెండవ విడత 25న జరిగేందుకు నిర్ణయించగా ఈనెల 11న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. అయితే అప్పటిదాక ఆగుడెందుకు అనుకున్నారో లేక తమ గ్రామపంచాయతీని ఏకగ్రీవంగా చేసుకోవాలన్న పట్టుదల ప్రజల్లో కనిపించింది. ఇందుకు కాగజిమద్దూర్ ఎంపిటిసి రాణిచంద్రశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకుని మాజీ సర్పంచ్ శంకరయ్యతో కలిసి ప్రజలతో సమావేశమయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైతే ప్రభుత్వం నుంచి సైతం ప్రగతి కోసం తగిన పారితోషికం లభిస్తుందని అంతేగాక గ్రామస్తుల ఐక్యత అభివృద్ధికి ఆదర్శం కావాలని సూచించడంతో ప్రజలు ఆ దిశగా అడుగులు వేశారు. ఈ మేరకు గ్రామంలో దాదాపు 6వందల వరకు జనాభా ఉండగా 469ఓటర్లు కలిగిన ఈ పంచాయతీలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారపార్టీకి ఏకపక్షంగా 380ఓట్లు పడ్డాయని శేఖర్ తెలిపారు. ప్రజల సహకారంతో సమన్వయంతో పంచాయతీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని వెల్లడించారు.

గూడెంగడ్డ సర్పంచ్‌గా జనుముల నర్సింలు : మండలంలోని గూడెంగడ్డ పంచాయతీ బిసి జనరల్‌కు రిజర్వు అయ్యింది. దీంతో గ్రామ ప్రజలంతా ఏకగ్రీవంగా సర్పంచ్‌ను, 8 మంది వార్డుసభ్యులను ఎన్నుకున్నారు. వార్డుసభ్యుల్లో ఒకరిని ఉప సర్పంచ్‌గా సైతం ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా నర్సింలు, ఉపసర్పంచ్‌గా మమత, వార్డు సభ్యులుగా నందు, రాజు, సుధాకర్‌గౌడ్, మల్లేశం, సుగుణ, స్రవంతి, వసంతలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తొలిసారి కొలువుదీరుతున్న పంచాయతీ పాలకవర్గ సభ్యులను ప్రజలు అభినందించారు.

పాలకవర్గానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అభినందనలు
నర్సాపూర్ మండలం గూడెంగడ్డ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపట్ల స్థానిక ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని అన్ని గ్రామపంచాయతీలు అవలంభించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రజలను ఈ రకంగా సమన్వయం చేసిన నేతలను ఆయన ప్రశంసించారు.

విభజన నష్టాలను పూడ్చాల్సిన కేంద్రం తీరు గర్హనీయం

- ఎపిపై గొంతు విప్పిన ఎంపీలను సస్పెండ్ చేయడం అనైతికం
- మోడీ అన్యాయం చేస్తుంటే జగన్ నోరు మెదపడెందుకు..?
- కొవ్వొత్తుల ప్రదర్శనలో మంత్రి పరిటాల సునీత



కొవ్వొత్తుల ప్రదర్శనతో ర్యాలీగా వస్తున్న మంత్రి పరిటాల సునీత

రాప్తాడు, జనవరి 5 ప్రభాతవార్త : విభజనతో నష్టపోయిన నవ్యాంధ్రప్రదేశ్‌కు చేయూతనిచ్చిన నష్టాలను పూడ్చాల్సిన ప్రధానమంత్రి నరేంద్రంమోడీ ఏపీపై తీవ్ర వివక్ష చూపిస్తున్నారని దీన్ని ఖండిస్తున్నామని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత మండిపడ్డారు. ఏపీపై కేంద్రం తీరుకు నిరసనగా అనంతపురం జిల్లా రామగిరి మండల కేంద్రంలో శనివారం మంత్రి పరిటాల సునీత కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఏపీకి న్యాయం చేయాలని పార్లమెంట్‌లో గొంతు విప్పి నినదించిన టీడీపీ ఎంపీలను సస్పెండ్ చేయడం అన్యాయమని ధ్వజమెత్తారు. తక్షణమే పార్లమెంట్‌లో ఎంపీల సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఏపీకి ఇచ్చిన హామీల్లో ప్రత్యేక హోదాను తక్షణమే ప్రకటించాలన్నారు. ఏపీకి కేటాయించిన నిధులు విడుదల చేయకుండా మరో వైపు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇంకా రూ.3400 కోట్లు బకాయి ఉన్నారని వెంటనే విడుదల చేయాలన్నారు. కష్టపడి పనులు చేసిన ఉపాధి కూలీలకు వేతనాలివ్వకుండా వారి కడుపుకొడుతున్నారని అవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రానికి మోడీ తీవ్ర అన్యాయం చేస్తున్నా వైఎస్ జగన్ నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. కేవలం ప్రజల్లో సానుభూతి కోసమే పాదయాత్రలు చేస్తున్నారన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకొని రా ష్ట్ర బీజేపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడడం సబబుకాదన్నారు. రాష్ట్ర బీజేపీ నాయకులతో సీఎం చంద్రబాబును తిట్టిస్తూ పైశాచికానందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబును తిట్టేసి రాష్ట్రానికి మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చేలా నిలదీయాలని హితవు పలికారు. రా ష్ట్రంలో ఎక్కడికక్కడ బీజేపీ నాయకులను తరిమికొడుతున్నా బుద్ధిరావడం లేదన్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీకి, మోడీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల ఇంఛార్జి రామ్మూర్తినాయుడు, ఎంపీపీ పరంధామయాదవ్, మాజీ ఎంపీపీ కుంటిమద్ది రంగయ్య, కన్వీనర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెలుతురు లేమితో ఆగిన మ్యాచ్

ఇండియా మొదటి ఇన్నింగ్స్ 622/7 డిక్లేర్డ్
ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ 236/6



సిడ్ని, జనవరి 5: ఆస్ట్రేలియా ఇండియా మధ్య జరుగుతున్న 4వ టెస్ట్‌లో మూడవ రోజు నేడు ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో ఆరు వికెట్ల నష్టానికి 236 పరుగులు సాధించింది. నిన్న ఆట ముగిసే సమయానికి భారత జట్టు 7 వికెట్ల నష్టానికి మెత్తం 622 పరుగులు సాధించి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా వికెట్లు నష్టపోకుండా 10 ఓవర్లలో 24 పరుగులు సాధించింది. నేడు ఆస్ట్రేలియా బ్యాటింగ్ కొనసాగిస్తూ 6 వికెట్ల నష్టానికి మొత్తం 236 పరుగులు సాధించగలిగింది. అయితే వెలుతురు లేని కారణంగా పూర్తి ఓవర్లు ముగియకుండానే ఆటను నిలిపివేయవలసి వచ్చింది. ఇంకా 16.3 ఓవర్లు బౌలింగ్ మిగిలి ఉండగానే ఆటను ముగించారు. అప్పటికి ఆస్ట్రేలియా 236 పరుగుల స్థాయిలో ఉంది.

ఇక ఆస్ట్రేలియా బ్యాటింగ్ వివరాల్లోకి వెళితే... మార్కస్ 79 పరుగులు సాధించి రవీంద్ర జడేజా బౌలింగ్‌లో అవుటయ్యాడు. ఉస్మాన్‌కాజ్‌వా 27 పరుగులు సాధించాడు. కులదీప్ యాదవ్ బవులింగ్‌లో హుజారాకు క్యాచ్ఇచ్చి ఉస్మాన్ అవుట్ అయ్యాడు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన మార్నస్ 38 పరుగులుతీసి నిలదొక్కుకునే సమయంలో షెమీ బవులింగ్‌లో రహానా క్యాచ్ పట్టగా అవుటయ్యాడు. తర్వాత బాటింగ్‌కు వచ్చిన షాన్‌మార్ష్ 8 పరుగుల్లో రవీంద్రజడేజా బవులింగ్‌లో రహానాకు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఎంతో ఉత్సాహంతో బవులింగ్‌కు వచ్చిన ట్రావిష్‌హెడ్‌ను కులదీప్ బవులింగ్‌చేసి తనే కాచ్‌పట్టి ఔట్ చేశాడు. అప్పటికి హెడ్ స్కోర్ 20 పరుగులు మాత్రమే. మరో ఇద్దరు ఆటగాళ్లు టిమ్ పైనీ 5 పరుగులు సాధించి కులదీప్ బవులింగ్‌లో అవుటయ్యాడు. ఇంకా క్రీజ్‌లో 28 పరుగులతో పీటర్, 25 పరుగులతో కుమిన్స్‌లు ఆటను కొనసాగిస్తుండగా, వెలుతురు పూర్తిగా మాయమైంది. దాంతో అంపైర్ ఆటను నిలిపి వేస్తున్నట్టు ప్రకటించారు.

మొత్తంమీద చూస్తే భారత జట్టు ఆస్ట్రేలియా కంటే 386 పరుగుల ముందంజలో ఉంది. రేపు ఆస్ట్రేలియా బ్యాటింగ్ కొనసాగించినా విజయం భారత్ జట్టుకు దక్కవచ్చునని విశ్లేషకులు భావిస్తున్నారు. బవులింగ్ విషయానికి వస్తే భారతీయ బవులర్‌లు కులదీప్‌యాదవ్ 3 వికెట్లు, రవీంద్ర జడేజా 2 వికెట్లు, మహమ్మద్ షమీ 1 వికెట్ తీసుకున్నారు. ఏదిఏమైనా బవులర్లకు అనుకూలమైన పిచ్‌గా ప్రకటించిన సిడ్ని గ్రౌండ్‌లో భారత బ్యాట్స్‌మెన్‌లు బాగా రాణించి, 622 పరుగులు సాధించడం ఒక విశేషం. రేపు ఆట ఏ దిశలో ఎలా మలుపు తిరుగుతుందో వేచిచూడాలి.



రవీంద్ర జడేజా



కులదీప్ యాదవ్



మార్కస్

ఎపి ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు భారతీయరైల్వే అత్యధిక ప్రాధాన్యత

విజయవాడ, జనవరి 5 , ప్రభాతవార్త ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి భారతీయ రైల్వే అత్యధిక ప్రాధాన్యతనిస్తూ గత నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతిఏటా సగటున రు.76కోట్లను ఖర్చుచేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి నవంబర్ 2018 వరకు సుమారు రు.30 కోట్లను ఖర్చుచేసి వివిధ రైల్వే స్టేషన్లలో బుకింగ్ కౌంటర్ల సంఖ్యను పెంచడం, ప్లాట్‌ఫారాల ఎత్తు పెంచడం, త్రాగునీటి సదుపాయాన్ని మెరుగు పరచడం, విద్యుత్‌దీపాలను అదనంగా ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను అమలుచేస్తోంది. ఈ ఏడాది కొత్తగా 10 రైల్వేస్టేన్లను ఆదర్శ స్టేషన్లుగా గుర్తించడంతో రాష్ట్రంలో మొత్తం ఆదర్శ రైల్వే స్టేషన్ల సంఖ్య 26కు చేరుకుంది. విజయవాడ, తిరుపతి రైల్వే స్టేషన్లను సమగ్రాభివృద్ధి పరచాలన్న ఉద్దేశ్యంతో పలు పథకాలను రైల్వే చేపట్టింది. అందులో భాగంగా ఆధునిక సదుపాయాలతో కూడిన విశ్రాంతి గదులు, పూర్తిపరిశుభ్రతతో కూడిన మరుగుదొడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను రైల్వే చేపట్టింది. అనకాపల్లి, సామర్లకోట, నూజివీడు, విజయవాడ, మాచర్ల, నెల్లూరు వంటి రైల్వేస్టేషన్లలో ప్లాట్‌ఫారాల విస్తరణ పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ప్రధానమైన 8 రైల్వే స్టేషన్లలో లిఫ్టులు ఏర్పాటు కాగా మరో 4 రైల్వే స్టేషన్లలో లిఫ్టుల ఏర్పాటు పనులు వేగవంతంగా నడుస్తున్నాయి. అదేవిధంగా 8 రైల్వేస్టేషన్లలో ఎస్కలేటర్లు ఏర్పాటు కాగా, మరో 4 స్టేషన్లలో వాటి నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్ రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

పోలవరానికి సిబిఐపి అవార్డు

కేంద్రమంత్రి ఆర్‌కె సింగ్ చేతుల మీదుగా అందుకున్న మంత్రి దేవినేని

అమరావతి,జనవరి5,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : భారతదేశంలో నిర్మితమవుతున్న భారీనీటి పారుదల ప్రాజెక్టుల్లో అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టుకు ప్రకటించిన బెస్టు ఇంప్లిమెంటేషన్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్ ప్రాజెక్టు అవార్డు (సిబిఐపి)ను ఏపి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అందుకున్నారు. శుక్రవారం న్యూఢీల్లిలోని స్కోప్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంతి విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ చేతుల మీదుగా మంత్రి దేవినేని అందుకున్నారు. మంత్రి వెంట ఇఎన్‌సీ వెంకటేశ్వరరావు, పోలవరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ అనే సంస్థ దేశంలో నిర్మితమవుతున్న వివిధ ప్రాజెక్టులను పరిశీలించి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేస్తుందన్నారు. అత్యున్నత ప్రమాణాలతో నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టుకు బెస్ట్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్ ప్రాజెక్టు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో ప్రస్తుతం 16జాతీయ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయన్నారు. అవార్డు ఎంపికలో ప్రణాళిక, ఆచరణ, పర్యవేక్షణ 3 అంశాలను పరిగణలోనికి తీసుకున్నారన్నారు. ఈ మూడు అంశాల్లో పోలవరం ప్రాజెక్టు మిగిలిన ప్రాజెక్టుల కంటే ఎంతో ముందుందని గుర్తించిన జ్యూరీ బృందం సీబిఐపి అవార్డుకు పోలవరం ప్రాజెక్టును ఎంపిక చేసిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వీయ పర్యవేక్షణలో పోలవరం పనులు అధునాతన ప్రమాణాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మితమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చుకొని 86 సార్లు వర్చువల్ ఇన్‌స్పెక్షన్లు చేశారని 28సార్లు క్షేత్రస్థాయిలో పర్యటించారని మంత్రి దేవినేని తెలిపారు. పోలవరం డిజైన్లకు సంబంధించి,ఏ ఆటంకం లేకుండా ఎప్పటికప్పుడు కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు జరిపి, వాటిని ఆమోదం తెచ్చుకోవడానికి అధికారులను ఎక్కడికక్కడ నియమించామన్నారు. ఆచరణ విషయానికోస్తే గడువులోగా ప్రాజెక్టు నిర్మాణానికి దేశ, విదేశ యంత్రాలను నైపుణ్యం కలిగిన నిపుణులను సంస్థలను వినియోగిస్తున్నామన్నారు. ప్రాజెక్టులో కీలకమైన దయాఫ్రం వాల్ నిర్మాణానికి ప్రపంచ ప్రఖ్యాతగాంచిన జర్మనీకి చెందిన బావర్ కంపెనీతో పాటు ఎల్ అండ్ టి కంపెనీలకు పనులు అప్పగించామన్నారు. దయాఫ్రమ్ వాల్ కేవలం 414 రోజుల్లో పూర్తిచేయడం సాంకేతిక అద్భుతమన్నారు. కాఫర్‌డ్యామ్ నిర్మాణానికి చేపట్టిన జెట్ గ్రౌటింగ్ పనులు కూడా అత్యున్నత ప్రమాణాలతో చేపట్టామన్నారు. పోలవరం పనుల్లో మరో కీలకమైన కాంక్రీట్ పనులు కూడా ప్రతిష్టాత్మకంగా చేపట్టామన్నారు. పోలవరం పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ప్రాజెక్టు పనులను కేంద్ర ప్రభుత్వానికి చెందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ పర్యవేక్షిస్తుందని మంత్రి దేవినేని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను వ్యాప్కోప్ వంటి కేంద్ర సంస్థ నిర్ధారిస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులను ఎప్పటికప్పుడు తెలుసుకోడానికి ప్రభుత్వంఆర్టీజీఎస్ ఏర్పాటు చేసిందన్నారు.



కేంద్ర మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న మంత్రి దేవినేని

చంద్రబాబు ఓ నియంత!
ఆయనలో ఇప్పటికీ కాంగ్రెస్ డిఎన్ఎ ఉంది

- ఎపిలో పాలన ఎమర్జెన్సీని తలపిస్తోంది
- బిజెపి ఎపి ఇన్‌ఛార్జి మురళీధరన్

హిందూపురం, (అనంతపురం),జనవరి 5 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిఎం చంద్రబాబు ఓ నియంతలా మారాడని పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని ఎపి బిజెపి ఇన్‌ఛార్జి, రాజ్యసభ సభ్యులు మురళీధరన్ విమర్శించారు. ఢిల్లీలో శుక్రవారం వరకు జరిగిన పార్లమెంటు సమావేశాల్లో పాల్గొన్న మురళీధరన్ అక్కడి నుంచి నేరుగా ఇక్కడికి వచ్చి స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శనివారం హిందూపురం పార్లమెంటు స్థాయి పార్టీ క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఇప్పటికీ కాంగ్రెస్ మనిషే అని ఆయనలో ఆ పార్టీ డిఎన్ఏ ఉందని ఎద్దేవా చేశారు. శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్న సందర్భంగా కొందరు మహిళలు సమస్యలపై నిలదీయగా వారిపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరించేలా మాట్లాడడాన్ని మురళీధరన్ తప్పుపట్టారు. ఆయన నడవడిక చూస్తుంటే ఈ రాష్ట్రానికి తానొక రాజు అనేలా ఉందన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకులమని విస్మరించారన్నారు. సమస్యలు ఉన్నప్పుడు ప్రజలు నిలదీయడం, ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో ఒక భాగం అని దీనిని గ్రహించకుండా సిఎం మహిళలపై చిందులు వేయడం సరికాదన్నారు. వారితో మాట్లాడేందుకు మైకు ఇచ్చి సమస్యలు ఆయన అడిగి ఉండాల్సిందన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే చంద్రబాబు తాను వెళ్లే జిల్లాల్లో ముందస్తుగా ఆయా జిల్లాల అధ్యక్షులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. సాక్ష్యాత్తు ఎపి బిజెపి అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణను హత్య చేస్తామని బెదిరింపులు రావడం చూస్తుంటే పాలన ఎటు పోతున్నదో అర్థం కావడం లేదన్నారు. ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ పాలన తలపిస్తోందని అన్నారు. బిజెపి ప్రతినిధులను, నాయకులను బెదిరించాలని చూస్తున్నారని అయితే ఎవరికి భారతీయ జనతాపార్టీ భయపడదన్నారు. ఎపికి కేంద్రం చేస్తున్న సాయన్ని ప్రస్తావిస్తూ వేల కోట్ల నిధులను తాము ఇస్తున్నప్పటికీ దానిని వినియోగించుకోవడంలో సిఎం విఫలమై అసమర్థుడిగా మారాడన్నారు. తన వైఫల్యాలనుంచి తప్పించుకునేందుకు బిజెపి పొత్తు నుంచి విడిపోయి తమ పార్టీపైన అబండాలు వేస్తున్నారన్నారు. బెంగళూరులో గతంలో జరిగిన కుమార స్వామి సిఎం ప్రమాణస్వీకారానికి చంద్రబాబు హాజరై దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు బిజెపి వ్యతిరేక పార్టీలన్నీ ఏకం కావాలని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ప్రొద్దున లేచినప్పటి నుంచి ప్రధాని మోడిని తిట్టడమే పనిగా చంద్రబాబు పెట్టుకున్నారన్నారు. సమావేశంలో కదిరి మాజీ ఎంఎల్ఎ పార్థసారథి, రాష్ట్ర సభ్యులు ప్రతాప్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు వంశికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థ సారథి, బిసి మోర్చ నాయకులు అమర్‌దేవేంద్ర పాల్గొన్నారు.

సంస్థాగతంగా పార్టీని పటిష్టం చేయండి
బిజెపిని రాష్ట్రంలో సంస్థాగత పరంగా పటిష్టం చేయాలని ఎపి బిజెపి ఇన్‌ఛార్జి మురళీధరన్ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో హిందూపురం పార్లమెంటు సాయి క్లస్టర్ సమావేశం జరిగింది. జిల్లా బిజెపి అధ్యక్షులు ఆంకాల్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ పార్థసారథి, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కన్వీనర్‌లు, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు. పలు నియోజకవర్గాల్లో ఇప్పటికీ పార్టీ కమిటీలు పూర్తిస్థాయిలో నియమించకపోవడం, బూత్ కమిటీ ఏర్పాటులో కూడా అలసత్వం ప్రదర్శిస్తున్నారని మురళీధరన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కేరళ రాష్ట్రం నుంచి మీ ప్రాంతంలో పటిష్టత కోసం వచ్చానని అయితే మీరున్న చోట్ల బాగా తిరిగి పార్టీని బలోపేతం చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని మందలించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆదర్ష్, వరప్రసాద్, రమేష్‌రెడ్డి, మేడికుర్తి హరి, జిఎం శేఖర్, హరినాథ్, గీతాంజలి, అమర్‌దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి: విద్యాసాగర్

- 70 ఏళ్ల అదనపు క్వాంటం పెన్షన్ అమలు చేయాలని డిమాండ్



శనివారం విజయవాడలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న విద్యాసాగర్

విజయవాడ, జనవరి 5 , ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు గతంలో 75 ఏళ్ళకున్న అదనపు క్వాంటం పెన్షన్ విధానాన్ని 70 సంవత్సరాలకు పరిమితం చేస్తూ 10వ వేతన సవరణ కమిటీ సిఫార్సులను తక్షణం అమలు చేయాలని పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల జెఎసి జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం విజయవాడ తాలూకా కార్యాలయం ఆవరణలోని పెన్షనర్ల సంఘ భవనంలో సంఘాధ్యక్షులు కె దాలినాయుడు అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గతంలో 75 ఏళ్ళకున్న అదనపు క్వాంటం పెన్షన్ విధానాన్ని 70 సంవత్సరాలకు పరిమితం చేస్తూ 10వ వేతన సవరణ కమిటీ సిఫార్సు చేసిందన్నారు. కమిటీ సిఫార్సును అమలు చేయాలని రాష్ట్ర జెఎసి ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని దీని అమలు చేస్తూ త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. దేశంలో ఏరాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో వున్న 4 లక్షల పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. హెల్త్ చెకప్ ద్వారా పెన్షనర్లు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యస్థితిని నమోదు చేసుకుని చికిత్స చేయించుకునే అవకాశముంటుందన్నారు. పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ విధానాన్ని త్వరలో ఎన్‌జిఓ హోంలో ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మధ్యంతర భృతి, రెండు విడతల కరువు భత్యం బకాయిలను తక్షనం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి రాష్ట్ర జెఎసి నేతలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారని త్వరలో దీనిపై ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన విడుదల కానున్నదని తెలిపారు. పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ ఎప్పుడు సిద్దంగా వుంటుందని విద్యాసాగర్ తెలిపారు. సమావేశంలో ఏపి ఎన్‌జిఓ అసోసియేషన్ జిల్లా సహాధ్యక్షులు డి సత్యనారాయణరెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కె దాలినాయుడు, ప్రధాన కార్యదర్శి ఎ సుబ్రహ్మణ్యం, గౌరవాధ్యక్షులు డిఎన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం రాధాకృష్ణమూర్తి, కోశాధికారి కె నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం మహానంది, జాయింట్‌సెక్రటరీ వెంకట్రావ్, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.